8836



సంపు. ౧౫ ఈశ్వర, ఫాల్గునమాసము (మార్చి 1938) సంఖ్య 3

'తృణకంకణవిమర్శన' - పరామర్శ

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి



౧. ఉపక్రమవాక్యపరామర్శ

నామిత్రులు బ్రహ్మశ్రీ శిరోమణి సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిులుగారు ఈశ్వర ఉగాదిసంచికలో, తృణకంకణ విమర్శనం ప్రకటించారు. నేను కొద్దిరోజుల క్రిందటివఱకూ దాన్ని చూడలేదు. వారివిమర్శకు జవాబు చెప్పవలసిన బాధ్యత ఆగ్రంథకర్తదే. కాని వారు ఉపేక్షించినట్లు ఉంది

నిజం చెప్పవలసివస్తే నాకు ఆగ్రంథంతో కానీ, ఈవిమర్శనంతో కానీ ఎట్టి సంబంధమూ లేదు. అయితే నాకు నవ్యసాహిత్యాం పైనీ అసాహితీపరుల రొుదలా కొంత అభిమానం- ప్రాచీనాంధ్ర సాహిత్యం పైనా, తన్నిర్మాతలరొుదలా వున్నట్టుగానే వున్నది. ఇది ముమ్మాటికీ నిజం.

ఈపరామర్శ వ్రాయడానికి ఈఅభిమానం వకకారణం. రెండోది శ్రీ శాస్త్రిులుగారు తమ విమర్శనవ్యాసం వ్రాయడానికి ఇచ్చిన కారణాలు చదవడం మూలాన ఏర్పడ్డ ఉద్వేగం. ఈరెండు కారణాలచాతానూ నేను ఈ పరామర్శ చేయవలసి వచ్చింది.

శ్రీ సూర్యనారాయణ శాస్త్రిులుగారు తమ విమర్శన వ్యాసం వ్రాయడానికి- (౧) పాశ్చాత్త్య సభ్యతా భూకంపం మూలాన ఏర్పడ్డ తారాస్మగులు సరిచేయడం అనేది ఒకటిన్నీ, (౨) ఇప్పటి యువకులకు (అనగా నవ్యసాహిత్య పరులకు) భావకవిత్వజ్వరం ఏర్పడి ముదిరి ప్రలాపంలోకి (Delirium) దింపడం అనేది సంభవించడం అనేది రెండున్నూ కారణాలుగా చెప్పారు.

ఇంకా ఈవ్యాధికి చికిత్సచేయడానికి ఏమిమార్గం- అనేవిషయంలో కూడా చికిత్సను వారే చెప్పారు. ఏమని అంటే తృణకంకణ కర్తలు భావకవులలో (నవ్యకవులలో) అంచె వేసినచేయి అనీ, వారే ఆంధ్రసారస్వత సౌధరాజానికి మహాశిల్పు లనీ వారు నవీనాంధ్ర యువకులకు కవితాభిక్ష పెట్టినారనీ ఆచార్యపీఠ మనీ- ఇత్యాదిగా వారికివరో చెప్పి వుండడంచాత, వారిగ్రంథాలను అందులోనూ మకుటాయమాన మని (ఎవరో) అన్న తృణకంకణం విమర్శించి తద్ద్వారా పై లోపాలను సరిచేస్తాం అని శాస్త్రిులుగారు ఉపోద్ఘాతం చెప్పారు.

శాస్త్రిులుగారు చెప్పిన ఈఉపోద్ఘాతాన్ని పరిశీలించి చూస్తే- వీరు ప్రతిఘటింప దలచినది నవ్యసాహిత్యమునే కాని తృణకంకణ గ్రంథకర్త గ్రంథాలను కాదని స్పష్టమేకదా! ఇందువల్లనే వీరిలాగా నేనున్నూ ఈతృణకంకణ విమర్శను ఆధారంగా చేసికొని నవ్యసాహిత్యమును విమర్శించేవారికి మఱొక్కమారు జవాబుగా ఈపరామర్శ వ్రాస్తున్నాను. సహృదయులు క్షమించాలె శ్రీ శాస్త్రిులుగారూ సహృదయులే కదా! వేఱే క్షమించండని అనవలెనా ?

లోకంలో—తత్రాపి ఆంధ్రలోకంలో విమర్శఅంటేనూ, అందులో నవ్యసాహిత్య విమర్శఅంటేనూ నోటికివచ్చి దూషించడం- అని అర్థం ఏర్పడ్డది. నవ్యసాహిత్యము అంకురింప సాగిన యీపాతికేండ్లలోనూ దీన్ని సుటించిన విమర్శనములు హెచ్చుగానే వస్తూ వున్నవి. ఇందులో కొత్త ఏదిన్నీ లేదు. ఎవరి ఇష్టంవచ్చినపేర్లు వారు పెడుతూ తిరస్కారం చేస్తూనే వున్నారు. సహించడం అలవాటైనది.

కాని శాస్త్రిులుగారిలాగా విమర్శనము నంతా ఏదో వకగ్రంథంమీద కేంద్రీకరించి



సంపు. ౧౫ ఈశ్వర, ఫాల్గునమాసము (మార్చి 1938) సంఖ్య 3

'తృణకంకణవిమర్శన' - పరామర్శ

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి



౧. ఉపక్రమవాక్యపరామర్శ

నామిత్రులు బ్రహ్మశ్రీ శిరోమణి సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రులుగారు ఈశ్వర ఉగాదిసంచికలో, తృణకంకణ విమర్శనం ప్రకటించారు. నేను కొద్దిరోజుల క్రిందటివఱకూ దాన్ని చూడలేదు. వారివిమర్శకు జవాబు చెప్పవలసిన బాధ్యత ఆగ్రంథకర్తదే. కాని వారు ఉపేక్షించినట్లు ఉంది

నిజం చెప్పవలసివస్తే నాకు ఆగ్రంథంతో కానీ, ఈవిమర్శనంతో కానీ ఎట్టి సంబంధమూ లేదు. అయితే నాకు నవ్యసాహిత్యం పైనీ ఆసాహితీపరుల యెడలా కొంత అభిమానం- ప్రాచీనాంధ్ర సాహిత్యం పైనా, తన్నిర్మాతలయెడలా వున్నట్టుగానే వున్నది. ఇది ముమ్మాటికీ నిజం.

ఈపరామర్శ వ్రాయడానికి ఈఅభిమానం వకకారణం. రెండోది శ్రీ శాస్త్రులుగారు తమ విమర్శనవ్యాసం వ్రాయడానికి ఇచ్చిన కారణాలు చదవడం మూలాన ఏర్పడ్డ ఉద్వేగం. ఈరెండు కారణాలచాతానూ నేను ఈ పరామర్శ చేయవలసి వచ్చింది.

శ్రీ సూర్యనారాయణ శాస్త్రులుగారు తమ విమర్శన వ్యాసం వ్రాయడానికి- (౧) పాశ్చాత్త్య సభ్యతా భూకంపం మూలాన ఏర్పడ్డ తార్మార్లు సరిచేయడం అనేది ఒకటిన్నీ, (౨) ఇప్పటి యువకులకు (అనగా నవ్యసాహిత్య పరులకు) భావకవిత్వజ్వరం ఏర్పడి ముదిరి ప్రలాపంలోకి (Delirium) దింపడం అనేది సంభవించడం అనేది రెండున్నూ కారణాలుగా చెప్పారు.

ఇంకా ఈవ్యాధికి చికిత్సచేయడానికి ఏమి మార్గం- అనేవిషయంలో కూడా చికిత్సను వారే చెప్పారు. ఏమని అంటే తృణకంకణ కర్తలు భావకవులలో (నవ్యకవులలో) అందె వేసినచేయి అనీ, వారే ఆంధ్రసారస్వత సౌధరాజానికి మహాశిల్పు లనీ వారు నవీనాంధ్ర యువకులకు కవితాభిక్ష పెట్టినారనీ ఆచార్య పీఠ మనీ- ఇత్యాదిగా వారికివలో చెప్పి వుండడంచాత, వారిగ్రంథాలను అందులోనూ మకుటాయమాన మని (ఎవరో) అన్న తృణకంకణం విమర్శించి తద్ద్వారా పై లోపాలను సరిచేస్తాం అని శాస్త్రులుగారు ఉపోద్ఘాతం చెప్పారు.

శాస్త్రులుగారు చెప్పిన ఈఉపోద్ఘాతాన్ని పరిశీలించి చూస్తే- వీరు ప్రతిఘటింప దలచినది నవ్యసాహిత్యమునే కాని తృణకంకణ గ్రంథకర్త గ్రంథాలను కాదని స్పష్టమేకదా! ఇందువల్లనే వీరిలాగా నేనున్నూ ఈతృణకంకణ విమర్శను ఆధారంగా చేసికొని నవ్యసాహిత్యమును విమర్శించేవారికి మఱొక్కమారు జవాబుగా ఈపరామర్శ వ్రాస్తున్నాను. సహృదయులు క్షమించాలె శ్రీ శాస్త్రులుగారూ సహృదయులే కదా! వేఱే క్షమించండని అనవలెనా ?

లోకంలో—తత్రాపి ఆంధ్రలోకంలో విమర్శఅంటేనూ, అందులో నవ్యసాహిత్య విమర్శఅంటేనూ నోటికివచ్చినట్లు దూషించడం- అని అర్థం ఏర్పడ్డది. నవ్యసాహిత్యము అంకురింప సాగిన యీపాతికేండ్లలోనూ దీన్ని గుఱించిన విమర్శనములు హెచ్చుగానే వస్తూ వున్నవి. ఇందులో క్రొత్త ఏదిన్నీ లేదు. ఎవరి ఇష్టంవచ్చినపేర్లు వారు పెడుతూ తిరస్కారం చేస్తూనే వున్నారు. సహించడం అలవాటైనది.

కాని శాస్త్రులుగారిలాగా విమర్శనము నంతా ఏకో వకగ్రంథంమీద కేంద్రీకరించి

చేసినవా రెవ్వరూ లేరు. శాస్త్రిలుగారు ఈ పంథాను త్రొక్కి వర్తించడం ఒక్కటే క్రొత్త. విమర్శనలోని తక్కిన వేళాకోళాలూ వెక్కిరింతలు వగైరాలూ ఒకవైపునకు తోసివేసి ఈ ఒక్క విషయానికన్నీ వీరిని అభినందిస్తున్నాను.

ప్రస్తుత విషయమైన తృణకంకణ విమర్శనము ఎనిమిది శీర్షికల క్రింద విభక్తం అయినది. అవి ఇవీ:-(౧) అపశబ్దములు, (౨) అన్వయ దోషాలు, (౩) అలంకార దోషాలు, (౪) పునరుక్తులు, (౫) అర్థదోషాలు, (౬) దుష్టసమాసాలు, (౭) వ్యాకరణదోషాలు, (౮) ప్రకృతి విరోధాలు— అని; కాని వారిచ్చిన శీర్షికల అంశాలు కొన్నికొన్ని ఒకదానితో వకటి కలసిపోయేవిగా వున్నా— సౌలభ్యాన్ని కోరి ఆయా శీర్షికలతోనే పరామర్శ చేస్తాను. కనుక ఒక్కొక్కదాన్నీ ఉదాహరిస్తాను.

౧. అపశబ్దాల పరామర్శ

దీన్ని చర్చించడానికి ముందుగా వకమాట వ్రాయవలసి వున్నది. తెలుగు వాఙ్మయం లోని శబ్దరాశిని అంతా సాకల్యంగా విచారణ చేసి— సంస్కృతంలో వున్న పాణినీయాదులలాగా— అనుశాసింపగల సంపూర్ణ వ్యాకరణం అంటూ ఇంతవరకూ ఒక్కటీ లేదు. ఉన్నవైనా వాఙ్మయాన్ని అంతా శోధించి నిర్దేశించేవి కావు. అనేకమతభేదాలూ అనిర్దిష్ట వాఙ్మయ స్వరూపాలూ అయివున్నవి. ఈస్థితిలో సాధుత్వా సాధుత్వవిచారణ ఆంధ్రవాఙ్మయంలో చేయవలసివస్తే పూర్వులయిన మహాకవుల ప్రయోగాలే శరణంగా ఏర్పడుతుంది.

అయితే శాస్త్రిలుగారు అంటారూ— వీరు భావకవులూ. పూర్వకవులమార్గం ఏల త్రొక్కవలె? వారి ప్రయోగాలు వీరికి శరణమేల?— అని. నిజం చెప్పవలసివస్తే నేటి నవ్యకవితా మార్గంవారు ఎవ్వరూ తాము భావకవులం అని చెప్పుకోనూ లేదు పూర్వకవుల మార్గం అనుసరింపమనీ అనాలేదు. తమకు ఉపాదేయంగానూ రసవంతంగానూ ఉన్నవని తోచినంత వరకూ ఈనవ్యకవులు ఏకవుల మార్గాలైనా సరే స్వీకరిస్తారు. అల్లా లేకుంటే వాటిని స్వీకరింపరు. ఇంతే సంగతి.

మాటవరుసకు అడుగుతాను— ఈశాస్త్రిలుగారూ వీరివంటివారున్నూ ఈనవ్యులకృతులు విమర్శించేటప్పుడు ప్రాచీనకవుల లక్షణాలూ నియమాలూ వీరు అంగీకరింపరని దృఢంగా తమకు నమ్మకమున్నప్పుడు నవ్యకవులు అంగీకరింపరని తామనుకొనే లక్షణశాస్త్రాల కొలతలు ఏల ఉపయోగించి విమర్శిస్తారు? [illegible] చేయడానికి తమకు ఏశాస్త్రాలు అధికారం ఇచ్చినవి?— అని అంటాను.

ఇక ప్రస్తుతానికి వద్దాము. అపశబ్దాలుగా పేర్కొన్నవాటిలో యావనుడు మొదటిది. 'అని స్వగతవిలాపములన్... యొక్క యావనుడు' అని తృణకంకణంలో వున్నది. ఇచ్చట యావనమనే ధర్మవాచకాన్ని ధర్మిగా చెప్పారనేది ఆక్షేపణసారం.

పాణినీయంప్రకారమే ఈ శబ్దము సాధువు కావడానికి అర్శాదిగణాలు సాయపడేవి చాలా వున్నవి. అయినా ధర్మవాచకాన్ని ధర్మిగా చెప్పడం తెలుగుకవులలో ఆచారం కద్దు.

ఉదాహరణం చూడండి:—పాండురంగమాహాత్మ్యంలో—

మ. వనితామానసమానసాయకుడు...
నూనూసుమినాలతే
గానబుంబ్రాయపుఁ దేజమూన
యాతడుత్రొక్కుచుండువాచాలతన్.

ఇచ్చట వాచాలతలో అతడు సిగ్గూబిడియమూ లేనితెంపరి అని దీనిభావము. సంకోచంలాగానే ఉత్క్రోచం కూడా ధర్మవాచకమే. అయినా ధర్మిగా వాడారు కాదా? ఇట్టిదే—

'వాక్, స్ఫురణంబై విలసిల్లగా నుడువ నొప్పున్ గావ్యుఁ డెంతేనియున్.'

ఇక్కడ సైతం కావ్యుడంటే కావ్యకర్త కదా. ఇది ధర్మవాచకాన్ని ధర్మిగా చెప్పడం కాదా? మరోవిశేషం కూడా ఉన్నది. లోకంలో పాణినీయంచేత సాధింపబడని శబ్దరూపాలు అనేకంగా కవులు ప్రయోగిస్తూ వచ్చారు. శాస్త్రిలుగారు దీన్ని వప్పుకోరేమో!

'బాహూబాహవి కేపాంచి ముష్టాముష్టి అద్భుతం తథా'—అనే శ్లోకంలో ముష్టీముష్టి (కేశాకేశిలాగా) కావలసినదాన్ని నడిమింటి వారు ముష్టాముష్టి అని అపాణినీయంగానే ప్రయోగించారు. నన్నయ్యభట్టుగారు శబ్దశాసన బిరుదధారులు అయి వుండిన్నీ—తాము శబ్దానుశాసనం (ఆంధ్రశబ్దచింతామణి) ఆరంభిస్తూ ఉండిన్నీ—హరిః ఓం—అని, 'విశ్వశ్రేయః కావ్యం తదనోషా పరిక్పతా చ వాగర్థా' అని నిలవిచ్చి, 'సంపరిభ్యాం కరోతౌ భూషణే' అనే అనుశాసనంవల్ల నిత్యంగా రావలసిన సుడాగమానికి సున్న చుట్టారు కాదా?

పైన పేర్కొన్న కవులకు మనపాటి వ్యాకరణం రాదని అనలేముగదా!—అయితే ఏమని సమాధానం చేసికోవాలె?—అంటే వారి వారి కాలాలకు ఆయాపదాలు శిష్టులయిన కవులు సుశబ్దాలుగా వాడుక చేస్తూ వుండేవారు అనుకోవలసి వున్నది. ప్రకృతం నేటి ఆంగ్లలోకంలో శిష్టులు యావనుడు—అని యువకునికి బదులుగా వాడుతూన్నారు. అంతేగాక ఉత్క్రోచుడు, కావ్యుడులాంటి ప్రయోగాలు సయితం ఉన్నవి. అందుచేత—ఈయావనుడు ఒప్పు అవుతుందే గాని తప్పు ఏలాగు అవుతుందీ?

అపశబ్దంగా విమర్శకులు ఉదాహరించిన రెండోమాట— 'పాణిబంధము' అనేది. గ్రంథకర్త—

'చిటికెనవ్రేల...పాణిబంధమున బూన్చిన పచ్చనిపట్టుతోరమున్'—అనివాడినారు.

విమర్శకులు మణిబంధ మనే అర్థంలో పాణిబంధం వుపయోగించారు అనిన్నీ, పాణిబంధమునకు పెండ్లి అర్థమనిన్నీ ఆక్షేపించారు. పెండ్లి అనే అర్థంలో పాణిగ్రహణ పాణిపీడనాదులే రూఢాలని నాకు తెలుసు. కాని పాణిబంధం ఆ అర్థంలో రూఢం అయినట్లు ఎరగను. దీన్ని వీరు ఇంకా చక్కగా నిరూపిస్తే బాగుగా వుండేది.

పూర్వాపరముల్లో వున్న సన్నివేశంవల్ల పాణిబంధ మనగా మణిబంధం అనే అర్థం స్ఫురిస్తూనే వున్నది. పాణి-అనగా [చాచినవ్రేళ్లు గల]చేయి. పాణిబంధము అనగా మణిబంధము. అంటే మణికట్టు అని అర్థం. దీనిలోనే సాబసులో-అరసున్న లేదంటారు. ఇది భాషాతత్వసంశోధకులు నిర్ణయింపవలసినవిషయం. కనుక దీన్ని వారికే వదలివేస్తాము.

మూడో అపశబ్దంగా తమిని గ్రహించారు విమర్శకులు. గ్రంథకర్త—తృణకంకణంలో-'తమి విదారించు నవచంద్రగభస్తిరోచిరుదయములఁ బోని మాపులు' అన్నారట. తమి అనగా రాత్రి అనిన్నీ, తమను అనగా చీకటి అనిన్నీ రాత్రి అనే అర్థంగల తమిని విదారించేవి సూర్యకిరణాలే కాని చంద్రకిరణాలు కావనే-ఆక్షేపణ వకటిన్నీ, తమికిన్నీ తమసునకున్నూ నవ్యకవులు భేదం పాటింపకపోయేయెడల-చీకటిలేనప్పుడు చీకటిని హరించే చూపులనడం అనుచితం అవుతుందనే ఆక్షేపణ రెండోదిన్నీ విమర్శకులు చేశారు.

సరే!—బాగున్నది. ఈ రెండాక్షేపణలున్నూ తమిశబ్దానికి చీకటి-అనే అర్థం లేకపోతే అప్పుడు నిలుస్తవి. లేకుంటే నిలువవు కదా! తమిశబ్దానికి చీకటి-అనే అర్థంకూడా శబ్దరత్నాకరకర్త ఇస్తున్నాడు. చూడండి-పుట ౪౬౩ లో-తమి-సం. స్త్రీ. ఇ. ఈ. రాత్రి. ౨ చీకటి. ౧-అని అర్థం వ్రాశారు.

ఇచ్చట అసలు గ్రంథకర్త-ఆమె చూపులు చీకటిని చీల్చుచంద్రకిరణములవలె వున్నవి అని రమ్యంగా వ్రాశారు. కమలాక్షి-అంటారు కవులు అక్షిగతమైన అందాన్ని ఇంపునూ భావించి. మరి అల్లాంటిస్థలంలో అంతటా-అక్షిధర్మమైన దర్శనక్రియ కమలంలో ఉందా? అనగా కమలం చూస్తుందా? కమలం చూడలేదుగాబట్టి చూడటమనేధర్మం తత్సాదృశ్యంచాత అక్షికికూడా లేదు. అంచేత గుడ్డికన్నో కాయకన్నో అయి ఉంటుంది-అని ఆక్షేపించవచ్చునా? ఇది సాహిత్యవేత్తల సంప్రదాయమా?

కాబట్టే ఇచ్చట-అంటే తమిశబ్దంలోని దోషం నిరూపించేసందర్భం యావత్తూ నిరాధారమైన కల్పన. మరిన్నీ ఈ సందర్భంలో నవ్యకవులకు లేనిదోషాన్ని ఆరోపించడం కూడా అంత ఉచితంగా లేదు. పైన చెప్పిన రెండు ఆక్షేపణలూ గాక ప్రకృతివిరోధదోషం అనేది మరోటి వుందనిన్నీ దానిని ఆ శీర్షిక క్రిందనే వివరిస్తామనీ అంటారు శాస్త్రిలుగారు. సరే ఆలాగే చేయవచ్చు. తొందర ఏల? దానికి అక్కడే జవాబు చెబుదాం.

తర్వాత—'క. సఖులమనఃప్రియబంధము, లఖండమము లటంచువిందు'—అనే పద్యంలోని ప్రియబంధము—అనే శబ్దాన్ని తీసికొన్నారు. కాని ఇందులో ఏ అపశబ్దదోషాన్నీ వారు చూపలేరు. అయినా రసపరతంత్రులై ప్రియబంధం-అనడంకంటే ప్రణయబంధం-అనడం లెస్స అని సలహా ఇచ్చారు. ఇది మంచిదే కదా!

తరుచుగా పెద్దలు ఇల్లాంటి సలహాలు ఇచ్చేటప్పుడు—ముందు ఉన్న ప్రయోగంలో కల అస్వారస్యమును ఉద్ఘాటిస్తారు. ఆ పిమ్మట తమసలహా నంగీకరిస్తే రాఁగల స్వారస్యం వెల్లడిస్తారు. ఇది శాస్త్రిలుగారిలాంటి ఆలంకారికులూ వైయాకరణులూ అవలంబించే శిష్టసంప్రదాయం. ప్రకృతసందర్భంలో అట్టిదేదీ వారు చెయ్యలేదు.

వారు చేయకున్నా మనం అల్లాంటి సారస్యం ఏదేనా వుందేమో చూతాము. మన పూర్వకవులు తరుచుగా వర్ణించునట్టిది సంభోగావధికమైన-శృంగారరసాలంబనం కల-ప్రణయబంధము. నవ్యకవులు వర్ణించునట్టిది అల్లాంటిది కాదు. అందులోనూ ప్రకృతగ్రంథకర్త వుద్దేశించినది సుతరామూ కాదు. అందుచేతనే ఇక్కడ సంభోగావధికమైన శృంగారరసాన్ని ఆశ్రయించిన నాయికానాయకుల విషయంలో ఇంతవఱకూ రూఢమైవున్న ప్రణయబంధమును ఈకవి వాడలేదు. కనుకనే ఇచ్చట ఈ మిత్రులబంధమును ప్రియబంధముగా రూపించినారు. ఈ కారణంవల్ల నవ్యకవుల ఆదర్శానికి అనురూపంగా ప్రణయబంధంకంటే—ప్రియబంధమే చాలా వుచితంగా కనిపిస్తుంది.

పిమ్మట—సుకృతిశబ్దాన్ని గురించినచర్చ. సుకృతిశబ్దానికి పుణ్యాత్ముడనే అర్థం వున్నమాట నిజమే. అయినా ఇక్కడ అపతితం కాడగ్గప్రత్యవాయం ఏమీ లేదు. సు + కృతిక—అని సమాసం చేస్తే సరిపోవచ్చు. అప్పుడు—దైవికంబగు సుకృతినిదక్క—దైవికమగు మంచికారణము లేక, దంపతులయందు ప్రేమోదయంబుకాదు—అని సులువుగా అర్థం ఏర్పడుతూ వున్నది.

దీని తర్వాత మిగిలింది - ఆత్మ తన్మయమందవచ్చు-అనే దానిలో వున్న 'తన్మయ' శబ్దప్రయోగం. దీనిని తన్మయత్వ మనవలెనంటారు శాస్త్రిలుగారు. అపశబ్దాలుగా వారు చూపినవాటిలోవున్న యౌవనశబ్దం దగ్గరే మనవి చేశాను. ఏమని అంటే—తెలుగుకవులు ధర్మిని ధర్మవాచకంగానూ ధర్మమును ధర్మివాచకంగాను చెప్పే మర్యాద ఉన్నదని. కనుక తన్మయంలాంటి ప్రయోగాలు దీన్ని సమర్థించడంకోసం వున్నవేమో చూతాము.

మహాభారతంలోనే నన్నయ్యగారి రచనలోనే—'నీకారణమున వంశము నాకులమై' అని వకచోట

'నేనేమి యొనర్తు నీకు' అని మరోచోట నున్నూ కనిపిస్తూ వున్నవి రెండు ప్రయోగాలు. ఇక్కడ సదృశముగా అనడానికి బదులుగా సాదృశ్యముగా అని ప్రయోగింపబడ్డది. ఇట్లే—'ఉద్ధవుడు వచ్చె నీతికి నుచిత మెఱిగి'—అనేచోట ఔచిత్యానికి బదులుగా ఉచిత మని ప్రయోగించారు. శాస్త్రిలుగారు ప్రమాణంగా ఎన్నికొన్న - శ. ర. లోనే ఈశబ్దం విశేష్య మనిన్నీ కద్దు.

పూజ్యులూ కవిత్వంలో ప్రాజ్ఞతలో వయస్సులో కూడా- వృద్ధులనిపించుకొన్న వ. సు. రాయలు— 'లోకం బావుల మంద'-అని (వేణిలో) ప్రయోగించారు. కనుక ఇది ఆంధ్రకవుల సత్సంప్రదాయానుసారంగానే వుందని మనవిచేస్తాను. అపశబ్దాలనే శీర్షిక క్రింద ఇచ్చిన వాటి కన్నిటికీ సమాధానం చెప్పాను. శాస్త్రిలుగారు అపశబ్దము లనడం

వక్కటే- అపశబ్దంగా మిగిలిపోయింది. ఇది అపశబ్దాల పరామర్శ.

౩. అన్వయదోషాల పరామర్శ

ఇక అన్వయదోషాలు అన్నవాటిని పరామర్శింతాము. తృణకంకణంలో కవి—

'క. ఆమోహానహారిణంబును ముద్దిడి
కొనియెను వృణపరిమళము బుసల్కొన
మొగమున్.'

అని ప్రయోగించారు. విమర్శకులు ముద్దిడుకొనడాన్ని పట్టుకొని ఈ క్రియాపదానికి 'కర్మయేమి? హరిణమా? మొగమా? రెండునా?' అని ఇత్యాదిగా సాగదీసి-వివాదు శాస్త్రపంక్తుల్లోకి ఎక్కి దేహళీదత్తదీపన్యాయందాకా దృష్టిసారించి 'ఆన్వాయంశాస్త్రి) లకే చెల్లుతుంది. తృణకంకణం శాస్త్రమా?'— అని అధిక్షేపంతో విరమించారు.

దీపకాలంకారాన్ని ప్రదర్శించేటప్పుడు- కవులందరూ మధ్యదీపకం అనే అలంకారాన్ని తమకృతులకు అలంకారంగా చేసికోవడం వున్నది. అయితే ఆ కవులు తమ కావ్యాలను శాస్త్రాలుగా భావించారో లేదో అనేది శాస్త్రులుగారు చెప్పదగ్గవిషయం అని మనవిచేస్తాను. ప్రకృతం ఈ పద్యందగ్గర చేసిందంతా అకాండతాండవం.

ఏమంటే—ఆంధ్రకవుల భాషాప్రయోగరీతుల్లో 'ఉండి' పరంగా వుంటే ద్వితీయాకారకంగానీ సప్తమీకారకం గాని చేయడం రివాజు. అందుచేతనే బాలవ్యాకరణకర్త 'ఉండిపరంబగునపుడు ద్వితీయాసప్తమి లగు' —అని సూత్రించాడు.

'క: కలి కర్కోటకవిషంబు గ్రక్కుచు
నొడలక వెలువడి'—(భారతము.)
'కుసుమాసారంబులు కబరిం దొరఁగ'
—(వసుచరిత్ర.)

ఈ రెండు స్థలాల్లోనూ "ఒడలక వెలువడి= ఒడలినుండి వెలువడి"—అనిన్నీ, "కబరిం దొరగ= కొప్పునుండి తొరగగా," అనిన్నీ అర్థం స్పష్టంగా అవుతున్నది. అల్లాగే ప్రకృతస్థలంలో ఆమె (కర్త) —[illegible]పరిమళమును, మొగమున్= మొగమునుండి, బుసల్కొనన్= వ్యాపింపగా, ఆమోహానహారిణమును ముద్దిడికొనియెను—అని సాఫీగా (అడ్డుకోకుండా) అర్థం ఏర్పడుతూ వున్నదికదా! ఇట్టి స్థితిలో—ఈఘృతపాత్రాధారచర్చ యెందుకూ? దేహళీదత్తదీపన్యాయం యెందుకూ?

అన్వయదోషాలుగా చూపినవాటిలో - రెండోది 'సృష్టిమర్మములసరణి-'ని సుజించినది. 'ఈసరణి దేనితో అన్వయించును? ఎలుగవో - అన్నక్రియ మాటుటతో నన్వయించెను గదా'—అని శంకిస్తారు శాస్త్రులుగారు. ఇక్కడ సృష్టిమర్మములసరణి-అనేది ప్రథమ కాదు; సప్తమీకారకం. సరణిక్-అనేది దాని అసలురూపం. అయితే ద్రుతం ఏమైందీ?—అనే ప్రశ్న రావచ్చు. పాదాంతంలో గానీ, అథవా పద్యాంతంలో గానీ వచ్చే ద్రుతం లోపిస్తుంది. ఇది శాస్త్రులుగారు ఎరిగినసంగతే. అయినా చూపెండి ఈ ప్రయోగాలను మచ్చుకుగాను:—

'ఏల యున్నదాన వేకతంబ, విజనశైల విషమవిపినభూమి' —(భారతము.)

విరులు విలుతురు పువ్వులావికలు వీట —(వసుచరిత్ర.)

అపశబ్దాలలో లాగానే అన్వయదోషాల్లో కూడా ఒక్కటీ నిలువజాలక పోయినది. ఇదీ తేలినఫలితం.

ఇది అన్వయదోషాల పరామర్శ.

౪. అలంకారదోషాల పరామర్శ.

'గీ. భావభర మైన హృదయబింబంబునందు,
రక్తి లిఖియించుకొంటివే రమణిరూపు,
అదియొముదవియాయకలంకకాస్పదమయర్యో,
గ్రహణగతయైన చంద్రుని కళవిధాన.'

శాస్త్రులుగారు అలంకార దోషాలకు ఇచ్చిన అయిదుదోషాలలో ఇది మొదటిది. దీనిలో హృదయాన్ని ఫలకంగా రూపించడమే హృద్యం అనీ, బింబంగా రూపించడం బింబంలో చిత్రించడం- కొత్తవిషయం అనీ వక ఆక్షేపణ. గ్రహణగతమైన చంద్రునికళ విధాన- అన్న ఉపమానం అన్వయించడం లేదన్నది రెండో ఆక్షేపణ. ఉపమానసాధర్మ్యం శూన్యం అనేది మూడో ఆక్షేపణ. గ్రహణగత చంద్రకళ ఎందుకు ముదం ఇవ్వదు? పోతే అలతి యెందుకు ముదం ఇవ్వకపోవడమే అలత- అనేటట్టయితే ఆమాట వ్యర్థం- అని నాలుగో ఆక్షేపణ. పూర్ణిమనాడే గ్రహణం వస్తుందిగనుక ఆనాడు పూర్ణచంద్రుడు వుంటాడేగాని చంద్రకళ వుండదని అయిదో ఆక్షేపణ. ప్రియురాలినేగాని ఆమెరూపును చంద్రకళతో పోల్చరాదని ఆరో ఆక్షేపణ. ఏతావతా వీటి అన్నిటివల్లా లింగానిత్యం నష్టమైందనీ భావసౌందర్యం తగ్గిందనీ ఏడో ఆక్షేపణ.

ఇల్లాగా ఆక్షేపణలసప్తకం ఏర్పాటు అయింది. ఇక పరామర్శిస్తాను. హృదయాన్ని ఫలకంగా రూపించడం హృద్యంగా వుంటే వుండవచ్చు బింబంగా రూపించడంమాత్రం కొత్తవిషయం కాదు. బింబంఅంటే శాస్త్రులుగారు ఏమిగా అర్థం చేసికొన్నారో తెలియడంలేదు. కాని కవి ఇక్కడ—'బింబస్తు మండలే స్యాత్' అన్న వైఘంటికుల నిర్వచనాన్నీ చంద్రబింబము నితంబబింబము-లాంటి మండలార్థ బోధకాలయిన వాడుకలనూ అనుసరించి- హృదయమండలం అనేఅర్థంలో హృదయబింబం వాడారు అని అనుకొంటాను. కాబట్టే భావభరం- అనేవిశేషణం అందగించింది.

తర్వాత రమణిరూపు-అంటే ప్రియురాలి సౌందర్యం అనిఅర్థం.అంతేగాని ప్రియురాలు (అనగా రమణి) కాదు. ఈ సౌందర్యానికి ఉపమానం చంద్రునికళ. అంటే- చంద్రుని శోభ అని అర్థము. కళకు—శోభ, లావణ్యం అనే అర్థంకూడా వున్నదికదా! ఈవిధంగానే రూపు అనగా అందమని అర్థం. (శ. ర. చూడండి.)కళకు పైనచెప్పిన అర్థద్వయంవుండడం మాత్రమేకాదు. వాడుకకూడా వున్న (పెండ్లికళ, దేవికళ, మొ.)

'కళాశాలిని చూచి దీవన లొసంగకపోరు' అనే వసుచరిత్రపద్యమూ, దానిపైని వ్యాఖ్యా చిత్తగించండి. కళాశాలిఅంటే లావణ్యవతి— అని అర్థం వ్రాస్తారు వారు. ఈ విధంగానే గ్రహణశబ్దానికి స్వీకారోపరాగాదులు చాలా

అర్థాలున్నవిగదా!– కాగా అన్వయం ఏమని ఏర్పడుతూందో చూచి ఆతర్వాత అలంకార దోషం వుందో లేదో చూతాము. అన్వయం ఈక్రిందివిధంగా ఏర్పడుతూవున్నది.

గ్రహణగతమైనదగ్ = స్వీకారము (అనగా– పెండ్లి) పొందినది కాగా, రమణిరూపు = చెలువయందము, సుద మీయక, అలతను = శ్రమను, ఆస్పదమైనది. ఎట్లాగంటే– గ్రహణ గతమైన=గ్రహణ సంపన్నమైన, చంద్రునికళ విధాన = చంద్రుని శోభవలె–అని. ఇందులో వున్న గ్రహణగతమనేపదము సాభిప్రాయంగా వుండి ఉపమానోపమేయాలకు రెండింటికీ అన్వయిస్తూ సొంపుపూగుస్తూ వున్నదికాదా? కాబట్టి ఈ ఉపమాలంకారమునందు ఎట్టి దోషం లేదని తెలుసుకోవలసి వున్నది. విమర్శన వల్ల ఏర్పడ్డ భావసౌందర్యపు తలుపు మూసికొని పోయిందికూడాను.

ఇక ఈ సందర్భంలో మిగిలిన ఆక్షేపణ లింగౌచిత్యనష్టం – వర్ణించనేది. చంద్రుని కళా–రమణిరూపూ రెండున్నూ కూడా, స్త్రీలింగవ్యపదేశవాచకాలు–అనే చిన్న వ్యాకరణ సూత్రం చెప్పిన అమహత్తులయినా, లేదా స్త్రీసమాలయినా కావచ్చు; ప్రథమైకవచన ప్రత్యయం లేదుకాబట్టి. మరి లింగానికి చలనం లేదు. మహోరాజులాగా వుండవచ్చు.

రెండో అలంకారదోషం–'మిసమిసలాడు జవ్వనపుమేలిమి' అనే పద్యంలో ఇచ్చారు. ఇందులో వీరు చేసినఆక్షేపణలు ఆరు (౧) జవ్వనపుమేలిమికిన్నీ సొగసువాడినవళినికిన్నీ సాదృశ్యం అనుభవేతరవిషయం. (౨) అందులో సారస్యంలేదు. (౩) ఆతనిదేహము విరహవేదనచే కృశించి వాడినవళినివలె ఉన్న దనడం కవి ఆశయమైతే సొగసువాడినఅనడం తప్పు; అనౌచిత్యం. (౪) విరహవేదనవల్ల దేహం కృశించినా సౌందర్యం తగ్గదు అన డం. (౫) పురుషదేహాన్ని వళినితో పోల్చడం, అనౌచిత్యం అనడం. (౬) లింగౌచిత్యనష్టం.

ఆక్షేపణపంచకం ఏర్పడడానికి ప్రధాన కారణం పద్యం అన్వయించుకోవడంలో కలిగిన దృష్టిభేదం అనుకొంటాను. దీనికి–అంటే ఈ పద్యానికి సర్వసాధారణంగా అన్వయం ఇట్లా అవుతూంది. మేనన్ = శరీరమునందు మిసమిసలాడుజవ్వనము మేలిమి–(ఇది ఉపమేయం) సొబగు లొలుకుతూ వున్నది. అయితే ఆసొగసు వాడినట్టి నళినిందలపించుచున్నది. ఉపమేయమైనసొగసు—స్త్రీసమం. ఉపమానమైన నళిని స్త్రీలింగమేకదా!—కాగా లింగౌచిత్యనష్టం లేదు. నళినితో పోల్చింది పురుషదేహాన్ని కాదు గదా—కనుక అనౌచిత్యం లేదు. ౩–౪–ప్రశ్నలకిక్కడ తావేలేదు.

మిగిలింది మొదటివిషయం. అంటే అనుభవేతరవిషయం—అనేది. దీన్ని చూతాం. సాధారణలోకదృష్టికి అనుభవేతరవిషయంగా వున్నా, కవి అసాధారణమైన భావనాబలం చేత తనసంస్కారాన్ని అనుసరించి అలౌకిక సౌందర్యాతిశయాన్ని రూపొందించుకోగలడు; దాన్ని వెల్లడించుకోనూ గలడు. అది కొత్తదనం అందుచేత మంచిదికాదనడం చేయరాదు.

కాళిదాసమహాకవి 'చిత్రాదం ద్రమసోరివ–' అని ఒక వుపమానం చెప్పాడు. నా అనుభవంలో అదికొత్తది అనుకొని ఆదర్శసౌందర్యం భావింపలేక మంచిదికాదనడం న్యాయంగా వుంటుందా? ప్రకృతపద్యంలో ఆశాభంగం వల్ల ఏర్పడిన విరహవేదనా ఆతపకోషమూ అనే రెండూకలిసి ఆయువకుని యౌవనసంపదకు గ్లానితెస్తూన్నవనే విషయం ప్రధానం కదా. అందుచేత దాన్ని వాచ్యంగా చేయక ఉత్తమకవిని ధ్వనింపచేశాడు కవి. కనుక ఇందు వైరస్యం లేకపోగా సారస్యమే కనిపిస్తూ ఉన్నది.

అలంకారదోషాల్లో మూడోదాన్ని 'నాయనంగం జెలీ'—అనేపద్యంలో వికసించిన రేకులపూవుచందం ఏయుపమేయంతో సమన్వయించాలె? అన్నది ఒక్కటే ఆక్షేపణ. ఆక్షేపణకు ఇక్కడ తావేలేదు. ఇక్కడ—వారిమైత్రి వికసించిన పూవులరేకుచందము అయిపోయింది—అనే లోకపువాడుకను అనుసరించి అన్వయించుకోవాలె. చందం అనే మాటకు విధం—అటిగానిక సంప్రాప్తమై తన్మాకరం దమై — అ[illegible] ...వ[illegible] విధమై అన్నట్టుగా వికసించినపూవులరేకు విధమై అని అర్థంచేస్తే చాలు.

నాలుగో అలంకారదోషంగా 'కడిగిన మృగమదపాత్రిక' అనేపద్యంలో వారిప్రేమబంధాలు తెగవుఅనేచోట పరిమళం తెగుటఅనే దాన్ని తీసికొన్నారు. పరిమళం తెగడంకనీ వినీ ఎరుగమనీ ఒకటిన్నీ, భిన్నవచనరూపము– అనే ఉపమాదోషం రెండున్నూ ఉన్న వంటారు ముఖ్యంగా ఇందులో. ఇట్టి అలంకారాలను గల యౌచిత్యములను పాటింపలేమో అనికూడా సోత్ప్రాసంగా అధిక్షేపిస్తారు.

నవ్యకవులకు*నా సుమారైనంతవరకూ ఎవ్వరికీ–అలంకారాలనుగానీ అందలి యౌచిత్యాలనుగానీ పాటింపకూడదనే దురాగ్రహం లేదు. రసోపస్కారాలుగా వున్నవని తాము నమ్మినంతవరకూ సందర్భానుసారంగా వాటిని వారు గ్రహిస్తారు. కాని అలంకారాలు కదా అని వాటిని బలవంతంగా నింపుకోవడానికి మాత్రం పూనుకోను. ఈమాట నిజం.

మరి ఇటుపైన మృగమద పాత్రికలపద్యం చూతాము. ఇందులో శాస్త్రిలుగారు చూపించిన దోషాలు— (౧) పరిమళం తెగుట కనీ వినీ యెరగం. (౨) భిన్నవచనరూపం అయిన ఉపమానదోషం—అనేవి.

దండాన్వయరీత్యా చూచినా, దీనిఅర్థం ఇట్లా సాధారణంగానే అవుతున్నది:—కడిగిన మృగమదపాత్రికను పరిమళం విడువని పనిదిగా, విడుపొందియును వారి ప్రేమబంధాలు తెగవు—అని. పరిమళము విడువదు, మైత్రీప్రేమబంధాలూ తెగవు—అని వాక్యకతులు. విధినియమములన్—అనేది ఈ రెంటికీ సమానంగా అన్వయిస్తుంది.

విధినియమములన్ = కాలవ్యవస్థలచొప్పున—అంటే ఆయా ఋతుధర్మాల ననుసరించి

---

* ఈపరామర్శలో శాస్త్రిలుగారు భావకవులని వాడినచోట్ల అంతటా నేను నవ్యకవులని తలుచి వాడుతూవున్నాను. ఈవ్యత్యాయాన్ని గమనింపవలసు.

[ప. అ. శా.]

[ఇది మృగమదపాత్రికపక్షంలో.] పరిమళము విడదు. విధినియమములక్-ఈశ్వర నియమనముల చొప్పున, విడిపోయినప్పటికిన్నీ వారి ప్రేమబంధాలు తెగవు. ఇందులో తెగుటకు లాక్షణికార్థం చెప్పాలె. చెప్పితే, ప్రేమ బంధాలు ఉచ్ఛిన్నం కావు — అని అర్థం ఏర్పడుతుంది. చందనపాత్రికలలో— రసికులు నిదాఘకాలంలో ఘనసారచందనాదులున్నూ హేమంతాదుల్లో కస్తూరీలేపనాదులున్నూ ఉంచికొని అనుభవిస్తూ వుంటారు. ఆయా ఋతువులు మారడంతోటే ఆపాత్రల కడిగి ప్రకృత ఋతుధర్మానికి తగిన గంధద్రవ్యముల నుంచుతారు. ఇది సంప్రదాయం.

ఆలాగు వుంచినప్పుడు వెనుకటి గంధద్రవ్యముల పరిమళాలు ఆ పాత్రికలనుండీ పూర్తిగా ఉచ్ఛిన్నం కావు. ఈ అర్థం ఇచ్చట కవికి అభిప్రేతంగా వుండివుంటుంది. వుంటే అప్పుడు శాస్త్రిలుగారి యీ అధిక్షేపం ఏమని మనం అర్థం చేసికోవాలె? ఇక ఇందులో వుండే భిన్నవచనరూపమైన ఉపమాదోషాన్ని మున్ముందు సమాధానిస్తాను.

ప్రాయమును గ్రసించు తాపవిషం తర్వాత పేర్కొన్న అలంకారదోషం. ఇందులో తాపాన్ని విషంగా రూపించారు గ్రంథకర్తలు. విమర్శకులు దాని ప్రయోజనం ఏమిటి? అంటారు. వడ్లగింజలోది బియ్యపుగింజలాగున్నది ఇది. ఇక్కడ గ్రహించడానికి లాక్షణికార్థం గ్రహిస్తే హరించడమే అవుతుంది. అయితే—కవి 'హరించు' అనే ప్రయోగించకూడదా? అని ప్రశ్నింపవచ్చు. దానికి ఇది సమాధానం.

ఏమంటే—హరించు అనే క్రియకు— వాడుకను బట్టి క్రమరీత్యా హరించుట అనే అర్థం కలుగవచ్చు. కర్పూరం హరించిపోయింది-అన్నప్పటులాగా. ఇక గ్రసించు అనే క్రియలో ఆతాపం అనేది ఉత్కటమైనవిషం కాబట్టి ఉద్వృత్తగా మింగివేయడానికి ఉద్యుక్తమయింది అనే సరసమైన అర్థం సూచితం అవుతూ ఉన్నది. కాగా శాస్త్రిలుగారు సెలవిచ్చిన హరించుటకంటేనూ గ్రసించే పద్యమే నిర్దుష్టంగా వున్నది. దీనితో అలంకారదోష పరామర్శ దాదాపు అంతా ముగిసినట్లే ఎంచవచ్చు. కాని అలంకారదోషాలు విమర్శించే సందర్భంలో తఱచు శాస్త్రిలుగారు అనౌచిత్యదోషాన్నీ ఉపమాదోషాన్నీ పేర్కొంటూ వచ్చారు.

శాస్త్రిలుగారు పరిశ్రమ చేసినంత తీక్ష్ణంగా నేను ఈశాస్త్రంలోనే గాదు-ఏశాస్త్రంలోనో కూడా పరిశ్రమ చెయ్యలేదు. అయినా డొక్కశుద్ధి అయినవాడనే కాబట్టి ఈ ఔచిత్య విషయంలోనూ ఉపమాదోషాల విషయంలోనూ కొన్నిమాటలు వ్రాసి ఈ అలంకారదోషాల పరామర్శ ఉపసంహరిస్తాను.

తెలుగునకు—అఱకొఱలుగానైనా ఏకో పేరునకు వ్యాకరణంఅనేది కొంత (చిన్నయ్య ధర్మాన) ఏర్పడ్డదేగాని అలంకారశాస్త్రం ఏర్పడేలేదు ఇంతదాకా; అలంకారానికి ఏపెద్దయ్యగ్రంథమో మన్నుకు దొరికినా, వాటిలో ఆంధ్రవాఙ్మయాన్నంతా కూలంకషంగా గాకపోయినా దిగ్దర్శకంగానైనా పరామర్శించడమనేది బొత్తుగా కానరాదు. కేవలంకృతిపతుల గుణకీర్తనం అనేపనినీ- సంస్కృతాలంకార లక్షణాలకు తర్జుమానూ అందులో కనిపిస్తాయి, అంతేగాని ఆంధ్ర లక్ష్యాలు లేవని చెప్పినా తప్పుకాదు.

పైగా మనపూర్వకవులు వ్యాకరణానికి చూపిన ప్రాముఖ్యమును అలంకార శాస్త్ర విషయాలపై—అనగా సాహిత్యవిషయాలపై చూపనూలేదు. పురాణాల తర్జుమాతో ఆరంభమైన వాఙ్మయం చంపూప్రబంధసృష్టి దగ్గరకు వచ్చేటప్పటికి దాదాపు వెయ్యేండ్లూ నిండాయి. కాబట్టి సంస్కృతాలంకార శాస్త్రాలలో వుండే లక్షణసామగ్రి నంతా తూచా తప్పకుండా సానబట్టుతాము అనేటట్టయితే- ఆంధ్రభారతం మొదలు ఈనాటి ప్రబంధ వాఙ్మయంవరకూ ఎక్కడైనా నిలవ బడగలది లేదని దృఢంగా చెప్పవచ్చు. మచ్చుకై కొన్ని చూడండి.

(౧) తే.గీ. వహ్ని మొదలైన నిఖిలదైవత
గణంబు, తృప్తిఁ బొందుదు రిసుధాదీప్తి
యొప్పు[illegible]డో ఆక్షేపణ. ఉత్తుంగ కల్యాణ
గృహమునందు, పాలతి; అభ్యాగతులు
తృప్తిఁ బొందునట్లు.'— (శ్రీనాథుడు.)

ఇందు సుధాదీప్తి కల్యాణగృహము-అనేవి భిన్నలింగములూ అభ్యాగతులూ దైవగణంబు తృప్తినొందుదురు- అనేచోట భిన్నవచనమూ కలదుగదా!

(౨) 'తామరపాకు నీరువలె తల్లడమందిరి పౌరు లంతయుఁ.' —(హరి.)

నీరు- పౌరులు అనే ఉపమానోపమేయములు భిన్నలింగములును భిన్నవచనములును కావా? కానివో గతియేమి?

(3) 'ప్రాసలలో దారంబుపనిది సరిమున లోనన్, మెలఁగడు పురుషుఁడు దొరకుట...' —(పారిజాతా.)

ఇందు దారంబు-పురుషుడు (ఉపమానోపమేయాలు) నపుంసకంలో పుంలింగంలో వున్నవికావా? కనుక అల్పాల్పదోషాలు అయిన భిన్నవచనభిన్నలింగత్వాదులు దోషాలుగా ఆంధ్రకవులు [అంటే కేవలం గ్రాంథికాంధ్రకవులే - నవ్యకవులు కారు -] ఏర్పరచుకో లేదనీ, అదే ఆంధ్రకవిత్వసంప్రదాయం అనీ మనం అనుకోవలసి వస్తుందికాదా?

అయితే —'అనౌచిత్యాదృతే నాఽన్యద్రసభంగస్య కారణం, ప్రసిద్ధౌచిత్యబంధస్తు రసస్యోపనిషత్పరా'—అనేకారికవిషయం ఏమిటి అని ప్రశ్నించవచ్చు. నిజమే, ఈకారికలో పేర్కొన్న అనౌచిత్యం అనేది ప్రస్తుత తృణకంకణంలో వారు ఉద్ఘాటించినప్రదేశాలలో ఎక్కడా పట్టలేదు సరిగదా పైగా ఆంధ్రకవిలోకంలోనూ ఆంధ్రవాఙ్మయప్రపంచంలోనూ ప్రసిద్ధమైన ఔచిత్యబంధమే ఇందు కానవస్తూ ఉన్నది.

కేవలం ఇంతమాత్రమే కాదు. 'అనౌచిత్యాదృతే—అనేకారిక చెప్పిన ఆలంకారికులే'— 'శ్లో. న లింగవచనే భిన్నే న హీనాధికతాఽపి వా, ఉపమాదూషణాయాఽలం యత్రోద్వేగో న ధీమతాం'—అని సహృదయహృదయాలకు ఉద్వేగం కలిగింపనంతవరకూ లింగభిన్నత్వం గానీ వచనభిన్నత్వం గానీ హీనౌపమ్యం గానీ అధికౌపమ్యం గానీ దోషాలు ఎంతమాత్రం కావు-అని చాటుతూవున్నారు.

ప్రస్తుత మీ తృణకంకణంలో—సుప్రసిద్ధాంధ్రకవుల సంప్రదాయాన్ని బట్టి చూచినా, లేదా మహాకవి దండిపండితుడూ పదలాలిత్యానికి భావసంపదకూ పేరెన్నికపొందిన వాడూ 'త్రయోగ్నయస్త్రయోవేదాః'-అన్న సాహచర్యంతో 'త్రయోదండిప్రబంధాశ్చ'-అని శ్రోత్రియత్వానికీ పావిత్ర్యానికీకూడా ప్రసిద్ధి నార్జించినవాడూ అయిన దండికవి కావ్యసౌభాగ్యాన్ని నిలవరించడాన్ని బట్టి చూచినా, — ఏ విధమైన అలంకారదోషాలూ లేవని చెప్పవలసి వస్తున్నది. ఇది అలంకారదోషాల పరామర్శ

౫. అర్థదోషాలు

ప్రకృత విమర్శనంలో శ్రీ శాస్త్రిలుగారు అర్థదోష వ్యాకరణదోష పునరుక్తిదోషాలను వాటిన్నింటినీ చేర్చి అర్థదోషాలు అనే శీర్షికలో ఉదాహరించి చర్చించారు. అయినా మధ్య మధ్య అన్వయదోషాలు శబ్దదోషాలు మొదలయినవి కూడా కలుపుతూనే వచ్చారు. వాటిని విడగొట్టి జవాబు చెప్పడానికి వాకు వీలు కాలేదు. కనుక నేనూ వారు నడచిన మార్గంలోనే నడుస్తూ ఈపరామర్శ సాగిస్తూ ఉన్నాను.

అర్థదోషాలు ఉపక్రమిస్తూ-ఈ గ్రంథంలో ముప్పాతిక మువ్వీసం ఈశీర్షికక్రింద ఉదాహరించవచ్చునీ, గ్రంథవిస్తరభీతిచాత కొద్దిగా వ్రాస్తామనీ అంటారు. ఒక్క ఈగ్రంథాన్నే కాదు-ఏగ్రంథాన్నైనా సరే!—ముప్పాతిక మువ్వీసమే కాదు-పైగా ఇంకో మూడుకాళ్ల మూడు పెఱలదాకా - అంటే ముప్పాతికా మువ్వీసాల మూడుకాళ్ల మూడుపెఱలవఱకూ కూడా, దోషజ్ఞులవడం మూలాన వారు ఉదాహరింపాగలరు, దోషాలుగా నిరూపింపాగలరు. అందు కేమీ సందేహం లేదు. నేను విశ్వసిస్తాను. ఆశక్తి వారి కున్నది.

వారు చేసిన ఈవిమర్శనాన్ని అంత సాకల్యంగా పరామర్శించేవోపికా శక్తీ నాకు లేనిమాట నిజమే. అయినా అడుగువేశాను గనుక ఎల్లాగో ఓపిక తెచ్చుకొని పరామర్శిస్తాను. ఎక్కడైనా పరామర్శ సరిగా చేయలేకపోతే - అది నా దౌర్బల్యాన్ని గూచిస్తూందేగాని అన్యథా కాదు అని మనవిచేస్తూ 'హరిః ఓం' అంటాను.

ఆలంకారికులు—వాచక లక్షక వ్యంజక భేదాలచే త్రివిధమైన శబ్దజాతాన్నీ వాచ్య లక్ష్య వ్యంగ్యభేదాలచే త్రివిధమైన అర్థజాతాన్నీ వున్నటులు పేర్కొంటారు. తాత్పర్యార్థం-అని మఱొకటివుందని కొందరంటారుట- కాని అదికూడా వ్యంగ్యార్థంలో అంతర్భూత మైనదేకాని మఱొకటికాదనిఅంటారు. వ్యంగ్యమునకే నామాంతరం ధ్వని అని. ఈ వాచ్య లక్ష్య వ్యంగ్యములలో నియతార్థం వాచ్యమనీ, లక్షణయా ఉపపన్నమైన అర్థం లక్ష్యమనీ, వాచక లక్షకాల రెండింటివలనా గాక, వాక్యార్థోపసంస్కారార్థమై అర్థాంతరవిషయమైనట్టిది వ్యంగ్యమనీ అంటారు.

ఈమూడింటిలోనూ వాచ్యంకంటే లక్ష్యానికీ, లక్ష్యంకంటే వ్యంగ్యానికీ కావ్యప్రపంచంలో ఉన్నతస్థానం అనేది పెద్దలు ఎఱుగనిది కాదు. కాబట్టే సరసకవితా చక్రవర్తులు అయిన పెద్దలు కావ్యప్రపంచంలో కావ్యార్థం అభిధావ్యాపారాలు దాటి లక్షణావ్యాపారాల్లో ఎంత విహరింపగలిగితే అంత—కావ్యార్థం మధురంగా వుంటుం దని సెలవిస్తారు.

నవ్యకవులు ఖండకావ్యాలనే హెచ్చుగా వ్రాస్తున్నారు. వాటిలో విలక్షణమైన పరిభాషలో- రసోపస్కారక మైనట్టీ ఉత్తమోత్తమమైనట్టీ-ధ్వనిమార్గాన్నే వారు అనుసరిస్తున్నారు. వారేర్పఱచుకొన్న రచనలోని పరిభాషాక్రమం ఒకరీతిగా చూస్తే సుతరాం కొత్తదిన్నీ ఇదివఱకు మనవారికి అలవడనట్టిదిన్నీ అనేమాట నిజం. నవ్యుల సంప్రదాయం ఏమిటో అవగాహనం చేసికొందామనే వోపిక నేటివిమర్శకులలో చాలామందికి లేదు. ఏమంటే- వారు- ముమ్మందుగానే ఏదో ఒక అభిప్రాయం స్వకపోలకల్పితంగా తయారుచేసికొని గానీ, లేదా తమకు పరిచయమైవున్న లక్షణశాస్త్రాలు నిఘంటువులు మొదలయిన కొలతబద్దలతో కొలిచిగానీ సరిపెట్ట వూనుకొంటారు.

సారస్వతీయుల దుర్భాగధేయఫలితంగా ఈ విమర్శనంకూడా ఆమార్గంలోనే నడిచిందనడానికి విచారపడుతూన్నాను. రసస్వరూపాన్నీ వ్యంగ్యస్వరూపాన్నీ దిగ్దర్శనప్రాయంగా సూచించడానికి సాధ్యమవుతుందే గాని 'అత్రేత్థంవర్తతే'—అని చేత్తో పట్టి తెచ్చి పసవేయడానికి ఎంతటివాడికీ సాధ్యంకాదు. ఈ కారణంచేతే తత్స్వరూపాన్ని ఆశాస్త్రకర్తలు సహృదయహృదయసంవేద్య మని వర్ణిస్తారు.

ఇప్పటికే ఈ ప్రస్తావన చాలా పెఱిగిపోయింది కాబట్టి—అర్థదోషాలు అనే శీర్షిక క్రింద వీరిచ్చినవిమర్శనాన్నీ నాపరామర్శనూ చిత్తగించేవేళల్లో పాఠకులు సహృదయతకు భంగంకాని కటాక్షప్రసారం దయచేయుచవలెనని ప్రార్థిస్తాను.

పసినిమ్మపండు చాయల పద్యం — ఇందులో పసినిమ్మపండుచాయలతోనే గతార్థం అవుతూవుంటే కుందనపుపదం పునరుక్తి—అని ఆక్షేపణ. నిమ్మపండుచాయ-కుసుమిస్తూవున్న వయస్తారుణ్యాన్నినీ, కుందనపుకాంతి ఆజన్మనిసర్గమైన లావణ్యాన్నినీ సూచిస్తవి గనుక పునరుక్తిలేదని సమాధానం. ఇట్టిదే పెద్దన్నగారి- 'కమ్మనివిందనంబు కసుగందనిమేను' అనేదికూడా. కవికులగురువు కాళిదాసుగారి-'పుష్పం ప్రవాళోపహితం యది స్యాన్ముక్తాఫలం వా స్ఫుటవిద్రుమస్థం-'అనేదిన్నీ.

కన్నెగేదంగిచెండు—

నాయికాస్వరూపసౌభాగ్యాన్నీ స్వభావసంపత్తినీ సామాన్యంగా కవులు వర్ణించుట కద్దు. ఈకవికూడా అట్టిదే చేయుచున్నాడు. పసినిమ్మపండుపద్యంలో— దేహచ్ఛాయావయోవికాసములూ, దీనిలో ఆకారపైలక్షణ్యమూ వివక్షితాలు అవుతున్నవి. బక్కపలచనికోలశరీరములతో కొందఱు అందము ఉంటుంది. మఱికొందఱు అందము తగిన అంగసౌష్ఠవం బొద్దుశరీరములతో ముద్దులు మూటగడుతూ వుంటుంది. ఈనాయిక రెండవరేఖకు చెందింది. గేదంగిచెండురేకులు ఒత్తుకొని బొద్దుగా వుండటంలో ఏ అందము కలదో అది

రే ఈ నాయికలో వున్నట్లు కవి చిత్రించాడు. సహృదయులు దీనిని భావిస్తే— ఈ రసాభాసాలకు ఏమాత్రం అస్కారం వుండదు.

నగ లేవి లేక—

నగలు ఏవీ ఆమెకు లేవనే వాడుకలో— మిక్కిలిపరిమితంగా నగలున్నవనే అర్థం. అంతేగాని మంగళసూత్రంసహా తెంచివేసుకున్నదనే అర్థం రాదు, చెయ్యకూడదు. సొమ్ములు లేకున్నా అందంగానే వున్నదని చెప్పడం ఆలంకారికుల్లో మాధుర్యమనే గుణంగా ఎన్నుతారు. నగలేవీలేక అనేవాడుకకు పరిమితాభరణతను అర్థంగా తీసికోకపోతే—ఈ కవిపద్యానికి ఏమిగాని ముద్దుపలుకుముచ్చట్లకు ప్రసిద్ధికెక్కిన ముక్కుతిమ్మన్నగారి పద్యానికి 'మాసినచీరగట్టుకొని మానసుతోడ నిరస్తభూషయై' అనేదానికి కూడా ఈ ఆక్షేపణ వర్తింపజేయవలసి వస్తుంది. వర్తింపజేస్తామంటారా ?—తథాస్తు.

చెమ్మట ముత్యాలసరులు—

ఇవి కంఠమున పైటవేసికొని వుండగా ఎట్లు-కనిపించా యని జాణతనపుప్రశ్న. ఆమె ధరించింది జిలుగుకలంకారీచీరె. అనగా పల్చనిదికాబట్టి అని సమాధానం మృదువుగా. అంటే-మహాకవి కాళిదాసుగారికి 'క్షామక్షామకపోల మానన మురః కాఠిన్యముక్తస్తనం' అవగతమైనట్లే. నగలుధరింపదగినస్థానాలు- కర్ణములు కంఠము కరములు కాను నాసిక శిరము అనిన్నీ-ఇందులో ఒక్కకంఠంలో తప్ప తక్కినస్థానాలలో ముత్యాలసరులు ధరించడం వినలేదనీ అంటారు శాస్త్రులుగారు.

నిజమనే వారిమాట నమ్ముతాను. అయితే వాఙ్మయప్రపంచంలో —'పృథుల మౌక్తిక శోభినాసాం' అని ఇత్యాదిగా బహుళా వర్ణనలు కనిపిస్తాయి. పోనీ కనీకనపడకుండా వుండేమో అనుకోవడానికి ఈ వర్ణనలో కవి పృథులమౌక్తిక-మంటాడే. ఈనాటి దారిద్ర్యసంపన్నమైన మన యీ ప్రపంచంలో లేకుంటే లేకున్న నేమి కవి-కావ్యం-వీరిప్రపంచంలో-ముద్దులు నురిసేటి ముత్యాల శాటం కాలూ ముత్యాల పాపటసరాలూ ముత్యాల భుజకీర్తులూ వున్నవి. వెదకిచూస్తే నాడు ముత్యాలశాలలుకూడా కనిపిస్తవి. వీటి అన్నింటికీ మఱి ఏందారి ?

పదియునాల్గు వసంతాల పద్యం :—ఇందు ప్రధానమైన ఆక్షేపణ-పునరుక్తి దోషంకంటే సారస్యం వుందా అనేది. పదునాల్గుసంవత్సరాల యువతిని గూర్చి తద్వయస్సంసూచకాలయిన పదాలు వాడలేదనీ అనేది రెండో ఆక్షేపణ. పూర్వకవులు వాడారని సమాధానింపకుండా, భావకవులు కదా పూర్వకవుల మార్గం ఏల త్రొక్కవలె అనేది మూడోది. మోహన స్నిగ్ధ ప్రభృతిపదాలు భావకవులకు జిరాయితీకాబోలు—అనేది నాల్గో ఆక్షేపణ.

వీటిలో మూడోదానికి ఇదివఱకే సమాధానం చెప్పాను. లలి-సరవి ఇత్యాదులు పూర్వకవులు హెచ్చుగా వాడుతారు. నేటివారు మోహన స్నిగ్ధ ప్రభృతులను హెచ్చుగా వాడారు; వాడుతూవున్నారు. కాబట్టి జిరాయితీ అని ఆక్షేపింప నక్కఱలేదు. కాని కాస్త ఆలోచించి చూస్తే నుడికారపు సొంపు భావగాంభీర్యముగా ఉన్నకోట ఉభయత్రా ఉన్నది. లేకుంటే అసలు లేదు.

కవులు కావ్యాలలో స్వోద్దిష్టమైన భావాతిశయం సిద్ధింపజేసికొనే నిమిత్తం లలితలలితాలయినపదాలు కూడి రచన చేస్తారు. దీనిని పాకము లనడం వాడుక. ద్రాక్షాపాక నారికేళపాకాదులు సహృదయు లందరూ ఎరిగినవే. ఇంకా ఎక్కువ పాకాలు కావలసివస్తే రాజశేఖరకవి కావ్యమీమాంస చూడండి. అందులో సాధారణాలంకార గ్రంథాలలో లేనిపాకాలు చాలా వున్నవి. శృంగార రసమనేది చాలా సున్నితమైనది కావడం మూలాన — తఱుచుగా ఆకవులు ఆరసవర్ణన సందర్భంలో అతిమృదువులు-అనగా కోమలము లయిన పదాలే వాడుతారు. విద్యానాథ మహాకవి ద్రాక్షాపాకోదాహరణంగా శృంగార రసమును చిప్పిలజేసే శ్లోకాన్ని ఒకదానిని వాడినాడు. ఆశ్లోకం ఇదీ.—

శ్లో. స్మరస్మేరాన్ మందస్మిత మధుర సౌరభ్యసుభగాన్, మనాగ్వ్రీడాలోలాన్ ప్రణయరసకల్లోలభరితాన్, కృతానేకస్కంధాన్ మనసిజ సహస్రాణి సృజతః కటాక్షాన్ వామాక్షీ కిరతి పరితో రుద్ర నృపతిం.'

వ్యాఖ్యాత భావప్రకాశనుండి ఇక్కడ స్మేరము, మధురము, స్నేహము, ప్రణయ రసకల్లోలాలు, కటాక్షాలు మొదలయినవాటికి చక్కని వివరణములు వ్రాశాడు. దర్పణాది గ్రంథాలలో కూడా వీటికి ప్రత్యేకబోధకమైన పరిభాష ఉన్నది. దాన్ని వివరించడం ఇక్కడ ప్రధానం కాదు. స్థూలముగా చాలదు అని మనవి చేస్తాను.

కాగా పదునాలుగేండ్ల యువతిని చెప్పేటప్పుడు సీమంతిని పడతి గరిత — వంటి పదాలు ఉచితం కావనీ తరుణి యువతి కోమలి వంటిపదాలు వాడవలె ననీ అంటారు. నిజమే ఎవరు కాదంటారు. ఆంధ్రకవుల్లో ప్రాయః —అదికాక, ఆదికవి యంతటి ప్రశస్తిని గడించినవాడుగా అయిన నన్నయ్యగారు — గరుడునిచేత, అతని తల్లిని సంబోధింపజేస్తూ—

'ఉ. ఆయుతపక్ష సంపదాతి నక్కల సైలను
లెల్ల నుగ్గుగాఁ జేయు... నాకు నీపనిం
బాయక... నాకిం బడల్, సేయను నేమి
కారణము ? చెప్పుము దీని బాగుగాకు
నవా!' — అని చెప్పారు.

నన్నయ్యగారి యీపద్యంలోనివ -పదునాలుగేండ్ల యువతిమాత్రమే కాదు సరిగదా క్రుడితో బాటు కశ్యపునికి సతియై ఆరాధించింది. పెద్దకొడుకు శాపంవల్ల ఏనూ రేండ్లు సవతిదాస్యానికి పాల్పడి పంచశతవర్షాలూ నిండినపిమ్మటే గరుత్మంతుణ్ణి కన్న -మహాతల్లి ! అట్టి యీయిల్లాలిని కొడుకేమని సంబోధించాలెనో ?

మఱి యీ నెక్కిరింపులకేమిలెండి ! ప్రతీ విషయంలోనూ - తాటిచెట్టెక్కే వాడిపైన తలదన్నేవాడు ఎవడో వుంటూనే వుంటాడు. ఈ విషయం ఇల్లా వుంచి దీనిలోని సారస్యం చూతాము. ఈపద్యంలో పూర్వార్ధంలో నాయికయొక్క పరిపూర్ణ బాల్యసౌందర్యాన్ని ఉత్తరార్ధంలో అంకురితయౌవనశోభా

గ్యాన్నీ వర్ణిస్తూ వున్నాడు కవి. కాగా ఇది సౌందర్యసంధివికాసాలను వర్ణించే సందర్భం. నాయిక ప్రాయమునకు తగ్గ ఇంపు సొంపులు కల దని సారాంశం. ఇట్టివర్ణనలు - శ్రీహర్షాదులు పెక్కురు చేసి ఉన్నారని కూడా మనవి.

పిమ్మట జిలుగుపూలకలంకారి చీరపద్యం—

ఇందు చీర జాఱ అనుపదమును తీసికొని చీర ఊడుచుండగా - అని అర్థం చేసి కొంత గ్రంథం నడిపారు శాస్త్రిలుగారు. అంతటి అవసరం ఏమీ ఇందు కానరాదు. చీర జాఱు కుచ్చెళ్లు - అనగా జీరాడునట్లున్న చీరకుచ్చెళ్లు - అనికాన్నీ, చీర-జాఱగ అటు నిటు జరుగగా అని కాని అర్థం చేయవచ్చు.

పోతన్నగారి - పైనున్న పచ్చనిపటము జాఱుటఇట్టిదే. మఱిన్నీ ఇంకొకకవి తాలూకు గూనవేగమున బయ్యెదకొంగు సడలిన - అనే దిన్నీ ఇట్టిదే. సప్తమునకు శ.ర. జాఱినది అని అర్థం చెబుతుంది. జాఱుకు జాఱు అర్థం చెబుతుంది. అందుచేత ప్రస్తుతఅర్థమే జాఱు అని అనుకోవచ్చుకదా! అనుకోనుంటే -'ప్రస్తాంసా వలిమాత్రలో హి తతలా' -అన్నప్పుడు ఘటోత్క్షేపణం [కుంభ యొత్తడం] వల్ల ఆమె బాహువులు ఊడిపడిపోయె నని అర్థం చెప్పవలసిరాదా? కనుక చీరకట్టులో ఆంధ్ర స్త్రీలకుండే నేర్పునే ఈకవి పైమాటచే సూచించెనని తలుస్తాను. జాఱుకు ఊడిపోవడం అనే అర్థానికి గ్రంథప్రమాణం వీరు ఇచ్చారు కారు.

ఈ పద్యంలోనే - కాలికడియాలు మలపుకొనుచు - అనేచోట, పూర్వం నగలేవీ లేవన్నారనీ ఇక్కడ కడియాలు పెట్టారనీ- ఏ అవయవాలకూ నగలు లేకుండా కాళ్లకడియాలు ఉండడం సహజసౌందర్యమా ? అనీ, అట్లయిన నవి కర్ణునకు కవచకుండలాల్లాగా సహజాలా? అనీ ఆక్షేపించారు. నగలేవిలేక అనడానికి పరిమితాభరణత కవిఉద్దేశమనీ, - అద్ది సాధారణంగా ఇది - 'అభూషణేఽపి రమ్యత్వం' - అనే మాధుర్యాన్నీ వ్యక్తం చేస్తుందనీ ఋనవి చేస్తాను. కాళ్లకడియాలు మాత్రమే సహజసౌందర్యం అని ఈకవి అని వుంటే వీరు ఆక్షేపించవచ్చు. పోనీండి - కర్ణునికవచకుండలాలు సహజాభరణాలుగా అయితే కావచ్చుగాని సహజసౌందర్యం అవుతుందా ? శాబ్దికులూ ఆలంకారికులూ గదా చెప్పండి తాము అని వీరిని అడుగవచ్చునా? ఊహాప్రపంచంలో తిరుగుతూ ఈ ఎకసక్కేలు ఎందుకు ?

ఆనీలాలకయొక్క పోకనీడకు జనియెన్—

అనేపద్యంలో జాముప్రొద్దువేళ చల్లదనానికై పోకనీడను ఆశ్రయించునా రుందురా?- అని ఆక్షేపణ చేశారు. ఇది సంఖ్యాపూరణార్థమై చేసిన ఆక్షేపణగా తోస్తున్నది. ఏమంటే- ఈపద్యం (౧౪) తర్వాతే కవి-

గీ. క్రిక్కిఱిసియు కొమ్మలాకల నెక్కి చలువ,
  లుట్టిపడు నీడ పందిళ్లు గట్టుచుండ-

అని వర్ణిస్తున్నాడు. విమర్శకు లూహించి నట్టి 'జాముప్రొద్దువేళ చల్లదనానికై పోకనీడను ఆశ్రయించడమే'-ఇచ్చట కవికి అభిప్రేతంగా వుంటే- చలువ లుట్టిపడునీడ పందిళ్లు గట్టుచుండే వృద్ధవృక్షాన్ని వదలి ఈ పోకనీడకు ఎందుకు రావాలె? అలాంటి వృద్ధవృక్షగతమైన చలువ లుట్టిపడునీడను భావించేకవి- ఈపాటి- అంటే నిదాఘకాలంలో జాముప్రొద్దువేళ చల్లదనానికై పోకనీడ నాశ్రయించేవా రుండరని భావింపజాలడా? కాగా-ఇక పెద్దన్నగారి నునుబోదెలో ఏమంతగొప్ప సారస్యం ఉందని ఈకవిని దానిని చేర్పమంటారు విమర్శకులూ? తత్వం ఏమో బోధపడదు.

నాయిక తన అందాల రవళి విని వచ్చిన వారిణమును, ప్రేమార్ద్రమైన మనసుతో ముద్దాడి కేలిచ్చి పిలుచుకొనుచు నలవోకగా పోకనీడకు చనియెను- అని ఇట సందర్భము. అంతేకాని చల్లదనానికై పోలేదు. అట్టిసూచనైనా కవి చేయలేదు. ఈవిమర్శనలోని అర్థకల్పన అంతా శాస్త్రిలుగారి అచ్చం- (స్వ) ప్రతిభోన్నీతమే కాని వేఱుకాదు. అసలు పుస్తకంలో ఉన్న 'నీడకుజనియెన్' అన్నదానికి నీడ నాశ్రయించె నని అర్థం చేస్తారు శాస్త్రిలుగారు.

బావికి చనియెన్ - అంటేకూడా- బావి నాశ్రయించెను- అని అర్థం చేస్తారా? ఒకవేళ చేస్తామనే అంటారా అప్పుడు చేసే దేముందీ? చిత్తం-అని ఊరుకోవడమే నాలాంటి వారిపని. నిజం చెప్పవలసివస్తే ఇచ్చట నీడ సమీపమున కని అర్థం.కిన్ కున్-లు చిన్నయ్యగారి ఆదేశం ప్రకారం దిగ్దూరాంతిక వాచకపరములు కాగా సమీపమున కని ఫలితార్థం ఏర్పడుతుంది.

స్కంధకూలంకషపద్యము—

ఇందులో స్కంధకూలంకష మన్నమాట తీసికొని ఇది నిదాఘకాలమునందలి నదులకు వర్తింపదనీ కూలపదం వ్యర్థమనీ అపార్థం ఇస్తుందనీ ఒక ఆక్షేపణ. స్కంధమును తాకి తాకక- అన్నజాలునీ తాకితాకకలాంటి పదాలు ఈ కవిసంప్రదాయాలు కదా అని రెండో ఆక్షేపణ. పాడుపుసాన అన నర్థమేమి?- అని మూడో ఆక్షేపణ. పూలకొమ్మల నిండిన శాఖయేమి? పూలగుత్తులతో నిండిన- అంటే అంతకన్న సారస్యముకాదా? పునరుక్తి పోవునే- అనేది నాలుగో ఆక్షేపణ. ప్రాగభిముఖంకంబె -కేవలం అభిముఖం అని గానీ లేదా ప్రాఙ్ముఖం అనడం గానీ ఉచితతరమని ఒకసవరణా వంతెనజాగిపోవు అనుచోట 'గా' ఉండడం లెస్స-అని మఱోసవరణా ఉన్నవి.

మొదటి ఆక్షేపణగా వున్న- స్కంధకూలంకషం అనేచోట నదీప్రవాహాలను చెప్పే సందర్భంలోనే కూలశబ్దంగానీ,కూలంకషశబ్దంగానీ వాడవలెనేగాని ఇతరత్ర వాడగూడదూ-అనే శాస్త్రిలుగారి అభిప్రాయంగా వుంటే- ఈనియమాన్ని మహాకవులు చాలామంది ఉల్లంఘించినవారు అవుతారు. శ్రీహర్ష కవి-'కులాచలకూలేషు విలుత్య తేషు తే-' అని నదీసందర్భంలో కాకుండానే ప్రయోగించాడు కూలశబ్దాన్ని.

వ్యాఖ్యాతలలో అగ్రేసరులని ఎన్నికగన్న వారొకరు తనవ్యాఖ్యానాలలో ఒకదానికి కూలంకష-అని పేరుపెట్టుకొన్నారు. లోకంలో కూలంకషపాండిత్యం అనే వాడుక కూడ వున్నది. కాబట్టి ఇది లక్షణార్థబోధక

శబ్దం; కాగా శాస్త్రిలుగారు సెలవిచ్చిన— స్కంధకవమనే అర్థమే వస్తుంది. అప్పుడు వ్యర్థమూ కాదు, అపార్థాన్నీ ఇవ్వదు. శాస్త్రిలుగారి తాకితాకకలు ఇక్కడ తాకవు. చేసిచేయక రోసిరోయక ఇత్యాదులు ఆయా సందర్భాలలో రసపుష్టికై ప్రాచీనులూ వాడారు, ఈ కవీ వాడాడు.

పాడుపుసాన—క్రిందనుండి నీరు పాడుచు రానివచ్చునట్టిసానను పాడుపుసాన అంటారు. ఇట్టివి సాధారణముగా అంతర్వాహినులను ఇసుకనేలల్లో ఉంటవి. కాగా త్రవ్వినకూట కాలువసాన—అని అర్థము. శ. ర—అర్థాలు ఇక్కడ పట్టవు. ఇది లోకపువాడుకలోని పదము. కనుక ఇచట నామకరణమూ లేదు మహోత్సవమూ లేదు. ఆ ఆశ పెట్టుకోనూ అక్కఱలేదు.

పూలకొమ్మల నింపుసొంపులు వహించు శాఖ—శాఖ అంటే పెద్దకొమ్మ. కొమ్మ అంటే చిన్నరెబ్బ. పూలు పూచినచిన్నరెబ్బలతో కూడి ఇంపుసొంపులు వహించే పెద్ద కొమ్మ—అని సాధారణంగా ఏర్పడే అర్థం. పూలసుత్తులతో నిండినశాఖ అనకూడదా.—అంటే అనకూడదనే చెప్పవలసి వస్తుంది. పెద్దకొమ్మలకు పూలసుత్తులు పుట్టవు. రెబ్బలకే అవి అంకురిస్తవి. ఏమంటే—అవి లతాంతాలుకదా! పైగా శాఖాపదపు సాహచర్యం వల్ల పూలకొమ్మ లనేచోట పైనచెప్పిన—అర్థం వస్తుంది. ప్రాఙ్ముఖ-ప్రాగభిముఖశబ్దాలు రెండూ సాంప్రదాయికపదాలే. అందులో ఎట్టి భేదామూడ లేనేలేదు. వంతెనజాగిపోవులో గా—ఉండటం లెస్సే. అది లేనందుచాత వచ్చే లోస్స—ఏమీ లేదు. క్రియావిధేయవిశేషణాలమీది అన్నంతమైన అనుధాతువుకు (అనగా గాక్యకు)లోపం విభాషగా వస్తుందని ప్రౌఢవ్యాకరణం చెబుతుంది. ఉదాహరణాలు ఆయనే చాలా ఇచ్చారు చూడండి. (ప్రౌ. క్రి. ప. ౨౨ సూ.) పైగా

పందెసాగినకాలది—ఇక్కడ సందెసాగిన కాలదికి సందె గడచిన కాలది—అని అర్థము తప్పి మొత్తంమీద చీకటిపడినకాలది—అని అర్థం చేశారు. కథ చీకటిపడేదాకా రాలేదు గనుక సందెడాసిన కాలది అంటే సారస్యంగా ఉంటుందంటారు. సందె, సాగినకాలది—దీర్ఘమనుకాలది- అనికూడా అర్థం చేయవచ్చు. మిక్కుటమైన మనోభాగముతో సమావేశమైన వారికి ఆసందె దీర్ఘమనుచున్నట్లు కానవచ్చును —అన్నధ్వనిఇందున్నది.

పాడుపుటేటిమెలపు-జాగుప్రొద్దువలపు:- ఇందు పాడుపుటేటిమెలపుల్లో మెలపూ జాజుప్రొద్దువలపూ తీసివేసి-ప్రకోపపవనం- అనమంటారు. అట్లా అనకపోతే అది అర్థహీనమైన అనుప్రాస అవుతుందంటారు. ఇక్కడ-మెలపునకు భ్రమణము అర్థము. కాయంపువలపుకన్నోయిమెలపు - అన్నలాగా. తరంగిణీభ్రమణము ఆత్మభ్రమణానికి ఉపచారము. కాగా ఆక్షేపణము నిరాధారమైనది.

లలితలావణ్య పూర్ణపూలలనచెలువము:— చెలువు అనగా అందమనీ లావణ్య మనగా కూడా అందమేననీ, కాగా-మొదటిపాదానికి చక్కనిచక్కదనంతో గూడినస్త్రీయొక్క చక్కదనమని-అర్థమనీ వెక్కిరిస్తారు. కాని దీనికి సమాధానం-పదియునాల్గవసంతాల పద్యందగ్గరే చెప్పి వున్నది. అది ఇక్కడ కూడా అనుసంధించుకోవలె నని మనవి. ఏమంటే లావణ్యశబ్దానికి ఆలంకారికులిచ్చిన అర్థం శాస్త్రిలుగారికి తెలియంది కాదు. కాగా సర్వాంగీణసముజ్జ్వలమైన తారళ్యముతో నిండారుసౌందర్యం-అని అర్థం ఏర్పడుతుంది. అద్వితీయమో సద్వితీయమో కానినా కిందులో తోచినసారస్యం ఇది.

రుచిరవేణువాళోదయ శ్రుతులు — వేణువాళోదితశ్రుతు లనిపలెనని విమర్శకుల సవరణ. అనకున్నందున రాగల ప్రత్యవాయం ఏమీ లేదు. వేణువాళములు, ఉదయముగా - ఉత్పత్తిస్థానముగా గలవి—వేణువాళోదయములు. వేణువాళోదయములైన శ్రుతులు అని అర్థంచేస్తే సరిపోతుంది. శ్రుతులు- అనే బహువచనసారస్యం ఏమిటనేది తర్వాతప్రశ్న.

అల్లసాని పెద్దయ్యగారి 'అతలంప కుసుమంబునందున్న అలతేటిరుతి కించి దంచిత శ్రుతులనీన' అనేదానిలో ఏ సారస్యమో దీనిలో కూడ నదియే. ఇక్కడ పెద్దయ్యగారి పద్యంలో తేటి ఒక్కటే. శ్రుతులు బహువచనంలో ఉన్నవి కదా! ఇక అణఁగుట వున్నది. దీని కిట గాణార్థం అభిప్రేతంగా వున్నది. గద్గదక్లాంతి అంటే— గద్గదస్వరముతో కూడిన అలసట అని అర్థము. అనుతాపశబ్దానికి ఇక్కడ పశ్చాత్తాపం అర్థం కాదు; పెన్నంటియుండు తాప మని అర్థం. కాబట్టి— సారస్యం కున్న — వైరస్యం మిన్న—అనేది విమర్శనకే ప్రాయః అన్వయిస్తుంది.

నయనసుముల మూలదుములు — మూల తెలుగనీ మూలదుములంటే దుష్టసమాసం —అనీ అంటారు శాస్త్రిలుగారు. మూల తెలుగులోనే కాదు; సంస్కృతము లోనూ వున్నది. (సం. ప్ర.) ప్రాచీ మూలే —అని ప్రయోగము. ఇట్లే పెద్దన్నగారి బాహుమూలరుచి కూడా చూడవచ్చు.

ఇక ఇక్కడ నయనమూలములనగా కనుగొలుకులు అర్థం. నయనకోణములందామా— అంటే కటాక్షాలు అర్థం కాబట్టి శాస్త్రిలుగారి కోణరుచులు వారికే చెల్లుబడి అవుతవి. కవులు ఆనందబాష్పాలను కనుగొలుకుల్లోను దుఃఖబాష్పాలు కడెకన్నుల్లోనూ ఉదయించేట్లు చెప్పడం రివాజు. తనను పెంచిన తరుణిని చూడగానే హరిణానికి ఆనందబాష్పాలు కలిగినవని అర్థం చెయ్యవచ్చు. ఇది ఇల్లా ఉండగా—ఇచ్చట నాయిక—

గీ. నయనమూలాంచలములు స్విన్నంబు లయిన
 వేల చెల్లెలా!—యీప్రాలుమాలికలకు
 కారణం బెయ్యది కఠోరకంటకంపు
 వనులఁ దిరుగవుగద చిన్నతనపు చేష్ట.

అని నగవుం బలుకులఁ గనుగొనలను ఆనందరసము గురియగా—ఆ హరిణిని లాలన చేయుచున్నది. ఇందు గల— ప్రాలుమాలికలకు కారణం ఏమి — అనడమున్నూ చిన్నతనపుచేష్టచే కఠోరకంటకంపు వనుల దిరుగవు గదా!—అనడమున్నూ — సహృదయ హృదయసంవేద్య మను నర్మవిశేషమును ధ్వనింప

జేస్తున్నవి. కాబట్టి ఇట దాన్ని ప్రస్తావించుట లేదు.

మరిన్నీ ఇచ్చట — శోణకాంతులు స్విన్నములగుట క్రొత్త అనిన్నీ భావకవులదృష్టులకే ఆస్వ్వన్నత గోచరిస్తుందనీ వెటకారము చేశారు. రుచు లంటే కాంతులే. కాని ఇక్కడ లక్షణయా కాంతుల కుపాదానములను స్థలము లని అర్థం చెయ్యవలసివుంటుంది. 'తెలుపేల కట్టితివి'—(పారి.) 'సందిదంపుల దశల్ సాహోనినాదం బిడక' (మను.) మొదలైన చోట్లలోవలె.

భగ్నమనోరథదోషి—దీనిలో భగ్నమనోరథత్వం దోషం అవుతుందా? దోషిపదంచాత కవి దోషికావడం లేదా—అనేది ప్రధానం. సరే కావచ్చు. అయితే దోషశబ్దానికి తప్పు అనే అర్థం ఒక్కటేనా? మరి లేదా? లేకపోయ్యేట్టుగా వుంటే అప్పుడు 'కార్పణ్యదోషోపహతస్వభావః' (గీత), 'తక్కిమాతపదోషో వాఽఉత మదనదోషోవా' (శాకుం.) 'తానే సకా ద్విజవరే మమ భాగ్యదోషాత్' (వేణి.) 'ఈ వర్షపీడా దోషంబు మక్పతిక్ భారయకుండ మానుపుక్ గాత' (కళా.)- ఇత్యాది సందర్భాలు వచ్చినచోట్ల అంతటా - ఆ అర్థమే చెప్పితే రుచిరంగా వుంటుందా? వుంటే –'ఆతపదోషః'- ఆతపజనితసంతాప మని ఇత్యాదిగా వ్యాఖ్యాతలు అర్థాలు వ్రాస్తారేమి? వారందరూ దోషులు అనుట వల్లనేనా? – కాబట్టి భగ్నమనోరథదోషివనుమ – అంటే భగ్నమనోరథత్వం చేత ఏర్పడ్డ వికృతికలదాని వై అని అర్థంచేస్తే చాలు ఇక్కడ. 'దుష వైకృత్యే'-ఉన్నదికదా!

శావకినలీలా సు ధా ద శ పు టం బు—

దీనికి బుద్ధిబద్దలు గొట్టుకొన్నా అభిప్రాయం తెలియడం లేదంటారు శాస్త్రిలుగారు. అంతటి వాగాయిత్వం చూపవలసిన అవసరం లేదు ఇక్కడ. కావలసిందల్లా శాంతమే. "నీలీల అనే అమృతపుకొన్న-నాసంబంధమైన ప్రణయపుతునకలనే లేసెముక్కలను వదలుచూ వున్నది ఈ విపరీతం చూడగా విరక్తియే కన్నీళ్లు వదలుచున్నట్లు ఉన్నది-అని దీనిభావం. స్త్రీప్రేమ సుధాతుల్యంగా చెప్పడంమూలాన తత్సాత్త్విక భావమున్నూ తీరువ ప్రణయం మధువుగా రూపించడంమూలాన తద్రాజసికస్వభావమున్నూ ఇందు సూచితము లవుతున్నవి. భంగ–కణ పదాలు రెండున్నూ సాభిప్రాయాలు.

దేశకాలపాత్రములు— ఇందు దేశకాలపాత్రము లంటే ఏమనీ దేనితో అన్వయం – అనీ అంటారు. ఇది చాలవాడుకలో ఉన్న పదమే. దీనికి – క్రమమని అక్రమంబని - అన్నవాటికి వలెనే తాళుకొంటి – అనుదానితో అన్వయము అగుచునే ఉన్నది.

ఎదగ్రుశించెను నీయరుంతుదవియోగదహన దండహ్యమానము: — అరుంతుదవియోగమంటేనే చాలుఅనీ, దాన్ని దహనంగా రూపించడం అనుచితమనీ ఆక్షేపణ వకటిన్నీ, అరుంతుదవియోగశల్య మంటే అర్థసారస్యం మెండనీ సవరణ వకటిన్నీ దీనిలో చేశారు. దండహ్యమానమంటే మిక్కిలీ కాలిందనిన్నీ అల్లా కాలితే భస్మం అవుతుందనీ మూడో ఆక్షేపణ. కాగా అసమంజసం ప్రకృతివిరుద్ధం అని వివక్షకు రెండుదోషాలు తేల్చారు.

'అరుంతుదస్తు మర్మస్పృక్'అని అమరమే వున్నది. ఆయములు సోకే మాటలువగైరాలన్నీ ఈ అరుంతుదముల్లో చేరతవి. శల్యాదులే కావలెననే నియమం లేదు. దండహ్యమాన - భృశార్థమున యఙ్ప్రత్యయమట. (పాణిన్యాచార్యులు గర్హ్యార్థమంటాడులాగుంది.) అసహ్యంగా కాలిం దని నియతం. అవునుకాబోలును. ఒకవేళ అల్లాగే అర్థం అయినా - నీరసమైన వస్తువే కాలి బూడిద అవుతుందే కాని సరసమైనది కాదు. ఇచ్చటి ఎద సరసను. అయినా దోషమే అందులేని మహాకవి భవభూతి చెప్పిన—

'జ్వలయతి తనూ మంత ర్దాహః కరోతి న భస్మసాత్.'

అనేదిన్నీ, ముక్కుతిమ్మన్నగారు చెప్పిన 'శోకదవానలంబుచే గాసిలి యేడ్చె'—అన్నదిన్నీ ఈదోషంక్రిందికే రావలసి రాదా? కాబట్టి ఇక్కడ వృధాగా చేసిన ఆక్రోశపు ఆడంబరత్వం తప్ప అనౌచిత్యమూ లేదు; ప్రకృతివిరుద్ధతా లేదు.

గుణలతలపద్యం—ఇందులో లతలు శోభలను పూచునో లేక పువ్వులను పూచునో అనేది ప్రధాన ఆక్షేపణ. గుణాలయందులతాత్వాన్ని ఆరోపించినప్పుడు శోభలదగ్గఱ పుష్పత్వం ఆక్షిప్తం అవుతుంది[రూపకబలంవల్ల]. కాగా, తన గుణలతలు పూచినట్టి (పువ్వు) శోభలా- అనేలాగు, చిఱునవ్వు వెన్నెల –వెన్నెలవంటి మందహాసము చెండ్లు-విసరగా-అని అర్థంఏర్పడుతుంది. ఇట్టి రూపకమర్యాదలు శాస్త్రిలుగారు ఎరగనివికావు అని నమ్ముతూవున్నాను.

తనమనోలీల—మనోలీల-క్రీడాప్రాయమైన మనశ్చేష్ట. పలుకుబంతులు-మాటల వరుసలు, పూలపాలు – తేనె, (చెఱకుపాలవలె– వ్యావహారికము.) కాగా, ఇపు డర్థమేర్పడుతుంది.

విడిచి విడువని మౌగ్ధ్యము—అంటే-మౌగ్ధ్యము మెలమెల్లగా విడుచుచున్నదనీ, లజ్జ పొడసుచున్నదనీ అర్థంచేసి- ముగ్ధాలక్షణం పేర్కొని పరిహసిస్తారు శాస్త్రిలుగారు. పైగా ప్రకృతివిరోధదోషం అంటారు. మౌగ్ధ్యానికి ఒక ముగ్ధానాయికాత్వమేనా అర్థమూ? అల్లాగైతే ఈక్రింది సందర్భాలలో అంతటా ఆ అర్థమే చేయవచ్చా?-(౧)'అయమాచర త్యవినయం ముగ్ధాసు తపస్విక న్యాసు' (శాకుం.)'(౨).హరిరిహ ముగ్ధవధూనికరే విలాసిని విలసతి కేళిపరే', (౩) 'వియోగో ముగ్ధాక్ష్యాః స ఖలు రిపుఘాతావధి రభూత్'— ఇత్యాదులు చాలా వున్న వింకానూ. కనుక మౌగ్ధ్యశబ్దానికి ఇక్కడ అమాయకత్వం అర్థం చేయాలె.

విశ్వాసబాష్పము — విశ్వాసబాష్పాలు క్రొత్తవి అనీ, పాశ్చాత్త్య దేశంనుండి దిగుమతి అయిన వేమో అనీ అంటారు. ఈ ఆక్షేపణకేంగాని ఉవ్వటమహీధరుడి దేవీస్తవంలో ఈ క్రిందిశ్లోకం చూడండి. ఈయన మాధవాచార్యులలాగానే వేదానికి భాష్యం చేశారు.

శ్లో. 'య స్త్వాం విద్రుమపల్లవద్రుమమయీం
రేఖా మివాలోకితాం, ఆత్మానం త్రిపుర
స్థితత్రివలయాం మాయా మభిధ్యాయతి,
తస్మై నిందితచందనేందుకదలీకాంతార
హీరస్రజో, విశ్వాసభ్రమబాష్పదాహ
గహనా మూర్ఛంతి తా స్త్రాస్త్రియః.'

ఇందులోని విశ్వాసశబ్దాన్ని నిశ్వాసంగా మార్చవలె నంటారుకాబోలు!

కలసిన గాటపుం జెలిమి—అనేపద్యంలో* సఖికంఠమయట్లో దవక్ - అనే దానిలో వున్న అవధారణార్థక ప్రయోజనం ఏమనిన్నీ ప్రదోషదోహలం అంటే అర్థం బ్రహ్మభేద్యంగా ఉందనీ వ్రాశారు.

సఖికంఠమయ ట్లోదవక్ = సఖుని కంఠ ధ్వని కాదుసుమా- అనెడిధ్వనియే అవధారణార్థక ప్రయోజనం- అని మనవి. ఇక్లే - ప్రదోషదోహలమయి = ప్రదోషోల్లసితమై- అని అర్థము. ప్రదోషోల్లసితమై వినిపించింది కంఠము కాదు. కంఠధ్వని. కనుక ఆక్షేప మపాస్తము.

చాలా రేయేటికి మాటలెత్తి— ఇందులో, 'వ్యథాలీమంషనైతిక్ దురిక్, జాలుక్ గెయ్యాపు తీరుతీయములు, బావ్యజ్ఞాన విద్యార్థినై కాలంబుక్ వయసుక్ ప్రయింపెదను-అనుచోట, బావ్యజ్ఞాన విద్యార్థి అనగా వేదవిద్య నభ్యసించేవాడని గూఢార్థము?- అని ప్రశ్నించారు. బావ్యసంస్కృతిని అభిలషించినవాడనై అని అర్థము. ప్రయించు వ్యయించు అనే అర్థంలోనే శిష్టుల వాడుక వున్నది. చూడు బ్రౌణ్యము.

వదలినకాంక్షమై - అనే పద్యము — సంయుక్త ప్రచురణములోని తృణకంకణమునందు కవియే దీనిని వదలనికాంక్షమై మొలకవాతిని సెయ్యాను తెంచుకొన్న - అని సవరించుకొన్నారు కావున ఆక్షేపకులు దానిని చూడదగును.

వస్తుసంప్రీణనమువలన్—వస్తు = పదార్థము చేత, సంప్రీణనమువలన్ = బాగుగా తృప్తి పొందించుటచేత అని అర్థము ఉన్నది. తన్మనోనీర్మలనానోవసుఖము - తన్మయులయి క్కప్రబోధ మనే వాసనారూపమైన సుఖం- అని అర్థము.

మోహనవసంతనకు - అనేపద్యము— ఇందు కాలచపలున కేది నీతి- అనేచోట భావం దేవరహస్యం వలె ఉన్నదనిన్నీ కాలచపలుడు-తత్పురుషసమాసమనీ అన్నారు. అందగాడైన వసంతునికి పసుపువన్నె కల మామిడి లేతాకు ఆనందమిస్తూన్నది. హేమంత మనే పిల్లకు కొత్తచీరగట్టుకొన్న తల్లికుయిపెక్కి తొక్కి ఆనందానికి కారణమైన ఆ అందాన్ని మాపునట్లు మాపుచున్నాడని మనోహరమైన లోకదృశ్యాన్ని కవి ఇందు చిత్రించినాడు. కాలచపలుడు-అనేది 'కాలః చపల ఇవ' అని ఉపమితసమాసం చేస్తే సరిపోగలదు.

ఏ, మంజుభోగించుక — జీవితాంతమునం ప్రేమక్ ప్రేమబాష్పాంజలిక్-అని సంయుక్త ప్రచురణమున గ్రంథకర్త సవరించికొన్నారు. కాబట్టి- ఇచ్చట వీరు పేర్కొన్న ద్వైతుక్తి లేదు. ఇక్లే- మనవంబోధము ముగ్ధగాగ పరిణామజ్ఞాన సిద్ధాంతముక్ - అనిపాడా సవరించినారు. ఈవిధంగానే 'బొందినటింపు'- అనేపద్యంలో ఏదో వేదాంత మున్నదని వీరనుకొంటారు. ఇందులో వేదాంతమున్న లేదు. శాంతం ఒక్కటి వుంటేఅంతా బోధపడును.

హైప్రసుతోవన్నా - పద్యము—ఇందులో- పదుముదనంలో వున్న ప్రేమ వార్ధక్యంలో కృశించునట అనీ, అల్లాగైతే అది వృద్ధ ప్రేమ అవుతుందా-అనీ ఆక్షేపిస్తారు. ఈ పద్యంలో వలపు ఉన్నదే గాని ప్రేమ లేదు. వలపు అంటే మోహము. ఈగ్రంథంలో అంతటా వలపూ ప్రేమా-వీటికిగల అంతర్యము స్పష్టంగా కవి పాటించేవున్నాడు. అందుచేత విమర్శకులు చూపిన ఆక్షేపంగానీ, తత్సమర్థనకై ఉద్ధరించిన శ్లోకంగానీ పటాటోపం అనే అనవలసివస్తుంది.

విషయసుఖేచ్ఛలం దొరయ—సంయుక్త గ్రంథ ప్రచురణములోని తృణకంకణమునందు వీరుద్ధరించిన పద్యభాగము, 'తన్మయమైన యార్ద్రమానుమదకళలే కృతార్థులనుక్ బుషివాణి'అని ఉన్నది. కనుక 'అవధారణవాచకాల సారస్యము గగనకుసుమం' అన్నమాట ఒకమాటమాత్రమే.

తర్వాత ఆక్షేపణ- 'లేటవలపులు'- అనే పద్యంలో వలపును ప్రేమకు పర్యాయముగా కవి వాడెననిన్నీ, తర్వాత 'దాపనేటికి' అనే పద్యంలో వలపును మోహానికి పర్యాయంగా చెప్పాడనిన్నీ-కాబట్టి ప్రేమమోహాలకు కవి భేదం పాటింపలేదనిన్నీ కనుక పదప్రయోజనం లేదనిన్నీ శాస్త్రిలుగారు చెబుతారు.

నిజానికి ఈసందర్భంలో విమర్శకులు ఒక గడుసుఎత్తు ఎత్తినారు. చిత్తగించండి: లేట వలపులు అనేపద్యం ౩౨ వది. వలపునిండిన-అనేది 33 వది. దాపనేటికి నింక నాధ్యాత్మికంబు-అనేది ౯౦ పద్యాలపైది. వివాహం కాక పూర్వం నాయకుని రాగాశయాలు స్వగతవిలాపంలో గ్రంథారంభంలో సూచింపబడ్డవి. వివాహం ముగిసిపోయినతర్వాత వారిద్దరూ కలసికొన్నారు. వలపు పోయినా, విశుద్ధమైన సుమానుషప్రేమ నిల్పుకోవలసిందని నాయిక అతనికి సాంత్వనవచన సూచించింది. కాగా, పూర్వరాగ సూచకంగా వుండే పద్యనిపట్టుకోరం గ్రహించవలసియున్నా దానిస్థానంలో విశుద్ధప్రేమబంధంగా తృణకంకణం ధరించవలసియున్నా ఏర్పడి అనునయ నిర్వాహకంగా కథ పరిణమించింది. అంటే ప్రణయారంభగ ఫలితంగా స్వకీయలబ్ధంగాన్ని నిశ్చయించిన నాయకుని స్వగతం—కృతికి ఆదిగానూ, విశుద్ధప్రేమావధి కృతికి సమాప్తిగానూ ఉన్నదని స్పష్టంగా తెలుస్తూవున్నది. విమర్శకులు దీన్ని వ్యత్యస్తం చేసి తెంపుతో కథకి పైనోపాలు అంటగట్టేరి అనడం స్పష్టంగా కనిపిస్తు వున్నది. ఇదో వీరు ఇందులో ఎత్తిన గడుసుఎత్తు. కాబట్టి పదప్రయోజనాన్ని పాటింపలేదనడం—అతిసాహసం అనవలసివున్నది.

నష్టమైనట్టి- అనే పద్యం— ప్రేమఖండములు = ప్రేమయొక్క కలకండముక్కలు. 'ఖండో ఒక స్త్రీ శకలే సేతువికారయో'-అని నిఘంటువు. ఖండనఖండఖాద్యం - శాస్త్రిలు గారు రుచిచూచే వుంటారుగదా. కండచక్కెరముక్కలవలె మధురమైన ప్రేమ— అని ఫలితార్థం. ఇప్పుడు ఆలోచిస్తే సుకవి అతురతీవగీతిక— చిత్తానికివస్తుంది.

హస్తగదిరయువహస్తమునందు చెప్పబడినది 'చేతిలో చేయివేసి నడ చెప్పుమనియె'—అని స్థలాంతరంలో ఈకవిదే ప్రయోగ మున్నది.

---

* వాడిగ్గఅన్న తృణకంకణంలో (ఇది కవితాంజలి అనేపేరుతో రా. సు. గారి గ్రంథాలు చేర్చి ముద్రించినప్రతి. ౧౯౩౩ సంవత్సరపుది.) సఖికంఠమటుల్ పెకలెక్- అని వున్నది. శాస్త్రిలుగారు విమర్శలో ఉద్ఘాటించిన పద్యపాఠాలు ఈ ముద్రణంలో విభిన్నంగా ఉన్నవి. అయినా తఱుచుగా ఇందులో శాస్త్రిలుగారిచ్చిన పాఠాలనే చర్చిస్తున్నాము.

నిమ్మచెట్టులేగొమ్మ పందిళ్లక్రిందగల పుస్తకాల పెట్టెలో హస్తగదితమైన చిత్రసూత్రం వున్నది. ఆసూత్రమును ఆధారముగా గొని ఇంతదాకా మనప్రేమ వున్నది–అని సరళరీతిగా తాత్పర్యం అవుతూ వున్నది. ఇట్టి స్థితిలో, ఈఘృతాధార పాత్రాధార చర్చల వల్ల ఏంబాధ వుంటుందో?

అమృదుశిలపాణి — శిలపదం ఆగోత్రేలిలాసున్నదని విమర్శ. మృదుపాణి అవమనిసలహా. సరే. మృదుపాణి–అంటే ధనకోధంగం కాదా? మృదుశిలయొక్క–పాణి–అనిఅర్థం చెయ్యవచ్చు కాదా? రాగసూత్ర మనేమాటకు రాగసం సూచకమైనసూత్రం–అని అర్థం. 'వీచీమయమైన కాల్వవయుచేతా' అని నాపుస్తకపు పాఠము. ఇందున్న అనిర్వాచ్యత ఏమిలేకదా!

పెంపునుకాన=పెంపునుతోట అనిఅర్థము. అతవిచూసే అక్కరలేదు. వానలపెంపును మైత్రీప్రేమపాళసులు = ప్రయత్నపూర్వకంగా సంవర్థితాలయిన ప్రేమలని సాధారణంగా అర్యోర్థము. ఉత్కటభరాప్తి= ఉత్కటమైన ప్రేమాతిశయముయొక్క పొందికచే, కలసిరి అని అన్వయము. ప్రకరణవశమున ఇక్కడ ప్రేమ–ఆక్షిప్తం అవుతుంది. 'క్రిక్కిరియు కొమ్మలాకుల నెక్కచలువ లుట్టిపడు నీడపందిళ్లు గట్టునుండి'–అని నాపుస్తకములోని పాఠము. ఇది సంయుక్త ప్రచురణపు ప్రతి. చలువలుట్టిపడు–విశేషణములో కావలసినంత విశేషం కనిపిస్తూనే వున్నదికాదా!

ఇట్టి అర్థదోషాలు ఇంకా పెక్కులున్నవంటారు. ఇంతవఱకూ వీరుచూపినవన్నీ అర్థదోషాలు కావని అనుకోవచ్చు మనం. దోషాలన్నవాటిలో ఏవీ నిలవబడనే లేదు. మిగిలిన పెక్కులున్నూ ఇట్టివే కాబోలు. ఇది అర్థదోషాల పరామర్శ.

౬. ప్రకృతివిరోధదోషాలపరామర్శ

ఇక శాస్త్రిలుగారు ప్రకృతివిరోధదోషాలుగా చెప్పినవాటిని పరామర్శిస్తాను. ప్రకృతివిరోధం అంటే యేమిటో శాస్త్రిలుగారు ముందుగా చెప్పి, అపైన ఆక్షేపించడం న్యాయ్యంగా వున్నా వారు అల్లా చెయ్యలేదు. అయితే సంస్కృతాలంకారికులు లోకవిరుద్ధత— అనే ఒకదోషాన్ని చెప్పారు. శాస్త్రిలుగారి ఆక్షేపణరీతిని బట్టి అదేయితేమో చెప్పజాలకున్నాను. వారుద్దేశించింది ఏదైనా ఆశీర్షిక క్రింద ఇచ్చినదోషాలు పరామర్శచేయడమే నాకు ముఖ్యం కాబట్టి అపనే చేస్తాను.

వలపుమొగ్గను కొడిగిన పద్యం— ఇందులో అనటి మొగ్గలు తొడిగిందనరనీ, తొడిగినా ఒక్కటే పువ్వువేస్తుందనీ కాబట్టి ప్రకృతివిరోధమనీ అంటారు. కాని ఇక్కడ విమర్శకులు పొరపడ్డారు. వలపున్నూ మొగ్గయున్నూ—కలసి వలపుమొగ్గలు ద్వంద్వసమాసం. అరటి ఇక్కడ ప్రధానం కాదు. పువ్వును పూర్వావస్థ మొగ్గే కాదా?

తమివిదారింపు పద్యము — (౧) తమి= చీకటి, విదారించు = చీల్చునట్టి, నవ=క్రొత్తనైన, చంద్రునియొక్క ధవళగోచిగురయనులు= తెల్లనికాంతుల మొలకరింపులను, పోని=పోలునట్టి; (౨) తమి=ఉత్కంఠ, విదారింపు= అలుసులుగట్టు– చూపులు; తమివిదారింపుపదం రోచిర్నవోదగూలతోటే, చూపులతోటే అన్వయిస్తుంది. కాగా–చంద్రోదయానికి పూర్వం నల్లనిచీకట్లోనుండి తెల్లని కిరణచ్ఛాయలు రావడం సూచితం అవుతుంది. ఇట్టిదృశ్యములచిత్రించడంలోనే–'ముఖాలంబితమః–కుంతలములు దీర్ఘగొను దంతపుదుస్వనగా'–పెద్దన్నగారు చెప్పినారు. శూన్యమై అంధకారప్రాయంగా వున్న నాయకుని దృక్పథమునందు నాయికాసాంత్వనోపదేశా లనే నిర్మలచ్ఛాయాప్రసారాలు సూచితము అయినవి.

పోనీ వీరు 'తమం అంటే చీకటి. తమి– అంటే రాత్రిని చీకటి అనేఅర్థంలో ప్రయోగించారని కదా ఇదివఱకు ఆక్షేపించారు. ధర్మిని ధర్మవాచకంగా చెప్పడం మన కవుల సంప్రదాయంకాదా. కానియెడల–' ఇందీవరంబుల నీనుకాగ్లిన్నుల శరదిందుముఖులు చామరము లిడగ–అనేచోటా, 'కర్పూర కస్తూరికా ప్రవాహంబులు ప్రవహింప లోచనప్రాంగణముల'–అనేచోటా ఎట్లు సమాధానింపడం? ధవళిమనీలిమలనే విమయనులు ప్రయోజనాలుగా కర్పూరకస్తూరికలనే విమయిలు ప్రయుక్తాలు కాబట్టి రూపకాతిశయోక్తి–అని అంటారే సర్వంకషవ్యాఖ్యలో. మరి వారికి మనవాటి అలంకారికపరిచయం లేదా?

ఇక కన్నెరేదంగె, మిసమిసలాడు, ఎదగ్రించెను–ఇత్యాదిస్థలాల్లో ఈప్రకృతి విరోధదోషం వుందంటారు. ఈమాటకు ఇదివఱకే సమాధానం చెప్పాను. కాబట్టి ప్రకృతి విరోధం కూడా రసోపస్కారకమేమో– అనే ఉల్లసపుమాటకు తావు కానరాదు.

ఇది ప్రకృతివిరోధదోషాలపరామర్శ.

౭. దుష్టసమాసాల పరామర్శ

దుష్టసమాసాలుగా విమర్శించినచోటులందంతటా అన్వయించుకోవడంలో గల్గినవ్యుత్పత్తిభేదమే దుష్టంగా కనిపిస్తూ ఉన్నదనవలసివచ్చినది. అయినా ఆక్షేపణకు సమాధానం చెప్పవలసినపూచీ పైని వేసికొన్న కారణం చాత వ్రాస్తున్నానే కాని వీటికి జవాబు ఇవ్వ నవసరమే లేదు.

ఆజనన బద్ధబాంధవ పద్యం — ఇందలి సమేళనం సంస్కృతమే. (సహమేళన) సహార్థంలో సభావం చేసికోవాలె. 'వారివ, ముఖసకర్పూర తాంబూలాది వాసనాసురభి నిశ్వాసములయు' అని భారత ప్రయోగంలో లాసున, బలవదాతావిభిన్నతాపము–బలవంతమైన అతచాత, విభిన్న=విశేషముగా వికసించిన (అనగా విస్తరించిన) తాపము అని అర్థం. భిన్నశబ్దానికి వికసించిన–అనే అర్థం వుందా అంటే– 'నవోదసాభిన్నమివైకపంకజం'– ఇత్యాదులు చూడప్రార్థన. సమయభరము=అతిశయమైన సమయము,–అనగా సమయవిశేషము. అవ్యక్తుల యందుగల అకుటిలమగుబుద్ధి–అని అర్థములు.

అస్థలితమగు పద్యము — అస్థలితమైనది ప్రేమరహస్యమనెడితత్వము, దానియెడల–విశదతత్పరతతో =నిర్మలమైన ఆసక్తితో, అనగా ప్రేమతత్వమునెడల అకలుషమైన ఆసక్తితో– అని అర్థము.

సాంధ్యకాంతావియోగ బాష్పములు— సాంధ్య = సధ్యాకాలజన్యము లయిన,

కాంతా= కాంతలయొక్క, వియోగబాష్పములు-అని అన్వయము. వియోగినులు, తమ కాంతులు దగ్గఱ లేకున్నందుచేత శయ్యామాత్ర సహాయులై గడపవలెనుకదా-అని నిశాసూచకాలయిన సంధ్యా సమయాలందు బాష్పోద్గమన మేర్పడునుకదా. ఇట్టిభావమే ఇందున్నది. కాబట్టి సంధ్యాకాంత అనే సవరణ తోసివేయడమైనది. ప్రేమసమేళనన్- అనేచోట చెప్పదగ్గదానిని ఇదివఱకే చెప్పాను.

పావనదీవనాచయము——దేశ్యమైనదీవనను సంస్కృతమునదుమ కవి వుంచాడని ఆక్షేపణ· ఇట్టివాటికి వుదాహరణా లున్నవి అనేకంగా మనవాఙ్మయంలో.

వకుళ సుకుమార తరుమతల్లికలనుండి —— ఇందులో సుకుమారపదం ఎందుకనీ విగ్రహవాక్యం ఎలాగనీ తరుమతల్లిక-అసత్కవి సంప్రదాయ మనీ అంటారు. విగ్రహవాక్యం మాటకేం లెండి. విమర్శనలో ఆద్యంతాలూ అర్థమో అనర్థమో విగ్రహమో- ప్రత్యక్షం అవుతూనే వున్నది. సమాధానించినా విమర్శకులు సమాధానపడేటట్టు లేరు. చిత్రం అయిన విషయం మఱొకటి వున్నది చూడండి వీరి విమర్శలో! అమర వ్యాఖ్యానంలో

మతల్లికామచర్చికా——అనే శ్లోకానికి వ్యాఖ్యవ్రాస్తూ వ్యాఖ్యాత ఇల్లా అన్నాడు· 'మతల్లికాదయః పంచ ప్రశస్తవాచకాః, అఖండపదానిచ.అశ్వమతల్లికా=ప్రశస్తోఽశ్వః, బ్రాహ్మణమచర్చికా= ప్రశస్తో బ్రాహ్మణః, కుమారీతల్లజః=ప్రశస్తా కుమారీ. తత్తల్లింగపరత్వేపి న స్వలింగత్యాగః'——అని.

మఱి సంప్రదాయం తెలిసినశాస్త్రులుగారు పురుషమతల్లికా, కాంతాతల్లజుడు-అనకూడదని మందలిస్తూంటేకూడా—— ఆవ్యాఖ్యాత ఎందుకుగాను ఇల్లా చెప్పాడా?-అని ఆశ్చర్యం. తరుమతల్లికలలాంటివేసుమండీ అశ్వమతల్లికాదులు! ఇది దుష్టసమాసాల పరామర్శ.

౮. ఉపసంహారవాక్య పరామర్శ

ఏవో నాలుగుమాటలు అల్లితే కవిత్వం కానట్టే ఏవేవో లక్షణగ్రంథాలలోని పేర్లు వ్రాస్తే అది విమర్శనం కాజాలదనేది సత్యమైనవిషయం. కనుక ఇంతవఱకూ శాస్త్రులు గారు చేసినవిమర్శనను పరామర్శించాము సాంతంగా. ఒక్కటైనా నిలవబడగలదోషం అంటూ- వారెన్నినవాటిల్లో లేకపోయింది· విమర్శనం అంతా-ఏదో వ్యక్తిగతమైన ద్వేషమే అని స్పష్టపడింది. అంతే గానివిమర్శనం ఆరంభంలో వారిచ్చిన చికిత్సాపద్ధతి ఏమాత్రం పనికి రాలేదు. కాని నేటి నవ్యసాహిత్య విమర్శకులంతా ఈపద్ధతివారే అనుకోవడానికి మాత్రం కొంతవీలు కల్పించారు. ఇదీ వీరి విమర్శవల్ల ఏర్పడ్డ-అల్పాల్పమైన ఫలితం.

మఱిఇటుపైన ఈపరామర్శకూడా ముగించవచ్చు. కాని శాస్త్రులుగారు ఉపసంహార సూచకంగా చివఱ కొన్నిమాటలు వ్రాశారు. వాటినీ కాస్త పరామర్శ చేస్తాను. ఈక్రింది మాటలు చూడండి:

(౧) వీరిపదాలకు ఆలంకారికులు నిర్ణయించిన వాచ్య లక్ష్య వ్యంగ్యార్థాలు గాక క్రొత్తఅర్థంవున్నట్లున్నది.(౨)నవ్యకవికి భాషాలంకార వ్యాకరణాన్వయ సంప్రదాయాలు భిన్నాలు.(౩) వానిలో ఏకవిధము గానరాదు.


సమాధానం వీటికి ఇదీ: (౧) ఆలంకారికుల త్రివిధాలయిన అర్థాలూ నవ్యులు స్వీకరిస్తారు. కాని కావ్యజీవితమైనధ్వనికే హెచ్చుస్థానం వీరిస్తారు. ఇదీ వీరిసంప్రదాయం. (౨) నవ్యుల సంప్రదాయాలు కొంతవఱకూభిన్నాలే. వారి పరిభాషలూ సంప్రదాయాలూ విలక్షణమైనవి. వాటికొఱకుకూడా పండితులు ప్రాచీన సంప్రదాయాలకు చేసినట్లే కొంతకృషిచెయ్యాలి. (౩) ఏకవిధత్వము కానరాకపోవుటకు ఆసంప్రదాయములను తెలిసికోవడానికై ప్రయత్నింపకపోవడమే ప్రధానకారణం. నవ్యసాహిత్యపరిషత్తు ఆపరిభాషలనూ సంప్రదాయాలనూ ఏకత్రకూర్చుటకై యత్నం చేస్తూన్నది. కొంత ఓపికపట్టితే చిత్తగించవచ్చు.

మఱోటికూడా. కవివ్రాసిన గ్రంథాలు ఒక్కతీరున నుండవనీ, పింగళి సూరన్న బాల్యంలో ప్రభావతీ ప్రద్యుమ్నం వ్రాశాడనీ, అతర్వాత వ్రాసినకళాపూర్ణోదయం రసవత్తరమనీ శాస్త్రులుగారు అంటారు. అయితేఆసూరన్నగారేమన్నారంటే-'జనను త్మేచ్ఛగ ముక్తి రచించితి నుదంచద్వైఖరిన్ గారుడం, బును శ్రీరాఘవపాండవీయము కళాపూర్ణోదయంబున్'-అని ప్రభావతీ ప్రద్యుమ్నంలో తాను కళాపూర్ణోదయంతర్వాతనే ప్రభావతీప్రద్యుమ్నం వ్రాసినట్లు చెబుతాడు. ఏది నిజం-? శాస్త్రులుగారిమాటా? లేక సూరన్నగారిమాటా?

ఇక ఈనవ్యకవులంతా ఈ విధంగానే వ్రాస్తారని అనుకోవద్దనిన్నీ పింగళి-కాటూరి తల్లావజ్ఝల ప్రభృతులకావ్యాలు సుబ్బారావుగారి కావ్యాలకంటే రసవత్తరాలనీ, అందు ఇందులో వున్నన్నితప్పులు లేవనీ, రసభంజకాలు కానిదోషాలు తృణకంకణంలో వున్నా సహిస్తామనీ-సెలవిస్తారు.

కొంతనయమే. కొందరైనా రసవత్తరంగా వ్రాయగలవారున్నారని తప్పుకొన్నారు శాస్త్రులుగారు. చాలాచాలా ధన్యవాదాలువారికిన్నీ, వీరికిన్నీగూడా. పైన చేసిన పరామర్శవల్ల సుబ్బారావుగారి కవితలోకూడా రసభంజకాలుగా తాము తలంచినవన్నీ రసరంజకాలే అని విధేయతతో మనవి చేస్తూన్నాను. కనుక వారన్నట్లు ఇంతటితో సహించి-ఈకాలాన్ని మఱో ఉపయోగకరమైన వ్యవసాయంలో వినియోగించవలసిందని వారిని ప్రార్థిస్తాను.నవ్యసాహిత్యాన్ని-(లేదా భావకవిత్వమే అనండి దాన్ని) ఒకరు భూషింపనూ అవసరం లేదు; మఱి ఒకరు దూషింపనూ అవసరం లేదు. అందులో స్వతహాగా ఏమైనా చేవ ఉంటే అది దూషణవల్ల నశింపానశించదు; లేకుంటే భూషణవల్ల నిలవా నిలవదు. ఇది పరమసత్యం.

కాబట్టి-ఇంతతో దానిమానాన దాన్ని వుండనీయండి. నందో రాజా భవిష్యతి:-అనుకొంటాను.ఇది ఉపసంహారవాక్య పరామర్శ.



త్రిశూలము

విశ్వనాథ సత్యనారాయణ



పంచమాంకము.

[ప్రవేశము:— బెజ్జదేవుఁడు, ఇతర మంత్రులు.]

బెజ్జ:—అమాత్యులారా! జగదేవుఁడు యుద్ధములోఁ బరాజితుఁడై తిరిగి వచ్చుచున్నాఁడు.

౧. మంత్రి:—జగదేవుఁడా? పరాజితుఁ డగుటయా?

౨. మంత్రి:—రాజు తనయాశ లన్నియు జగదేవుని విజయముపైఁ బెట్టుకొని యుండెనే, ఈవార్త రాజుగారికిఁ దెలిపిరా?

బెజ్జ:—ఈ వార్త రాజుగారి కెట్లు తెలుపవలయునా యనియే తమ్మందఱను బిలిపించితిని. జగదేవుఁడు వచ్చువఱ కీవార్త దాఁచి యుంచుదమా? రాజునకుఁ దెలియఁజేయుదమా? దాఁచియుంచినచో రాజు జగదేవుని మీఁదఁ బడును. ఇప్పుడే తెలియఁజేసినచో రాజకోపము మనమీఁదఁ గొంత పోవచ్చును.

౧. మంత్రి:—బెజ్జదేవా! ఎవరిమీఁదఁ బోయినను బిజ్జలదేవున కిది గొప్పదెబ్బ. ఆయన నిర్మింపఁదలఁచుకొన్న కాలచుర్య సామ్రాజ్య మహాసౌధమునకు మొదటి సోపానమే యిట్లు విఱిగిపోయినచో నాయనకోపమును మనము పట్టలేము. మహామాత్యునకుఁ గబురంపి వారి యుద్దేశానుసారముగాఁ గార్యము నెఱపవలయును.

బెజ్జ:—నేను వారికిని గబురంపితిని. వారు నిప్పుడే దయచేయుదురు.

౧. మంత్రి:—నాల్గుదినముల క్రిందటి వఱకును గెలుపాసతోడి యుత్తరములు వచ్చుచున్నవే. ఇంతలోఁ బరిస్థితులు తారుమా రెట్లయినవి?

బెజ్జ:—కట్టచివర కేమైనదో తెలియదు గాని, కడచిన మూఁడు నాల్గునాళ్లలో శత్రు విజృంభణ మెక్కువగా నున్నదనియే లేఖలు వచ్చినవి. కోట ముట్టడివేసిన మనసైన్యము నర్ధరాత్రమునందు హఠాత్తుగా శత్రుసైన్యములు మీఁదఁబడి నురుమాడుచు వచ్చిరని మూనాళ్ల క్రిందవచ్చిన లేఖలో నున్నది.

౨. మంత్రి:—బెజ్జదేవా! నాల్గు మాసముల క్రింద మాయింటి కొక పరదేశివిప్రుఁ డతిథిగా వచ్చెను. ఆయన వేదవేదాంగ పారంగతుఁడు. జ్యోతిశ్శాస్త్రమందు ఖని. ప్రసంగ వశమున హానుమ కొండమీఁద మనరాజు దండెత్తఁజూచుట నేను జెప్పితిని. మనరాజు గెలుపోటములు చెప్పు మంటిని. ఆయనయొద్ద మనదేశములోని సర్వభూపాలుర జాతకములు నున్నవి. ఆయన నాఁడే చెప్పినాఁడు మనము గెలువ మని. ఆ బ్రాహ్మణుని యొద్ద కాకతిప్రోలుని జాతకము కూడఁ గలదు. ప్రోలుఁడు గతించులోపుగాఁ బెద్ద యాంధ్రసామ్రాజ్యము నిర్మించి పోవునంత యుత్కృష్టజాతకమఁట.

బెజ్జ:—అమాత్యా! అట్లే కనిపించుచున్నది. జగదేవు నోడించిన ప్రోలుని రాజనీతియుఁ బరాక్రమమును సామాన్యములైనవి కానేరవు.

ఒ. మంత్రి:—జగదేవుఁ డిది యొకపెద్ద పరాభవముగాఁ బరిగణించు నేమో!

౨. మంత్రి:—జగదేవుఁ డెంత పరాక్రమశాలియో యంత భగవద్భక్తి పరాయణుఁడు. ఆయన కొంత నొచ్చుకొనునేమో కాని సీనివలన మతి చెడి పోఁడు.

బెజ్జ:—అవును. మంచి పరిపక్వమైనమనస్సు కల వాఁడు. అదిగో మహామాత్యులు వచ్చుచున్నారు.

(అంతట బసవేశ్వరుఁడు ప్రవేశించును. అందఱును లేచి నిలుచుందురు.)

బస:—అమాత్యులారా! నమస్కారము. దయచేసి యాసీనులు గండు. బెజ్జదేవా! జగదేవునియొద్ద నుండి యేమైన వార్త వచ్చెనా?

బెజ్జ:—ఆర్యా! వచ్చినది. జగదేవుఁడు యుద్ధమున నోడిపోయి సైన్యమును నష్టపడి కొలఁదిసైన్యముతోఁ దిరిగి వచ్చుచున్నాఁడు.

బస:—శివునియాజ్ఞ లేదు.

బెజ్జ:—మహారాజు మీ యాశీర్వాద బలము మీఁద రత్నప్రాసాదములు నిర్మించుకొనుచున్నాఁడు.

బస:—ఈ వార్త మహారాజునకుఁ దెలిసినదా?

బెజ్జ:—ఎట్లు తెలియఁజేయ వలయునో తెలియకయే మహామాత్యులకుఁ గబురంపితిమి.

బస:—బెజ్జదేవా! మీరును నేనునుబోయి చెప్ప దము రండు.

(పరిక్రమింపఁగాఁ బక్కనము ద్రలు నివర్తింతురు. అంతట బిజ్జలుఁడు ప్రవేశించును.)

బిజ్జ:—బసవా!

నాయింట శివనంది నాట్యమాడిసదయ్యా కాలిమువ్వలు ఘులంఘులలుపుట్ట
నా ముంగిటను శివనంది యాడినదయ్యా కొమ్ముగంటలు నినాదమ్ముసేయ
నృప శేంద్రదర్శాజ వాకిట వచ్చెఁగదయ్యా తలకుబంగరుజీనుజోలుఁగునిచ్చ
తొలిపొద్దు మొగసాల నిలచినదయ్యా నారాజసౌధము శివరాజధానిగ

నాగృహమ్ము ప్రమథాధాలిబస యయ్యె
నాదుతనువు భక్తసాధులకును

గానుకయ్యె నయ్య శమ్మరిబసవ, నా
పట్టిబసవ, నాదుపొట్టిబసవ!

బస:—మహారాజా! మీ రిన్నాళ్లకు శివభక్తులైనందుకు నాకు సంతోసమే కాని శివభక్తులకు లోభక్రోధమాత్సర్యాదిదుర్గుణము లుండరాదు. అన్నింటిలో లోభము మఱియుఁ జెడ్డది.

బిజ్జ:—బసవా! నీ వేదిచెప్పిన నది యనుష్ఠింతును. నేను నీలెంకనయ్యా!

బసవనికనుసన్న పొరాడినంతనే కనకాచలేంద్రమ్ము కదలివచ్చు
బసవఁడు కనుగీటు పాటించినంతనే సర్వసామ్రాజ్యమ్ము సాగుచెంచు
బసవఁడు పెదవింత కొసఱుంచినంతనే పరరాజసైన్యముల్ పాఱుచుండు
బసవనిచేకత్తి మిసలాడినంతనే పెంపృపప్యూహముల్ బీటువాఱు
బసవనికృపావిశేషసంభారమునఁ బాలసంద్రపుఁదరఁగలు వట్టిపోవు
శివునియొడలోనఁ గనుమూయు నీట్టిబసవి, నాగృహమునందు మంత్రియై
[నాట్యమాడె.

బెజ్జ:— మహారాజా! జగదేవ దండనాయకుని యొద్దనుండి వార్త వచ్చినది.

బిజ్జ:— అతఁడు తిరిగి వచ్చుచున్నాఁడా?

బెజ్జ:— చిత్తము. మహాప్రభూ! తిరిగి వచ్చుచున్నాఁడు.

బిజ్జ:— అట్లనా?

చ. బసవని క్రీతిగాఁ బురము నాటికలైతే లీపులెల్లెడ
కసవులు చిమ్మి తీర్చిలికి గందము లల్కి విచిత్రచిత్రభా
మస్పృణపురంగవల్లికలు మాలలు తీర్చి యలంకరింపుఁడీ
విస్మృమరభేరిభాంకృతుల విన్నమమున్నొకండుచేయుఁడీ.

బెజ్జదేవా! మనమందఱమును మూలబలముతోఁ జగదేవదండనాథు నెదురుకొని తీసుకొనివత్తము.

బెజ్జ:— త్రిభువనమల్లా! జగదేవదండనాయకుఁ డొక్కఁడే వచ్చుచున్నాఁడు.

బిజ్జ:— ఒక్కఁడే వచ్చుటయేల? సైన్యము త్రిపురాంతకునిఁ గొనిరమ్మని శుభవార్త మనకుఁ దెలుపుట కొక్కఁడే వచ్చుచుండెనా? ఔనౌను. జగదేవుఁ డెంతపరాక్రమశాలియో యంత సత్పురుషుఁడు.

రిపులకంతము కత్తిరించినకత్తితోఁ గలఁకు లీదలబాధ తొలఁగఁజెట్టు
భూభారమెంతయు మోచినచేతితో నాశ్రితాళికి నభయంబొసంగ
[illegible]
[illegible]

నతనితైన ప్రతిజ్ఞ నాయూర్మియందు
నాఁడు నేఁ జేసిన డంబనాశముఁ దవ్వుట
బలమునకు మున్ను మున్నుగా వచ్చునుండె
మచ్ఛరముఁ జేయునుగ గెల్పుమనుచుఁ సరియ.

బస:— మహాప్రభూ ! జగదేవుఁ డోడిపోయి వచ్చుచున్నాఁడు.

బిజ్జ:— జగదేవుఁ డోడిపోయెనా! బసవా ! నీ భక్తునితో నీవు పరాచకమాడవచ్చునా ? జగదేవుఁ డోడిపోవుట యేమిటి?

అసలు జగదేవహస్తమెట్టి యధికారోప
భుగభుగాయిత విషవమున్న జగ—
బసవదేవువాకిఁగావనపటిను యొకటి
యేకపాత్యమును పసారఁ భాగింగు.

బస:— మహాప్రభూ! జగదేవుఁడు నిజముగానే యోడిపోయెను.

బిజ్జ:— మహారాజా! ఇదిగో జగదేవుఁడు పంపించిన యుత్తరము.

బిజ్జ:— మీరు నిజముగానే జగదేవుఁ డోడి పోయె ననుచున్నారా?

బస:— చిత్రము. శివానుజ్ఞలేక యెవరు గెలువఁగలరు ? జగదేవుఁ డోడిపోవుటయే నిజము.

బిజ్జ:— బసవా!

బస:— మనుష్యుఁ డొకకార్యము చేయును. దైవ మన్యథా తలఁచును.

బిజ్జ:— దైవము నీరూపమున మాయింటిలో నున్నాఁ డనుకొంటిని.

బస:— నేను దైవమును గాను. శివునిభక్తులకు దాసుఁడను; వారి యుచ్ఛిష్ట మారగించుచుఁ బొట్టపోసి కొనుచున్న యొకయల్పజీవిని.

బిజ్జ:—బసవా! నన్ను నమ్మించి గొంతుకోయు చుంటివి.

మడివాలుమాచయ్యమాత్రమ్ము నేయనే శత్రుసైన్యములాకసమునవిల్ప
మాదిగశివనాగుమయ్యంత నేయనే విరతకృపాక్షీరవృష్టిఁ గురియ
నల్లజంగముపరిగమయ్యంత నేయనే యడిగినపాలిపొ కరత నిలువ
గల్లకలియంబయంతయుఁ జేయనే నెలజాలకుకాలునిల్వద్రొక్క—

నీమహాత్తులు చూపలేదా మహేశ!
భక్తజనపారిజాతంబ! బసవలింగ!
వందితానర్తజనాశ్రయ! బసవలింగ!
భక్తిసేవకకృతసంగ! బసవలింగ!

బస:— మహాప్రభూ! అట్టిచిన్నిచిన్ని పనులు భక్తిపారవశ్యముచేతఁ జేయునవి. భగవంతుఁ డనుగ్రహించుటచేత నేను జేసిన ట్లగుపించుచున్నవి. ఈ మహాస్వష్టిప్రయాణములో నేసామ్రాజ్యము నిలుచునో, యేసైన్యమోడునో, యేసమ్రుద్రము పొంగునో, యవి పరమశివుని యధీనములందలి విషయములు.

బిజ్జ:—అమాత్యా! అబద్ధము లాడకుము. నన్ను నమ్మించి నమ్మించి వీరశైవమార్గమునకుఁ ద్రిప్పితివి. నీవమాత్యుఁడవైనంతనే నేల యొడ్డఁగలవై నావైపునకు వంగిన దనుకొంటిని. బసవా! స్వామిద్రోహము చేయకుము; రాజద్రోహ మెవ్వరికిని మంచిది కాదు.

బస:— నేను రాజద్రోహము చేయుట లేదు. దండు నే నడుపుకొని పోలేదు. దండు నడపినది జగదేవ దండనాయకుఁడు.

బిజ్జ:— నేను రాజ్యవ్యవహారము, యుద్ధనీతివిశారదత్వమును గూర్చి ప్రసంగించుటలేదు. నీవు భక్తుల ముఖమున బహుమహాత్తులు ప్రకటించితివి. ఆమహాత్తు ప్రకటించి నాయుద్ధములు గెలిపింపుమంటిని. నారాజ్యము విస్తరింపఁజేయు మంటిని.

బస:— భక్తికిని రాజ్యనీతికిని సంబంధములేదు. భక్తి శమదమాదిగుణసంపత్తితోడిది; అంతరింద్రియదోషనిష్కాసనముతోడిది. రాజనీతి లోభమదమాత్సర్యములతోడిది; ఆత్మజ్ఞానదూరమైనది.

బిజ్జ:— బసవా ! అట్లయినచో మడివాలు మాచయ్య తనమోయువస్త్రముల నితరులఁ దాఁకనీయ ననుట, తాఁకినవారిని జంపుట యాంతరదోషనిష్కాసనవిషయమా? మదమాత్సర్యవిషయమా?

బస:— మహారాజా! శివుఁడు ప్రమాణముగాఁ జెప్పుచున్నాను. నీయుద్ధములు గెలిపించుటయందు, నీరాజ్యము విస్తరింపఁజేయుటయందు నారాజనీతికి మించి నాయొద్ద శక్తిలేదు. శత్రువులను బహుభంగుల నీతివాగురలఁ జిక్కించి పరస్పరద్వేషములు పెంచి నాశక్తివంచన లేకుండ నీరాజ్యమును విస్తరింపఁజేసెదను.

బిజ్జ:—బసవా! రాజనీతి నీవొక్కఁడవే యెఱుంగవు. జగదేవ బెజ్జదేవులు నెఱుఁగుదురు. ఇతర మంత్రులు నెఱుఁగుదురు. వట్టి రాజనీతియే సైనచో బసవేశ్వరుఁ డొక్కఁడే మంత్రి కానక్కఱలేదు. బిజ్జలుఁడు స్వతంత్రముగా వ్యవహరించుకొనఁగలఁడు.

బస:— బలదేవదండ నాయకుఁడు వట్టి రాజనీతివేత్తయే.

బిజ్జ:—బసవా! ఈ పొడుపుమాటలు నాకును దెలియును. బలదేవునివంటివాఁడు కావలసి కాదు, నేను బసవేశ్వరున కమాత్యపదవి యిచ్చినది. అయినను బలదేవుఁ డమాత్యుఁడుగా నున్నపుడు జగదేవుఁడే యుద్ధములోనను బరాజితుఁడై తిరిగి రాలేదు.

బస:—ప్రభువులు నావలన దోషము చూపించి నిందింపవలయును.

బిజ్జ:—నీవలన నొక్క దోష మేమి? అన్నియు దోషములే. మిండజంగముల నూరు పట్టించి యక్కసము కొల్లపెట్టుచుంటివి. మాలమాదిగలతోఁ గలసి తినుచుఁ దిరుగుచు వర్ణాశ్రమాచారధర్మములు పాడు చేయుచుంటివి. శివభక్తు లని ప్రతిచాకలివానికి మంగలివానికి నీ రాజుచేత సాష్టాంగములు చేయించుచుంటివి. కాలు జాఱు గొల్లవాండ్రను బట్టకొనుమోయి బసవా! నీరాజుసైన్యము యుద్ధమున నోడినపు డక్కఱకు రాకుము.

బస:—మహారాజా! తమరు కోపగ్రస్తులై యున్నారు.

(అంత జగదేవ దండనాథుఁడు ప్రవేశించును.)

బిజ్జ:—భో భో హానుమకొండ దుర్గవప్రకుద్దాలన చాతురీబాహుదండ మండనాయమాన! కాకతి ప్రోల కంఠరక్తధారా పరిరమ్య కరాసి లలిత బసవేశ్వర పాదనీరజ ధారాయమాన హృదయాంబుజాత! బెజ్జదేవా! ఆరత్నహార మిటు తెమ్ము. భేరీ భాంకారములు మ్రోఁగింపుఁడనుము. విజయాభిరాముఁడైన జగదేవదండ నాయకునకుఁ బుష్పాంజలి చల్లుము. జగదేవ దండనాథా! మీగెలుపునకు మీరాజు మిక్కిలి సంతోషించినాఁడు. మీసేవలకు సంతోషించి రాజలాంఛనమైన యీఖడ్గము మీకు బహుమానముగా నర్పించుచున్నాఁడు.

(ధిక్కారగముతో నొరుఁగణోవును)

జగదేవుఁడు:— (సాష్టాంగపడి) మహాప్రభూ! క్షమింపవలయును.

బిజ్జ:—బెజ్జదేవా! జగదేవుఁడు గెలువలేదా యేమి? ఖడ్గమును బహుమానముగా స్వీకరింపఁడేమి? కాకతి ప్రోలునకు జగదేవుఁ డేల యోడవలయును? ప్రోలుఁడు జగదేవునకంటె వయసునఁ జిన్నవాఁడే. హానుమకొండదుర్గము చిన్నదే. చాళుక్యుల ప్రతిభ పెద్దదే. కాలచుర్యులు గొడ్డుపోలేదే! ఓహో! బసవేశ్వరుని యాశీర్వాదబలము కాఁబోలును.

బస:—ప్రభూ! మీ రెంతకు నన్నే యెత్తిపొడుచుచున్నారు. మఱల సైన్యములు సమకూర్చి హానుమకొండపై దాడి స్వయముగాఁ బోయెదను.

బిజ్జ:—బసవా! అట్లు చేయవలదు వలదు. నీవు వెడలిపోయినచో నీయూరి మిండజంగములకు దిక్కెవ్వరు? కటకములోని చాకలులు, మంగలులు, మాలలు, మాదిగలు పవిత్రు లెట్లగుదురు? చాకలివాండ్రు పరదేశివిప్రులను జంపవలదా? మాలవాండ్రు బ్రాహ్మణులకన్న నుత్తములు కావలదా?

జగ:—(లేచి), మహాప్రభూ! దోష మంతయు నాది. మీరు బసవేశ్వరుని నిందింపవలదు. హానుమకొండదుర్గము మనమనుకొన్నంత బలహీనముగా లేదు. ఆంధ్రసైనికులు దుర్గములోపలనుండియే కాక దూరపు రక్షకస్థానములనుండికూడ వచ్చి మనసైన్యములకు రెండువెసల యుద్ధ మిచ్చినారు. ఆ దేశము తృణకాష్ఠజలసమృద్ధి కలిగియున్నది. పదియేండ్లముట్టడికి నిలువఁగలిగిన సంభారము లాకోటలో నున్నవి. దేశప్రజలు క్రమక్రమముగా జైనమతము వదలి సనాతనమత మవలంబించు క్రొత్తయావేశములో నున్నారు. ఆంధ్రసామ్రాజ్యవాంఛ యచ్చటి చీమలకుఁగూడఁ బట్టినది. వారిని మనుష్యుఁడు కాదుగదా, యిప్పుడు శివుఁడువచ్చినను గెలువలేఁడు.

బిజ్జ:—నిజము, జగదేవా! నిజము. శివుఁడువచ్చి యేమిచేయఁగలఁడు? అవును జగదేవుఁడే చేయలేనప్పుడు శివుఁ డేమిచేయును? శివుఁడు చేయలేఁడు. శివభక్తులు చేయలేరు.

బస:—మహారాజా! నేఁటినుండి నేనువట్టియమాత్యుడనే, శివభక్తుఁడను గాను.

మా దిన, వారపత్రిక, భారతీ చందాదార్ల

కోక విజ్ఞప్తి

ప్రతిసంవత్సరమువలె మా ఆంధ్రపత్రిక తరఫున ప్రచురింపబడుచున్న ఉగాదిసంచికకు ఈ సంవత్సరమునుండి తపాలశాఖవారు కన్సెషన్ చార్జీని తొలగించియున్నారు. రాబోవు ఉగాదినాడు వెలువడనున్న "బహుధాన్య ఉగాదిసంచిక"కు (0-12-0) పోస్టుచార్జీ యగును.

ఇదివరలో పోస్టుఖర్చులతోసహా రు1-6-0లు అనుకొని పూర్తిసొమ్ముగాని, లేక కొంత అడ్వాన్సుగాని చెల్లించినవారు పైహెచ్చింపురేట్ల చొప్పున యివ్వవలసిన మిగతసొమ్మును పంపినచో సంచికలు పోస్టుద్వారా పంపబడును.

చందాదార్లందరును తమకు సమీపములో నుండు మా ఏజంట్లదగ్గరకు వెళ్లి కొనుక్కొనిన పోస్టుఖర్చులు భరింపనవసరముండదు గాన రు 1/ వెలకే దొరకును. చందాదారులు కానివారు రు 2-0-0 లు చెల్లింపవలయును.

మేనేజరు.

శ్రీ భగవద్గీత

(సంస్కృతము—తెలుగులిపి)

శ్రీ చెల్లంకొండ రామారావుగారి భాష్యార్క ప్రకాశవ్యాఖ్యానముతో, [illegible] సంపుటములు, దాదాపు 1420 పుటలు, రాయలు సైజు, చక్కని కాగితములు, ముచ్చటయగునట్టి అచ్చు, అందమైన అట్టబైండు.

వెల సంపుటము ౧-కి రు. ౧-౮-౦.

గుంటూరుమండలములోని బయిసిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. చెల్లంకొండ రామారావుగారు భాష్యార్కప్రకాశమను వ్యాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్కప్రకాశము శంకరభాష్యమునకు మెరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయక వదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు పదాన్వయమును గావించిరి. సంస్కృతమున కొంచెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థముచేసికొనదగినంత సులభశైలిలో నీవ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అందరును ఈ గ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింతురుగాక!

మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,

౯, తంబుశెట్టి వీధి, మదరాసు.

ఆంధ్రవాఙ్మయసూచిక

(ముద్రితాముద్రితగ్రంథముల పట్టికలు)

ఈ పుస్తకమున ౧౯౩౬-వ సంవత్సరము చివరవరకు అచ్చయిన తెలుగుపుస్తకముల పట్టిక ఒకటి, ఆ పుస్తకములను వ్రాసినవారి పట్టిక ఒకటి, విషయములబట్టి విభాగించి ఆయా విభాగములక్రింద వచ్చిన పుస్తకముల పట్టికలు, ఇంకా కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు లైబ్రరిలోను, తంజావూరు సరస్వతీ లైబ్రరిలోను, చెన్నపురమున ఓరియంటల్ లైబ్రరిలోను ఉండే వ్రాతపుస్తకములలో ఇప్పటికి అచ్చుకాకుండ ఉన్న తెలుగుపుస్తకముల పట్టికలును, ప్రత్యేకము అకారాదిగా ఉన్నవి. ఆంధ్రవాఙ్మయవిషయసర్వస్వమునకు ప్రకాశికవంటి ౧౦౪ పుటల పరిమితి గలది యీపుస్తకమున ఉన్నది.

తెలుగుభాషలో పుట్టిన పుస్తకములను, వానిలో, ఈపుస్తకము ముగియునప్పటికి అచ్చయినవానిని, కానివానిని తెలిసికొనుటకు ఈ సూచిక చాల ఉపయోగకరము.

భారతిసైజు పుస్తకము, పుటలు ౬౩౦, మంచికాగితములు. వెల రు. ౧-౦-౦

బసవపురాణము

గ్రంథకర్త:—పాల్కురికి సోమనాథకవి

పరిష్కర్త:—వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. వె॥ 2-8-0.

పండ్రెండవ శతాబ్దమున వెలసిన శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము ఇందు శైవమతోద్ధారకుడగు బసవేశ్వరునియు, తత్పూర్వులు తత్సమకాలీనులు నగు శివభక్తులయు చరిత్రములను సరసముగను, పాఠకులు మనసు కరగి తన్మయులగునట్లుగను, కవి వర్ణించినాడు. గ్రంథమున మృదుమధురములగు జానుదెనుగు పలుకుల జాలువార్చి రచనమున ముద్దులుగురిపించినాడు. గ్రంథము భిన్న భిన్న మండలములకు చెందిన పెక్కు తాళపత్ర మాతృకలతో సరిచూచి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యమగు పీఠిక (129 పుటలు) ఇందు గలదు.

త్వరపడుడు! శ్రీ మల్లికార్జున త్వరపడుడు!!

పండితారాధ్యచరిత్ర

(శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము)

పాల్కురికి సోమనారాధ్యకవిరచితము

ప్రాచీన ముద్రితాముద్రిత పుస్తకములను సమగ్రముగ పరిశీలించి, లేఖక ప్రమాదాదిదోషరహితముగా సంస్కరించి, చక్కని పాఠములను సమకూర్చి, అనేక పాఠభేదములతో సహా ప్రకటించియున్నాము. డా. చిలుకూరి నారాయణరావుగారు అనేకదినములు పాటుపడి దీని నిట్లు సంస్కరించినారు. క్రౌనుసైజున పెద్దయక్షరములతో గ్లేజుకాగితములపై ముద్దుగ ముద్రింపబడినది దాదాపు వేయి పుటల గ్రంథము. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను పంచప్రకరణములును ఒకే సంపుటమున గలవు. కొలదిరోజులలోనే అమ్మకమునకు సిద్ధమగును. ఇంత నిర్దుష్టముగ నీ గ్రంథము నిదివర కెవ్వరును ప్రకటించలేదు. చక్కనిబైండు.

వివరములకు వ్రాయుడు:—

ఆంధ్రగ్రంథమాల, తపాలపెట్టె 212, మదరాసు.

బిజ్జ:—బసవా! నీశివుఁడు దేవుఁడు కాఁడు. వాని భక్తు లందఱు వట్టిదొంగలు.

బస:—బిజ్జలా! ఏమంటివి! శివుని నీవు వేయి తిట్టుము. శివభక్తులు దొంగలా! హరహరమహాదేవ! శంభో! శంకర! ఇప్పుడే ప్రళయము చేసెదను. (కత్తి దూసి) బిజ్జలా! యేమంటివి? నీనాలుక కోసెదను. ఓరీ శివద్రోహీ! నీతల నేను నఱకుదునా. నీవు నారాజువైపోతివే. బడగరబ్రహ్మయ్యయో, మడివాలుమాచయ్యయో యున్నచో నీరాజ్యము నిర్ధూమధామము చేసెదరు. బిజ్జలా! నీకు రోజులు సమీపించినవి.

కాలాంతోజ్జ్వల కాలభైరవ బలాత్కారోగ్రహుంకారగ
ర్వాలీఢప్రతిభా ప్రకంపిత సమస్తాశాంత నిర్భేదనో
ద్వేల ప్రాభవరుద్రతాండవ మహాశక్తి క్షమానిర్దహ
ద్ఘోరంబై జన సృష్టియంత్రయును ప్రేతక్ జంఘాస్తంభనక్.

శివభక్తులు దొంగలన్న నీయపరాధము సైరింపరాదు. సృష్టియెల్ల నీరాజ్యముచేసి శివభక్తాపరాధముచేసిన నాలుకగల నీముండెముతో శివునకు నీరాజ మెత్తెదను.

సర్వాగోశసంఘట్టనపటుసమయాకాలతాండవభీకరశివ
గర్వోన్మత్తభూపాలకతనుఖండఖండదారణపటుశివ.
రుద్రరుద్ర శంభో శివశివక్షుద్రమనుజసంహార శివశివ
రుద్రకాలభైరవాగ్రేసర భూపరహిత నామరహిత-శంభో-శివశివ.

(కత్తి యెత్తును.)

జగదేవుఁడు:—[కత్తిపట్టుకొని] బసవేశ్వరా! రాజును జంపెదవా? ముందు నన్నుఁజంపి తరువాత రాజును జంపుము. యుద్ధమునందు మన మోడిపోతిమని భూపాలునకుఁ గోపమువచ్చుట న్యాయమేకదా! రాజనీతిపారంగతుఁడవే! భూపాలునియందుత్సాహశక్తి యెట్లుండును? త్రిభువన మల్ల బల్లహ బిజ్జలుని యీయుత్సాహశక్తియేకదా మనరాజ్యమును సంరక్షించుచున్నది. బిజ్జలుఁడెవఁడో యల్పనృపాలుఁ డనుకొంటివా? సార్వభౌముని మహాగుణములు కలవాఁడు.

బెజ్జ:— బసవేశ్వరా! ఆకత్తి బల్లహునిమీఁదికి వ్రాలకముందుఁ బన్నిద్దఱమాత్యులపైఁ బన్నిద్దఱుదండనాథులపై వ్రాలవలయును. బసవా! నీవు మహామతిమంతుఁడ వనుకొంటిని. చివరి కిట్లు చేయుదువు?

జగ:—బసవా! నీకుఁగోప మెక్కించుటకు, నీకుత్సాహము కల్గుటకు నీవు నందియవతార మగుటవలన నీప్రసాదము మాయందుఁ గలుగుటకు రాజుచేసిన ప్రయత్నమును నీవన్యథాకరించితివి.

బెజ్జ:— బసవా! మౌనము వహించెదవేల? శివము దిగలేదా? రాజును చూడుము. మందహాసవదనారవిందుఁడై యెట్లు గూర్చుండెనో! బిజ్జలుఁడు కత్తిదూసినచో నీవును నీశివభక్తులును నిలువగలరా? కోపముతో లందకత్తి నెత్తితివిగాని నిజముగా నాకత్తి వ్రాలినచో బిజ్జలుని ఖడ్గనైపుణ్యముముందు నీకత్తి తునుకలుతునుకలగునుగదా! మహారాజు కత్తిచివర నీకత్తిపిడిలో దూరినీయఱచేయి రక్తప్రవాహమై యుండును.

బస:— మహారాజా! ఈకత్తి నీపాదసన్నిధానమునం దుంచిపోవుచున్నాను.

(పోఁబోవును.)

బిజ్జ:— బసవా! నీవు రాజద్రోహము చేసితివి. నిన్ను మహామాత్యపదవినుండి తొలగించితిని.

జగ:— మహారాజా!

బిజ్జ:—ఇప్పు డెవ్వరును మాటాడరాదు. బసవా! నీకు గడియసేపు కదలకుండ నిలుచుండుశిక్ష వేసితిని. నీవు నిలుచున్నచోటినుండి కదలరాదు, మాటాడరాదు.

(బసవఁడు తలవంచుకొని నిలుచుండును.)

బిజ్జ:—జగదేవా! నీవు తీసికొనిపోయిన సైన్యమంతయు నేమైనది.

జగ:—ఇరువదివేల సైన్యములోఁ బదివేలసైన్యము శత్రువులచేత నాశనమందినది. ఐదువేలు చెల్లాచెదరైనది. తక్కినభాగము కొందఱు గాయపడి, కొందఱుత్సాహముచెడి, మఱలి వచ్చుచున్నది.

బిజ్జ :— చనిపోయినవారిని మడివాలు మాచయ్యకుఁ జూపింపుము. అతఁడు బ్రదికించును. గాయపడినవారిని శివనాగుమయ్య కర్పింపుము. అతఁడు పాలుపోసి బ్రదికించును.

బెజ్జ:—మహాప్రభూ ! బసవనిమన స్సిదివఱకే చివుక్కుమన్నది. ఇంకను దానిని గాయపఱచెదరు.

బిజ్జ:—ఒక రాజబంధితుని మాట నాముందుఁ జెప్పకుము. జగదేవా! మరల సైన్యసన్నాహము చేసి

హనుమకొండమీదికిఁ బోదువా? చెదరిపోయిన సైన్యమును మరల నెవకించి తెప్పింపుము. మరలఁ గొన్ని మాసములు విశ్రాంతి తీసికొనుము. ఎన్నఁడు నపజయ మెఱుగని దండనాథుఁడవు నీ విట్టిగుటలో నాకుఁ గోపము వచ్చినదా? నేను మన మోడిపోయినందులకుఁ జింతించుట లేదు. ఫలములేక పదివేలమంది సైనికులను గోలుపోయినందులకు విచారించుచున్నాను. బెజ్జదేవా! ప్రజాపాలన మంత్రిత్వకేఁ జెప్పుము: వారి కుటుంబములకు జీవనాధారములు చూపుమనుము. గడియాయైనదా?

జగ:—చిత్తము మహాప్రభూ!

బిజ్జ:—(ఆసనమునుండి లేచి బసవనికత్తి నిసి కొని బసవనితో) బసవా! నీ వొకసారి రాజద్రోహివట. అయినను నీ సద్గుణములు నీ రాజనీతినైపుణ్యము మాకునచ్చినవి. నిన్ను మా సామ్రాజ్యమునకు మహామాత్యునిగా నేర్పఱచుచున్నాను. బసవేశ్వరా! నీ వీయమాత్యఖడ్గము స్వీకరించి మాకు మంత్రివై యుండుము.

సకలసామ్రాజ్యరాజ్యస్థితిగల్ల ప్రకటింపగా నీవు పతి వల్లుగాక
నాయర్థమునకు ప్రాణమునకు బలియిచ్చియును నేల నీనే నేను బసవ!
నిన్ను నమ్మితిని.

బస:—మహారాజా! నీ యమాత్యపదవికి నే ననర్హుడను.

బిజ్జ:—బసవేశ్వరా! నీ వొక్కడవే యర్హుఁడవు. బలదేవదండనాయకుఁడే నీవు. నీవే బలదేవదండనాయకుఁడు. నాయెడల నేమైనఁ దప్పులున్నచో క్షమించి నాయమాత్యపదవీస్వీకారము చేయుము.

బస:—(మోకరించి) మహారాజా! నీనీతిముందు నానీతియెంత? నీపరాక్రమముముందు నాపరాక్రమ మెంత? నీశివభక్తిముందు నాశివభక్తియెంత? ప్రభూ! నారాజును, నాపాలకుని, నాప్రభువును వధింపఁబోయిన నాపాతకమునకు నాశిరస్సు ఖండించుటమాని నాకు మరల నమాత్యఖడ్గమిచ్చుచున్న నీదయ యెన్నిసముద్రములలోతో నాకుఁ దెలియదు. ఇట్టి నీగుండెలోని యౌదార్య మెన్నిపర్వతములయెత్తో తెలియలేదు. ఇట్టి నీ శివభక్తి యెన్నియాకాశములు పట్టునో తెలియదు. తప్పుచేసితిని. నన్ను రక్షింపుము.

బిజ్జ:—జగదేవా! సామాన్యమానవులయందు దోషములుండునుగాని పరమమాహేశ్వరుఁడైన బసవేశ్వరునియందు దోషములుండునా? ఇంక మీరందఱుఁ బొండు. మే మంతఃప్రాసాదమునకుఁ బోదుము.

(మంత్రులు నిష్క్రమింతురు.)

బిజ్జ:—రాజనీతికి శివభక్తికి సంబంధము లేదా? బసవేశ్వరుఁడు నన్నుద్రోహము చేయఁడుకాని నేడు చేసిననది భవిష్యల్లాభకారి కాకపోదు. నిజమునకు శివభక్తి యాంతరదోషనిష్కాసనహేతుమాత్రమే.

(నీల ప్రవేశించును.)

నీల:—

రజతాచలకైలాసమ్మున ప్రమోదము పొందెదె
నిజప్రియామాన్యాంబంగున నిలిచెదె దనమాపల్లె
బసవేంద్రునిచే తలవంచుక పరమాగమవ్రతి మాఱెదె
నాసకొట్టుబలనుమాని భుజగేంద్రుని శయనించెదె -రజతా.
తలలోపల నాకాంబువు తరఁగలలలు వేసుండెదె
తొలిపంకుగుడియుపంకయు దొంకక తొణకకయుండెదె -రజతా.
విఘ్నేశుఁడు తొండమ్మును నిగియింపుక తలవంచెదె
విఘ్నంబయి జగమెల్లను నీరసపడ్గి పొందెదె -రజతా.

బిజ్జ:—నీలా! ఆనాడు రత్నము లేరితినంటివే, అప్పుడేమిచేసితివి?

నీల:—ఎన్నిసార్లు చెప్పాలి?

బిజ్జ:—ఇదివఱకు నాతోఁ జెప్పలేదే.

నీల:—అన్నా! నీవా! జగదేవుఁడు తిరిగివచ్చాట్టగా! మనవాళ్లు ఓడారుకదూ!

బిజ్జ:—నీకెట్లు తెలియును?

నీల:—జగదేవుఁ డోడిపోవటం నేనుచూశాను.

బిజ్జ:—ఎక్కడ జ   తివి.

నీల:—ఆవాగుమడుగున జగదేవుఁ డోడిపోయాడు. అమ్మఅప్పుడే స్నానం చేయఁ బోయింది. జగదేవుఁ డాసమయంలో తెలివితక్కువగా సైన్యాలక్కడ నిలబెట్టాడు. అవతలవాళ్లసైన్యం దూరంగా వుంది. అమ్మ స్నానంచేసేటప్పుడు తనపౌజును దగ్గరగా నిలబెట్టాఁడని అమ్మకి కోపంవచ్చింది.

బిజ్జ:—అమ్మకు అవతలవాళ్లు ఇష్టంవాళ్లా?

నీల:—వాళ్లమ్మనే పూజిస్తారు. నాకు శివుండం టేనే యిష్టం. అమ్మకి నేనంటే యిష్టం లేకపోలేదు.

బిజ్జ:—అమ్మ యెట్లుండును?

నీల:—అమ్మా! అమ్మ.

కన్నతనికొడుకు గరుడాలపచ్చ చిమ్మిన వలువల చెంగరమచ్చ
తనికివవన్నె లంచవు కాయవపపులేనపె ంయేఱుగని ఋఋ కాగునిసుబు
నిట్టుగాంజో కివిన సెజీబాలంల్లి దట్టంపు రావు లంపఘజొండుమల్లి

బిజ్జ:—నీలా! రత్నములతో నేమిచేసితివి.

నీల:—చెప్పితినిగదా, అమ్మపైట కంచుగాంగు ట్టితి నని!

బిజ్జ:—నీలా! నీ వెవ్వరు?

నీల:—నా పేరు నీలలోచన.

బిజ్జ:—నీ వేలోకపుదానవు?

నీల:—(నవ్వి) నీ వేలోకపువాడవో నేనూ ఆలో కముదాన్నే.

బిజ్జ:—నేను భూలోకపువాడను.

నీల:—అన్నా! నాకుమొన్న పట్టుచీరతెప్పిస్తా నంటివిగదా! ఏదీ!

బిజ్జ:—మీ అమ్మ నడుగుము.

నీల:—అమ్మా! అమ్మ. అమ్మపోయిందిగా!

బిజ్జ:—ఇంవాకటినుండి చెప్పుచున్న అమ్మ.

నీల:—అన్నా! అమ్మాగా నీవే, నాన్నగా నీవే. నాకు తెస్తానన్నపట్టుచీర తెచ్చిపెట్టాలి.

బిజ్జ:— పోపో! జగదేవుం డోడిపోయినాడు. ఇప్పుడు డబ్బులేదు, గిబ్బులేదు.

నీల:—(చిన్నపుచ్చుకొని) నువ్వేయిట్లాఅంటే నే నెవరితో చెప్పను.

(పాడును)

పొంచిపొంచీ యమ్మతో దోబూచులాడావా?
మంచీమంచీయమ్మ నవ్వులు మరులుకొన్నావా?
నీలా! మరులుకొన్నావా?

గిలికిగిలికీ యమ్మకూ గిలిగింత పెట్టావా?
కిలకిలలుకూ చిన్నినవ్వులు తల్లి చిలికిందా.
నీలా! తల్లిచిలికిందా?

పలికిపలికీ పైటకలనాల్ కూర్చిపెట్టావా?
నిలిచినిలచీ యమ్మ చూచీ నీటుపోయిందా?
నీలా! నీటుపోయిందా?

వదిలివదలీ వచ్చి యమ్మను వాదిపోతావా?
ప్రిదప్రిదలీ నీరునిండె కీటునారిందా!
నీలా! కీటునారిందా?

బిజ్జ:—నీలా, చీరతెప్పించినమ్మా-

[తెర]

షష్ఠాంకము.

[ప్రదేశము: బోయలు. శైవులు:]

౧. బోయ:—అనాదినుండీ శివప్రసాదం మాకు వస్తోంది. ఇవ్వాళ మీరు మా కివ్వ వద్దనడం అన్యాయం. ఇవ్వకపోతే బలవంతంగా తీసుకుంటాం.

౨. బోయ:— సంప్రదాయసిద్ధంగా మాకు వస్తోంటే యివ్వాళ మా కెట్లా యివ్వకుండా ఉంటారు?

౩. బోయ:—సంప్రదాయాన్ని పాలిస్తాండు రాజు. దేశ మరాజకంగా లేదు. మా కానువాయితిగా వచ్చే శివప్రసాదం యివ్వనంటానికి మీరేమి దొరలం?

౧. శైవుడు:—ఓరీ బోయలారా! మీకు శివ ప్రసాదం కావురా! గొల్లవాళ్లు శివప్రసాదం ముట్టకో గూడదు.

౨. శై:—గొల్లలెవ్వళ్లకీ శివప్రసాదం యివ్వము. శివప్రసాదం మైలపడిపోతుంది.

౧. బోయ:—అయ్యా! దేవుణ్ణి మోసేందుకు మేమున్నా ప్రసాదా లారగించేందుకు మీరూనా? గుళ్లూ గుడ్డివైనా దానికి లోపంలేదని, అయితే దేవుణ్ణి గూడా మీరే మోసుకోండి.

౨. బోయ:—అయ్యా ప్రసాదమే మైల పడు తుందా? చలవవస్త్రం మేము మోస్తుంటే దేముడు గూడా మైలపడతాడా?

౩. బోయ:—బాబూ! మంచిధర్మం చెప్పారు. చాప వేసేందుకు మేము, ప్రహారీలోపల అంతా ఊడ్చేం దుకు మేము, చలవచప్రం మోసేందుకు మేము. ఇలా యిక్రలు పట్టుకునేందుకు మేము.

౪. బోయ:—ప్రసాదం తినేందుకుమాత్రం శివబత్తులురా, శివబత్తులు. చాకిరీచేసేందుకు మనమున్నా ఆరగించేందుకు అయ్యలున్నా.

౧. శై:—ఓరే బోయల్లారా! నోటికి వచ్చినట్లల్లా మాట్లాడకండి.

బోయి:—ఏంచేస్తావయ్యా మాట్లాడితే.

౨. శై:—(కత్తిదూసి) మెడ నరుకుతాను. కాలబెట్టి నేలరాస్తాను.

3. బోయ:—అ. ఈయేసాలన్నీ సాగవయ్యోయి. బొమ్మర్లనుకుంటున్నా వేమిటి; కత్తిచూపించి బెదిరించేందుకు? వాటేసుకొని మెత్తి గోడవతల యిసిరేస్తాను.

౨. శై:—ఒరే! మీకూమాకూ తగాదా యెందుకు? మీకు శివప్రసాదం పెట్టకూడదని బసవడిఆజ్ఞ అయింది. మీరు గింజుకు చచ్చినా పెట్టేదలేదు.

3. శై:—పోయి దిక్కున్నచోట చెప్పుకోండి.

౧. బోయ:—దేశం ముండేలటం లేదయ్యోయి. మేంపోయి రాజుగారితో చెప్పుకుంటాం. చండేసరుడినాటి నుండి శివప్రసాదం మాకు నస్తోంది. చండేస్సరుడు మాకు సంపాదించిపెట్టాడయ్యా! ఇవాళ కాదంటానికి నువ్వెవ్వరు? మీద కలియబడి లాక్కుంటాం.

౨. శై:—కలియబడరా యేంజరుగుతుందో చెబుతాను.

(నలుగురుశైవులూ హరహరమహాదేవ అంటారు.)

౧. శై:—ఇదిగో మేంపోయి శివప్రసాదం పళ్లెం చుట్టూ నిలుచుంటున్నాం. ఎవడు వస్తాడో రండి పుచ్చెగరేస్తాం.

౧. బోయ:—ఒరేయి! సంపేస్తారురా! ఒకళ్లా, యిద్దరా? వేలకొద్దీ ఉన్నార్రా ముండాకొడుకులు! మనం వాళ్లతో నెగ్గలేముగాని పోయి రాజుగారితో చెప్పుకుందాం పదండి.

౨. బోయ:—రాజుగారు బసవన్న పక్షమేరా. మన మొఱ్ఱ వింటాడా?

3. బోయ:—వినకపోతే రాజేమిటోయి.

౪. బోయ:—ఇదిగోరా, దేవిడీ ముందరికి వచ్చాం.

౧. బోయ:—రాజుగారి దర్శనం అవుతుందా మనకు.

౨. బోయ:—రాజుగారు ప్రతివాడికీ దర్శనమిస్తాడుకదరా.

దౌవారికుడు:—(ప్రవేశించి) ఎవరు మీరు? మీకేమి కావలెను?

అందఱు:—బాబోయి! మాకు రాజుగారిదర్శనం కావాలి.

దౌవా:—మీ పని యేమో చెప్పవలయును.

౧. బోయ:—శివబత్తు లందరూ మమ్మల్ని అన్యాయం చేస్తున్నారు. మాకు శివప్రసాదం యివ్వమంటున్నారు.

దౌవా:—అల్లరి చెయ్యకుండా ఉండండి. పోయి ప్రభువుగారితో చెప్పివస్తాను.

(నిష్క్రమించును.)

౧. బోయ:—ఒరేయి, చూశావా! ఎంత మంచివాడో!

౨. బోయ:—ఈయన మంచితనం యేముందిరా? రాజుగారిఆజ్ఞ అట్లావుండాలకాబోలు. ఎవరొచ్చినా దర్శనం కావలసిందే.

3. బోయ:—మాట్లాడకండి. జాగర్తగా ఉండండి.

(తరువాత బిజ్జలుడు ప్రవేశించును.)

బిజ్జ:—మీ రెవరురా?

౧. బోయ:—అయ్యా! మేము గొల్లబోయలం. దేవళంలో చాకిరీ చేసేవాళ్లం బాబూ!

౨. బోయ:—దొరా! మే మీశైవులతో బతకలేకండావున్నాము. బాబూ! ఇదేంమతాలో శ్రీకంఠ శివులట, గొర్నాథ శివులట, లోకైకశివులట; త్రిలోచన శివులట.

3. బోయ:—శాశ్వతశివులట, గణేశ్వరశివులట; ఇంకెన్నెన్నో పేరు లున్నాయి.

౧. బోయ:—మహారాజా! బసవయ్య తోయపు భక్తుల్ని చూచి, వీళ్లందరూ, తాముకూడా లింగవంతుల మంటున్నారు.

౨. బోయ:—ప్రసాదం వాళ్లే తింటున్నారు. మా కేమీ పెట్టటంలేదు.

బిజ్జ:—మొట్టమొదటినుండి ప్రసాదము మీదే కదా!

౧. బోయ:—ప్రభో! మాదే, మాదే. పూర్వం ఎప్పుడో మాగొల్లకుర్రాడొక్కడు పశువుల్ని కాయడానికి వెళ్లాడు. ఆరోజున శివరాత్రి అవడం మూలంగా అక్కడే ఆయన యిసుకతో లింగం చేసి ఆలింగంమీద పాలు పితుకుతూ అభిషేకం చేస్తున్నాడు. ఇంతలో తండ్రి వచ్చి పాలన్నీ నేలపాలు చేస్తున్నావురా అని యిసుకలింగాన్ని కాలితో తన్నాడు. వాడు తండ్రి అని చూడక దేవుణ్ణి తన్నుతావా అని తండ్రికాళ్లు నరికాడు. ఆకుర్రాడే చండీశ్వరుఁడయ్యాడు. ఆయనే మొదట మాకు ప్రసాదం యిచ్చాడు. అప్పటినుంచీ వంశపరంపరగా మేం అనుభవిస్తున్నాము.

౨. బోయ:—దొరా! ఇట్లాజరుగుతోంటే యీ వూళ్లో వీరమాహేశ్వరులంతా పోగై యిప్పుడు మా ప్రసాదం మాకు చెల్లనివ్వమంటున్నారు.

3. బోయ:—దొరా! బసవయ్య యేంయంత్రాలు పన్నాడో. ఇప్పుడు వాళ్లందరూ మాతో కజ్జాలు పెట్టుకున్నారు.

౪. బో:—మారాజా! మా ప్రసాదం మాకు చెల్లింపించితే చెల్లింపించండి. లేకపోతే మీవాకిట్లో గుండాలు తవ్వించుకొని కాలిపోతాం ప్రభూ!

బిజ్జ:—ఎవడురా అక్కడ?

దౌవా:—ఆజ్ఞ.

బిజ్జ:—నీవు పోయి బసవేశ్వరుని బిలుచుకొని రమ్ము.

(దౌవారికుడు నిష్క్రమించును.)

౧. బోయ:—మహారాజా! బసవయ్య యేవో తంత్రాలు చెబుతాడు, తంత్రాలు చేస్తాడు మీరు రక్షించాలి.

౫. బోయ:—దొరా! ఇదిపోతే ఒకపూట మా కూడు పోతుంది. మేమందరం రాత్రిపూట గుళ్లో ప్రసాదంతోటే బతుకుతున్నాం. పగటికూటికి కూలీనాలీ చేసుకుంటాం. రాత్రిపూటకి దోసెడుదోసెడు ప్రసాదం తెచ్చుకుతిని యిన్నినీళ్లు కడుపులో పోసుకుని బతుకుతున్నాం.

(బసవేశ్వరుడు ప్రవేశించును.)

బిజ్జ:—బోయలను త్రోసివేయుట యేమిటి? ప్రసాదము మీరు కుడుచుట యేమిటి? ఇది యేదిమార్గమా? బలిమియా? వాండ్రు పేదలు. వాండ్ర నోటికుం దరికూడు తీసివేయఁగూడదు. బసవేశ్వరా! మీశైవుల మూలమున రోజు కొక్కతగవుగానున్నది. ఇది యన్యాయము. వారిప్రసాదము వారి కిప్పింపవలయును.

బస:—మహారాజా! బోయలకుప్రసాద మిచ్చుట యున్నది. చండీశున కభవుడొసంగిన తెఱఁగు మీరెఱుఁగుదురుకదా! కాని బాణలింగములందు స్ఫటికలింగములందు బ్రాణలింగములందుఁ బౌష్యరాగాది లింగమ్ములందును బ్రసాదము లేదు. శివున కాగమోక్తముగ నిచ్చినప్రసాదము భవులు ధరించినను జూచినను నరకాగ్నిశిఖల మ్రగ్గుదురని శ్రుతు లున్నవి. ఓరీ! బోయలారా!

శ్రీగురుకరుణానురాగప్రసాద మాగమవిఖ్యాతమగు ప్రసాదమ్ము
సుప్రసన్నానందశుద్ధప్రసాద మప్రతిరాఖ్యాది లింగప్రసాదమ్ము
పరమపవిత్రసంపత్ప్రసాదమ్ము స్థిరభవరోగామఘ ప్రసాదమ్ము
గరళకంధరుకృపాకలితప్రసాద మరువగు సంగమేశ్వరుప్రసాదమ్ము
మలదేహులకు మీకుఁ దలమె భోగింప మలహరుభక్తులయిలుపుట్టువృత్తి.

లింగప్రసాదము సామాన్యమానవులు భుజింపలేరు. అది వారియింట్లను దేహములను గాల్చును. కాన లేరుగాక భవులకు లింగప్రసాదలబ్ధి యెట్లు?

౧. బోయ:— వారాణసి, గయ, కేదారము లందు, ద్రాక్షారామశ్రీశైలములందు, సేతువునందు, నివన్నియు నాగమస్థానములే. మాకక్కడ శివప్రసాదములు చెల్లుతున్నవి. మీరిక్కడ యెట్లాచెల్లనీయరు? మా ప్రాణాలైనా వదిలిపెడతాముగాని, మామడికూటివృత్తి వదిలిపెట్టము.

బస:—[నవ్వి] ఓరీ! గాలి కాకులు రాలునుగాని గుట్టలు రాలవు. బెండ్లు తేలునుగాని గుండ్లు తేలవు. మేము ప్రసాద మీయ మనఁగా హరిబ్రహ్మాదులకుఁ గొలఁది కాదు; మీకొలఁదియా! తొలఁగిపొండు, తొలఁగిపొండు. ఇదివఱకెన్నడైన శైవులయింట్ల మీరు ప్రసాదము పుచ్చుకొనిరేని దెలుపుఁడు. శైవులైనను వీరమాహే

శ్వరాచార్యులైనను ప్రాణలింగప్రసాదము మీకిచ్చెదరా? అదియంతయు నెందులకు. శ్రీమన్మహేశ్వరునకుఁ బాలచంద్రప్రభాభాసురాంకునకుఁ గాలకాలునకు నీలకంఠునకు సర్పకుండలునకు మా సంగమేశ్వరునకు నేఁడు కాలకూటాదులు సమర్పించెదను. మీకుఁ బ్రసాదమిప్పింతును రండు. మీరంతా కాలకూట మారగించువారు? ఇంకేఁ జాలునుగాని తొలఁగిపొండు.

౧. బోయ:—ఓహో! బసవయ్యా! మమ్మల్నిం దరిసి ఒక్కసారి చంపటాని కుపాయ మాలోచించావే. మేలుమేలు బసవయ్యా, మేలుమేలు. మా చేత శృంగీసీ, కాలకూటాన్ని తినిపిద్దామనుకున్నావా!

౨. బోయ:— బతికుంటే బలుసాకు తినవచ్చు. చచ్చి కాలకూట మెవరు తింటారు. ఈబసవయ్యతోడి వాదము దొడ్డదా, దొడ్డ.

3. బోయ:—ఉల్లిపాయ లాగఁ బోయిబడిగాటఁ జచ్చినములుకల్లే కొల్లకుపోయి పైజేరికోలుపోయినట్లు మనకని అల్లాటప్పకాదు. బసవనయ్యగారి యిట్లాటివా డనుకుంటున్నావు. జగవారిబిజ్జలుఁ నవ్వుతూ చంపేవాడు.

౪. బోయ:— అయ్యా, మేమూ వెర్రివాళ్లము కాదు. మీ శివభక్తులంతా కాలకూటం ముందర ఆరగిస్తే తరువాత మేమూ ఆరగిస్తాం.

మేలిప్రసాదంబు ప్రాఁగగ మీపాలు, కాలకూటమ్ము మ్రింగగ మాదు పాలు. బసవా! బసవా! విసము శివునిప్రసాద మని యెట్లా యిస్తావు? ఆకాలకూటమును శివుడికి నైవేద్యంపెట్టి మీరు తినండి. మీరు చావకుంటే ఆప్రసాదం మీరే పుచ్చుకోండి బాబూ! మా కక్కర్లేదు.

బస:—అయినచో వాగ్వాదములేక పొండు.

౧. బోయ:—అయ్యా! మీరు విషంపుచ్చుకుంటేకదా మావాదం పోయేది.

బిజ్జ:—బసవేశ్వరా! ఏమందువు?

బస:—మహారాజా! విషములన్నియుఁ దెప్పించి సిద్ధముగా నుంచుఁడు. నేనొక్కఁడనే త్రావను. శివభక్తులందఱచేతఁ ద్రాగించెదను.

బిజ్జ:—ఓరీ బోయలారా! మీరు పోయి కాలకూటము, శృంగీ, వత్సనాభీ, హాలాహలము మొదలైన విషములన్నియుఁ దెచ్చి పొడిచేసి నూరించి సిద్ధముగా నుండుఁడు. మేము వచ్చుచున్నాము.

(బోయలు నిష్క్రమింతురు)

బస:—మహారాజా! నేను పోయి శివభక్తులందఱను దేవదేవుని గుడియొద్దకుఁ దెత్తును.

(నిష్క్రమించును.)

బిజ్జ:—అయ్యో! కాలకూటమే త్రావుదురా? బసవఁడు త్రాగఁగలఁడేమో! శివభక్తులందఱు నెట్లు త్రాగఁగలరు. విషము త్రాగి యరిగించుకొందురో, యందఱును జత్తురో.

జగదేవుఁడు:—(ప్రవేశించి) మహారాజా! అంగళ్లలో విషములన్నియు నమ్ముడుపోవుచున్నవి.

బిజ్జ:—బోయలకు శివభక్తులకుఁ గలహము ప్రాప్తించినది. త్రిపురాంతకభట్టు (ప్రవేశించి) మహారాజా! విషము శివభక్తులందఱచేతఁ ద్రాగింపుఁడు. బసవయ్య చేతమాత్రము వలదు.

బిజ్జ:—త్రాగినచో బసవేశ్వరుఁ డొక్కఁడే త్రాగవలయును. తక్కినవారెల్లరు త్రాగరాదు.

త్రిపు:— చచ్చినచో బసవేశ్వరుఁడే చావవలయును. తక్కినవారు బ్రతికియేయుండవలయు.

బిజ్జ:—భట్టారకా! అట్లు కాదు. అందఱును బ్రతికియుండవలయును.

త్రిపు:—కాలకూటము త్రాగినచో బసవేశ్వరుఁడు మరణించునుగదా!

బిజ్జ:—బసవేశ్వరుఁ డొక్కఁడే మరణింపఁడు. తక్కినవారందఱు మరణింతురు.

జగ:—మన మింక దేవళము నొద్దకుఁ బోవలయును.

(అందఱును లేచి పరిక్రమింతురు.)

(తెరతొలఁగఁగా నాలయము, బోయలు, శివభక్తులుఁ గనిపింతురు.)

బిజ్జ:—గరళము సిద్ధమైనదా?

జగ:—అయ్యా! ఈగాలి తాకి నాకు దిమ్మెక్కిపోవుచున్నది. మన మింక దూరముగా నుండవలయును.

౧. బోయ:—మహారాజా! ఆ విషపుగాలి తాకి మాప్రాణాలు తల్లడిల్లి పోతున్నవి.

౨. బోయ:—ఆ బిందెలు పడమటిగోడ ప్రహరీ యొద్దఁ బెట్టినారు. పైని నాలుగు పక్షులు లెగురుచు నా విష పుగాలి తగిలి క్రిందఁ బడి చచ్చినవి.

బిజ్జ:—విష మెవ్వరు సిద్ధపఱిచిరి?

౧. బో:—శైవభక్తులే సిద్ధపఱిచారు. గంగాళ ములనిండా ద్రోగిసాంబులనిండా, బిందెలనిండా, శృంగీ, కాలకూటం, వత్సనాభీ తెచ్చినూరి గరగరం చేశారు. పసిడి కొప్పెరల్లో నింపుకొన్నారు.

బస:—[ప్రవేశించి] మడివాలు మాచయ్యగారూ, నమస్కారము. శూలదబ్రహ్మయ్యగారూ, జోహారు. కదహాళిమల్లయ్యగారూ, నాజోతలు. నిజలింగచిక్కయ్యగారూ, నాప్రణామములు. దమ్మవబ్రహ్మయ్యగారూ, నాప్రణతులు. మహాభక్తులందఱకూ బసవఁడు నమస్కరించుచున్నాఁడు.

అయ్యా! భగవంతునకు నైవేద్యము జరిగినదా?

మడివాలుమాచయ్య:— బసవా! జరిగినది. ఇక భక్తులందఱూ బంతులుతీర్చి కూర్చోవడమే కొఱత.

బస:—మీరందరూ కూర్చోండి. నేను వడ్డిస్తాను.

(శివభక్తులందఱూ బంతులుగాఁ గూర్చుండురు.)

జగ:—మహారాజా! కొప్పెరలు తీయించినట్లున్నారు. ఇక్కడ నిలుచుండలేకున్నాను.

బిజ్జ:—జగదేవా! శివభక్తులందఱు విషమారగించుచుండగా మనము దానివాసనకైన నాగలేమా?

బస:—భక్తులందఱూ! కాలకూట మారగింపవలయును. బోయలారా! ఇది కాలకూట మగునో కాదో వచ్చి చూచుకొనుఁడు.

బోయలు:—కాలకూటమే, కాలకూటమే. మే మిక్కడి గాలికే తాళుకోలేకుండా ఉన్నాం.

బస:—ఇంక మీబుడిబుల్లు పనికిరావు. మేము చూశాము, చూడలేదు; విన్నాము, వినలేదు; ఉన్నాము లేము; అనుమాటలు పనికిరావు. సర్వలోకములకును శివుఁడేకర్త. ఆయనయే యద్వితీయుఁడు. పరమేశుభక్తులే పరమపావనులు. వారే ప్రసాదయోగ్యులు. ఇది కాదను ద్రోహులమీఁదఁ గత్తికట్టాను. కాలకూటాగ్నితో గెలుస్తాను, శపిస్తాను; సందుసందులలో నలికిస్తాను. వారినం దఱి నధోగతికి పంపిస్తాను. భక్తులారా! బంతులు తీర్చి కూర్చుండుఁడు. గలెంగాలతో, కోలాలతో, గర్పరాలతో, ముంతలతో యిట్లా నా కందించండి. (వడ్డించుచు.) చిక్కయ్యా! చిందకుండఁ ద్రాగుము. సంగయ్యా, వస్తున్నాను సందడిచెయ్యకు. తెస్తానుండవయ్యా త్రిపురారీ. పికుంజాలుతే శిరాళదేవయ్యా. చాలునా, యింకా తేనా శంకరయ్యా. అంతరుచిగానుండటయ్యా పురాతయ్యా. పద్దంటున్నావయ్యా మాం? ఇంక కొంచెం వడ్డించుకో పర్వతదేవా. శివభక్తులారా! ఘోరలు, కర్పరములు తొందర తొందరగా తేవాలి. మీ సాలునద్దకో ముంపసంగయ్య. ఇంకొకసుపికెఁడు తెస్తునా గొల్లపరాయ, మాచయ్యా, శ్రీబంతులు తొందరపడుచున్న ట్లున్నవే. అంతమూర్ఖత్వ మొంటికే ముదనూరిదాసి. గొగ్గవ్వా, గుడ్లలదేవి, మీరా బంతులలో వడ్డించండి. అమ్మవ్వా, దోసెఁడు పట్టుము. సకీవ్వా, గ్రుక్కలు మిటకరింపకుము. కోళసి బసవమ్మా, ఇంకఁ గొంచెము పుచ్చుకో. హల్లవ్వా, అంత హాబ యెందుకు? సమ్మటిగా త్రాగు. పురాతవ్వా, నీవీ బంతిలో కూర్చో.

మాచయ్య:—అమ్మయ్యా! కడుపు నిండింది!!

గుడ్డలదేవి:—ఒసేవు దుగ్గళా, ఒడ్డాణం సవరించుకో.

బస:—బంతిలో పరాచకా లెందుకు? ఇంకఁ గొంచెం తేనా? ఏమిత్రేచుచున్నావోయి భోగయ్యా! మాచయ్యా, మన యేనుఁగులను గుఱ్ఱములను తెప్పింపుము. వానికి గూడ శివప్రసాదం పోయించాలి. చౌదంతిసి, పంచాస్యబలుని, విద్రావణుని, దంతభగ్నుని మొదలైన గుఱ్ఱములను తెప్పించి వానికిఁగూడ విషము పోయించుము.

(అంతట జయదుందుభులు మ్రోఁగును.)

బిజ్జలుఁడు (బసవేశ్వరునకు నమస్కరించి)

భవచింతితదాత్ర పరమపవిత్ర శివగణస్తోత్ర విచిత్రచారిత్ర
ప్రోద్గీతసూత్ర, మహోగ్రగుప్త్ర సద్గుణైకచ్ఛాత్ర జంగమక్షేత్ర
అతివకూమాత్ర దుఃఖాబ్ధివహిత్ర ప్రతివాదిజైత్ర సద్భక్తికళత్ర

బసవా! 'అరిర్మిత్రం, విషం పథ్య' మన్నమాట నీయందు నిజమైనది. 'బాపురే మా తండ్రి' బాపురే మాయయ్య! నల్లవో బసవయ్యా! నల్ల నంపేశ! గరళము మ్రింగుటకు భయపడి కాలకంఠుడు గళమునందే నిల్పుకొన్నాఁడు; దండనాయకుఁడు మ్రింగినాఁడు.

జగ:—అమ్మాతము బ్రావి దేవతలు నిద్రపోవు చున్నారు. విసము త్రావి బసవఁడు మేలుకని యున్నాఁడు.

అభయమే బసవయ్య యతికృపాంభోధి,
యభయమే బసవయ్య యద్భుతచరిత.

త్రిపురాంతకభట్టు:—బసవా! నీ శివభక్తు లంద ఱకుఁ గుశలమా? ఇందుకనియే దుర్జనులతోడి విరోధము మే లందురు.

జగ:—శమిగవిషయోద్రిక్త షడ్వర్గ నిర్ముక్త సహజజంగమభక్త హరగణహితచ్ఛత్ర కలితాకీర్తికళత్ర కురవిముఖనిజగాత్ర యతురస్తుతిపాత్ర శివకిరజ బసవ దండనాథ నమస్తే.

బిజ్జ:—జయజయ బసవ! శ్రీ మన్మహావృషభేంద్రావతార! నిసహచితవీర మాహేశ్వరాచార సార! ప్రమథగణాలంకారా! జగత్త్రియాధార! దేవా! బసవా! జయశివరంజన, జయ భవభంజన, జయకరుణాకర, జయసురభీకర, జయ గతదూషణ, జయ బుధభూషణ, జయగుణరాజిత, జయగణపూజిత జయజయ శ్రీ బసవ దండనాథ! నమస్తే.

జగ:—

శ్రీగురులింగతత్పరుఁడ శీమజగన్నిధి శుద్ధశైవసం
యోగసుఖప్రపూర్తి వృషభోత్తమమూర్తి యుదాత్తకీర్తి ది
వ్యాగమమార్గవర్తి బసవయ్య కృపాంబుధి భక్తిసం
భోగములన్ బ్రసాదసుఖభోగములం గరుణించుఁగావుతన్.

కళిక:—

జెంకియు త్రిభువనవినుతిస మేతుఁడు
మంకిలసద్గుణమహిమా పేతుఁడు
సురుచిరశివసమసుఖసంధానుఁడు
పరమపరాపర భరితజ్ఞానుఁడు
విదితానందాన్వితమానసుఁడు
సదమలవిపులవిశాలయశస్కుఁడు.

బిజ్జ:—

నీవు దయాపయోనిధివి నిన్ను నుతించిన గల్గు భక్తి నీ
చే వరవీరశైవరతి చేకుఱు నీకయి యిత్తు కబ్బముల్
నీవలనన్ గృతార్థత జనించును నీకు నమస్కరింతు నా
భావమునందు నుండి నను బాయకుమీ! బసవయ్య! వేఁడెదన్.

శివభక్తు లందఱు:—

అశివ పురాతనమూతన శివగణ పాదోదకపరిలసదభిషేకః
సశివ విపల్లవపల్లవ జంగమలింగ సమర్చననిచిత వివేకః

మడివాలుమాచయ్య:—

యస్సంగీతనిధి ర్యమాహు రభవం యేనార్చితం మూర్ఖితం
యస్మై స్వస్తి యతిస్తదీయ మువభూత్ యద్వీరశైవవ్రతమ్,
యస్యాపాంగసహోదరీవ కరుణా యస్మిన్ మహత్వాదికం
స త్వం త్రీణి జగంతి పాహి బసవామాత్యైకచూడామణే.

జగ:—

సాక్షాచ్ఛ్రీ వృషభాధిపాంశ బసవాధీశాయ తుభ్యంనమః.

ప్రభూ! ఈనాటినుండి నేను నీకు శిష్యుఁడను.

బిజ్జ:—బసవా! మన మిద్దరము రాజప్రాసాదముకడకుఁ బోవుదము.

(ఇద్దఱును బరిక్రమింతురు. తక్కిన యందఱు నిష్క్రమింతురు.)

బిజ్జ:—బసవా! నీవు సాక్షాన్నందీశ్వరుఁడవు. నీ మాహాత్మ్యము కనుఁగొనుటకు నేనెంతవాఁడను. పంచభూతములు నీవే. విష్ణుఁడవు నీవ. బసవఁడవు నీవ. బోయల కింకఁ బ్రసాదము లేదు. శివభక్తులకే ప్రసాదము.

బస:—మహారాజా! నీదయవలన శివభక్తులు ప్రకాశించుచున్నారు. శివభక్తులు నిర్భయులై నిటలనేత్రుని వడిదుడుకులు లేకుండ సమారాధించుటకు నీయవ్యాజ కరుణ కారణము.

బిజ్జ:—బసవేశ్వరా! నారాజ్యమున శివభక్తుల కెదురులేదు. నాసర్వసంపదలు మీశివభక్తులవి. ఏనుఁగులో, గుఱ్ఱములో, మాడలో, మాడువులో, వారి యిష్టము వచ్చినప్పుడిష్టమువచ్చినట్లు వాడుకొనవచ్చును.

బస:— మహారాజా! మీయౌదార్యమునకు మీ శివభక్తభక్తిపరాయణత్వమునకు నేను నీదాసుఁడనైనాను. నన్ను యథేచ్ఛముగా నీవుపయోగించుకొనవచ్చును.

బిజ్జ:—బసవేశ్వరా! నీమహత్తు సామాన్యమా?

తెరలుగాఁ దెరల నాతెలిగాలి యూర్పులని
యొవలించి ఝుంఝు సృష్టింపఁగలవు
కొనగోరఁ జిదిమి శంభునిచేతియుమ్మెన
నాటినట్లుగ శత్రు వణఁకఁగలవు
కనుబొమ్మ ముడివేసి కాలకూటము హాల
హలము జృంభణముల నార్పఁగలవు.
కరుణఁ జూచి యపాంగకలితనీహారవా
హినితండములు ప్రవహింపఁగలవు.

ఒకటి నీచేతనై మఱియొకటి కాదా
యొకఁడు నీపై ధరిత్రి నింకొకఁడు కావా
నీకరుణ గల్గెనేని దృఢీకరింతు
వాత్తగర్వోన్నతుల మకుటాధిపతుల.

బస:—మహారాజా! కాలకూటము త్రాగుట శివప్రసాదమగుటచేత. మేము శివభక్తుల మగుటచేత శివప్రసాదమనుభక్తితోఁ ద్రాగితిమి. నాయొద్ద మహాత్మ్యముండి కాదు. మీరుగూడ శివభక్తులైనచో మీరు గూడఁ గాలకూట మారగించెదివారే. శివునకు నైవేద్యమిడిన కాలకూటమైనను శివభక్తు లారగింతురనుటకు, శివప్రసాదార్హత యితరులకు లేదనుటకుఁ గాలకూటము త్రాగితిమి గాని యిది మహాత్మ్య ప్రకటించుటకుఁ గాదు. ఇందు మహాత్మ్యమియును లేదు.

బిజ్జ:—బసవేశ్వరా, మీ రల్లె యందరు. శివభక్తులను రక్షించుటకు మీ రేపనిమైనఁ జేసెదరు.

బస:—మహారాజా, శివభక్తు నొకరేలరక్షింప వలయును? శివభక్తులే యందఱను రక్షింతురు. వారు శివునినైన రక్షింతురు.

బిజ్జ:—శివభక్తు లెవరినైన రక్షింతురు. నిజమే. మీరు శివభక్తాగ్రేసరులు.

బస:— మహారాజా! మడివాలు మాచయ్య, గొడగూచి, సంబినైనారు మొదలైన మహాభక్తుల ముందు నేనెంతవాఁడను? మీరిచ్చిన యమాత్యపదముచే శివభక్తులలో నధముఁడనైన నేనధికుఁడనువలెఁ గన్పించుచున్నాను.

బిజ్జ: — బసవా! నాకుఁ గన్నుకప్పకుము.

కం. నిను నమ్మి సర్వవసుధా,
 ఱణి నేలఁగఁగొంటు బసవరో! దయఁగనుమా
 మనసున ననిచినభక్తిని,
 చెనఁటిరైనఁగూడ వానిఁ జెఱుపరు భక్తుల్.

బస:—మహారాజా! తమరితో నిదివఱకే విన్నవించుకొంటిని. (నేను) శివభక్తుఁడ నగుటచేత యుద్ధములు గెల్పించుటయు రాజ్యముల నేలించుటయు శివభక్తివలనఁ జేయరానిపని యని.

కం. నా నీతిఖడ్గమున ధా
 త్రీనాయక! సర్వరిపులఁ ద్రెంచెదఁ ద్రుంతుఁ
 బ్రాణములు సమర్పించెద
 కానీ మఱియొండు సేయఁగాదు నరేంద్రా!

బిజ్జ:—బసవా! నీ వింతకుచ్చితుఁడ వనుకోలేదు. కాలకూటవిషము పదివేలమందిచేతఁ ద్రావించిన నీ కేది చేతఁగాదు. కాలచుర్యులు సర్వధాత్రీమండలమున కేకచ్ఛత్రాధిపతులగుట నీకిష్టము లేదుకాఁబోలు. బిజ్జలునిచేతనైనచో సర్వధాత్రి యేలింపరాదు. ఈ రాజ్యమంతయు నీవే పట్టమ్ము కట్టుకొనుము. నీకుఁ గొడుకున్నాఁడు. వానిచేత నేలింపుము. బసవా! నీ కథయంతయు ద్రోణాచార్యునికథవలె నున్నది. అయ్యయు నిట్లే. సర్వధాత్రీతల మశ్వత్థామచేత నేలింపవలెనని దుర్యోధనుని యుద్ధములో మోసగించినాఁడు.

బస:—మహారాజా! నా యథార్థ్యమును మీ రన్యథాభావించుచున్నారు.

బిజ్జ:—నీవు సత్యశీలుఁడ వందు రిదియేనా? నాతో నీ వబద్ధములు తప్ప మఱియొకటి చెప్పలేదు. జగదేవుఁడు నీ మూలమున నోడిపోయినాఁడు. విసము త్రాగినవాఁడవు, త్రాగించినవాఁడవు. శత్రుసైన్యములు గెలువకుండఁ జేయలేవా? సర్వధారుణి నొక్క గొడుగు క్రిందికిఁ దేలేవా?

బస:—అది నిజముగా నాచేతఁ గాదు.

బిజ్జ:—నీచేతఁ గానిచో సరే, పొమ్ము. బసవా! నేను మైలపదేవుని సంహరించినట్లు నీవు నన్ను సంహరింపించుము. రాజ్య మంతయుఁ బట్టము గట్టించుకొమ్ము. బ్రాహ్మణసామ్రాజ్యము నిర్మింపుము. బసవా! వర్ణభేదములు లేవందువుకాని నీవు వీరశైవపుఁ దొడుగుతొడుగుకొనిన బ్రాహ్మణుఁడవు. కులభేదము లక్కఱలేదనువారెల్లరు నింతే. వా రన్యప్రయోజనార్థులై యిట్టివేసములు వేయుదురు.

బస:—మహారాజా! వృథా, యీ కఠోరవాక్కు లెందులకు? నీవు నా శక్తి సామర్థ్యము లెఱుఁగక నేను దేవుఁడనని పొరపడుచున్నావు.

బిజ్జ:—బసవా! నన్ను హత్యచేయించిన తరువాత నీ రాజ్యము నీవు పట్టము కట్టుకొమ్ము. నీకొడుకుచేత సర్వభారతక్షోణియు నేలింపుము. నే నీ సంగతి మరలఁ బ్రస్తావనచేయనులే.

(నిష్క్రమించును.)

బస:—శివా! శివ!

(తెర.)

కవిత్వతత్త్వవిచారము - అలంకారశాస్త్రము



వెంకటేశ్వరులు

కవిత్వతత్త్వవిచారమునకు పింగళిసూరనార్యునికవిత్వమును విమర్శించుట ముఖ్యోద్దేశ్యము. నాంతరీయకమైన కవిత్వసామాన్యమార్గముగూడ కొంతవర కుపోద్ఘాతరూపమున నిందుఁ జూపఁబడినది.

కవితామార్గములను జూపునది యలంకారశాస్త్రము. అయ్యది తొలుకొల్తఁ బ్రాచీనాచార్యులచే సంస్కృతమున విశేషముగ విపులముగ రచింపఁబడినది. పిమ్మట తెలుఁగునఁ గూడ నలంకారగ్రంథములు రచింపఁబడినవి. అయిన నిప్పటిప్పడు సంస్కృతమునుండి యాంధ్రీకరింపఁబడి వ్యాపింపనున్నవి గాక యింతకుమున్ను తెలుఁగున రచింపఁబడ్డయలంకారగ్రంథములలోఁ గావ్యమార్గము సంస్కృతమున నున్నంతవిశేషముగను విపులముగను నిరూపింపఁబడలేదు.

అసమగ్రమైనంతమాత్రమున విరుద్ధమని చెప్పుట యసమంజసము.

ప్రాచీనాలంకారికులచే సంస్కృతమున విశేషముగ నిరూపింపఁబడి మూలరూపమై కావ్యమార్గము వెలయుచునేయున్నది. ఆమార్గమున నీకవిత్వతత్త్వవిచారములోని కవిత్వసామాన్యమార్గ మంతర్భూతమే. చూడుఁడు:—

౧. భావనాశక్తి

కవిత్వతత్త్వవిచారము— "భావనాశక్తి యనఁగా విషయముల మనసులోఁ బ్రతిబింబించునట్లు చేయుసామర్థ్యము."

"వ్యాకరణము యతిప్రాసలు అన్నియుఁ దప్పక కుదిరినను భావనాశక్తి లేనియెడల నట్టిపాండిత్యము జీవములేని యాకారమువలె జడంబుగఁ గాన్పించును."

"జన్మముచేతన కవి గావలయుఁగాని పఠనము, అభ్యాసము నివి యుండినమాత్రము చాలదు."

అలంకారశాస్త్రము—"శక్తిః కవిత్వబీజరూపః సంస్కారవిశేషః యాం వినా కావ్యం న ప్రసరేత్, ప్రసృతం వా ఉపహసనీయం స్యాత్." (కావ్యప్రకాశః-ఉ. ౧.)

సూ. "కవిత్వబీజం ప్రతిభానమ్."
కవిత్వస్య బీజం కవిత్వబీజం జన్మాంతరాగత సంస్కారవిశేషః కశ్చిత్, యస్మాద్బీజం వినా కావ్యం న నిష్పద్యతే నిష్పన్నం వా హాస్యాయతనం స్యాత్."
— కావ్యాలంకారసూత్రములు.
(అ. ౧, అధి. 3.)

" శక్తిః కవిత్వబీజం హి
ప్రాక్తనీ సంస్కృతిర్మతా,
యాం వినా న ప్రసరేత్
కావ్యం హాస్యావహా మపి.

ఇతి దండినాపి కేవలవ్యుత్పత్తిమతః కావ్యం ప్రత్యుక్తం."

"ప్రజ్ఞా నవనవోన్మేషశాలినీ ప్రతిభా మతా,
తదనుప్రాణనాజ్జీవే ద్వర్ణనానిపుణః కవిః.
సతి వక్తరి సత్యర్థే సతి శబ్దానుశాసనే,
అస్తి తన్న వినా యేన పరిస్రవతి వాఙ్మధు."

(శ్రీనివాసాచార్యకృత శాకుంతల వ్యాఖ్యానము, అం. ౧.)

"సరస్వతీ స్వాదు తదర్థవస్తు
నిష్యందమానా మహతాం కవీనామ్,
అలోకసామాన్య మభివ్యనక్తి
ప్రతిస్ఫురంతం ప్రతిభావిశేషమ్."
(ధ్వన్యాలోకము-౧. ఉద్యోతము.)

౨. భావతైక్ష్ణ్యము

కవిత్వతత్త్వవిచారము— "...భావనాశక్తి నధికంబుగ విజృంభింపజేయునవి భావములు."

"ఏవృత్తాంతమునైనఁ జూచునట్లు వర్ణింపవలయునన్న దానియొక్క స్థితిగతులను-అందలి పాత్రముల సుఖదుఃఖములను రోమరోమమునకును దానే మనఃపూర్వకముగ ననుభవించినం దప్ప తద్రూపముగ నభినయింప నెవరికిని దరముగాదు."

అలంకారశాస్త్రము—"సన్నిహిత సహచరీ విరహ కాతర క్రౌంచాక్రందజనితః శోక ఏవ శ్లోకతయా పరిణతః."
(ధ్వన్యాలోకము, ఉద్యో. ౧)

"నాయకస్య కవేః శ్రోతుః సమానోఽనుభవ స్తతః."
(లోచనము, ఉద్యో. ౧)

"యస్తు సర్వరసాన్ భావయన్ భావ ఇతి కవేః అంతర్గతం భావం భావయన్ భావ ఇతి చ తదభినయాః కావ్యస్య ప్రవర్తనాస్య భావశబ్దస్య ప్రవృత్తినిమిత్తకథనం."
(దశరూపకము, ప్రకా. ౪)

"శృంగారీ చేత్కవిః కావ్యే జాతం రసమయం జగత్."
(ధ్వన్యాలోకము, ఉద్యో. 3)

"శృంగారీతి శృంగారోక్తవిభావానుభావవ్యభిచారిచర్వణారూపప్రతీతిమయః, న తు స్త్రీవ్యసనీతి మంతవ్యం." (లోచనమ్.)

3. అలంకారము లనావశ్యకములు

కవిత్వతత్త్వవిచారము—"పాఠకులను స్థాపించుట సొగసైనకార్యమేయైనను గవితకు ఖండితముగా నుండవలసినలక్షణము గాదు."

"కావున కథాంశము సాక్షాత్తుగ సమీపమున నున్నట్లు భావనాశక్తిబలంబుచే స్ఫురింపఁజేసిన దూరపుసంబంధముగల బలాత్కృతాలంకారములకుఁ దావుండదు."

అలంకారశాస్త్రము— "రసానుగుణార్థవిశేషోపనిబంధన మలంకారాంతరవిరహేఽపి ఛాయాతిశయయోగి లక్ష్యే దృశ్యతే."
(ధ్వన్యాలోకము, ఉద్యో. ౪)

సూ: కావ్యశోభాయాః కర్తారో ధర్మా గుణాః.

సూ: తదతిశయహేతవ స్త్వలంకారాః.

సూ: పూర్వే నిత్యాః.

(కావ్యాలంకారసూత్రములు, అ. 3, అధి. ౧)

"శబ్దార్థయో రస్థిరా యే
ధర్మాః శోభాతిశాయినః,

రసాదీ నుపకుర్వంతో
ఽలంకారా స్తేఽంగదాదివత్."
(సాహిత్యదర్పణము, పరి. ౧౦.)

కవిత్వతత్త్వవిచారము—"అలంకారము లంగూర్చిన ముఖ్యపద్ధతి యెవ్వియన అయ్యవి ప్రయత్నము లేకయ వచ్చినంత సహజముగ నుండుట. కథలోని స్త్రీపురుషులు మాటాడునపుడు పాత్రోచితములైన కొన్నింటిమాత్ర ముపయోగించుట. కవియే వర్ణించునపుడు డొకింతయెక్కువగ నలంకారములు వాడినను దోషములేదు."

అలంకారశాస్త్రము—
"రసాక్షిప్తతయా యస్య
బంధః శక్యక్రియో భవేత్,
అపృథగ్యత్ననిర్వర్త్యః
సోఽలంకారో ధ్వనౌ మతః.
ధ్వన్యాత్మభూతే శృంగారే
సమీక్ష్య వినివేశితః,
రూపకాది రలంకార
వర్గ ఏతి యథార్థతామ్."
(ధ్వన్యాలోకము, ఉద్యో. ౨.)

౪. సాదృశ్యతత్త్వము

కవిత్వతత్త్వవిచారము—"సామ్యము వర్ణనకు నుపకరణము; ప్రధానంబు గాదు."

ఈ విషయము 'అలంకారము లనావశ్యకములు' అనుదానిచేతనే గతార్థము.

౫. పాత్రరచనాతత్త్వములు

కవిత్వ తత్త్వ విచారము — "మఱియు పాత్రముల చరిత్రలను విస్తరించుటలో వర్ణనీయమైన పద్ధతి యేదనఁగా—స్త్రీపురుషులు గుణానుగుణమైన నడవడి గలవారయ్యును ప్రపంచాచారములయందుబలె కావ్యములందునుగాలదేశవర్తమానములవలన నొక్కొక్కయెడ విరుద్ధమైన వర్తనము గలవారుగా నున్నట్లును ప్రదర్శించుట."

అలంకారశాస్త్రము—విరుద్ధములు కాని యవిరుద్ధములు కాని భావములైనను నాయకాది వర్తనములైనను ప్రకృతరసభంజకములు కాఁగూడ దనియే యాలంకారికుల సిద్ధాంతము కాని విరుద్ధసన్నివేశము కూడ దని కాదు.

ప్రతిపక్షనాయకుని కుత్కర్షను వర్ణించి ప్రధాననాయకునివలనఁ బరాజయమునుగూడ వర్ణింపవచ్చును.

"అథవా ప్రతిపక్షస్య
వర్ణయిత్వా గుణాన్ బహూన్,
తజ్జయా న్నాయకోత్కర్ష
వర్ణనంచ మతం క్వచిత్."
(ప్రతాపరుద్రీయము, నాయకప్రకరణము.)

ఇట్లే నాయకుఁడు పూర్వాపరాధవయోవశములయెడ నమ్రుఁడై శత్రువులయెడ నుద్ధతుఁడు గావచ్చును. యౌవనమునఁ గాంతాసక్తుఁడై వార్ధక్యమున విరాగి గావచ్చును. దాతయై శత్రుధనాపహర్త గావచ్చును.

ఇట్లే భావములకుఁగూడ నౌచిత్య మున్నయెడల విరుద్ధావిరుద్ధసన్నివేశముఁ జేయవచ్చును.

"విరుద్ధై రవిరుద్ధైర్వా
భావై ర్విచ్ఛిద్యతే న యః,
ఆత్మభావం నయ త్యన్యాన్
స స్థాయీ లవణాకరః."
(దశరూపకము, ప్రకా. ౪)

కవిత్వతత్త్వ విచారము—"బింబములకుఁ బ్రతిబింబముల నుత్పాదించుట కవి చేయవలసిన పనిగాదు; మరి పోటోగ్రాఫరుది. తన మనస్సునకుఁ దగినట్టు తనకన్నులకు గోచరించునట్లును వ్రాయవలయునే కాని యింకొకరికి తోఁచినట్లు దా వ్రాయఁజూచుట మూఢమతము."

అలంకారశాస్త్రము—
"సంవాదో హ్యన్యసాదృశ్యం
తత్పునః ప్రతిబింబవత్,
ఆలేఖ్యాకారవత్తుల్య,
దేహివచ్చ శరీరిణామ్.
తత్ర పూర్వ మనన్యాత్మ
తుచ్ఛాత్మ తదనంతరమ్.
తృతీయంతు ప్రసిద్ధాత్మ
నాన్యసామ్యం త్యజేత్కవిః."
(ధ్వన్యాలోకము, ఉద్యో. ౪)

కావ్యమునకు నూతనత్వ ముండవలె ననుటలో ధ్వన్యాలోకమునందలి చతుర్థోద్యోత మంతయు సాక్షి.

౬. మిశ్రచరిత్రములు గాని పాత్రములు ప్రకృతివిరుద్ధములు

కవిత్వతత్త్వవిచారము - "పాత్రముల చరిత్రములు శుద్ధముగ మంచివిగానో శుద్ధముగఁ జెడ్డవిగానో యుండునట్లు దీర్చుట శిల్పదోషములలో నొకటి. ఏలోపమును లేని స్త్రీపురుషు లుండరు. మఱి కేవలము దుష్టులైన మానవులును గంటికిఁ గానరారు. మనుష్యప్రవృత్తి మిశ్రమైనది."

కొందఱిలో గుణాధిక్య మున్నను కొందఱిలో దోషాధిక్య మున్నను మనుష్య ప్రవృత్తి మిశ్రమనుట వాస్తవమే.

సాకల్యవర్ణనావశ్యకత ప్రకృతిశాస్త్రమునం దుండుట న్యాయముగాని రసప్రధానమైన కావ్యమునందుఁ గాదుగదా! అట్టియెడ కావ్యమునందు వర్ణింపఁబడు మిశ్రప్రవృత్తి యెట్టిదనవచ్చును?

నాయికా ప్రవృత్తిని వర్ణించుచో నేదు శ్చేష్టలోగూడ గలవని వర్ణింపవచ్చునా? అట్లు వర్ణించుచో నాయకుని యభిలషణీయజ్ఞానము సాఫల్యము నొందునా? ఏమానవుఁడైన నెంతసృష్టిధర్మముఁ దెలిసినను దన కభిలషణీయమైన నాయిక సర్వోత్కృష్ట చరిత్రగలదిగను, సర్వోత్కృష్ట సౌందర్యము గలదిగను ఉండవలయునని కోరునేకాని యేదుశ్చేష్టలో గలదిగాఁగాని యేయసుందరరూపమో గలదిగాఁగాని యుండవలెనని కోరునా? ఏశిల్పులైన తమ ప్రతిమలకుఁ గొన్నిదోషములను (వైకల్యములను) సంక్రమింపఁ జేయఁజాలుదురా?

కనుక నట్టిరసభంజకమిశ్రప్రవృత్తి యవర్ణ్యమే.

రసభంజకము గాని మిశ్రప్రవృత్తియే యున్నచో సర్వాంగీకృతమే. ఆలంకారికుల కాదనరు.

౭. వర్ణనలకన్న అంగాంగసాంగత్యము కావ్యముల శ్రేష్ఠము

కవిత్వతత్త్వవిచారము—"వర్ణనములకన్న ముఖ్యమైనవిషయ మేదనఁగా కావ్యమునందలి యంగాంగములకుం గలకలయిక. పొత్తుపొసఁగనివర్ణనలు రసమునకుం బ్రతికూలములు."

అలంకారశాస్త్రము—

"వాచ్యానాం వాచకానాంచ
యదౌచిత్యేన యోజనమ్,
రసాదివిషయేనైత
త్కర్మ ముఖ్యం మహాకవేః."
(ధ్వన్యాలోకము, ఉద్యో. ౩)

"అకాండే ప్రథనచ్ఛేదౌ
అంగస్యాప్యతివిస్తృతిః,
అంగినోఽననుసంధానం
ప్రకృతీనాం విపర్యయః.
అనంగస్యాభిధానంచ
రసే దోషాః స్యురీదృశాః."
(కావ్యప్రకాశ, ఉల్లా ౭.)

ఈ మొదలుగాఁగల యాలంకారికుల రసదోషములన్నియు పొత్తుపొసఁగుటకొఱకే. ఇంతియగాక పొత్తుపొసఁగని యలంకారముగాని సంధ్యంగముగాని మఱేదియు నుండఁగూడదనియే వారిసిద్ధాంతము.

"నగరార్ణవశైలర్తు
చంద్రార్కోదయవర్ణనమ్,
... ...
ఏషా మష్టాదశానాం యైః
కైశ్చి దూన మపేష్యతే."
(ప్రతాపరుద్రీయము, కావ్యప్రకరణము.)

ఈ పదునెనిమిదియే కాదు; ఇంకను వర్ణింపవచ్చును.

"సంధ్యాసూర్యేందురజనీ
ప్రదోష ధ్వాంతవాసరాః,
... ...
వర్ణనీయా యథాయోగం
సాంగోపాంగా అమీ ఇహ.
(సాహిత్యదర్పణము, పరి. ౬.)

ఇంకను విశేషములు దీని వివృతిపూర్తియందుఁ జూపఁబడినవి.

ఇచ్చట మహాకావ్యమును జేయుటకు సమర్థుఁడైన కవియొక్క అశక్తతను, అనవకాశమును ఉద్దేశించి 'ఊనం' 'యథాయోగం' అను పదములు ప్రయోగించియుండె ననుట స్పష్టము. ఇక రసపర్యాలోచన చేతనేగదా!

అట్టిమొఱ వారి యష్టాదశవర్ణనలు రసపర్యాలోచనచేఁ బొత్తు పొసగియుండునవియే యని సిద్ధము.

ఈ విషయమును, వర్ణన ప్రకారములను విశేషముగఁ జూపిన దర్పణపువివృతి పూర్తి కాలేదు.

"చిత్రమూపైశ్చింత్యమానానాం,
భవత్యేషా మనంతతా."
అని స్పష్టపఱిచియున్నాఁడు.

౮. స్వభావవర్ణన యనుటకు నిర్వచనము

కవిత్వతత్త్వ విచారము—"ప్రకృతిసమ్మతమైన వర్ణనము అనుమాటకు నిర్వచనము ఉన్నదియున్నట్టు చెప్పుటగాదు......... వస్తువుల నిజస్థితి నిర్దేశించుట శాస్త్రముల యాస్పదము. కళలయొక్క కాంక్ష యదిగాదు. ఎట్లన కళలలోఁ బ్రధానమైన పురుషార్థము రసము. రసము భావమునకు సంబంధించినది. భావముల పరమైన దృష్టితో గణించి వర్ణించుటయే కళయందు శ్లాఘనీయమైన పద్ధతి."

అలంకారశాస్త్రము—

"స్వభావోక్తి రసౌ చారు,
యథావద్వస్తువర్ణనమ్."
(ప్రతాపరుద్రీయము, అలంకార ప్రకరణము.)

స్వభావేతి. యత్ర చారు సమ్యక్ గ్రామ్యం యథావ దన్యూనాతిరేకేణ వస్తునో వర్ణక్రియా సంస్థానరూపస్య వస్తుస్వభావస్య కవిప్రతిభైకగోచరస్య వర్ణన మసౌ స్వభావోక్తిః."

వ్యాఖ్యానము—

"స్వభావోక్తి ర్దురూహార్థ స్వక్రియారూపవర్ణనమ్."

దురూహయోః కవిమాత్రవేద్యయోః
(సాహిత్యదర్పణము, పరి. ౧౦.)

"తస్యాశ్చాలంకారత్వ మసాధారణపదార్థస్వరూపస్యవనాత్."
(కావ్యాలంకారసంగ్రహము, వర్గ. ౮)

కవిత్వతత్త్వ విచారము—"ఒకే వస్తువు మానవుల ప్రకృతులంబట్టి యనేకుల కనేకభావముల కాస్పదము గావచ్చును......భారతములోని దుర్యోధనునిగూర్చి విచారింపుఁడు. ధృతరాష్ట్రుఁడు, అనుజులు, సచివులైన కర్ణాదులు, ప్రజలు, పాండవులు మొదలగు వివిధపక్షములవారిలో నొక్కొక్కరి కొక్కొక్కయవతారముగ వాఁడు దోఁచలేదా?"

"కావున వస్తువు లనేకుల కనేకరీతులఁ దోఁచుననుమాట యొకటిమాత్రమే కాదు. ఒక్కనికే కాలదేశవర్తమానంబులంబట్టి యనేకవిధములఁ దోఁచుటయును స్వభావప్రభావమే."

అలంకారశాస్త్రము—

"గజత్రాతేతి వృద్ధాభిః
శ్రీకాంత ఇతి యౌవతైః,
యథాస్థితశ్చ బాలాభిః
దృష్టః శౌరిః సకౌతుకం."
—(చిత్రమీమాంస.)

"తుషారా స్తాపసవ్రాతే
తామసేషుచ తాపినః,
దృగంతా స్తాపకాశత్రో
ర్యాదయాసు ర్మమ భూరయే."
—(రసగంగాధరం.)

అని యిట్లుల్లేఖాలంకారమున కుదాహరణము నిచ్చిన యాలంకారికుల కిమాయ కువిదితము.

౯. సర్వలక్షణసమేతములుగా వస్తువుల నిర్దేశించుట తప్పు

కవిత్వతత్త్వవిచారము—"భావముల ప్రసిద్ధి ననుసరించి విశేషపఱుపఁదాల్చినగుణముల నధికముగను సంక్షేపముగానినవానిని కొలఁదిగను వర్ణించి నిక్షిప్తములైనవానిం చేర్కొనక విడుచుటయు కళకు శోభ."

అట్లు కానియెడల నాలంకారికులు చూపినదీప్తి, విభావాదిక్లిష్ట కల్పన మొదలగు రసదోషములలో నంతర్భూతమగును.

౧౦. భావనాశక్తియొక్క లీలలు

కవిత్వ తత్త్వవిచారము— "మఱియు కొన్నియెడలఁ బ్రకృతికి మీఱిన వర్ణనలం జొనిపినను వికారము దోఁపకుండుటయే కాదు. అస్వాభావిక మని యు సామాన్యముగ నెవరికిఁ దట్టవు. ఉదాహరణము- హితోపదేశము."

"మఱియు అస్త్రములు, కామరూప ధారణము, భూతబేతాళ వశీకరణము ఇత్యాది మహేంద్రజాలములు పుంఖానుపుంఖములుగ గ్రంథములనే కాదు తరతరములుగ తల్లిబిడ్డలు చెప్పుకొనెడు ఊఁకొడుకథలందును గానంబడియెడి."

"కావున లోకులకెల్లరకు రుచ్యములుగానుండు భారతాది వీరకావ్యములందును కథాసరిత్సాగరము మొదలగు వినోద కథలయందును గల ప్రకృతినిమీఱిన వర్ణనలకు నాధారభూతమైన భావనాశక్తి గణనీయముగాదనుట తప్పు."

"యెంతో శిల్పనైపుణ్యము లేనిది యవి కృత్రిమములుగఁ దోఁచుగాని నిక్కములట్లు భ్రమఁ గొల్పఁజాలవు."

ఈ భావములనే అలంకార శాస్త్రము—

"అవ్యుత్పత్తికృతో దోషః
శక్త్యా సంవ్రియతే కవేః,
య స్త్వశక్తి కృత స్తస్య
స ఝటి త్యవభాసతే."

—(ధ్వన్యాలోకము, ఉద్యో. ౩.)

"సతవాహనాదిషుతు యేషు యావదప దానం శ్రూయతే తేషు తావన్మాత్ర మను గమ్యమాన మనుగుణత్వేన ప్రతిభాసతే."

అని సూచించియున్నారు.

ఇదియ యుపోద్ఘాతరూపమున కవిత్వ తత్త్వవిచారమునఁ బ్రధానముగాఁ జూపబడినది యలంకారశాస్త్రమునఁగూడ నున్నదియ యగు కవిత్వమార్గము.

ఇక కవిత్వ తత్త్వ విచారమునఁ గొన్ని స్థలములు విశేషముగఁ జెప్పఁబడినవి కూడ నచ్చటచ్చటఁ గలవు.

"పాండిత్యప్రభావము— రేయింబవలును వ్యాకరణములను, నిఘంటువులను, ప్రాచీన కావ్యములను వల్లించుచుండుటచేత నూనెకు నష్టియే కాని కవితకుఁ బుట్టి లేదు."

ఈ వ్యాకరణాదిజ్ఞానమునే వ్యుత్పత్తి యందురు. దీనివలనఁ గవితకుఁ బుట్టి లేదనుట యన్యాయము. దీనివలన కవిత్వము జనింపకపోవచ్చును గాని జనించినకవిత కిది పోషకము గాకపోదు. ఈ వ్యుత్పత్తిగూడ నావశ్యకమని యాలంకారికుల యభిప్రాయము.

"శక్తి ర్నిపుణతా లోక
శాస్త్రకావ్యాద్యవేక్షణాత్,
కావ్యజ్ఞశిక్షయాభ్యాస
ఇతి హేతు స్తదుద్భవే."

—(కావ్యప్రకాశ, ఉల్లా. ౧)

సూ. లోకవిద్యాప్రకీర్ణంచ కావ్యాంగాని.
సూ. శబ్దస్మృతేః శబ్దశుద్ధిః.
సూ. అభిధానకోశతః పదార్థనిశ్చయః.
సూ. ఛందోవిచితే ర్వృత్తసంశయచ్ఛేదః.
సూ. కలాశాస్త్రేభ్యః కలాతత్త్వస్య సంవిత్.
సూ. కామశాస్త్రతః కామోపచారస్య.
సూ. దండనీతే ర్నయాపనయయోః.
సూ. ఇతివృత్తకుటిలత్వం చ తతః.

(కావ్యాలంకారసూత్రములు అధ్యా. ౧, అధి. ౩.)

"వ్యుత్పత్తిరపి శక్త్యైవ,
సంగతా హ్యనువర్తతే."

(శాకుంతలవ్యాఖ్యానము, అంక. ౧.)

ఇట్లాలంకారికులేకాక యీకవిత్వతత్త్వ విచారముననే (౮. పుటలో) "తోడంబుట్టిన చాతుర్యముండినచో నివి సహాయభూతములై వృద్ధిని వికాసమును గల్పింపవచ్చును." అని వ్యుత్పత్తికి శక్తిపోషకత్వ మంగీకరించిరి.

కనుక నిచ్చట 'పుట్టిలేదు' అనుచో స్వవచోవ్యాఘాతమేగదా.

ఇట్టివిశేషములను విడిచినచోఁ గవిత్వ తత్త్వ విచారమునఁ జూపఁబడిన కావ్యమార్గ మలంకారశాస్త్రమునఁ బ్రదర్శితపూర్వమే.

ఇంతియకాక యలంకార శాస్త్రమున నీమార్గ మింకను విశేషముగ నిరూపింపఁబడినది.

ఇట్లుండగ నీకవిత్వతత్త్వ విచారకర్తగారు చూపిన కావ్యసామాన్యమార్గ మలంకార శాస్త్రమున నిరూపింపఁబడి యున్నను వీర లంకారశాస్త్రమును "కావ్యమార్గభంజక" మని దూషించుట చింత్యము.

అయినను ప్రత్యేకస్థలముల నేవైన లోపములున్నవేమో! వీరు వాచ్యముగ దూషించిన స్థలములఁ బరికింతము.

"సర్వకాలములయందును సర్వావస్థలయందును ఏకరీతిగా వర్తించువా రుండుట యరుదు. మొత్తముమీదఁ జూడ నెంతక్రమముగా నున్నట్లు దోఁచినను సూక్ష్మముగఁ బరీక్షించి చూచినయెడల వంకర లేమాత్రమును లేకుండవు. ఋజుమార్గం బట్లుండఁగా నిక్కమైన యుపజ్ఞ లేమిచేఁ బరులో పెద్దలో చెప్పినట్లు వ్రాయఁజూచు నలఁతికవులు అలంకార శాస్త్రములలో నాయికా నాయకులకు జాతులనేర్పఱచి గుణములను నిర్ణయించియుండుట బాగుగఁ బఠించియున్నవారు గాన నదియ యొక వేద మనుకొని, ప్రమాణమును పిచ్చిపట్టి యందుఁ జేర్కొనఁబడిన ధీరోదాత్త ప్రభృతులలోఁ దమకు వలయువారిని స్వీకరించుకొని యెల్లయెడలను బ్రాచీనోపదిష్ట మార్గంబునశే వర్ణించి యెదుట నిలుపుటయ కృతకృత్యతగ భావించిరి."

(కవిత్వతత్త్వవిచారము, ౨౬-౨౭ పుటలు)

ఆలంకారికు లీ ఋజుమార్గమును గ్రహింపకపోలేదు. "స్వభావో హ్యయం వా[illegible]నాం చేతనాచేతనానాం య దవస్థాభేదాద్దేశభేదాత్కాలభేదా త్స్వాలక్షణ్యా లక్షణభేదా చ్చానంతతా భవతి." (ధ్వన్యాలోకము) అను వాక్యమున నీ యర్థము లేకపోలేదు.

ఆలంకారికులుగూడ ఋజుమార్గాశ్రయులే. "విభావాద్యా వనౌచిత్యం పునర్లోకానాం వ్యవహారతో విజ్ఞేయం." (రసగంగాధరము.) "విభావౌచిత్యం తావత్ప్రసిద్ధం." (ధ్వన్యాలోకము) "ప్రసిద్ధమితి లోకే భరతశాస్త్రేచ"-

(లోచనము) అని యిట్లు చెప్పిన యాలంకారికులకు లోకము ప్రమాణమే యగును గదా!

ఇక కావ్యములఁ బ్రధానమైనవి రసములు, రస ప్రతిపాదకములు సాత్త్వతీ, ఆరభటీ, కైశికీ, భారతీ వృత్తులు, ప్రధానముగా నాయకత్వగుణులు ధీరోదాత్త, ధీరోద్ధత, ధీరలలిత, ధీరశాంతనాయకులు. ఇట్టి ప్రధాన భేదగణన మర్థవంతము.

వీరి స్వరూపములయందలి న్యూనాధిక భావముల నుద్దేశించి చేయఁబడినది జ్యేష్ఠ మధ్యమాద్యవాంతర భేదగణనము.

వీరు సర్వకాలసర్వావస్థలయందును ఏకరీతిగా నుండరని, ఉండుటలేదని ధీరోదాత్తత్వాదులు జాతివాచకములు గాక యావస్థావాచకములనుట.

ఇవి ఋజుమార్గములుగావా?

ఇట్లు ఈ యర్థవంతమైన భేదగణనముఁ జేసిరి గాన సామాన్యముగ రసాలంబనమైన నాయకాదులను గావ్యమున వర్ణించినచో వారు ధీరోదాత్తాదులలోఁ జేరవచ్చును లేక యుపభేదమున్నచోఁ బ్రధానస్వరూపమునుబట్టి తత్తదవాంతర భేదములలోఁ జేరవచ్చును. అట్లు చేరినంతమాత్రమున నూతనత్వ ముండకపోదు. ఏకస్వరూపు (ఒక భేదమునకుఁ జెందినవార) లయినను భిన్నభిన్న సంఘటనలలో నివారు భిన్నస్వరూపులుగాఁ గనుపట్టరా?

ఇచ్చట యాలంకారికుల భేదగణనము తప్పనవచ్చునా? నాయకాదులు వారి భేదములలోఁ జేరినంతమాత్రమున నవ్యత యుండదనవచ్చునా?

"ఇకఁ బ్రబంధస్త్రీ లన్ననో యట్లుగాదు. అందఱకు నొకటేమూర్తి. ఎవ్వేని గుర్తింప నలవిగానట్టిది. ఆకారములు, గుణములు, చీరలు, నగలు అన్నియును నలంకారశాస్త్రమను నొకేయంగడిలో నెరవుతేఁబడిన వస్తువులు." (కవిత్వతత్త్వ విచారము ౨౯ పుట.)

ఒకే యంగడిలోని వస్తువులైన నొకే యాకృతికలవే యుండవు. భిన్నభిన్నాకృతులు గలవిగూడ నుండును. తీసుకొనువారలొకే యాకృతికల వస్తువుల దీసికొనినచో నది యంగడితప్పు గాఁబోలు.

"ప్రాచీనులు వ్రాసినట్లును అలంకారశాస్త్రము లాదేశించినట్లును విరచింపఁ బ్రయత్నించుట తెలివితక్కువపని."

(కవిత్వతత్త్వవిచారము, ౩౧ పుట.)

ఆలంకారికులు "స్వభావో హ్యయం వాచ్యానాం చేతనాచేతనానాం యదవస్థాభేదా ద్దేశభేదా త్కాలభేదా త్స్వాలక్షణ్యలక్షణభేదా చ్చానంతతా భవతి, తైశ్చ తథా వ్యవస్థితైః సద్భిః ప్రసిద్ధానేకస్వభావానుసరణరూపయా స్వభావోక్త్యాఽపి తావ దుపనిబధ్యమానై ర్నిరవధిః కావ్యార్థః సంపద్యతే."

"యా వ్యాపారవతీ రసాన్ రసయితుం కాచి త్కవీనాం నవా దృష్టిః."

—(ధ్వన్యాలోకము.)

"నవేతి—క్షణేక్షణే నూతనై ర్వైచిత్ర్యై ర్జగంత్యామాత్రయంతీ." —(లోచనము.)

అని యిట్లు నూతనత్వము నుపదేశించిరి గాని కాపీలు తీయమనలేదు.

ఇట్టి యాలంకారికుల నూతనత్వఘోషను వినఁబట్టక వారేదో నియమించిరని పరిమితముఁ జేసిరని భ్రమించి 'అలంకారశాస్త్రము లాదేశించినట్లు విరచింపఁ బ్రయత్నించుట తెలివితక్కువ పని' యని నిందించుట యెంత సమంజసము?

ఇట్లింకను మున్ముందు ప్రకరణములలోఁ జాలచోట్ల వీరితనే యలంకారశాస్త్రమును దూషించియున్నారు.

అలంకారశాస్త్ర మొక కావ్యము నాధారముగఁ జేసికొని పుట్టినదిగాదు. అన్ని కావ్యములయందలి సామాన్య స్వరూపమును జూపునది. అట్లు చూపుటలో కొన్నిచోట్ల విరివిగ భావములను జూపియుండును. కొన్నిచోట్ల మార్గమును జూపి విడిచియుండును. విరివిగఁ జూపఁబడిన భావములలోఁ గవి కావ్యమున నుచితములై కావలసిన భావములనే స్వీకరింపవలెను. మార్గమును జూపి విడిచినచోట నా మార్గమున వారు చూపినచోటనే నిలువఁబడక దాని యాధారమున నుచితముగ ముందునకేగి యభీష్టఫలము నొందవలయును. అట్లు చేయని కవుల కావ్యములను విమర్శించునపుడు మనము దోషము కావ్యములలో నున్నదా? లేక శాస్త్రమునందున్నదా? ఎట్టి దాదోషము? అని విమర్శింపవలయును.

ఈ కవిత్వతత్త్వవిచారమున నట్లు విమర్శించినట్లు కనుపించదు. వీరి యలంకారశాస్త్రమును దూషించినమాటయు నసమంజసము; నిర్హేతుకము.



మ ధూ ద య ము

'స ం ప త్'

ఈ తొలిప్రొద్దువిప్పులకు నీ యతనీప్రసవమ్ము లేల హే
లాతరుణైకదివ్యసుషమాకృతిఁ దాల్చి పవిత్రభావనా
పూతములైన వీమధు శుభోదయవేళల నానిసర్గక
న్యాతరళమ్ములౌ సితదృగంచలరేఖల కౌఁగిలింతలో?

చారుసమీరవీచిక, లుషస్సుకుమారి తుషారరేఖ, వి
ప్పారిన లేగులాబి, గఱుపారిన సంపెగపూవు, రక్తిమం
బారని లేప్రభాతరజతాంశువులన్ గిఱికొన్నక్రొత్తసిం
గారము నాయెడందనవకమ్ములపంటకు ప్రోదియయ్యెదున్.

పండువెన్నెల్లు మంగళముపాడె, కుమారసమీరుకూర్మిపూ
దండలు ప్రౌఢలై పరిణతాంశుసుధాకలశాల పట్టి
మండలి కందజేసిరి, సుమాళిపుమంపుల ముంచె, నీసుధా
ఖండమనోజ్ఞమౌప్రకృతికన్న పవిత్రములైనతత్త్వముల్.

సుమసుకుమారమైనమనసుల్ పులకింప వసంతవేళ న
య్యవములు దలిర్ప కోకిలము లామనిమావులపైని కీర్తిగీ
తములను పాడుచున్నవి సుధామధురమ్ముగ రమ్యమైనవి
శ్వము పులకించె ప్రేమపరివర్ధితమైనమధూదయమ్మునన్.

చల్లనిపైరగాలి మృదుశాద్వలులన్ బడి నాకుటీరపున్
మల్లెల దూరి సోరణపుమార్గమునన్ ననుఁ దాఁకిపోయె; త
త్ఫుల్లసుమానుషంగపరిపూతసమీరుని చక్కిలింత నా
యుల్లము సోగలారువిరులొత్తినరీతిగఁ బుల్కరించెదున్.

ప్రణయతపస్వి మాధవుఁడు వచ్చిన ఈమన తెన్గుతోఁటలో
కనులకు పండువై విరిసె కమ్మనిపూవులు, నిన్న నేఁడు పూ
చినకసుమొగ్గలున్ విరియుచిన్నెలుతోఁచెను; చేతుమింక మా
జననికి పూలపూజలు ప్రసన్నగుణాదరణానుభూతితో.

ఈపువుఁదోఁటలోన గుసుమించినజాజులు, తుమ్మిపూలు, శో
భాపరమైనగొజ్జగులబంతులు, వింతలసూర్యకాంతముల్,

పూపబెడంగుగన్నెరులు, పోకలు, కమ్మనిపాదరీలు, పు
ష్పాపచయమ్ము వేళకనులందనియించు, నిగారమొల్కుచున్.

పాయనిసుప్తిలోని పసిపాపనివీడినకన్నెమొగ్గలై
సోయగ మారఁబోసి సొగసుల్ సవరించుప్రసూనకుట్మల
శ్రీయుతమైన ఈనవశిరీషము కన్నెతీకంపుసోగలే
పాయదు సిగ్గుదొంతరలవాలికతో నరవిచ్చుమొగ్గలన్.

అలకనిమంచుమేల్ముసుగులన్ వికసించినలేగులాబికాం
తులు పస నెండలో మిసిమితోపఁగ బంగరుపూతఁ దాల్చి సొం
పుల బసపాడి నైజమగుపూలపసాళిని చిమ్మ నేటికో!
పులకితమైననాహృదయమున్ సుకరీమళ మొల్కఁజూచెదన్.

ఈమధుమాసశోభ ముకుళింపకపూర్వమె పూలమొక్కనై
నా మనసౌను నాకు వలపుల్ కుసుమించి వెలార్చు చిన్నిపొం
దామరనై మరందమధుధారలు రేకుల నంజలించి, లీ
లామయమైనకన్నెమరు లామనిపొంగులఁ దీర్చుకొందునా?

సలిలకుమార వీచికలు సన్ననిముర్మురతోడ నింకుఈ
పులినతలాల నాడుకొనఁబో రసశాబక మూర్మిమాలికా
జలజల కుల్కి చెంగులిడి, శాద్వలసీమల నిల్చి చూచు చూ
పులబెదరున్ అమాయకత, మూప్పును నాయెద సాత్వికవ్యథల్.

ఏవనకన్య లిట్లు మధురించిరొ సహృదయమ్ము ప్రేమతో
జీవనవేణువాది విరచింతువు కమ్మదనాల మంపు; మో
దావశమైననాయెద సుధాలసమై నిదురించె; సౌఖ్యమే
జీవకకింత బాధకలిగించిన నెట్టులు తాళుకొందునో!

ఏరతనాలవంటిరమణీమణులెందరు పాడిరో సరి
త్తీరములందు నేకముగఁ దియ్యనిగొంతులనెత్తి ఒక్కటే
తీరుగమారుమ్రోగు భవదీయహృదంతర మింతయాపుకో
నేరక ఎన్నినాళ్లు మననేర్తువు నీవు రసత్తరంగిణీ!

ఆంధ్రగద్య వాఙ్మయ పరిణామము

(తరువాయి)

[నన్నయ భట్టుమొదలు మారన వఱకును-౧౧-౧౩ శతాబ్దులు]

గొబ్బూరి
వెంకటానంద రాఘవరావు

౩. శబ్దాలంకారములు

తెలుగువారు సహజముగా శబ్దాలంకార ప్రియులు. వారిపద్యములలో, పాటలలో, పలుకులలో యతిప్రాసములు స్వాభావికము గా నగపడుచున్నవి. చూడుడు:—

లంకాయాగము:— "తల్లినీ పిలుచుకొని తమ్ముణ్ణిపిలుచుకొని తానుయిల్లని పలికెనూ—

సామగిలపాట: "హరిహరీనారాయణాది నారాయణా కరుణించిమమ్మేలు కమలలో చనుదా.

కేసమ్మ మాయింటిలో పిల్లలు, పురుడు పట్టిన యొకచుట్టము వచ్చినపు డిట్లు పాడు నుండెను:—

"పరిటిబొట్టు, అరిటికాయ
అమావాస్యనాడు అరేహార.

ఇందువలననాంధ్రులకు పిన్నలకు పెద్దలకు, స్త్రీలకు, పురుషులకు, పండితులకు పామరు లకు, అందరకును శబ్దాలంకారములందు సహ జమైనప్రీతి కలదని స్పష్టమగుచున్నది. తెనుగు భాషకు మాధుర్యమబ్బుట కీశబ్దాలంకార ప్రియత్వ మొకహేతువుగా నిరూపించవచ్చు ను. పరుషాక్షరములు పరిహరించి, సరళవర్ణ ములే సంగ్రహించి కూర్చుటవలన కవనము నకు మాధుర్య మబ్బునని యాలంకారికులు కొంద రభిప్రాయపడుచున్నారు. తెనుగు మాటలలో, పాటలలో, పద్యములలో నగు పడు నిట్టిసందర్భములవలన, పాశ్చాత్యభాష లలో ఇటాలియనుభాషవలె ప్రాగ్భాష లలో తెనుగు మధురము, గానయోగ్యము నైనదనియు విద్వాంసు లేకగ్రీవముగా నంగీ కరించియున్నారు.

ఆంధ్రభారతమునందలి 'అక్షరరమ్యత' నెల్లరు నాదరించునట్లు రచింప ప్రతినబట్టిన నన్నయభట్టారకుడు తనరచనలలో శబ్దాలం కారములను విశేషముగా కూర్చియున్నాడు. అందు శబ్దాలంకారమున్నదని ప్రత్యేకముగా పరికించినగాని మనము గుఱుతింపజాలనంత చమత్కారముగా నాత డారచనల గావిం చెను. ఆశబ్దములం దాయక్షరములు సహ జముగా నచట వెలసిన ట్లమరియుండునుగాని కవి యొరువుతెచ్చి, బలవంతముగా నిలిపిన ట్లుండవు. నన్నెచోడునిరచనలలో నన్నయ రచనలలోకం టెను శబ్దాలంకారములు విశేష ముగా చూపట్టుచున్నవి. కొన్నిచోట్ల నవి సహజముగా నమరినట్లే రచింపబడినను మఱి కొన్నిచోట్ల నన్నెచోడుడు డొంకలుతిరిగి ద్రావిడప్రాణాయామము చేసియైన ననుప్రాస మున్నదనిపించుకొనుటకు తాపత్రయపడినట్లు స్పష్టమగును. సజాతీయపదరచనలు, ఒకేసం స్కృతవాక్యములో పలుమారుదొరలునట్టిరచనలు, ఒకేశబ్దముగాని శబ్దభాగముగాని యొకేవాక్య ములో ననేకపర్యాయములు వచ్చున ట్లేర్చి కూర్చుటలు, నీకాలమునాటికవులందరి రచన లలో చూపట్టుచున్నవి. సజాతీయపదరచన యు మాత్రము నన్నెచోడునివచనములలో నొకముఖ్యలక్షణమని చెప్పతగినంతతెలుచుగా నగపడుచున్నది. ఈయుగమునాటి గద్యరచ నాపరిణామక్రమము వీరి యనుప్రాసరచన లలో ప్రత్యక్షముగా నగపడుకేతిని మఱియే సందర్భమునందు నంత సులభగ్రాహ్యము కాదు. తిక్కనకూడ శబ్దాలంకారప్రియుడే. కాని యతడు నన్నెచోడు నంతవిశేషముగా శబ్దాలంకారములకు ప్రాకులాడడు. అస్వా భావికములైన యలంకారరచనలకొఱ కతడు తాపత్రయపడడు. అతనికూర్పులలో శబ్దములు నన్నయకూర్పుకంటెను సహజముగా నమరి తమంతటతామైవచ్చిన ట్లుండునేకాని కృత్రి మముగా నెరువుతెచ్చుకొని బలవంతముగా నచ్చోనిలబెట్టిన ట్లుండవు. నన్నయయనుప్రాస ములకితడు స్వాభావికములైనవన్నెలుచిన్నె లుగూర్చి పెంపుచేసినాడు. కేతన, మారనకవు లు నన్నయ, తిక్కనలమార్గముల ననుసరించి రచించిరి. కొన్ని యనుప్రాసవిషయములలో మారనకవి తిక్కనచూపినమార్గములను చాల పెంపుచేసినాడు. అంతేకాదు. ఆ పెంపులను పరిపూర్ణత్వమునకు తెచ్చి పర్యాప్తతను సాధిం పుమని నాచనసోమున కందిచ్చినట్లుస్ఫురించు చున్నది. ఈ యంశము లీ క్రిందియుదాహర ణములవలన తెల్లముకాగలవు.

౧. శ్రుతిసామ్యము

ఒకరచనలో నించుమించుగా ప్రతిశబ్దము యొక్క మొదటియక్షర మొక్కటేయగున ట్లింపుగా రచించుట శ్రుతిసామ్యము.

నన్నయ— మారుత మార్తాండమరీచి గోచరంబు గానిగహనంబు. (ఆది. ౬-౩౦)

వసువులు వసిష్ఠమునివరుశాపంబున వ సుమతిం బుట్టవచ్చుచు. (ఆది. ౪-౧౫౨)

సర్పసత్రసదనంబునకుం జనుదెంచి స్వ దేహకాంతి సభాంతరంబెల్ల వెలుంగ స్వస్తి వచనముల నిట్లు స్తుతించె. (ఆది. ౩-౨౩౦)

(అఖిలజలధి) వే లా వ ల య వ ల యి త వసుమతీవనితావిభూషణంబైన వేఁగీదేశము. (ఆది. ౧-౨)

నన్నెచోడ— విధివిహితవిధానము. (భా. ౧-౧౪౬)

పరిమితపరివార పరివృతుడు. (భా. ౨-౯౪౬)

శశిరద్యోతిత శశికాంత శిలాతలంబున సమాధిస్థానంబు స్వీకరించి. (భా. ౧-౧౩౩)

ప్రద్యోతన ప్రభావ్రతిహతంబై ... ప్రళయనిర్ఘాత ప్రతిధ్వనులు ప్రేలిపడ.

తిక్కన— వారలకు వగవవలవదు. విధివశంబున వచ్చినయది...వనంబున వసించి మనవీటనున్నవారు; వినుము. (విరాట. ౪-౧౩౨)

దుర్యోధను దుర్నయంబున దుర్వార్తలు విని దుఃఖించువాడవైతి గాంగేయుల గెల్వ నుపాయంబు గన్నవారము గాము. (భీష్మ. ౨-౨౦౦)

విల్లుపుచ్చుకొని విదల్పుచుండు పెనంగు పనువట్టివేగంబున విశిఖవిశిఖంబులు... (ద్రోణ. ౫-౧౧౩)

కేతన—కన్నంబువెట్టికొని కాంతకుండు కన్యాంతఃపురంబు సొచ్చె. (౬-౧౫౬)

పరిమితాలంకారాలంకృత పరిజనపరివృతుడు. (౭-౧౫౪)

మారన—ప్రభాకరుండు ప్రచురప్రభన్ ప్రజ్వరిల్లె. (౬-౨౧౯)

నీకు నిజగృహంబునకు నవశ్యంబు నరుగంగలయునేని కొంతకొకకాలను నాతోడ నిష్టోపభోగంబుల ననుభవింపుము. (......)

౨. వృత్త్యనుప్రాసములు

నన్నయ—స్నేహలాలస విలోలాపాంగవిలోకనములు. (అరణ్య. ౧-౨౮౬)

నన్నెచోడ—జంభాసురుండు నిజానంతి సామంతసంతానం బంతయు నొక్కట కృతాంతనికేతనాంతర్గతు లగుటయు. (భా. ౨-౮౯౧)

అంతం బార్వతి వసంతానంతలతాంత సంతతి నంతకాంతకాక్రాంతభ్రాజాత్యంత హోమాదిక్రియలం బ్రవర్తింపుచుండు నంత. (౧-౪౯౦).

నన్నెచోడునికి 'న్త' వృత్తితో ననుప్రాసములు రచించుటయందు ప్రీతి యధికము. ఇతని కుమారసంభవములో నిట్టి 'న్త' వృత్త్యనుప్రాసము లొక యిరువదివరకు గలవు. (?) ఈ యనుప్రాస రచనకునకై యితడు చచ్చినారనుటకు 'కృతాంత నికేతనాంతర్గతులై' రనియును, శివుడనుటకు 'అంతకాంతకుండు' అనియు పలుచోట్ల చేర్చికూర్చినాడు. ఇతర వృత్త్యనుప్రాసములును కుప్పలుగా గలవు. గ్రంథవిస్తరభీతిచే విడిచితిని.

తిక్కన—భీమసేనందనుం డగు శ్రుతసోము నరదం బయ్యధిక్షితితనయుం డెక్కయొక్క సముద్దండంబగు కోదండంబు పుచ్చుకొని ఖండనంబుసేసె. (ద్రోణ. ౫-౧౭౨.)

కేతన—ఏకాంతంబునం గాంతారంబున దురంతంబైన యవస్థాంతరంబు... (౩-౫౨)

వచ్చివచ్చి యతండు సన్నుట రోయింగి యచ్చెరు వొందుచు. (౪-౧౧౭)

మారన—వంచనం జావు దప్పించుకొనం దలంచి గూఢ నక్తంచరులు నక్తంచరారాతి కిట్టినిరి. (౬-౫౫)

౩. ఛేకములు

నన్నయ—దమయంతి యంతికము. (అరణ్య. ౨-౧౬)

మత్యంచిన దినకరమూర్తి. (ఆది. ౭-౧౦౭.)

నన్నెచోడ—అనవరతరత నిరతుడు. (భా. ౨. ౩౫౬.)

కంఠం ఠంచిన. (భా. ౧-౫౯౭.)

తిక్కన—కందర్పదర్పగోచరుడు. (విరాట. ౨-౩౮)

పణనాది నాదిగ్రాసులు. (శల్య. ౧-౧౭౧)

భవద్భక్తమార మారణము. (శల్య ౧-౩౬౭)

కేతన—మాధవీ మంటపప్రవేశమున శ్రీకంఠ కంఠధూమ్రమైన ధూమము.

మారన—ఉన్న దాన దానదానా. (౭-౧౩౧)

౪. సజాతీయపదరచన

నన్నయ—కర్ణుడెం మంగు నంశంబున కానీనుండై పుట్టె. (ఆది. ౫-౧౨౫)

అక్కుమలంబు దెచ్చిన గాడ్పున కభిముఖుండై గాడ్పుపట్టె. (అరణ్య. ౩-౩౨౧)

నన్నెచోడ — దివ్యకల్పంబు కల్పించు మహాకవి. (భా. ౧-౫౧)

అలంకారాలంకృతము. (భా. ౧-౧౪౬; భా. ౨-౩౨౬)

వారకోచిత దండంబుల దండించి. (భా. ౧-౨౧౯)

నియోగమునంద నియోగించి. (భా. ౧-౪౮౯)

నర్తకి నర్తనస్థానము (భా. ౧-౬౨౧)

తిక్కన—ఆ కృశోదరి వృకోదరుకడకు జని. (విరాట. ౨-౩౨౨)

అగ్రజు నగ్రభాగము. (భీష్మ. ౨-౧౦౫)

తనమాయ నమ్మాయ మాయించిన. (ద్రోణ. ౫-౨౨౨)

కేతన—పరిజంఘుడను జంఘాలుడు. (౪-౮౮)

మారన—మహీపతి మహనీయంబై హీనము రాజ్యంబు సేయును. (౬-౪)

౫. సంఖ్యాత్మకములు.

వాక్యములో మొదట నేదేనియొకసంఖ్య ప్రస్తావింపబడెనేని ఆసంఖ్యనే యావాక్యములో పలుమారు కూర్చునట్లు రచించుటయం దిందు కొందఱికి చాలయిష్టము.

నన్నయ— గరుడు డొకనాడు సప్తమారుతజవమున సప్తాశ్వుమండలముదాక నెగసె. (ఆది. ౨-౪౩)

కుంతి సూర్యునితో నిట్లనియె. అజ్ఞానంబున నిన్ను త్రిలోకైకదీపకు, త్రిపురుషమూర్తి త్రివేదమయు రావించినయపరాధంబు సహింపుము. (ఆది ౫-౨౧)

ఇట్లే మారన మార్కండేయపురాణము (౭-౭౮)లో సూర్యుని 'త్రివేదమయు, త్రిధాత్ముకు, త్రిపురుషమూర్తి' యని స్తుతించినాడు.

వేదవ్యాసుండు "చతుర్వేదవేదాంతాభిప్రాయంబులను చతుర్వర్గానుబంధబంధుర కథేతిహాసంబులను, చతుర్యుగప్రసిద్ధమహర్షి రాజర్షివంశానుచరితంబులును, చతుర్వర్ణాశ్రమధర్మక్రమంబులను, చతుర్ముఖప్రముఖపూజితుండైన శ్రీకృష్ణుని మాహాత్మ్యంబు"ను వర్ణించె. (ఆది ౧-౩౦)

తిక్కన—పురత్రయవిహారంబున జగత్త్రయంబును నాక్రమించి యసురత్రయంబు. (కర్ణ. ౧-౨౬౩)

నాలుగువర్ణంబులకును నాలుగాశ్రమంబులకును నిట్టివి యర్థంబులని నాలుగువేదంబులం జెప్పిన. (శాంతి. ౨-౧౧౦)

౬. లలితరచనలు

మఱికొన్ని యనుప్రాసములు.

పైనివరించిన సంఖ్యాశబ్దకములే గాక, మొదట వ్రాసిన యొకపదముగాని, పదభాగముగాని యావాక్యములో మరలమరల వచ్చునట్లు రచించుట యొకవిధము చాల రుచికరము.

నన్నయ్య— భుజవీర్యవన్తులైన వారలు గెలిచియు ననాథయుంబోలె పాంచాల రాజపుత్రి భర్తృదైన్యై నార్తజనశరణ్య. (సభా. ౨-౨౨౦)

నన్నె— అశేషవిశేషంబులు విశేషించుచును. (భా. ౨-౨౧౩)

గిరీశుండు రజతగిరి కరిగెన గిరిజ. (భా. ౧-౫౩౫)

తిక్కన— అర్జునుప్రశస్తిదక్క దక్కిన చేష్టలు దక్క. (విరాట. ౪-౨౬౫)

నరనారాయణులు రక్షిసాక్షులైన యారంభంబు బెండును సిద్ధమనోరథంబు. (ద్రోణ. ౧-౯౬)

మద్రపతిసముద్ర సముద్రేకము. (శల్య. ౧-౧౩౫)

కేతన— వసుపాలితుండును, విరూపకుండును వసువామన్వయంబున కనురూపంబైన ఘనరూపంబులు గలుగువాడు. (౫-౪౩)

సబహుమానంబుగా నిరూపించిన మానధనుండైన మానవపాలుండు నిజమానవాధిపు వర్ధమానంబున. (౪-౯)

మారన— మత్స్యమఖణంబున నాసుమత్స్య యుత్పవించునని వరంబిచ్చిన భుజగేశ్వరుండు భుజగకుండలునకు నమస్కరించి. (౩-౫౬)

౭. లాటానుప్రాసము, ముక్తపదగ్రస్తము, అంత్యప్రాసము

తిక్కన—బలదేవుమాట మాటగాదు. (ఉద్యోగ. ౧-౩౩.)

అంతశ్శత్రుజయ సౌఖ్యం బనుభవింపుము. బాహ్యశత్రుజయంబు జయంబు గాదు. (అశ్వమేధ. ౨-౭౧)

మారన—కువలయాశ్వకుమారుని కులప్రమద మదాలస...పరమయోగినియు, యోగిమాతయు గావలయు. (౩-౫౮)

సుగుణకుందరుండును ధృతిమందరుండును పతియశోవిలసిత సురగిరికందరుండును పతికార్యధురంధరుండును నీతియుగంధరుండును. (౧-౨౪)

౮. యమకాదులైన మఱికొన్ని శబ్దవృత్తులు

నన్నయ— పాండవుల కపాయంబు సేయు నుపాయంబు. (ఆది. ౫-౧౬౯)

అక్షయ్యంబునకు నిరపాయంబైన యుపాయంబు. (అరణ్య. ౨-౫౬)

బకవనంబున పవనంబు. (అరణ్య. ౧-౨౬౬)

హిడింబిని పవమానసూనుండు పవమాన పూర్వకంబుగా. (ఆది. ౬-౧౯౦)

నన్నెచోడ—దుర్నిమిత్తంబులు నిర్నిమిత్తంబుగా పుట్టుట. (భా. ౧-౪౧౬)

ఎడురెత్తి సిద్ధుల నప్రసిద్ధులం జేసి సాధ్యుల నసాధ్యులం జేసి విద్యాధరుల తృణాధరులం జేసి వియచ్చరుల వియచ్చరులం జేయును జనుదెంచి నిల్చిన సురేంద్రు నసురేంద్రుండు గాంచి. (భా. ౨-౭౧౯)

ఇట్లు ఏలామరవర మదవారణము దనుతారకాసుర మదవారణుండై తదీయమదవారణ వారణుండై పలుంగుకుమారుండు. (భా. ౨-౯౬౨)

తిక్కన—భారతరణంబున మరణంబు. (ఆశ్రమ. ౧-౩౬)

దుష్టలోకంబు నధోలోకంబున కనిచి. (విరాట. ౨-౨౩౫)

కేతన—అర్థపతి కపాయంబగు నుపాయంబు. (౬-౫౦)

పరద్రవ్యాపహరణ పరదారమావణంబులు ధూమణంబులు గాపురంబు నుప్పెట్టు పెట్టు. (౩-౬౬)

౯. అనుప్రాసరచనా పరిణామము

నన్నయ—భీమజరాసంధు లెవ యోధుం గశ దొండొరులం బట్టియు గిట్టియు, దాచియుం ద్రోచియు, వడచియుం బొడచియు మహాయుద్ధంబు సేయుచు. (సభా. ౧-౨౦౬)

నన్నెచోడ—దక్షుండు భయభ్రాంతుడై కన్నవారలకు మ్రొక్కుచు ద్రక్కుచు, లోబడుచు, డాగుచు. (భా. ౧-౨౧౬)

ప్రౌఢాంగనలు దమబలిమియు గలిమియు మెఱయుచు నగజ భంగింపుచు వర్ణించుచు. (భా. ౧-౬౬౧)

తిక్కన—పురుషు జోడు పోలిని నిలిచె. (అనుశాసనిక. ౧-౧౦౬)

మకుటంబులు కూల్చియు దలలురాల్చియు ప్రాణంబులు పేల్చియు. (శల్య. ౧-౨౧౧)

మల్లయుద్ధసన్నద్ధులై కిట్టుచుం బట్టుచు, బాయుచు ద్రేయుచు, నొడుచుచుం బొడుచుచు. (ద్రోణ. ౩-౨౬౭)

కోపంబులు నాటోపంబులు బలంబులు జలంబులు, శౌర్యంబులు ధైర్యంబులు మెఱయ దెఱంగున వెలింగె. (ద్రోణ. ౪-౧౯౫)

కర్ణేంద్రుండు నచ్చుటయు నరేంద్రాంకు నొచ్చుటయు. (విరాట. ౫-౧౯౬)

వారణంబులపై ననిలపుత్రుండు గదాహస్తుండై కవిసిన దుంపంబు లవిసియు దంతంబులు దునిసియు. (శల్య. ౧-౩౬౫)

అశ్వత్థామ యాటోపము:

“భయానకంబునకును బీభత్సంబునకును నన్నెల నెలవనునట్లుగా జేయుచు జెలంగి చెలంగి, మలంగి మలంగి చతురంగంబులు బాఱినను దీఱుపోయినను తెరలినను, గలంగినను దొలంగినను, దళిమినను నలిమినను, గిట్టినను ముట్టినను” (సౌప్తిక. ౧-౧౬౬)

కేతనంబులు వ్రక్కియు, సారథిగజరథిక ప్రాణంబులు వెడలిచియు జర్మంబులు వుచ్చియు మర్మంబుల మార్గణంబులు గ్రుచ్చియు సర్వాంగంబులు నొంచియు దలలు ద్రుంచియు విహరించుచుండె. (భీష్మ. ౩-౫౦)

మారన—కపాలంబులు పగిలియు ఫాలంబులు నొగిలియు, గరంబులు ద్రెస్సియు, నురంబులు వ్రస్సియు, మెడలు మునిసియు దొడలు మునిసియు, గండలు రాలియు కుండెలు గూలియు, రూపు లడంగియు సేవులు మడంగియు. (౬-౨౦౬)

సురగణరంజనంబు నసురగణ భంజనంబు నిగమనికర రక్షా ఖేలనంబు ధర్మపరిపాలనంబు నొనరించుచు. (౧-౧౬౨)

నాచన సోమనాథుడు—విఱిగిన రత్న స్తంభంబులు విటతాటనంబు లగు హేమకుంభంబులు నిలువున గూలిన మేడలు నెఱదప్పిన వాడలు. (ఉ.హరి.౧-౫౩)

పారలేక యట్టులు తెరలేక యిట్టులు. (౪-౨౯)

గదలు సారించియు సైరించియు, గదల్చియు నదల్చియు, దాకించియు సోకించియు. (౪-౨౪౭)

సందడి గ్రుమ్మందియు, సంగడివారిం బ్రుంగియు, నెత్తురులు గ్రక్కియు, నిగుడలేక చిక్కియు, డాకిపడియును తల్లడపడియును, ప్రేగులు గఱచియు, వెనుకవారికి వెఱచియు, గైదువులు వైచియు, గ్రంతలు చూచియు, బడివాతఱలం గ్రాల్లియు, బలుకకుమని గిల్లియు, నిండ్లు మాఱియు నెసదవ్వుల వాఱియు, చీనుగులలో డాగియు, జేరుకొన్న రేగియు, బోరాక మరలియు, బోటులేక పొరలియు. (౫-౨౩౦)

పన్నగారి నగారినగరిహారువు తెఱువునం జనునప్పుడు దుప్పుడు చప్పుడుచే, టెక్కెల మొక్కలంబుచే, కేతుల వీకులచే... (౬-౨౯)

పగ్గంబు లగ్గంబులుగా సుడియింపక నదియింపక ఆకసంబెల్ల చెల్లగిల దిశలు దుర్దశంబులుగ, నిర్జరులు జర్జరులుగా మేఘంబులు మోఘంబులుగా గిన్నరులు గన్నరులుగా భూతంబులు భీతంబులుగా రయంబు గంపరవును జయంబు బంపరవును నై. (౬-౨౯)

దరవరులవెరవరుల కిచ్చియు మెచ్చియు, చక్రంబులు వక్రంబులు వలుకక సవరించియు వివరించియు, బల్లెమ్ములు బెల్లెమ్ముల విఱుద నమర్చియు జెమర్చియు, స్యందనంబులకు వందనంబుల జేసియు డాసియు, గాలుబలంబులు మేలబలంబుల లెక్కించియు నిక్కించియు. (౬-౫౦)

విన్నమువున గన్నమువున చూప అగ్గింప బగ్గింప నెగ్గించియు...పదంబున మదంబున ద్రాచియు ద్రోచియు,...జానువునానువున నవిమియు గదిమియు. (౬-౧౦౯)

రూపుమాపియు నేపుమాపియు, కరంబులు ఖండించియు శిరంబులు గుండించియు, గజంబులం బఱపియు ధ్వజంబులం జెఱపియు. (౬-౧౦౯)

తెరువున బోనాడియు బడలియు, తగవులలో మాఱియు జాఱియు, పోటువడి పొరలియు గెరలియు, పోటుపడి తెరలియు మరలియు. (౬-౧౩౪)

చంద్రహాసంబులు మందహాసంబులతో జళిపించియు దళిపించియు, తోమరంబులు నామరంబులతో నొనర్చియుం దనర్చియు. (౬-౧౭౪)

ఇట్టి యుదాహరణము లెన్నియేని చూపవచ్చును. పైని జూపబడిన శబ్దాలంకారము లోపికతో పరిశీలించినపక్షమున కాలము గడచుకొలది సుప్రసిద్ధాంధ్రకవుల రచనలలో శబ్దాలంకారప్రియత్వము వృగవిషాణవ్యాప్తివలె బహుముఖముల విస్తరించుచుండె నని విశదము కాగలదు. నన్నయభట్టారకుని నాటినయనుప్రాసవిధాన మను నొక్క వటబీజమునన్నెచోడ తిక్కనాదులకృషిచే చక్కగా మొలకలెత్తి యేపుగా పెరిగి పెద్దవృక్షమై సర్వజ్ఞఓరుగాంకితుడను నాచనసోమనాథునికవనమందు శాఖోపశాఖలతో సర్వముఖముల సాంద్రముగా వ్యాపించి యూడలు వైచి మహావృక్షమై గుణసందాశ్చర్యములను గొల్పుచున్నది. అటుపిమ్మట కొందఱుకవుల చేతులలో నీరచనావిధానము అత్యధికవిస్తారము కలదై రమణీయతం గోల్పడి సమీపింప భయావహమై సాంద్రారణ్యమై పోయినది.

౪. అర్థాలంకారములు

౧. ఉ ప మ

ఈయుగమునాటి కవిసింహు లందఱును అర్థాలంకారప్రియులు. తద్రచనయందు కుశలులు. రసపోషణమునకును అర్థవ్యక్తికిని ఉపమాలంకారము మిక్కిలి యనుకూలము. నన్నయభట్టారకాదులు రచించిన యుపమానములను గూర్చి సమగ్రముగా చర్చించుట కిచట నవకాశముచాలదు. కాని, వీరలురచించినయుపమానమాలికలు కొన్ని చూపితిమేని అందలి చమత్కారము కొంతవఱకైనను గ్రహింపవీలు గలుగు నని యోచించి యట్టి యుదాహరణములను మాత్రము కొన్నిటి నీక్రింద వ్రాయుచున్నాను.

నన్నయ— చేదిపతి యైన సుబాహుపురమున నజ్ఞాతయై యున్న దమయంతి— "ధూమజాలానిబద్ధ యైన యగ్నిప్రభయునుం బోలె నీలాభ్రసంఛన్నం బైన చంద్రరేఖయునుం బోలె, బహుపంకనిమగ్న యైన మృణాళియునుం బోలె, నేర్పడకున్న నంత దన యభిరూపయుగ్మముగ్యగతంబైన ... గా నిరీక్షించి దాని దమయంతిగా నెఱింగి సుదేవుండాత్మగతంబున నిది పతివియుక్తయై ... ప్రవాహంబైననదియునుంబోలె, ... బైన నళినియుం బోలె, నష్టతరుజంబైన వనభూమియుంబోలె నొప్పకుండియు తన పతివ్రతాత్వమున నొప్పుచున్నది."

(అర. ౨-౧౪౧)

నన్నెచోడుడు— పార్వతి యుద్యానవనప్రవేశ వర్ణనము :—

"మఱియుం గౌమారానంతరంబున శైదీగకుం గవ్వం బెక్కినట్లు పువ్వునకుం దావి వొందునట్లు చిత్రరూపంబునకు మెఱుంగెక్కువిధంబున నిఖిలజన మనోభిరామం బగుచు... అశేష మన్మథసంగతిం దనరు ప్రద్యుమ్ను నుద్యానవనంబునుంబోని యౌవన మదాభ్యుదయమున."(భా. ౧-౨౮౨, ౨౮౪)

యుద్ధవర్ణనమునందు ప్రళయకాలమునాటి యుపమానములు విశేషముగా నితడు కూర్చినాడు.

తిక్కన—యుధిష్ఠిరుండు సర్వజన సమ్మతంబుగా సమరోత్సాహంబు చేసి మహోల్లాసంబునం బ్రస్థానభేరి సరవం బంచిన:-

"బీటెండతాకున బీటలు వారిన
పచ్చిగోడలమాడ్కి పగిలె దిశలు
కాగిన యెసరుల కరణిని బొరిబొరి
శరనిధు లుప్పొంగి పొరలబడియె
గలముపై గీలించి గాలికెత్తినచాప

పోలె మిన్నంటియు బగ్గాటిల్లె
కులపర్వతావళి కులిశభయంబున
చెదరి నాపోవుచ బ్లెదుగు గెలగ
ధాత్రి కుమ్మరిసారె విధమున దిరిగె
చిత్రరూపములట్లు నిశ్చేష్టితంబు
లయ్యె సర్వభూతములు ప్రచండోద్ధతి
భూరినిష్ఠురఘోర ఘాంకార మడర."
(ఉద్యో. ౪-౧౧౬)

ఇది పద్యమే. ఐనను భారతార్థము తెను
గు జన సామాన్యమునకు బోధపడుటకై ప్రతి
దినవ్యవహారమునం దుండియును సాధారణముగా
గూడు విషయముల యుపమానములే తెచ్చి
ఈ యుపమానమాలికను గూర్చి యాంధ్రా
వళి యెట్లు సంతోషించెదియు నన్నయయే మా
పుట కిది యెత్తి వ్రాసినాడను. వచనముల
లోని యుపమానములు చూచెద కొన్నింటిని
మాత్రము.

"భీష్మునిపై పలువురు ధరణీశులు డెం
దినం జెక్కున్మృగంబులు మూకొనినం
జెలంగు సింగంబు చందంబున వలికేసి పెరవు
గల వనపాలకుండు తాళఫలంబులు దిగద్రోచు
చందంబున నమ్మహీశ లతెలలు గొల్లసేయును."
(భీష్మ. ౩-౬౩)

"గాంగేయుండెక్కుడెఱింగిన దానయై
మెఱుంగు మెఱసిన తెఱంగున గొంతి ద్రిప్పిన
యొప్పున నింద్రజాలంబునూసిన చందంబున దివ
రథంబు మెఱయు... బవెలువడం జేయుచుం
గార్చిచ్చుపాదవిన పోలిక, మాయ గావించిన
మాడ్కి మంత్రించి పఱపైచిన పగిదిం గసిమ
సంగి గాంగేయనేపం గనుపుకొట్టుచు బ్రళయ
కాలతాండవచక్రవర్తి యైన ఫాలలోచనులీల
నాజిరంగంబునం బరాక్రమనృత్యంబు సేయు
చుండె." (భీష్మ. ౨-౧౩౭)

"అభిమన్యుపరాక్రమము సహింపనోపని
మానధనులను మానవపశులు నేననేనయని కడం
గి యక్కుమారునిమీద నుఱికి పెనుచోఱ
మొగంబునం బడిన చిఱుచేపతండంబులచందం
బున, దావానలంబు దఱియం జాటిన మృగకు
లంబుచాడ్పున, సముద్రంబు సొచ్చిన యేఱుల
చందంబున నతనియందడంగిన."
(ద్రోణ. ౨-౭౪)

"సైంధవవధదినంబున కృష్ణార్జునులు కౌరవ
వ్యూహమున బడి సాగి పోవునప్పుడు దుర్యో
ధనపక్షమువంకలి నరపతులు గొందఱు తనువులు
వెట్టి బెట్టు పెనంగి సముద్రంబు సొచ్చు నేఱు
లుంబోలె నడంగి రట్లు సైన్యంబు గడచి బలి
తంపువల ద్రవ్వికొని వెలువడిన మహామత్స్యం
బులును, రాహుముఖంబు వెడలిన చంద్రార్కు
లుంబోలెం బొలిచి యట పోవుచుండ."
(ద్రోణ ౩-౧౬౯)

శరశయనముపై భీష్ముండు:—

"శోషింపని సముద్రంబు చందంబున, విరా
నంబు విజేకపడిన దిప్పుని తెఱంగున భూతలపతి
తుండైన పతంగుపంగి భగ్నపక్షుండైన మైనాకం
బుపాప్కిం బోలుచునతనికడకుం బావచా
రియై కర్ణుం డరిగి యాశ్వనులు నారాచనిచ
యంబులం బొదువంబడి యమునానదీప్రవాహ
తంబును మననివిరాలితంబును నై శోభిల్లు బం
గాలంబు ననుకరించుచు శరశయనమునందున్న
డైన యమ్మహాను భావునియడుగులపై గన్నీరు
దొరగం బ్రణమిల్లి...." (ద్రోణ. ౧-౩౯)

అశ్వత్థామపరాక్రమము:—

"మారిమసంగినట్లు, మృత్యుదేవత నెరిలిన
చాడ్పున, జముండు నలిరేగినకరణి కనుపు
గొట్టి...... కమలాకరంబు సొచ్చినఘనిలులా
యంబులీభుయుం గేలివనంబు నటేనెమత్త
వేదండాలంబుపోల్కి యును ...వోప విహరిం
చుచు." (సౌప్తిక. ౧-౧౭౬)

౨. శ్లేషోపమ

ఈ యుగమున శ్లేషోపమ రచనలందును
క్రమాభివృద్ధి గన్పట్టుచున్నది.

నన్నయ—సముద్రము:—"ఉద్యానవనం
బునుంబోలె బహు విద్రుమ లతాలంకృతం
బైనదాని, నాటక ప్రయోగంబునుం బోలె
ఘనరసపాత్ర శోభిత రంగరమ్యం బైనదాని,
దివంబునుంబోలె నహిమకరభరితం బైనదాని."
(ఆది. ౨-౨౭)

నన్నెచోడ—శరవణ సరస్సు:—

"అది య ని మి షా స్ప దం బ ను ట
నమృతాన్వితం బనుచు, ఖరదంష సహితం
బనుటం గుముదాన్వితం బనుచు, ద్విజావాసం
బనుటం సుకాన్వితం బనుచు, హంసా
శ్రయం బనుటం గూర్మాసనాన్వితం బనుచు."
(భా. ౨-౩౮౩.)

తిక్కన—విరటుపురమున నర్తనాగారము:-

"వి శే క ర హి ను హృదయంబునుం
బోలెఁ దమోవాపితంబును, విదగ్ధ వనితా
ప్రేమంబునుం బోలె దుర్నిరూప్యంబును,
ఘోరాటవీభాగంబునుం బోలె నిర్మనుష్యం
బును, గాపురుషలక్ష్మీవిలాసంబునుంబోలెననుప
భోగ్యంబును, నభ్యస్త శాస్త్రంబునుబోలె
దుర్గమంబును, స్వప్నలబ్ధ పదార్థంబునుం
బోలె నప్రాప్తి గోచరంబును విమకావ్యం
బునుంబోలె నస్పష్టాలంకారంబును బాలిశ
రాజ్యంబునుంబోలె జారచోరహృద్యంబును
నైన నర్తనాగారము."
(విరాట. ౨-౩౨౫)

కేతన—తిక్కనసోమయాజినిగూర్చి:—

"అ తం డు వేదాదిసమస్త విద్యా
భ్యాస విభాసి యగుచు ననుదినప్రవర్ధనంబు
జెందు సుధాకరు గాయంబునుంబోలె బహుకళా
సంపన్నుండును, గార్తికేయునింబోలె నసా
ధారణశక్తియుక్తుండును నసనీకృత మయూ
రుండును నై పరమేశ్వరునునుబోలె లీలావిని
ర్జిత కుసుమ సాయకుండును నకలంకవిభూ
త్యలంకృతుండును నై, నారాయణుండునుం
బోలె ననంతభోగ సంశ్లేషశోభితగాత్రుండు
ను, గ్రమపురుషత్వ ప్రసిద్ధుండును లక్ష్మీసమా
లింగిత వక్షుండునునై వెలసి..." (౧-౨౭)

ఇట్టి శ్లేషోపమలు వీరితరువాతి వారిలో
నెఱ్ఱాప్రగడ నృసింహపురాణమునందును,
బమ్మెర పోతరాజకృత భాగవతమునందును
విశేషముగా జూపట్టుచున్నవి.

౩. రూ ప క ము

నన్నయరచనలందు సావయవ పరంపరిత
రూపములతో రూపకాలంకారము మి గు ల
పెంపు గనినది.

"అతిప్రవీణుండైనకర్ణుం జూచి భ్రాతృపద్మ
వనమధ్యంబునుండి దుర్యోధన మదాంధగంధ
సింధురంబు వెలువడివచ్చె." (ఆది. ౬-౨౬)

"నీయం దాపురోచనకృతం బైన దుర్యశః పంకంబు పాండవానుగ్రహాజలంబులం జేసి కడిగికొనుము." (౮-౪౯)

నన్నచోడుని రూపకములుకూడ రమ్యములే:

"కాలనేమి దుర్వారాంతఃప్రగాఢనవీరణంబు దుర్వారనారాయణాస్త్రపరిఘోరమహోరగంబున కాహారంబైన."

(భా. ౨-౮౮౧)

"నిర్గతైశ్వర్య ప్రసాదం బై తారకుండు పురాంగనాంతః సంతాపానల కవిర్ణానిలుండును" (భా. ౨-౯౭౪)

తిక్కన—"సుస్వప్న సంశ్రీనాదముగా నాదింప్లనా వస్తుకాలుగా గానిక్షంకేణగా వినోదంబు సలిపె."(విరా. ౫-౭౬)

"మనప్రాణ గర్భశోభితోంబు నీవు, నంతు బడి నేల వెలుగొందులు పండేకకంబుల వింజామరలు మారకంబులు పై కొలదుకు నుండంబు నౌదె." (విరా. ౫-౯౦)

ఇట్లే శుద్ధస్వామి యనేకసందర్భములను సరసంగాను, సరిగాను, సముద్రముగాను సాధయాదయారి యగునట్లు కల్పించబడినది

"నక్షత్రంబుల సగావుర్తగని రిక్తరతంబై నను దాంగణాగరంబు నానావిధనానాసురాసుర పుత్రగణంబు పల్లేయం బోప్పి తమయట్టివారు కొందఱు సునినోనను సెంపితేను విజయుడన వాంఛం జేసి నెఱ వేసి వర్తింపను కీర్త్యవహారులు నయి." (ద్రోణ. ౧-౨౮౧)

"క్రోధతిమిరము, లోభవ్యాళము, కామదస్యుసహితము నరుకర్దము గనిన యొక్కవనంబు ప్రవేశించె." (అశ్వమేధ. ౨-౫౪)

ఇట్లే ఉపమానముల యవయవములను విస్తరించుచు, సాదృశ్యమును పోషించుచు, బుద్ధిమంతుల సూక్ష్మదృష్టికి మాత్రము గోచరించు నిగూఢాంశములకు రూపనేపాదులు కల్పించి స్థూలదృష్టిగోచరము లైనట్లు వర్ణించి నీతిబోధకములు నాధ్యాత్మికములు నైన మహద్విషయములు పాఠకుల మనములందు గాఢముగా నాటుకొనునట్లు రచింపవచ్చును. ఇట్టిరచనలను పాశ్చాత్యాలంకారికులు 'Allegories' అని చెప్పుదురు. మనము వీటిని ఆధ్యాత్మికరూపకము లని వ్యవహరింతము. నన్నయభట్టారకుడు తాను రచించిన భారతములో జరత్కారుచరిత్రాదులం దిట్టి రూపకముల గూర్చినాడు. స్త్రీపర్వమునందు విదురుడు ధృతరాష్ట్రున కెఱింగించిన సంసారగహనవృత్తాంతమునందును అనుశాసనికపర్వమునందు (౭-౨౧౦) విపులవృత్తాంతి యనుమున నహోరాత్రములు రూపం బైన కాలచక్రంబును, అశ్వమేధపర్వంబున నంతర్యాగవృత్తాంతంబును నానవరచనలలో తిక్కన ఆధ్యాత్మికరూపకముల రచించినాడు. ఇందు కొన్ని ఆంగ్లపాఠకులకు Addison వ్రాసిన మీర్జాయను వాని స్వప్నవృత్తాంతమును (Vision of Mirza)ను స్మరణకు తేగలవు. ఇంకను ఉత్ప్రేక్ష - క్రమ - శృంఖల - సారాదులైన యర్థాలంకారము లనేకములు విశేషముగా గలవు. వాటినిగూర్చి ప్రశంసించుటకు వ్యవధిలేదు.

౫. ఏకసంపద - ప్రయోగవిధానము

ఈ కవిచంద్రు లందఱును ఆంధ్రగీర్వాణపండితులు. కావున వీరికవనములం దాపదములే గోచరించుచున్నవి. అందును నన్నయ రెండుపాళ్లు సంస్కృతమును ఒకపాలు తెనుగుపదములను, వృత్తములనువాని నేర్చి కూర్చినాడు. నన్నచోడుడు కావేరీతీరమునాడునుండుటచే నతనికి తమిళకర్ణాటాది ద్రావిడభాషల పరిచయ ముండుటను ఆద్వారా ఆయాపదములు ఇతనిరచనలో ప్రవేశించినవి. అంతేకాక, మరికొన్ని యపూర్వపదప్రయోగములుకూడ ఇతనికవనమం దగపడుచున్నవి. తిక్కనసోమయాజి కవనమునందు మూడింట రెండుపాళ్లు తెనుగుపదములను ఒకపాలు మాత్రము సంస్కృతపదములును కూర్చబడినవి. సంస్కృతపదములుకూడ విధిలేనప్పుడు తప్ప ఇత డుపయోగింపబూనుకొనడని తోపగలదు. ఇతనికి రసపోషణమునందే మిక్కిలి దృష్టి గలదు. నిస్సారము లనిపించు తెనుగుపదము లీ యైంద్రజాలికుని కరస్పర్శనముచే రసోద్భాసితములై యలరారుచున్నవి. తెనుగులోకోక్తులుగూడ సందర్భములందు సమయోచితముగా కూర్చుటచేత వర్ణితాంశము పాఠకులమనములందు గాఢముగా నాటుకొని తత్తదుచితరసప్రదీపకహేతువు లై మిక్కిలి యొప్పుచుండును. ఒక్క యుదాహరణను మాత్రము వ్రాతును. ద్రౌపది సుదేష్ణ కోరిన ప్రకారము కీచకునింటికి సుర తేవలయునని "చనుమండి నీచహృదయుండగు కీచకుండు దనయొద్దుర నప్పు డాకినకర్ణశూలంబులను మాటల మీఁదంబడకుండుట వానిం గోలవింజూచిన తెఱంగున సుదేష్ణ తన్నుచితవ్యాపారంబునకు నియోగించుటకు నిర్వేదించె." (విరాట. ౨-౧౦౩). కేతనమారనకవులు కొన్నిచోట్ల నన్నయభట్టును, కొన్నిచోట్ల తిక్కనసోమయాజిని అనుకరించిరి. అట్టి యనుకరణములు కొన్ని పైనిచూపియున్నాము. వీరిరచనలలో సగపాలు సంస్కృతపదములు సగపాలు తెనుగు పదములును కనబడుచున్నవి.

నన్నయ, తిక్కన, కేతన, మారనలను నీ నలువురుకవులును తమ రచనలందు కడు నప్రమత్తులై జాగరూకులై కావ్యముల రచించిరి. నన్నచోడుడుమాత్ర మొకొక్కప్పుడు ప్రత్యక్షపరోక్షభాషణముల తారుమారుచేసియు, (భా. ౧-౪౦౩), ఒకప్పుడు ఒకక్రియ ననవరసముగా మూడునాలుగుసారులు రచించియు (భా. ౭-౪౮౧), జాగరూకత సడలి వ్రాసినట్లగపడును. కాని భావాంబరవీధి నివ్విహరించునాకవిరాజురచనలం దివి కొరఁతలు.

౬. ప్రేమాంశవర్ణనలు

నన్నయ ప్రేమాంశములను బహుసున్నితముగా వర్ణించి పాత్రల గౌరవమును పోషించి, తన గౌరవము నిల్పుకొని, మనలను గౌరవించి, ఆంధ్రకవులకు మార్గదర్శకు డై మనకు కాళిదాసాది కవులకంటెను పూజ్యు డగుచున్నాడు. ఇంద్రానుగ్రహమున నమరావతి కరిగినయర్జునుని గాంచి యూర్వశి మదనపరవశయై బహువిధముల పిశాచమువలె పీడించినను నిర్వికార ధైర్యధుర్యుం డై "మదీయవంశకర్త యైన పురూరవునకు పత్ని వైనకారణంబునను, పురందరునకు పరిచర్య యొనర్చుటను నాకు జనని

వనుట సంశయంబు లేదు." అనెను. ఇచట నన్నయభట్టు 'పరిచర్య' పద మెంతసొగసుగా ప్రయోగించినాడో చిత్తగింపుడు. అంత మధురము గౌరవజనకము నైనపదము ఆ సందర్భమున నన్నపార్యుడు తప్ప మఱియొకడు ప్రయోగింపజాలడు.

నన్నెచోడుడు సంస్కృతాలంకార శాస్త్రవేత్తల నియమములు విధిగా గమనింపవలయు ననియు, రతి యనగా స్త్రీ పురుష సంభోగవివరణమే ననియు భ్రమపడి, ఏకాంత విహారగులను పార్వతీపరమేశ్వరుల శయనాగారమున నక్క, యా జగత్పితల బంధనక్రమము లన్నియు వర్ణించి, ఆకావ్యపాఠకుల కుద్వేగము గల్గించి రోత పుట్టించినాడు.

తిక్కన నన్నపార్యునిమార్గమునే యవలంబించి తనరచనల మాధుర్యమును మిగుల పెంపు చేసినాడు. కేతన మారన కవు లిరువురును తిక్కనమార్గమునే యనుసరించి ప్రాజ్ఞులైరి.

సందర్భోచితముగ తిక్కన రసములనుపోషి నీయుగమునందలి కవిచంద్రులు పూర్ఛి గాంధ్రపాఠకుల కృతజ్ఞతకు శాశ్వతముగా పాత్రులగుచున్నారు.

౭. ఉపసంహారము

ఇక్కాలమునాటి కవులు సంస్కృత వాఙ్మయమునందలి భారత, మార్కండేయ పురాణ, కుమార సంభవ, దశకుమారచరిత్ర లోనగు గ్రంథ రత్నములలోని భావసంపద నాంధ్రీకరించి యాంధ్రజనుల కందజేసి సారస్వతైశ్వర్యము బ్రసాదించిరి. ఇందు నీతిబోధకములైన గొప్పవిషయము లనేకములు గలవు. ఉత్కృష్ట గుణసంపదను ప్రశంసించి యున్నత జీవితాదర్శములను ప్రసాదించునట్టి మహద్విషయము లిందు విశేషముగా పూర్పబడినవి. భావోద్రేకము గలిగినపుడు వీరు రచించిన యుపమానపరంపరలు మిగుల ప్రశస్తములు. వీరి సర్వాంకష కృషియు భావౌన్నత్యము వీరిరచనలకు మెఱుగు గూర్చుచున్నవి. అవసరమును బట్టి దృష్టాంత సూచకములై, ఆధ్యాత్మిక విషయములం గరతలామలకము గావించురూపములను రమ్యముగా రచించిరి.

బౌద్ధజైనాది వేదబాహ్య మతముల యొత్తిడిచే బహు శతాబ్దములనుండి పీడింపబడి కృశించి నామమాత్రావశిష్టమై యున్న హిందూమతమును పునరుద్ధరింప జేయుటయే యీ కాలపు వాఙ్మయముయొక్క ముఖ్యోద్దేశము. బౌద్ధ జైన మతములకును, హిందూ మతమునకును, ఆంధ్రదేశములో కడసారి తీవ్రమైన పోరాట మీ యుగమునందే జరిగినది. కావున నీ యుగమునాటి వాఙ్మయము మతప్రాధాన్య మైనది. ఆకాలము నాటికే గాక భావి యాంధ్ర వాఙ్మయ స్వరూపవిధు లిపుడే శాసనబద్ధము గావింపబడినవి. ఐహికాముష్మిక ప్రయోజనార్థము మతము పేరిట ఆంధ్రజను లొనరింపవలసిన కర్మకలాప విశేషము లన్నియు, ప్రకృతి సౌందర్యముహిమానువర్ణనలతో మేళగించి దివ్యకావ్యముల రచించి యీనాటికవులు ధన్యులైనారు. ఈ కావ్యములన్నియు స్వచ్ఛములు; అద్భుత భావకల్పనా విలసితములు; భక్త్యావేశ పరిస్ఫూర్తములు. మానవకోటియొక్క తరణోపాయ మార్గబోధనమే యీ కవులయొక్క ముఖ్యశీలము. సద్ధర్మ సౌశీల్యములు సర్వోత్తమములని నిరూపించుటయే యీ వాఙ్మయముయొక్క పరమార్థము.

అందును తిక్కనసోమయాజి ఆంధ్ర భారత రచనకే శిక్షితుడై అది రచించుటయే భవ్యపురుషార్థ మనుకొని, అది యొక భగవదారాధనవిశేష మను గొప్ప భక్తిభావముతోను, తా నాంధ్రజాతికి సేవకుడ నను వినయముతోను, తనజాతివారు, పిన్నలు, పెద్దలు బాలురు, వృద్ధులు, స్త్రీలు పురుషులు, పామరులు, పండితులు ఎల్లరు చదివి యానందించి తరణోపాయముం దెలిసికొని, కర్మప్రాధాన్యముగా తాము ఇహపరముల సాధించి తరించుటయేగాక, స్వార్థత్యాగముచే తమజాతిని కూడ తరింపజేయవలయు ననునంతటి మహావిశాలభావముతో భారతమును రచించినాడు.

ఇతడు సామాన్యుడుకాడు. సమస్తాంశకుశలుడు. సకలనీతులసార మెఱిగిన ప్రోడ. రాజనీతియం దద్భుత నైపుణ్యము గలవాడు. సహజకవితాసంపదచే శోభించిన యాగగర్భశ్రీమంతుడు. జీవితమునం దొకసంతోషమును, ప్రకృతియందు అత్యంతమైన యనురాగమును గలవాడు. అతనిది అతిపరిశీలనాసహాయమైన దివ్యదృష్టి. ఎపు డేవాక్యము నేలాగు కూర్పవలెనో అతనికి తెలిసినట్లు మరెవ్వరికి తెలియదు. సమయానుకూలములైన వేళాకోళములు చిత్రపాడుపులతో కూడి మనోజ్ఞములైన పరిహాసప్రసంగములు రచించుటయం దద్వితీయుడు. మఱియు న్యాయసమ్మతమైనవాగ్జాల మితనిసొమ్ము. ఈ వాఙ్మహిమచే ప్రతిపక్షులు క్షణములో నిరుత్తరులు కావలసినదే. మఱియు నీవాగ్వైచిత్రి సహజకవితాసామర్థ్యముచే మహోత్కృష్టమై, ఆచారవిజ్ఞానసంపదచే సశోభితమై, ఏకాగ్రదృష్టిబలముచే నావేశితమై చటులతరసౌందర్యసామర్థ్యవిశేషములచే విభాసితమై మిగుల నొప్పు రమ్యశైలిలో పొంగారుచు వహవా యనిపించును.

విశేషించి మాతపపసికములతో సమస్తాంశగ్రహణశీలమైన మనస్సుతో, దైవదత్తమును నాధ్యాత్మికాంతర్దృష్టితో నీతడు విశ్వవిహారమును సల్పినాడు. ప్రకృతికాంత కావించు మనోజ్ఞసంచలనల సారస్య మంతయు లెస్సగ గ్రహించినాడు. విశ్వకోశ మనదగు తనవిశాల హృదయమున నిదియంతయు భద్రపఱచినాడు. ఆంధ్రలోకాభ్యుదయమునకై తా గ్రహించిన యర్థమంతయు పదజల్లి లోకోత్తర చరిత్రుడైనాడు. అతనికవి విశేషము ప్రకృత్యంశములను సరిగా వర్ణించునేర్పుమాత్రమే కాదు; ప్రకృతికాంత యసంఖ్యరూపవిలాసములతో ప్రదర్శించు సౌందర్యవిశేషములను కావ్యదర్పణమున సజీవముగ ప్రతిఫలింపజేయుటమాత్రమే కాదు; ప్రకృతియొక్క భావవిశేషములను, మానవజీవితములందలి సమస్తాంశములను తెలిసి వర్ణించుటయేకాదు; అతడు ప్రకృతియొక్క యాత్మనే వశీకరము గావించుకొనగల్గిన మహామహుడు. ఈహేతువుచేత నీతని భారతమునకు శాశ్వతము నక్షరము నభిజ్ఞైకవేద్యము, నమృతతుల్యమునగు నొకమాధుర్యమును ఒకానొకదివ్యశోభయు లభ్యమయినవి. ప్రత్యక్షములా యని భ్రమపెట్టు వర్ణనలతో జవసహితమయ్యు సరళమై ఇక్షుఖండమువలె ప్రతిపర్వరసోదయమై, వేదమతసారములను శుద్ధసత్యముల నిదియాంధ్రజన సామాన్యమునకు బోధించునట్లు మరి యేయితరాంధ్రగ్రంథమును ఆంధ్రులకు బోధింపజాలదు. కావున నిది జనాభ్యర్చితమై యాంధ్రావలి మెప్పును మోదము నొందించుచున్నది.

'అభాగ్యజీవి'

విశ్వం

దారుణకరాళ కిరణ సంతాన పంక్తి
జలధు లాపోశనముఁ గొనఁ జాలువాఁడఁ
గనుఁగొనుం డిదె నా 'తడాఖా' యటంచు
నట్టనడినెత్తి కెక్కె నుష్ణాంశుఁ డంత.

చిక్కఁగా చివురుటాకుల చీరఁగట్టి
జిలుగుపూవుల మేల్ముసుం గలవరించి
రాణివాసము సేయు 'గులాబి' కూడ
నిప్పుటెండకుఁ గరఁగి కన్నీరు నించె.

ప్రకృతియంతయు గాలించి నికరమౌ క
ళారహస్యమ్ము లెఱిఁగి, నోరారఁ జెప్ప
తత్త్వవేత్తలు పులుఁగు లార్తమ్ములగుచుఁ
జిలిరుటాకులలోఁ దలఁదాఁచుకొనియె.

విశ్వగోళ మాతప వహ్ని వేడియెక్కి
ప్రిదిలి పొడియగునా యనిపించుచుండె;
అందు సుడివడి పోలేక డిందుపడుచు
వేడిగాడ్పులు రొసరొసలాడుచుండె.

అట్టివేళ చేరెడు నీడయైన లేక
విరహి హృదయమ్మువలె శూన్యతరమునైన
ఇసుక మైదానమునఁబడి యేగుచుండె
వచ్చి రానట్టి మీసాల వయసువాఁడు.

కాలుమోపినఁ గములు రాకాసినేలఁ
గాలి జోడైన లేక యేకాకి యరుగుఁ
ప్రబల కర్మచేఁ గాలప్రవాహమందుఁ
గొట్టుకొనిపోవు జీవులజట్టువోలె.

కోమలములైన నునుపుచెక్కులు బెడంగు
మిసిమియంతయు మాసి శమించిపోవ
వెక్కసమ్మును తాపమ్ము చిక్కువెట్టఁ
గ్రక్కుచున్నవి నెత్తుటిచుక్కబొట్లు.

ఆ కఠోరాతపాగ్ని సర్వాంగకములు
కరగిపోయి ద్రవమ్మయిసురియుచుండెఁ
కసుడుగట్టిన కలుషమ్ము కరగిపోయి
స్వచ్ఛదేహమ్ము మెఱుఁగులు వాఱునేమొ.

తేఱిచూడగరాక నర్తించుచున్న
అతని భావప్రపంచము నందు నెన్ని
విప్లవోద్యమములు ప్రభవిల్లి దాన
నెన్ని రక్తపాతాల సృష్టించెనొక్కొ.

అపుడు నెత్తిపెట్టుటకైన నాయభాగ్య
జీవికేనాఁడియంత కాసింతయేని
సత్త్వమే లేదు: అభ్యాస సరణి నట్లు
త్రోసికొనిపోవుచున్న దేదో మహత్తు.

* * *

ఎంతదూరమో! అట్టులే యేగినాఁడు
గాని, యెప్పటి కంతమ్ము గానఁబడక
పోయె మైదానమున కింకపోవలేక
ఎండ వడఁగొట్టి యచట మూర్ఛిల్లిపడియె.

౫౧-వ అఖిలభారత జాతీయ మహాసభ-హరిపురము, ౧౯౩౮.

వివిధ దృశ్యములు

ఠల్ నగర

సింహద్వారము



పురుష వాలంటీరులు



స్త్రీ-వాలంటీరు దళము




పతాకారోహణ మహోత్సవము





రథారూఢుడగు అధ్యక్షుడు



సభావేదికమీదనుండి ఉపన్యసించుచున్న అధ్యక్షుడు

౫౧-వ అఖిల భారత జాతీయ మహాసభ—హరిపురము, ౧౯౩౮, వివిధ దృశ్యములు.



శ్రీయుతులు నెహ్రూ, బోసులు-వెనుకటి, ఇప్పటి అధ్యక్షులు



విఠల్‌నగర నిర్మాణ శిల్పి : శ్రీ నందలాల్ బోసు

విషయనిర్ణయ సభకుపోవుచున్న ఆంధ్ర ప్రతినిధులు,
శ్రీ తె. విశ్వనాథం, కళా వెంకటరావు, బులుసు సాంబమూర్తి, పళ్లంరాజుగార్లు



గాంధిమహాత్ముడు, బోసుమున్నగువారిగోష్ఠి



అధ్యక్షుని ఊరేగింపు. రథమునకు కట్టబడిన ఎద్దులు ౫౧


ANDHRA PATRIKA

నగ్నదిన మహోత్సవము

[లేడీస్ కల్చర్ క్లబ్]

చింతా దీక్షితులు

[ఈ కథలోని సంఘటనలూ పాత్రలూ కల్పితములు. వేనినీ ఎవరినీ ఉద్దేశించినవి కావు]

[illegible] కూర్చుకొని నేను సాయం త్రం యింటికి వచ్చి [illegible] తీర్చు కొని ఆరోజు న్యూసుపేపరు చదు వుతూ సోఫామీద కూర్చున్నాను. ఆరోజున ఎందుకనో [illegible] [illegible] నా [illegible] ఒకచేత్తో న్యూసు, రెండో [illegible] కాని [illegible] వచ్చేటప్పటికి న్యూసుపేపరు బల్లమీద పెట్టి, “ఏమిటి [illegible] సమాచారం, డార్లింగ్” అన్నాను, నా [illegible] కూర్చో [illegible].

“నాకేమీ తోచక. మీరు [illegible] కని పెట్టక ఉంటారని [illegible] ను” అని నా భార్య, చేతిసంచీ బల్ల మీద పెట్టి, గౌనును సోఫామీద నా ప్రక్కనుపెట్టి, ఎదురుగా ఇంకో సోఫామీద, కూర్చుంది, “ఏమిటి చేసారు విశేషాలు?” అంది.

“నాకేమీ తోచలే. కాని నేను కని పెట్టకు ఉంటానని ఈ నెలమాత్రమే నీకు తోచిం దెందుకో?”

“ఈనాడేనా తోచవలసి సంతోషించా కూడదూ? ఎప్పుడూ [illegible] కడమే.” అంది.

“నో ఫియాక్, ఊరికే మాటవరసకి అడిగాను, డియర్.”

“నాన్‌కింగ్ జపాను పట్టు కొన్నా వటినా” అంది మాగృహకృత్యాలకి సంబంధించిన విషయంలాగే.

“ఆ, కొద్దిరోజులాయిగా —లేపో, [illegible] జపానువాళ్లు [illegible] దన్నమాట!” అన్నాను.

“ఇంకా విశేషాలు?”

“లేడీస్ కల్చర్ క్లబ్‌ను గురించి మంచి వ్యాసం ఎవరో అనుభవజ్ఞులు రాశారు.” అన్నాను.

“ఏం కల్చరా! ఎవరికోసం వాళ్ల [illegible].”

“అందుకే నటీ, నీకల్చరు అంటే”—

“లేడీస్‌క్లబ్బ్ పుట్టించడం పెంచ డం—”

“లేడీస్ కల్చరల్ క్లబ్బేనో?” అన్నాను.

“ఏమిటీ?”

“పురుషులు లేరా?”

“మమ్మల్ని ఆక్షేపిస్తే ఊరుకోను సుమండీ, ఏమనుకున్నారో!”

“లేడీసును పుట్టించడం పెంచడం...”

“సంతోషించాం లెండి తెలివితేటలు. ఈ పాటికి భోజనానికి, లెండి.”

[illegible] నా భార్య చేతి సంచీలో వస్తువులు యిటూ అటూ సర్ది, కలాలు తీసి బల్లమీద పెట్టి, హెయిర్ పిన్నులూ, దువ్వెనా, అద్దమూ సొరుగులో పెట్టి, కొన్ని కాగితాలు తీసుకొని వెళ్లి తన పెట్టెలో పెట్టి తాళం వేసుకొన్నది. ఇద్దరమూ భోజనానికి లేచాము.

* * *

భోజనము చేసి వచ్చి తాంబూలం నములుతూ సోఫామీద వాలు తుంటే ఒక్క కాగితం మడత ఒకటి కింద కనిపించింది. నా భార్య సంచిలో కాగితాలు సర్దుకొంటూండగా కింద పడి ఉంటుందని ఊహించి బద్ధకంగా వంగి కాగితం మడత తీశాను. బద్ధకంగానే మడత విప్పాను. మొదటి పంక్తి చదివాను. ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను. ఎలెక్ట్రిక్ షాక్ తగిలి నంతపని జరిగింది. ఆ మూలాగ్రంగా ఆ కాగితం చదివాను. “వటీ” అని కేక వేశాను.

“ఏమిటా కేకలు—వస్తున్నా నుండండి” అని ప్రక్కగదిలో నుంచి నా భార్య సమాధానం యిచ్చింది ప్రేమపూర్వకంగా! నా కళ్లను నేను నమ్మవచ్చునా, నేను కలగంటు న్నానా అనుకొంటూ మళ్లీ కాగితం చదివాను. నాకళ్లు నన్ను మోసగిం చడం లేదు. నచ్చ కాగితం మీద బంగారం అద్దిన అక్షరాలు, యిం గ్లీషు అక్షరాలు స్పష్టంగా కనిపి స్తున్నాయి.

నగ్నదిన మహోత్సవాహ్వాన పత్రిక —లేడీస్ కల్చర్ క్లబ్;—అని పైని హెడ్డింగు ఉన్నది:

* * *

నగ్నదిన మహోత్సవమును, యీయేడు క్రొత్తగా జరుపుటకు కార్యనిర్వాహకవర్గ మువారు తీర్మానించారు కాబట్టి క్లబ్బుసభ్యు రాండ్రందరూ యిందు పాల్గొనవలసిన దన్నూ, జయప్రదముగా నిర్వహించడము

నటున్నా యింనుమూలముగా ఆహ్వానింప బడుచున్నారు.

నియమాలు-

౧. అందరికీ అనుకూలమైనదినమే ఏర్పాటుచేసి తెలియజేయబడును కాబట్టిన్నీ అందరికీ అనుకూలమైన రహస్యస్థలమందే యీ మహోత్సవము జరుపుటకు నిశ్చయింపబడినది కాబట్టిన్నీ సభ్యురాండ్రందరూ తప్పక పాల్గొనవలసి యున్నది. పాల్గొనని సభ్యురాండ్రు తమ సభ్యత్వమును వదలుకోనైనా వదులుకోవాలి, లేదా, ఏకైక రూపాయలు క్లబ్బుకు దండుగైనా చెల్లించాలి.

౨. సభ్యురాలు ఒక్కొంటికి నమ్మకమైన ఒక స్నేహితురాలిని గెస్టుగా తీసుకొనిరావచ్చును. పూర్వకాలపు విలంతువులైనా సరే. సభ్యురాండ్రకు వలెనే స్నేహితురాండ్రున్నూ, క్లబ్బురూల్సు అన్నింటికీ బద్ధులై ఉండవలెను.

౩. నగ్నదినమున పాల్గొనే సభ్యురాండ్రు గాని, యితర స్త్రీలు గాని ఎట్టివిధమైన బట్టలూ—నూలువికాని, పట్టువికాని, ఉన్నివి కాని, మరి ఏ యితరపదార్థములతో నయినా ఐనవికాని—కట్టుకోరాదు. ఏ శరీరభాగమూ ఆచ్ఛాదితము కారాదు.

౪. తీసివేయడానికి వీలైన నగలు తీసివేయాలి. తీసివేయడానికి వీలులేని నగలు—కడియాలూ-చెవులకు పోసులతో బంధించిన లోలకులూ, జూకాలూవంటి ఆభరణాలూ మున్నగు ఉంచుకోవచ్చును. ఎవరికైనా నల్లపూసల పేర్లూ మంగళసూత్రాలూ ఉన్నట్లయితే అవి కూడా తీసివేయడం మంచిదని సలహాయిస్తాము పిల్లీ సెంటిమెంటూ, తెలివి తక్కువ సందేహాలూ పెట్టుకోవడం మంచిది కాదుగదా!

౫. శరీరమున కంఠకూగాని, ఏఒక్క శరీర భాగమునకు గాని ఎట్టిపూతలూ పనికిరావు. ఫేసుపౌడరు, స్నో, ఇత్రీల్లాసం, లిప్‌స్టిక్, గంధం, పసుపు, కుంకుం, తలనూనె యిత్యాది పూత లేమీ పూసుకోరాదు. అందరూ తలనీళ్లోసుకొని ఆరోజున వచ్చి ఆవుత్సవములో పాల్గొనవలెను.

౬. జడలూ, ముడులూ వేసుకోరాదు. కొప్పు పెట్టుకోరాదు. తలలో పువ్వులూ, పిన్నులూ పెట్టుకోరాదు.

౭. పాలుతాగే చంటిపిల్ల లున్నవాళ్లు పిల్లలను తీసుకొని రావచ్చును గాని యింటి వద్ద దాదులకు వప్పచెప్పడమే మంచిదని అట్టి వారికి సలహా యిస్తున్నాము.

౮. ఆరోగ్య సౌందర్యముల వృద్ధికొరకే ఈ నగ్నదిన మేర్పాటైనది. కాబట్టి అందు కనుగుణంగా అందరూ సంచరిస్తారని ఆశిస్తున్నాము.

౯. ఈవిషయం సభ్యురాండ్రున్నూ, గాదలిచినవారి స్నేహితురాండ్రున్నూ నూపాని గూఢంగా ఉంచాలి. భర్తలకుసహితం చెప్పరాదు.

౧౦. మహోత్సవము జరుపదినమున్నూ, స్థలమున్నూ ముందుముందు తెలుపగలము.

* * *

ఇక సంగతి నేను కలకనడం లేదు. ఇదంతా యదార్థమే. మళ్లీ కేక వేశాను "వటీ" అని.

వచ్చింది నా భార్య-వటీ! జపాను స్త్రీలు వేసుకొనే "కిమోనో" అనే చొక్కా తొడుక్కొంది. వళ్లంతా పట్టుపువ్వులు, పట్టు ఆకులు, పట్టు సీతాకోకచిలకలతో మెరిసిపోతోంది. చీర కట్టుకోలేదు. చీరకు బదులు టర్కీ-స్త్రీలు తొడుక్కొనే లాంటి లాగు తొడుక్కొంది. మొహమల్ స్లిప్పర్లు తొడుక్కొంది. తాంబూలం నములుతూ వచ్చింది. నా భార్యను నేను పోల్చలేనంతమార్పు ఆ అలంకరణ మావిడకు తెచ్చిపెట్టినది. వచ్చి సోఫామీద నాపక్కని కూచుంది. "వెల్, మైడియర్, ఎందుకు పిలిచారు?" అంది.

ఎంతో ఉత్సాహంతో నాకు ఆనందం కూర్చాలని కొత్తకొత్త అలంకారాలు చేసికొనివచ్చి నా పక్కని కూచున్న నా భార్యకు ఉత్సాహభంగం కలగజెయ్యడం క్రూరత్వమనిపించింది. నగ్నదినం సంగతి తరవాత మాట్లాడుకో కూడదా అనుకొన్నాను. లోపలనుంచి పుట్టుకువస్తూన్న కోపాన్ని, జెలసీని దిగమింగదలిచాను. కాగితం మడత నా భార్యకు కనిపించకుండా సోఫా కవరులోకి తోశాను.

"ఎందుకు పిలిచారో మాట్లాడరేం?" అంది నా బుజంమీదకి వాలుతూ.

"ఊరికేనే, ఆలస్యం చేస్తూ ఎంతకూ రాలేదని" అని అబద్ధమాడాను.

"ఏది ఆ వెర్రి కేక వేశారేమి?" అన్నది నామీసం సరసంగా పట్టుకొని.

"వెర్రికేకా; నేను కేకవేస్తే వెర్రి కేకాను, నువ్వు కేకవేస్తే కోకిల పలుకూను—అవునా?"

"మీరు తొందరగా బెంగగా కేక వెయ్యలేదూ? నిజం చెప్పండి."

"నేను చూస్తే వెర్రి చూపూను, నువ్వుచూస్తే తుమ్మెదబారూను—అవునా?"

"'కావ్య' ధోరణిలో పడుతున్నారేం? మను చరిత్రగాని చదువుతున్నారా ఏమిటి?" అంది మీసం నులుముతూ.

"నువ్వు పిలిస్తే ఆజ్ఞను, నేను పిలిస్తే మాటాను—అవునా?" అన్నాను మీసం వదలించుకొని.

"నా స్పీచ్‌కి ధోరణి ఎక్కువాతోందేం?" అంది నా క్రాపింగుజుట్టులో వేళ్లుపెట్టి తడుముతూ.

"మైడార్లింగ్" అని నడుంచుట్టూ చెయ్యివేసి దగ్గిరికి లాక్కొన్నాను.

నా భార్య తల షాంపూ వాసన వేస్తోంది. ముఖం పౌడరు వాసన. చెక్కిళ్లు చెర్రీవాసన. కిమోనో మల్లి పువ్వుల వాసన. నా గదిలో అత్తరువు చెల్లి పూసినట్లుంది. నాభార్య వళ్లే వాలింది.

మళ్లీ నగ్నదినం సంగతి జ్ఞాపకం వచ్చింది. అవిగా లనుకొన్నాను. ఆనందమయిమైన నాగదికి శుద్ధ సన్మానీను చెయ్యడం మంచిదిగా దనిపించింది. అయినా— మొత్తం మీద—ఆడవాళ్ల తళుకు బెళుకుల ముందర మగవాళ్లు వట్టి......

౨

ఉదయాన్నే కాల్యకృత్యాలు తీర్చుకొన్నాను. నాభార్య కాఫీ వస్తురాలు బల్లమీద తయారుచేసి ఉంచింది. ఇద్దరమూ కబుర్లు చెప్పుకొంటూ కాఫీ పుచ్చుకొంటున్నాము. నా భార్య ఒక స్వెటరు వేసుకొంది. ఎర్రని చారలచీర కట్టుకుంది. అది బహుశా ఉదయకాలపు ప్రేమైన ఉండవచ్చు.

"అయితే నటీ—ఈమధ్య నేనో పుస్తకం చదివాను. బహుశా నువ్వూ చదవే ఉండవచ్చు. "న్యూడిస్టుకల్టు" దానిపేరు అన్నాను.

"ఒకపుస్తకమేమి? చాలా పుస్తకాలు చదివాను" అన్నది కాఫీ చప్పరిస్తూ.

"అయితే ఈ నగ్నసిద్ధాంతం నీకు నమ్మకమే నంటావా? ఆడవాళ్లూ, మగవాళ్లూ దిగంబరులై ఏకదేశంలో సంచరించడం ప్రమాదకరంగాదూ?"

"మీ కన్నీ ప్రమాదకరాలే! నాలుగు శతాబ్దాల వెనక ఉండవలసినవారు మీరు."

"నువ్వు నాలుగు శతాబ్దాలు ముందుండవలసినదానవు కావూ?"

"మాటలు నేర్చినకుక్కను ఛీ అంటే ఛీ అందిట."

"సరేగాని, మనము ఒక సంఘంలో ఉన్నతరవాత ఆ సంఘపు కట్టుబాటుల......"

"చాల్లెండి మీరూ మీపుచ్చు సంఘమూను. వితంతు వివాహమంటే, విజాతుల చట్టమంటే, రజస్వలా వివాహమంటే, నగ్నసిద్ధాంతం అంటే అన్నీ ప్రమాదకరములే మీకూ మీ సంఘానికిన్నీ."

"అయితే ఒక ప్రశ్న అడగనా?"

"అడగండి. అందుకు నా ఆజ్ఞ కావాలా?"

"మరి నువ్వు వెడతావా నగ్నదిన మహోత్సవానికి?"

నా భార్యముఖం వెల్లబారింది. ఎరగనట్టు నటిస్తూ అందికదా "నగ్నదిన మహోత్సవ మేమిటి?"

"ఏమిటో నీకు తెలియదూ?"

"ఏమిటో అసలు చెపుదురూ?"

"నీకు తెలియదూ?"

"చెప్పరుకాదూ! నా స్వీట్ డియర్ కాదూ! నా సోల్ కాదూ! చెప్పండి మరి!"

"నీకు ఆహ్వానం కూడా వచ్చింది కాదూ?" అన్నాను.

"ఎవరు చెప్పారు మీకు?"

"ఎవరూ చెప్పలేదు. నేనెరుగుదును."

"అలాగా! ఎరిగుంటే దాచుకోండి! నాకు చెప్పక్కర్లేదులెండి."

"మీ క్లబ్బువారే జరుపుతారటగా" అన్నాను.

నాభార్య భయంతో అనుమానంతో తాగుతూ తాగుతూ ఉన్న కాఫీ అక్కడ ఉంచి లోపలికి వెళ్లింది. తనపెట్టె తాళంతీసి కాగితాలన్నీ పరీక్షచేసింది. నాగదంతా వెదికింది. నాకాగితం ఉన్న కిందామీదా పారేసింది. తనచేతి సంచీ తిరగా బోర్లా వేసి చూచింది. చిక్కమొహంతో వచ్చి మళ్లీ నాయెదట కూర్చుని కత్తులు విసురుతోంది నామీద కళ్లతో!

"ఇలాంటిపనులు ఎప్పుడు నేర్చుకొన్నా" రండి.

"ఎలాంటిపనులు?"

"దొంగపనులు - నాకాగితం మీరు తియ్యలేదూ!"

"కాగితం పారేసుకున్నావా?"

"మరే."

"మరే అయితే అనుభవించు."

"నాకాగితం తీశారాలేదా!"

"నిజం చెప్పనా?"

"నాకాగితం నా కియ్యండి."

అని ఏడుపుమొహం పెట్టింది.

"నేను నీకాగితం తియ్యలేదు, కళా! నిన్నరాత్రి సోఫాకిందఉంటే ఏమిటో నని తీసి చూచాను" అన్నాను లేచి నాభార్యవెనక నిలబడి తలరాస్తూ.

"సంచీలోంచి పడిపోయింది కాబోలు-" అన్నది.

"కావచ్చు" అన్నాను.

"నాకాగితం మీ రెందుకు చదవాలి?"

"చదవవద్దన్నావా?"

"నా కేం తెలుసు మీరు తీస్తారనీ?"

"దానిమీద [illegible] లేదే!"

"నా కాగితం [illegible]."

"సోఫామత్తాలో [illegible]."

అనవసంగా [illegible] కలలో [illegible]. ఆహ్వాన [illegible] పత్రిక [illegible].

"భర్తలకు కూడా [illegible] అని యిందులో లేదూ" అన్నది.

"ఉన్నమాట వాస్తవమే."

"మరి ఎందుకు [illegible] వారూ?"

"నీకు మతిపోతోంది. [illegible] సింది ఆవాక్యం [illegible] లో [illegible]. నేను [illegible] తే [illegible] ప్రసం ఏమీ లేదూలే."

"నే నొకటి [illegible] చేస్తా రా?"

"ఒకటిగాదు, [illegible] చేస్తాను."

"ఇంటిలో [illegible] లు ఎవరితో నూ చెప్పనని ఒట్టు వేసుకొండి."

"ఏమని ఒట్టు?"

"నామీద ఒట్టు వేసుకొండి."

"అమ్మో! [illegible] నేను వేసు కోను. నువ్వు నా ప్రాణానికును ప్రాణమూ ప్రాణకాంతవు కాదూ?"

"అయితే యితరులతో చెప్పవా తా రన్నమాట" అంది.

"ఎన్నటికీ చెప్పను" అన్నాను.

"అయితే ఒట్టేసుకొండి" అని చేసు లెత్తి నా చెప్పులు గట్టిగా పట్టకొని, "వేసుకుంటారా? వేసుకుంటారా? ఏం?" అంది.

"వదులు, వదులు, అమ్మో, అయ్యో, వదులు, వేసుకుంటా వేసుకుంటా" అన్నాను ఆమె తలమీదకు వంగి.

"వేసుకొండి మరి."

"[illegible], వేసుకుంటా! ఎవ్వరి తోనూ [illegible] [illegible] పత్రికను గురించి చెప్పను— [illegible] —ఈ [illegible]."

నా భార్య [illegible] [illegible] ముద్దు [illegible] కొంది. [illegible] సిందట.

"[illegible] సుమా! [illegible]" [illegible] చెప్పలు [illegible].

"వా [illegible]!" అంది.

"[illegible] [illegible] స్త్రీ [illegible] భర్తలకు [illegible] కున్నావా ఏమిటి?"

"[illegible]."

"[illegible] కొన్నావు [illegible]."

"ఎంగవా [illegible] కొన్నారా ఏమిటి చెప్పడానికి" అని నాకేసి తిరిగి మొగ నవ్వు నవ్వింది.

"అవును, [illegible] ఆడవాళ్లనోళ్లల్లో నువ్వుగింజ నానదన్నారు" అన్నాను.

"మానోట్లో నువ్వుగింజ నానక్కర్లేదులెండి. అన్నినువ్వుగింజలూ మీ నోళ్లల్లోనే నానవేసుకోండి" అని విసురుకుంటూ తిప్పుకుంటూ స్లిప్పర్లు తొడుక్కొని కాఫీసుగించి నాభార్య యింట్లోకి వెళ్లిపోయింది - డ్రస్సు మార్చుకోవడానికి.

నే నెన్నో ప్రశ్నలు వేయదలుచు కొన్నాను ఆవిడ్ని. వీలైనదికాదు. పోనీ యింకోమాట.

3

[illegible] [illegible] లో "[illegible] [illegible]" [illegible] ముమీద [illegible] ము [illegible] దట. [illegible] లూ [illegible] వస్త్రధా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ములో [illegible] వస్త్రధా [illegible] [illegible] [illegible].

[illegible] వస్త్రధా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్త్రీ [illegible] [illegible] [illegible] ములో కామ [illegible] దర్శించడము సంతానాభి వృద్ధికోసమే ననిన్నీ, అది ఒక ఋతు వులోనే శక్తిమత్వమున్న దనిన్నీ, మాన వులలో యీ కామము, వస్త్రధార ణమువల్లనే అసహజమై, రోగ ప్రాయమై, నిరంతరమై, బాధించు చున్న దనిన్నీ, దిగంబరత్వమే అవ లంబించినట్టయితే నీతి దార్శి తులకు సంఘములో స్థానమే ఉండదనిన్నీ తేల్చింది. స్త్రీ పురుషభేదము మా నవ హృదయాలలో అంకురించడా

నికి యీ నిర్ధారణమే మూలమన్నది. దిగంబరత్వమువల్ల [illegible] భేదము అంతరించును [illegible] లో ఏకత్వం సంభవించును [illegible]. ఆవులూ, కుక్కలూ, [illegible] నగ్నంగా లేవా? [illegible] వాటి [illegible] [illegible] [illegible] [illegible].

ఈ [illegible] [illegible] [illegible] నగ్న శ్రేణులు బయలుదేరి ఉన్నవన్న కారణముచేత తాము [illegible] అట్టి ప్రయత్నములు సల్పవలసిన [illegible]మని తీర్మానించుకొన్నారు. దేశకాలముల ననుసరించి ప్రస్తుతము స్త్రీలు మాత్రమే నగ్నత్వం అవలంబించవలెననియు, అవసరమని తోస్తే ముందుముందు పురుషులను కూడా చేర్చుకోవచ్చుననియు అనుకొన్నారు. దీని పర్యవసానమే నగ్నదినమహోత్సవాహ్వాన పత్రిక.

*   *   *

"సిగ్గూ బిడియం లేకపోతే సరి—ఎందుకొచ్చిన బతుకంట — మనిషి[illegible] [illegible] సరా..." [illegible] నా భార్య నా నోటికి గట్టిగా చెయ్యిపెట్టి అన్నదికదా, "[illegible] మీకేమైనా [illegible] ఉందా? [illegible] [illegible] [illegible] గురించి [illegible] చెప్పితే శ్రీ[illegible] [illegible] నాకు భక్తి [illegible] నాకు సిగ్గుగా [illegible]."

"[illegible]."

"[illegible] ఏమనుకొన్నారో?"

"[illegible] నిజం చెప్పు; బట్టలు లేకుండా తిరిగితే సిగ్గువేయదూ?"

"ఎందుకు సిగ్గు; మీరు నా ముక్కు మూస్తారేమో, నోరు మూస్తారేమో, చెవులు మూస్తారేమో! [illegible] దేహమంతా మూస్తే ఏమిటెందుకంట సిగ్గు."

"అను, ఆ నేనేమిటో పూర్తిగాఅను."

"అంటాను నాకేం భయం లేదు. ఈ దొంగ సిద్ధాంతాలు నాచేత గావు. బ్రహ్మలని బ్రాహ్మణేతరులని, స్త్రీలని పురుషులని, భేదాలు పెట్టి అన్యాయం చేసేరోజులు వెళ్లాయి లెండి."

"అయితే యీ స్త్రీ పురుష భేదానికి కూడా బ్రాహ్మలే కారణమంటావా ఏమిటి?"

"ఏమో! ఎవరుకారణమైతే నేమి? అన్యాయం అన్యాయమే."

"శాంతించు, వటీ, శాంతించు—ఆనాడు నేను చెప్పినమాట నిజమైందా?"

"ఏమిటా మాట?"

"మెంబర్లు భర్తలతో యీవిషయం చెబుతారన్నాను, జ్ఞాపకం లేదూ."

"నే చెప్పలేక అడగలేదులెండి."

"నేను అడక్కుండనే మెంబర్ల భర్తలు నాదగ్గిరికి వచ్చి ముక్కు[illegible] వేలు [illegible] చెప్పారు" అన్నాను.

"చెప్పు!"

"ఇది తప్పించే మార్గం లేదా అన్నారు."

"అందుకు మీరేం చెప్పారు?"

"ఏమీ లేదు. చూస్తూ ఊరుకోవటమే మంచిది అని చెప్పాను."

"ఇన్నాళ్లకు మీరు [illegible]గా ప్రవర్తించారని సంతోషిస్తున్నాను."

"అయితే, కనా, మొగాళ్లులేని ఆడవాళ్ల నగ్నత్వంవల్ల ప్రయోజనమేమిటన్నాను."

"అయితే మీరుకూడా వస్తారా?"

"నన్ను రానిస్తారా?"

"మీకొక్కరికే నేను అనుమతి తెస్తాననుకోండి."

"నేను రానుసుమీ, నాకు సిగ్గు."

"అయితే ఎందుకు [illegible] ప్రశ్న వేశారు?"

"మీ చిత్తవృత్తి తెలియడానికి."

"అయితే మీరు రాచ్చి తీరాలి. తప్పదు."

"బలవంతమా ఏమిటి."

"ఆ, బలవంతమే. రహస్యంసుమండీ, ఎవరితోనూ చెప్పకూడదు సుమండీ—*"

"మళ్లీ నీమీద ఒట్టేసుకొమ్మంటావా?"

"నామీద ఒట్టేసుకొమ్మనను లెండి—వినండి. ఆదివారం రాత్రి పది గంటల. మూడుగంటల మధ్య దీపస్తంభానికెదురుగా ఉన్న బీచిలో నగ్నదిన మహోత్సవం జరుగుతుంది."

"రాత్రి చీకటికాదూ."

"వెన్నెల రాత్రుల్లో కాదండి."

"అవును అన్నట్టు; రాత్రి బీచి ఒడ్డున చలివెయ్యదూ?"

"ఓర్చుకోవడానికి సిద్ధపడ్డాము లెండి. ఎవరితోనూ చెప్పకండేసుమా. మీరొక్కరే రండి."

"చూస్తాను."

"చూడ్డంకాదు. తప్పక రావాలి!"

* * *

క్లబ్బు మెంబర్లందరూ మహోత్సవం జరపడానికి మార్గాలాలోచించుకుంటూంటే మెంబర్లభర్తలము మేమందరమూ దానిని చెడగొట్టె ఉపాయాలు వెదుకుతున్నాము.

ఒకరోజు ముందునుంచీ క్లబ్బు మెంబర్లందరూ క్లబ్బులోనే ఉండిపోవడం మొదలుపెట్టారు. అక్కడే భోజనాలేర్పాటు చేసుకొన్నారు. అక్కడే పడకలు ఏర్పాటు చేసుకొన్నారు.

ఆకారణంవల్ల భర్తలందరికీ కొంత తీరుబడి చిక్కింది. మేమంతా మా యింట్లో సమావేశమయ్యాము. మన హిందూదేశంలో మన స్త్రీలు యిటువంటి పనులు చేస్తున్నారంటే లోకములో హిందూ స్త్రీజాతి కంతకీ అవమానకరంగా ఉంటుం దనిన్నీ, హిందూ స్త్రీల మాన మర్యాదలు కాపాడేబాధ్యత పురుషుల మీద ఉన్నదనిన్నీ, తత్కారణ మున నగ్నదిన మహోత్సవం జరగకుండా చెయ్యడం ధర్మమనిన్నీ తీర్మానించుకొన్నాము. ఈఉత్సవము జరిగేస్థలము కాలము తెలుసుకోవలసిన అవసరం ఉన్నదనుకొన్నాము. స్థలమూ కాలమూ నాకు తెలుసునన్నాను. నాతోబాటు అక్కడి పురుషులందరూ మాకు తెలుసునంటే మాకు తెలుసునన్నారు. అందరికీ తెలిసినస్థలము — దీపస్తంభాని కెదురుగా బీచి[illegible]. అందరికీ తెలిసిన కాలము — ఆదివారం రాత్రి పదిగంటలకీ మూడుగంటలకీ మధ్యకాలం. ఇక దీనికి ఆటంకములు కలుగచెయ్యడము ఎలాగా అనుకొన్నాము.

'ఆడవాళ్లను ఆరోజున యింట్లో బంధించకూడదా?' అన్నాడు ఒకపెద్దమనిషి. —స్త్రీస్వభావం తెలియనివాడు, ప్రాణాలకు తెగించి!

'ఆడవాళ్లకు నగలు బట్టల ఆశచూపి మాన్పించవచ్చునేమో!' అన్నాడు ఇంకోడు ధనికుడు.

'వాళ్లతో పాటు మనమున్నా అక్కడ అప్పుడు తయారవుతేనో?' అన్నాడు యింకో బుద్ధిమంతుడు. ఈ ఉపాయం బాగుందంటే బాగుం దని అందరమూ వప్పుకొన్నాము. అందరమూ, ఆరోజున, గూఢమార్గాన్ని బట్టి ఎవరికీ తెలియకుండా బీచికి చేరుకోడానికి నిశ్చయించుకొన్నాము.

అయితే ఒకసందేహం కలిగింది. ఒకవేళ స్థలమూ కాలమూ విషయమై ఏమైనా మోసం జరిగిందేమో? ప్రతిభర్తా యీవిషయం తనభార్య చెప్పగా తెలుసుకొన్నట్టే చెప్పాడు. భార్యలందరూ భర్తల్ని ఒకమోస్తరుగానే మోసంచేసి ఉండ రనిపించింది. ఏమైనా స్థలమూ కాలమూ అవే అని నిశ్చయము చేసుకొన్నాము.

౪

ఆదివారం [illegible] గంటలకు భర్తలందరమూ [illegible] సమావేశమయ్యాము. మోసం ముందే నిశ్చయించడముకోసము [illegible] తెలుసుకొంటున్నాము.

[illegible]కు [illegible] పక్కెక్కి కారు [illegible]. [illegible] ముసుగేసుకొన్న ఒకస్త్రీ కారులో ఎక్కి [illegible]. [illegible] కారు బీచికి [illegible]. [illegible] తెలుసుకొన్నప్పటి మాకు ధైర్యం కలిగి [illegible] ఒకరము [illegible] మార్గాన్నిబట్టి బీచికి బయలుదేరాము.

[illegible] దాటింది. మేమందరమూ అనుకొన్న ప్రకారము దీపస్తంభము వెనక చేరుకొన్నాము. కార్లు వస్తున్నాయి. స్త్రీలు దిగుతున్నారు. స్త్రీలు ముసుగులతోనే బీచివద్దున తిరుగుతున్నారు. రావలసిన కార్లన్నీ వచ్చినట్టు తోచింది. అందరుస్త్రీలూ దిగినట్టు తోచింది. గుంపులు గుంపులుగా స్త్రీలందరూ చేరుకొని ఏవేవో కబుర్లు చెప్పకొంటున్నారు.

స్త్రీలు తమబట్టలు విసర్జించుకోవడం మొదలు పెట్టడంతోనే మేము మరుగునుంచి వెల్లడిస్థలమునకు, వారికి బాగా కనిపించే స్థలమునకు రావలెనని నిర్ధారణచేసుకొన్నాము. పదకొండుగంట లైంది. స్త్రీలు

యథాప్రకారం తిరుగుతున్నారు. నగ్నలు కాలేదు. పన్నెండు గంటలైనది. ఏమీ మార్పు లేదు.

మాకు కారణం తెలిసింది కాదు. మమ్మల్ని కనిపెట్టి ఉంటారా వాళ్లు అనుకొన్నాము. మేము కోరిన అదేగదా! వాళ్ల నగ్నదినమును భగ్నము చెయ్యాలనే మా ఆశయముగదా! అది ఈడేరుతూన్నందుకు మాకు సంతోషముగానే ఉన్నది కాని—దినం చప్పగా గడిస్తే— మా కందరికీ ఒక విధంగా ఆశాభంగం కలిగింది. ఏది నగ్నదినాన్ని భగ్నం చెయ్యదలచుకొన్నా మా మనస్సులు నగ్నలను చూడ్డానికి తహతహలాడుతూనే ఉన్నవి.

ఒంటిగంట అయింది ఏమీ మార్పు కానరాలేదు. మాకు విసుగెత్తింది. నడిరేయైంది. నిద్రకు కళ్లు బరువెక్కుతున్నాయి. చంద్రుడు పశ్చిమదిక్కు చేరబోతున్నాడు. చంద్రకాంతిని తరంగశిఖరాలమీద లాలిస్తున్నాడు సముద్రుడు. సముద్రఘోష చెవులను కప్పింది.

మేము ఒకరొకరము బీచికి చేరుకుంటున్నాము. నీరుపారి తడిసి గట్టిపడిన యిసుకమీద నడిచి వెళ్లాము. స్త్రీల గుంపులను సమీపించాము. నాభార్య కోసం నేను వెదికినట్టే యితరులున్నూ తమభార్యలకోసం వెదుకుకొన్నారు. నాభార్య నాకు కనిపించలేదు. వాళ్ల భార్యలు వాళ్లకు కనిపించలేదు.

రెండుగంట లయింది. అందరమూ మళ్లీ దీపస్తంభందగ్గర చేరుకొన్నాము. ఏమిటిది అంటే ఏమిటిది అనుకొన్నాము. మనలను మోసంచేసి వాళ్లెక్కడికో పోయారు అని సిద్ధాంతం చేసుకొన్నాము.

మరి యీబీచిని యీస్త్రీరత్నము లెవరు?

పరిశీలనగా చూచిన ఇద్దరుముగ్గురు పెద్దమనుష్యులు—

"వాళ్లు దాసీవాళ్లు చూడలేదా?" అన్నారు.

మూడుగంటలైంది. బీచిలో స్త్రీగుంపులు కరిగిపోతున్నాయి. చంద్రుడు అస్తమించాడు.

మేము ఇంటిమొహం పట్టాము, తలమీద గుడ్డలు బిగించుకొని! కాళ్లు మమ్మల్ని ముందుకుచేస్తూ పారిపోతున్నాయి దాసీవాళ్లతో కూడా.

సముద్రుడుకూడా తన ఘోషతో మమ్ము గేలిచేస్తున్నాడు.

※

సోమవారం ఉదయం యింటికి చేరుకొన్నాను. భర్తలందరమూ కాలువ ఒడ్డున మొహాలు కడుక్కొని ఏవిధంగా అలిగిగాని ఈ భార్యలను వశము చేసుకోవడమో ఆలోచించి యిళ్లకు చేరుకొన్నాము.

నా భార్య కాఫీ, టిఫిన్ సిద్ధంచేసి ముసిముసి నవ్వులతో, నేను గుమ్మం దాటడం తోనే "గుడ్ మార్నింగ్, డియర్" అన్నది. నా కాశ్చర్యం వేసింది. నా భార్య యింట్లోనే ఉన్నదే. నగ్నదిన మహోత్సవం జరగలేదు కాబోలు అనుకున్నాను. "గుడ్ మార్నింగ్, డార్లింగ్" అని ముభావంగా చెప్పి లోపలికి వెళ్లిపోయాను.

"అవశిష్టాలు తీర్చుకొని చప్పున రండి కాఫీకి" అంది.

"ఊఁ" అన్నాను.

* * *

కాఫీ తాగుతున్నాము. నా భార్య నాకేసి తిరిగి, "పాపం, ఆశాభంగం కలిగింది కాబోలు, సారీ!" అన్నది.

"ఎందుకు మమ్మల్ని మోసంచేశారు?"

"మిమ్మల్ని ఒకరినే రమ్మంటే అందరిని ఎందుకు తీసుకువెళ్లేరు?"

"నేను తీసుకు వెళ్లలేదు. వాళ్లంతట వాళ్లే వచ్చారు."

"ఈ మొగాళ్లతో చెప్పితే కార్యాలు యిలాగే జరుగుతాయని మాయ చేశాము."

"ఎందుకంట యీమాయ. మమ్మల్ని రానద్దంటే మానమా?"

"మానరూ, పాపం! రాత్రల్లా దీప స్తంభాన్ని ఆశ్రయించారూ? బీచికి వచ్చిన దాసీవాళ్ల మొహాలు పరకాయించి చూశారూ? ఆశాభంగం కలిగిందేం, పాపం?"

"అప్పుడే ఎలాగ తెలిసింది నీకూ?"

"కాళ్లు వచ్చాయికావా."

"ఈమోసం చాలామీన్‌గాఉంది."

"ఇందుకు మీరే కారణం."

"నేనా?"

"ఆఆహ్వానపత్రిక మీచేతులలో పడకపోతే ఏమీఉండకపోను."

"ఎందువల్ల?"

"నేను వెళ్లి చెప్పాను — యిటువంటి ప్రమాదం కలిగిందని- ఎలాగో భర్తలు- భార్యలవద్ద'నుంచి యీవిషయం గ్రహిస్తారని ఊహించి మిమ్ము

...ల్ని మాయచేసి నేలేయింకోట ఉత్సవం జరుపుకోడానికి నిశ్చయించుకొన్నాము. జరుపుకొన్నాము."

"జరుపుకొన్నారా?"

"ఆఁ."

"ఎప్పుడు?"

"ఆదివారం [illegible] మొదలు సాయంత్రందాకా."

"ఎక్కడ?"

"వేగాపురం పాడుకోటలో. ఊరికి దూరంగా ఉంది. [illegible] లోపల అన్ని చెట్లు. [illegible] రహస్యంగా వైభవంగా జరిగింది."

"ఎంతమోసం. మగాళ్లెవళ్లయినా వచ్చారా?"

"వస్తే పిస్తోలుతో కాల్చి ఉండమూ!!"

"పిస్తోలుతో కాల్చడానికైనా [illegible]గమ్మాంట."

"నిమ్మల్ని వెళ్లమంట [illegible] పురంకోటకు కాదు."

"అయిందేమిటో అయింది - ఏమిటి విశేషాలు?"

"వైభవంగా జరిగిందన్నాను కాదూ."

"మొంబల్లేనా, యింకా ఏమన్నైనా వచ్చారా?"

"నేను నా స్నేహితురాలిని ఒకతెను తీసుకు వెళ్లాను."

"ఏవరూ?"

"ఎవరైతేనేమి? నేను వాళ్లకి వెళ్లి, రహస్యంగా అంతా చెప్పి - [illegible] అన్నాను. అంతే ఆ పిల్ల [illegible] గుండెలమీద చేయివేసుకొని - ఇదేమిటమ్మా! [illegible] [illegible] [illegible] మహా [illegible]! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వాళ్లకు? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

"[illegible]" అన్నాను.

"[illegible] [illegible] [illegible] వాళ్లకు [illegible]."

"[illegible]"

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] — అంది."

"మర్చిపోశావు?"

"బాడ్మింటన్ వాలీబాల్, పరుగుపందెం — వగైరా ఆటలు ఆడుకొన్నాం కొందరము."

"మిగిలినవాళ్లు?"

"పాటలు పాడుకొన్నారు, [illegible] వాళ్లు, [illegible] — [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

"[illegible]"

"[illegible]"

"[illegible]"

"[illegible]" అన్నాను.

"[illegible] [illegible] మాసాలు [illegible] [illegible] వాయింపు [illegible] కొంటి.

"[illegible]" అన్నాను.

సప్తపదులు

బులుసు వెంకటరమణయ్య

ద్రావిడభాషలో శ్రీ గోదాదేవి (ఆండాళమ్మ) రచించిన 'తిరుప్పావై' అను ముప్పది 'పాశురము'లను 'సప్తపదులు' పేరురూపమున తెలుగుసేత. మాలికలలోని ఒక్కొక్క 'పాశురము' ఇందు ఏడేసి చరణములు గల పాటగా కూర్పబడినది. ఇది సుప్రసిద్ధాంధ్రకవయిత్రియగు ముద్దుపళనిచే రచింపబడినదని ప్రతీతి. ఆ ప్రతీతి ననుసరించియే [illegible] 'శృంగార కావ్యగ్రంథమండలి' వారు పునర్ముద్రణము చేసిన 'రాధికాసాంత్వనము'తోబాటు దీనిని చేర్చి, శ్రీ వెంపటి నాగభూషణం, ఎం. ఏ. గారి 'సమీక్ష'తోగూడ ప్రకటించియున్నారు.

సమీక్షకులు గ్రంథమండలి వారి [illegible] శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులుగారిచే ప్రకటితమైనట్లు ఈ గ్రంథమును గూర్చి [illegible] యున్నారు—

"శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులుగారు [illegible], [illegible] ... [illegible] ... [illegible]— [illegible] ముద్దుపళని 'సప్తపదుల' [illegible]—[illegible] [illegible], —[illegible] [illegible] [illegible]—[illegible] [illegible], 'సప్తపదులు'—ఒక 'షట్పది' [illegible] శ్రీ శాస్త్రులుగారు... ముద్దుపళని [illegible], 'సప్తపదుల' [illegible] గ్రంథము [illegible], ద్రావిడ [illegible]—ప్రమాదమేమీ ఉండేదికాదు......

అతడు అనుకుగానే ఉన్నందువల్ల... [illegible] ఏదీకాని—గ్రంథ ముద్రణ, ఛందోరీతి, ఏకరూప మిశ్రితక్రమము—శ్రీ శాస్త్రులవారు—వంక్యాలు.

ముద్దుపళని—ఒక్కవేళ—పది 'పాశురము'లను మాత్రమే తెలుగుగీతములు కూర్చినదేమో అని పిస్తున్నది. గ్రంథమంతా ఆమె రచించినదని చెప్పటానికి ఆధారమైనా ఎక్కడా లేనందువల్ల. పైగా, మొదటి పదే—ముప్పదిగాథలలోనూ ...రసవంతములు. అవన్నీ భోగములకే అలవడిన ముద్దుపళని, అలా చేసి ఉన్నప్పటికిన్నీ లోనూ...అనౌచిత్యం ఏమీ లేదు..."

పయి గ్రంథములోని విషయములు కొన్ని సంక్షిప్తీకరణములు కావు* కావున 'సప్తపదుల' తత్త్వమును ఎఱుగగోరి శ్రీ ప్రభాకరశాస్త్రులుగారితో ఈ విషయములు గూర్చి ప్రస్తావించితిని.

వారు [illegible] ప్రకటించిన 'సప్తపదుల' ప్రతి వారి యొద్దను లేదు; అది ౧౯౨౫ సం. న శ్రీ [illegible] నాగేంద్రయ్యగారు ప్రచురించిన '[illegible] ప్రకాశిక'లో ప్రకటింపబడినది. ప్రచురింపబడిన ప్రతులు [illegible] అనేకకాలాలు [illegible] పోయినవి. ఈ యంశమును తెలుపుచు శ్రీ శాస్త్రులుగారు 'సప్తపదుల' కర్తృత్వవిషయమున తమకును సందేహము కలదనియు, తాళపత్రగ్రంథము శిథిలమై యున్నదనియు, శిథిలభాగములను పూరించి, తొలి పదములను [illegible] శ్రీ పండితుల దక్షిణామూర్తిశాస్త్రులుగారు (అప్పటి [illegible], మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము) సప్తపదులు ముద్దుపళనికృతములని చెప్పుట ఉచితమని సూచించిరనియు చెప్పియున్నారు.

ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని [illegible] ప్రతిని పరిశీలింపగా నందు సంస్కర్తలు చేసిన సవరణలు చాల కానవచ్చినవి. అందలి మొదటి పాటలోని సవరణయే గ్రంథకర్తృత్వమునే తారుమారు చేసినది. అందలి మొదటిబంతి—

'శ్రీనివాసవరుడను వి...చిత్తమును ముద్దుపళి...' అని యున్నది. సంస్కర్తలు 'వరుడు'ను 'వరుల'గా మార్చి, 'వాని' త్రోసిపుచ్చి, 'చిత్తమును' ను 'చిత్తమునకు' గా మార్చి 'ముద్దుపళి' ని 'ముద్దుపళని'గా సాహసించి పరిణమింపజేసిరి. కాగా వారిపాఠము 'శ్రీనివాసవరుల (వలని) చిత్తమునను ముద్దుపళని' అనునట్టిని ఏర్పడినది. విషయ మిట్లుండగా 'సప్తపదులు ముద్దుపళనికృతములు కా' వనుటకు వేఱు సాధనము లభింపమిచే అవ్యవహారమే తెలుగునాట వెల్లబడిలో నున్నది; శ్రీ ప్రభాకరశాస్త్రులుగారును తమ టీకలో పయిపద్ధతినే అనుసరింపవలసి వచ్చినది. వ్యవహార ప్రవర్తకులు శ్రీ దక్షిణామూర్తి శాస్త్రులుగారు. †

పరిష్కర్తల సిద్ధాంతము నటుండనిచ్చి, ఉపలబ్ధప్రతి మాతృకయే చరణమును పరిశీలించినచో మూలము 'శ్రీనివాసవరుడు విష్ణుచిత్తముల ముద్దుపట్టి' అని యూహించుటకు కవకాశమున్నది. 'ట్టి', 'ళి' లు వ్రాతలో నొకటేరీతి నుండుట వింతకాదు. 'ఏ' ద్విత్వాభావము లేఖకప్రమాదజనితము. ఇట్టి ప్రమాదములు సర్వసాధారణములు.

పయిరీతిని నిర్ణయించుటకును ప్రమాణాంతరములు కావలసియున్నవి. 'సప్తపదుల'ను గూర్చి వెల్లడించిన శ్రీ శేషాద్రిరమణకవులు లోకన్యాయమును వ్రాసినట్లు జ్ఞప్తి' అని శ్రీ ప్రభాకర శాస్త్రులుగారు తెలుపుచేనేను శ్రీ మాపాటి, వేంకటరమణాచార్యులు

---

* ఈ యంశమును 'రాధికాసాంత్వనము-సప్తపదులు' అను గ్రంథవిమర్శయందు సూచించియుంటిని. చూ. భారతి. సం. ౧౪. సంచిక.

† ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని 'ఆర్. నెం. ౨౭౧' అను సంఖ్యగల కాగితపు ప్రతిలోనే ఈ అసమగ్రపు 'సప్తపదులు' ౧౦ పాటలు ఉన్నవి. ఆ ప్రతిలో వరుసగ 'గోపాలశతకము, నరసింహ శతకము, సప్తపదులు, (సప్తపదాలు ?) రుక్మిణీగోపాల సంవాదము, ఆంధ్ర ప్రకరణము' అను గ్రంథములున్నవి. లేఖకుడు 'J. కాశీపతిరావు; ప్రతి గ్రంథమువిలువ '[illegible]' అయినది; P. దక్షిణామూర్తి శాస్త్రి' అని లిఖింపబడి యున్నది.

గారి కొక జాబు వ్రాసితిని. వారు 'శ్రీనివాస దేశికులు' రచించిన 'సప్తపదులు' ముద్రితము లయియున్నవనియు, ప్రస్తుతము ప్రతులు అలభ్యము లనియు తెలుపుచు పరిచయము లేకున్నను నన్ను నమ్మి వారియొద్దనున్న ఏకైకప్రతిని పంపిరి. శ్రీ పురాణం, సూర్యనారాయణ తీర్థులుగారు వాత్సల్యము చూపుచు శ్రీ ప్రభాకరశాస్త్రిలుగారు వెలువరించిన 'సప్తపదుల' ప్రతి నొసఁగిరి. వీని సాయమునచే 'సప్తపదుల' ఉన్నరూపు తెలుసుకొనుటకు వీలు కలిగినది. నాకీ యవకాశము గల్గించిన పయి పండితత్రయమునకును ధన్యవాదములు.

శ్రీ వేంకటరమణాచార్యులుగారు పంపిన గ్రంథము పేరు 'తిరుప్పావై' దానిని నైజాము రాజ్యములోని 'గార్ల' నగరమున నుండిన 'వేంకటేశ్వర గ్రంథమాల' వారు ప్రకటించిరి. క్రౌను ౧/౮ సైజున ౪౨ పుటల పరిమితి గలది. దానిని రచించినవారు శ్రీనివాసదేశికులు.

'శ్రీనివాసదేశికులు పాశురములలోని భావముల చక్కఁగ నొక్కిటియు వీడకుండ నచ్చుటచ్చుగ విశేషార్థసూచకముగ నైత మాంధ్రీకరించిరి. ఆంధ్రీకరణము పద్యములుగను, సప్తపదియను పాటలుగను నున్నది.' అంతియకాక గ్రంథసంపాదకులగు శ్రీ చిలుకూరు, శ్రీరాములుగారు కూర్చిన టీకతోఁగూడిన ద్రవిడపాశురములును, (మూలమును) ఇందుఁ జేర్పఁబడినవి. ఆ 'సప్తపదుల'లోనిది—

'శ్రీనివాసగురుడు విష్ణు
చిత్తుకూర్మిముద్దుపట్టి
పూనిచేయు ద్రవిడపాట
లోని భావమూ,
చెలగి తెలియగాను నాదు
జిహ్వాగ్రమున నిలచి యిటుల
పలికె తిరుప్పావు సప్త
పది పదంబుగా'

అనియును, చివరిపాటలో—

'ఘాటిరిలగ నీటుల శ్రీని
వాసదేశికుండు తిరు
ప్పావుభావ మెల్ల సప్త
పదుల గూర్చికీ.'

అనియు కలదు. కాఁగా గ్రంథము శ్రీనివాసదేశికులు రచించినదే అనుటకు సందేహము లేదు. ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారపుఁ బ్రతియును ఈ విషయమున విరుద్ధము కాదు.

* * *

శ్రీ ప్రభాకరశాస్త్రిలుగారు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని ప్రతియందలి తప్పులను, శైథిల్యములను ఎన్నిటినో సవరించిరి; "విచిత్రకళావధానీత్యాది బిరుదాంకితులును, అతిలోకసామాన్య ప్రతిభాశాలులును, అఖండవిద్వాంసులు నగు శ్రీ పండిత టి. లక్ష్మణాచార్యులవారి యుపన్యాసముల ననుసరించి' వ్రాయఁబడిన 'తిరుప్పావై' తెలుగుటీక సాహాయ్యమున మిగిలిన ౨౦ పాశురములను రసవంతములుగ ననువదించిరి.

శ్రీ వేంకటేశ్వర గ్రంథమాలవారు (గార్ల) ముద్రించిన ప్రతిలోని పాఠములును, ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారపు ప్రతిలోని పాఠములును, చాలవఱకు సరిపోవుచున్నవి. కాని శ్రీ శాస్త్రిలుగారొసఁగిన సంస్కరణమే మూలాభిప్రాయమున కనువుగ నున్నది. మచ్చునకు మూఁడుదాహృతులు—

౧. మొదటిపాటలోని ౫వ పాదము -

గ్రంథమాలవారి ప్రతిపాఠము -

'న్యాయశాలియైన నంద
నందనుండు శ్రీయశోద
తోయజాక్షి సింహశిశువు
తో సమానుడే ?

ప్రాచ్యలిఖిత పుస్తకాలయములోని పాఠము నిట్లేయున్నది.

'న్యాయశాలియైన నంద
నందనుండు తోయజాక్షి
శ్రీయశోద కనిన సింహ
శిశువు గాఁడటే ?

అనునది శ్రీ శాస్త్రిలుగారి సంస్కరణము. ఇదియే అన్వయమున కనుగుణము. వెనుకటి వసన్విశేషములు. ఇచట మూలమున-

'యశోదై యిళశ్శిఙ్గమ్'

అని యున్నది. 'యశోదాదేవికి సింహకిశోరమువంటి కుమారుఁడు' అని దాని తాత్పర్యము. ఈ మూలము శ్రీ శాస్త్రిలుగారి సంస్కరణమునకే అనుగుణమయినది.

౨. రెండవపాట ౩వ చరణము:—

గ్రంథమాలవారి ప్రతి-

'పాలకెల్లి మీద నిల్వ
పొన్నుచున్న పరుని పాద
మూలములను బాడి నెయ్యి
ముట్టుకుందమా.'

ప్రాఁతప్రతియందును ఇట్లే యున్నది. శ్రీ శాస్త్రిలుగారి సంస్కరణము-

'పాలకడలిఁ బాపసెజ్జఁ
బండుకొన్న పరునియడుగు
లోలిఁ గొల్చి నేయి, పాలఁ
గ్రోలఁగూడదూ.'

దీనిమూలము—

'పాఱ్కడలుళ్ పైయత్తుయిన్ఱ
పరమనడి పాడి
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్.'

'పాలసముద్రముపయి నిద్రించుచున్న పరమపురుషుని పదములఁ గొల్చి, నేతిని, పాలను ముట్టక యుందు' మని మూలమునకు అభిప్రాయము.

౩. మూఁడవపాట మూఁడవ చరణము

గ్రంథాలయప్రతి-

'క్షేమమిరగాను మనసు
నోమునంటి నీరులాడ
కోమలుల నెలకు మూఁడు
క్షితిని వానలూ'

ప్రాచ్యలిఖిత పుస్తకాలయ ప్రతిలోని పాఠము నిట్లే యున్నది.

శ్రీ శాస్త్రిలుగారు దీనిని-

'క్షేమమీఱఁగాను మనము
నోముపట్టి నీరులాడ,
భూమిమీఁదఁ గురియు నెలకు
మూఁడు వానలూ.'

అని సంస్కరించిరి.

ఇచటి మూలము—

'నాన్గళ్! నమ్బావైక్కు చ్చాత్తి
    నీరాడినాల్,
తీఙ్గిన్ఱి నాడెల్లామ్ తిఙ్గళ్
    ముమ్మారి పెయ్దు.'

'మనము వ్రతమొనర్చుటకు చేరి స్నానము చేసిన కాలమున నెలకు మూఁడువానలు కురియునని తాత్పర్యము 'వ్రతముసల్పుట'కు 'వ్రతమునంటుట' సరి యగునను వాదము కాదు.

ఇట్టి వింకను చాల కలవు.

పయి విషయములఁబట్టి సంస్కరణావు ప్రాశస్త్యము వెల్లడికాఁగలదు.

శ్రీ శాస్త్రిలుగారు స్వతంత్రించి యొనర్చిన ఇరువది పాశురముల అనువాదమును మూలమున కత్యంతము సమసుగమయి, శ్రీ శ్రీనివాసగురుల యనువాదముకంటె మిన్నయై యున్నది. మచ్చునకు రెండుదాహరణములు—

౨౮వ పాశురము (మూలము)—

'కఱవైకళ్ పిన్ శెన్ఱు
    కానమ్ శేర్న్దుణ్బోమ్,
అఱివొన్ఱుమిల్లాద
    వాయ్క్కుల త్తున్దన్నై
ప్పిఱవి పెఱున్దనై
    పుణ్ణియమ్ నాముడైయోమ్
కుఱైవొన్ఱుమిల్లాద
    గోవిన్దా వున్దన్నో
డుఱవేల్ నమక్కిఙ్గొ
    ళిక్క వొళియాదు
అఱియాద పిళ్ళైగళో
    మన్బినా లున్దన్నై
చ్చిఱుపేర్ అళైత్తనవుమ్
    శీఱియరుళాదే
యిఱైవా నీతారాయ్
    పఱై యేలో రెమ్బావాయ్.'

ఇది గోపికలు శ్రీకృష్ణునిగూర్చి చేయు ప్రార్థనము.

'ఆవులవెంట నంటి యడవులఁ బడిపోయి జీవించువారము; వెఱ్ఱిగొల్లల కులమున దేవర పుట్టుటచే ఆ కులమున పుట్టిన భాగ్యమునకు సంతోషించువారము; కొదువ కొంచెమైనను లేని గోవిందా! నీతో మాకుఁ గల సంబంధము త్రెంపఁదలఁచినను తెగునది కాదు. తెలివిలేని ఆఁడుబిడ్డలము. చనవుచే మిమ్ములను కొంచెపు మాటలచే కించపఱచినా మేమో! మా తప్పులను క్షమించి కోపింపక ఓ స్వామీ! నీ సాన్నిధ్యమును దయచేయుము' అని పయి పాశురము యొక్క భావము.

దీనికి శ్రీ శ్రీనివాసగురుల యనువాద మీ క్రిందవిధముగ నున్నది.

'పాపఁదగిన పాపముల క్ష
    మాపణంబు చేసుకొనుచు
శ్రీపతిని యితుల ప్రాప్య
    సిద్ధికోరగా -
చంచలాక్షులెల్ల తమ య
    కించనత్వమెల్ల తెలుపు
కొంచు మించి వాని పలుక
    రించి చెలిమిని -
కొంచమైన తెలివిలేని
    గొల్లకులమువార మేము
మంచిపుణ్యమునను నిన్ను
    తించినారము -
మొదవకదుపువెంట నంట
    పాదలనోడలు నడవి చేరి
కుడిచి చెదిరి నడుచుకొంచు
    కూడు తిందుము -
కొరతలేని కలిమి గలుగు
    గోవింద నీదు పురుడు
ఎరగగూడ దిందు కొంత
    వెదకి చూచినా-
ఎరుగనట్టి చిన్నతనము
    మరుగుకొన్న ప్రేమ నీదు
బిరుదు కొరతపేరు పెట్టి
    పిలిచినా మది-
కోపమునకు నోపదగిన
    రూపు లేదు వినుము గొప్ప
ప్రాపకంబు నీవు మాకు
    ప్రాప్య మొసగవే—'

ఇందు మొదటి రెండుచరణముల భావము మూలమున లేదు. శ్రీ శాస్త్రిలుగారి అనువాదము-

'గోవుల వెంబడింబడి పెనుఁ
    గోనలంకుఁ గానలందు
దేవుళ్ళాడెదు గోప
    స్త్రీలము దేవా!
దేవర మా కులమునందు
    నావిర్భవమును గాంచుట
చే వచ్చెనయా, వారియు వ
    ర్ణింపఁ దరమా.
దేవరతోఁ గలసిమెలసి
    తిరగఁగల్గె నోకకుల మని
తెలుపఁగల్గె మా భాగ్యము
    తలఁపఁదరమఁటే!
గోవిందా! యెప్పుడు నీ
    కొఱఁతలేని మహనీయా!
దేవరతోఁ జెలిమి మాకు
    స్థిరము గావలెన్-
వేర్పాటెక్కడ మాకు నో
    సర్వేశుమా! వెఱ్ఱిగొల్ల
వెలఁదుల మిట నిన్ను వీడి
    వెడలఁజాలమా.
తెలిసీతెలియని మాటలఁ
    బిలిచితిమో, కలఁచితిమో
జలజాక్ష! మా తప్పులు
    క్షమియింపఁగదే!
కరుణింపుము పరమపదము
    కనికరింపు మో స్వామీ!
శరణము లే దన్యము నీ
    చరణముదక్కన్.

౨౯వ పాశురము(మూలము)—

'శిత్తమ్ శిఱుకాలే వన్దున్నై
    చ్చేవిత్తున్
పొత్తామరై యడియే
    పోత్తుమ్ పొరుళ్ కేళాయ్.
పెత్తమ్ మేయ్త్తుణ్ణుమ్
    కుల త్తిత్పిఱన్దు, నీ
కుత్తేవలెఙ్గళై క్కొళ్ళా
    మల్పోగాదు
ఇత్తైప్పఱై కొళ్వానన్ఱు
    గాణ్ గోవిందా
ఎత్తైక్కు మేత్తుమిఱవిక్కు
    మున్దన్నో

దత్తో మే గురో [illegible] నకే
నామా [illegible] మ్.
మ [illegible]
వ [illegible] [illegible] వర్న్యానాన్.'

'ఎల్లనాళ్లయందు మేము మంచలను దేవరను సేవించి, పాదారవిందములను గొలువ గోరికపడువారము. పశువుల మేపి బ్రతుకు గొల్లకులమందు పుట్టిన నీకు నీ దాస్యమును గోరు మమ్ము అంగీకరింపవలెను. గోవిందా! సర్వకాలములందును ఏడేడు జన్మములకును దేవరవారితో అవినాభావమును పొందియుండగలవారము. దేవరకే మేము దాస్యము చేయగలవారము. ఇంతకంటె మాకు వేఱు కోరికలు లేకుండునట్లు చేయుము' అని తాత్పర్యము.

శ్రీ శ్రీనివాసగురుల అనువాదము—

'ప్రాప్యమునుగా జనుల కావు
రూప్యమును సర్వేశ
గోప్యమైన ప్రాప్యము మది
గోరుకొనుచును -
రుచిరమైన రుచిర దాని
ప్రసాదింపంగ జేయుటయును
విచికిలాంచ ఎల్ల త్వరగ
విశదపరచరి -
ప్రొద్దుప్రొద్దు మేము లేచి
పాలుసనీకు పసను కనుల
సద్ది నీడనుగుల బాకి
యరపినవలెన్ -
పొట్టనింప పసుల కసవు
పాసగ మేపిగాని కూడు
ముట్టనట్టి కులమునందు
బుట్టి మమ్ములన్ -
బట్టి నీవు వలసినట్టి
గట్టుపనుల నెల్ల చుట్ట
కట్టుకొనుము పరగ వాన
కట్టనేదు లే;-
ఎన్ని జన్మములవునైన
నిన్ను తలపవలయు కృష్ణ
నెన్నుమీర నీకె పనులు
చేయుచుండుము -
నేడె నేము నోరు కోర్కె
నేరునే నీయనునను
దీన మానుల నెల్ల నీ
దిద్దుకోవలెన్-'

ఇందు మొదటి రెండు పదములు భావము ననుసరించినవే. శ్రీ శాస్త్రులుగారి తెనిగింపు—

' తెల తెలవారకమునుపే
చలిమాల నెల్లరము వచ్చి
దేవరపదకమలములను
సేవచేయగా -
గోరిక యిది తెల్పింపు
గోపకుల [illegible]!
మాపసుల కాపరులగు
గోపవల్లభా!
దాసభావమునను వచ్చి
నిన్ను [illegible]!
[illegible]
నరయుచుంటిమి.
నీకు [illegible] కొలువు
మాకు నిందు [illegible] నేడు
నేడుజన్మములకు నిన్ను
[illegible].
అవినాభావమున నున
వాసులమై యుందుమో
యదుపతీశా! యనుమతింపు
మనుమయింపుమా.
దాసవృత్తి నెప్పుడు నీ
తో సంతోషమున నుందు
మీ సంపద మాకు నెప్పు
డొసగంజేయుమా!
చింత లింతకంటె వేఱె
చేరకుండ జేసి మమ్ము
చేరదీసి యేలుకొమ్ము
శ్రీమనోహరా!'

పయి రెంటిటియందును శ్రీ శాస్త్రులుగారి యనువాదమే మిన్నయని మూలానువాదముల నిత్యము నెఱిగినవారి కెఱుకపడక పోదు. ఈ విశేషము నిండుమించుగ ప్రతి పాటయందును గానవగును.

కావ్యగ్రంథమాలవారు ప్రకటించిన '[illegible]' [illegible] శ్రీ [illegible] గారు శ్రీ [illegible]గారు "కేవల [illegible] సంబం [illegible] శాస్త్రులుగారి [illegible] [illegible] [illegible], [illegible] ఫలములకు [illegible] శ్రీనివాస [illegible] ములు (?) (పాటలని [illegible]) [illegible] జనులకును, [illegible] భావస్ఫూర్తి గలుగ నుండునని తలంచి [illegible] చెప్పవల వచ్చుచున్నది.

[illegible] ప్రతిభాపూర్ణము; కాని ప్రత్యక్షమాత్రానుభవము కాదు. '[illegible]' [illegible] '[illegible]' [illegible]. '[illegible]' [illegible] నాణ్యకము కాదు.

* * *

శృంగారకావ్య గ్రంథమాలిక [illegible] [illegible] ప్రకటించిన 'సప్తపదులు' [illegible] శ్రీ [illegible] నాగభూషణంగారు శ్రీ [illegible] శాస్త్రులుగారి కవిత్వమును విమర్శించుచు 'శ్రీ శాస్త్రులుగారు ...... మిగతా గ్రంథ [illegible] ప్రాసంగికముగా [illegible] [illegible] కాదు' అని వ్రాయుట సరికాదు. శ్రీ శాస్త్రులుగారు శేషమూపమునకైనను 'సప్తపదు'లను రచింపబట్టియే సరసమును మూలానుసారియు నగు ననువాదము తిరుప్పావునకు కొంతవరకయినను లభించినది!

శ్రీ నాగభూషణంగారు 'అక్షరు అక్షరుగానే ఉన్నందువల్ల...... రసవ్యుత్పత్తియు నకు (?) ఏమీ కాని—గ్రంథమునకు ఛందోక్రత్య—ఏకరూప మిచ్చిన క్రమము—శ్రీ శాస్త్రులవారు వంద్యులు' అని వ్రాయుట ఉచితము కాదు. 'సప్తపదులు' కేవలము శృంగార గ్రంథమని తలంచి శ్రీ నాగభూషణంగారు 'శాస్త్రులుగారు రసమును భక్తిగ వ్యాఖ్యానము చేసినట్లు' అభిప్రాయపడినారని తెలియుచున్నది. ఇది కేవలము శృంగారగ్రంథమను తలంపుతోనే గ్రంథమండలివారును రాధికా

సాంత్వనముతోఁబాటు ముద్రింప కోరఁగొని యుండవలెను. ఇందు భక్తి ప్రధానము; ప్రాప్యము భగవత్సాన్నిధ్యము. భక్తి, శృంగారములు రెంటికిని రతియే స్థాయి యగుటచే భక్తురాండ్రవు భావములయందుఁగల 'రతి' శృంగార మని విమర్శకులు తలఁచిన తలఁచియుండవచ్చును. దేవ, గుర్వాదివిషయకరతి 'భావ' మనును. అదే 'భక్తి.' కాన శ్రీ శాస్త్రులుగా రేమియు స్వకల్పితము చేయలే దని తెలియవలెను. శ్రీ శాస్త్రులు గారి రచన 'ఛందోబద్ధ'మాత్రమే కాక 'భావబద్ధ' మాని అన్నివిధముల అనువాదమునకు వెలుగుపెట్టే దనిపించుచున్న దని సహృదయులు తెలుఁగకపోరు.

శ్రీ నాగభూషణం గారు అంతటితో తృప్తిపడక 'పదనిపది' 'పాశురము'లను మాత్రమే తెలుగుగీతములు కూర్చినచో ఏమో అనిపిస్తున్నది... మొదటి పది ముప్పదిగాథలలోను రసశీవములు. అనర్ఘభోగములకే అలవడిన ముగ్ధపదని అలా చేసి ఉన్న దనతంలోనూ అనౌచిత్యము ఏమీ లేమా' అని కేవలము ఊహాలపయి ఆధారపడి సిద్ధాంతీకరింపసాగిరి. కాని యీ వ్యాసమున జర్చింపఁబడిన విషయములఁబట్టియూ, తొలి పాటలకన్న వెనుకటిపాటలే భక్త్యనుగుణము లగుటం జేసి ప్రధానములని చెప్ప వీలగుటంబట్టియూ, వారి యూహలు నిరాధారములని స్పష్టపడకపోదు.



ఛాయాసుందరి

జనమంచి కామేశ్వరరావు

రుచిరసంధ్యారాగ
రక్తాంగ విద్యుత్తులు
ముని మాపువేళలో
ముని గొత్తిగిల్లినవి.

మధురాతిమోహనము
మంగళాకలితమై
మసలుచున్నది రేయి
కొసరు వెన్నెలలతో.

పూర్ణచంద్రజ్యోత్స్న
కారుణ్యవీథిలో
ఛాయాంక్వణమ్మదో
"హా ప్రియా!" యని మ్రోసె.

అమరచుంబిత హాస
వల్లరీ సుమమాల
కై సేసుకున్న దా
శ్యామాభ్ర లక్ష్మి

సితనిశీథిని నేను
చిమ్ముచున్నది సుఖల
ఛాయలవి చోద్యముగ
సిరూపు పచరించె.

బాల్యం

పద్మరాజు



'ఒరే! రాముడూ! కాస్తకోమటి కొట్టు మీదకి వెళ్ళి మిరియాలు తీసుకురావూ? నాయనా!'

'డబ్బు లెక్కడున్నాయి?'

తల్లిదగ్గర డబ్బులు తీసుకుని రాముడు ఒక్క పరుగులో వెళ్ళిపోయాడు. సరళని వదలి వెళ్ళడం అతనికి మన స్కొప్పకపోయినప్పటికీ 'తనుచెయ్యకపోతే ఇంకెవరు చేస్తారీపని?' అనుకుని సంతృప్తిపడ్డాడు.

సరళ అయిదేళ్ళచెల్లెలు. చాలా పెంకి పిల్ల. రాముణ్ణి అస్తమానూ కరుస్తూ, రక్కుతూ ఉండేది. కాని రాము ఎప్పుడూ ఆమెని మళ్ళీ కొట్టి ఎరగడు. ఆమెచిన్నపిల్ల అనో, మరెంచేతో రాముడికి ఆమె అంటే అపరిమితమైన జాలి, ప్రేమ. అత డామెని వదలి ఎప్పుడూ ఎక్కడికీ వెళ్ళే వాడు కాడు. తను స్కూలుకి వెడితే సరళ కూడా ఉండేది. ఆడుకోడానికి వెడితే కూడా వచ్చేది.

సరళ మంచం ఎక్కిన ఈ పది రోజులూ ఆటలూ అవీ మోస్తరుగా ఉన్నాయి. మూడురోజులు ఎల్లాగో బళ్ళోకి వెళ్ళాడుగాని, నాలుగోనాడతనికి స్కూలంటే విసుగెత్తింది. అత డమ్మదగ్గరికి వెళ్ళి 'ఈవేళ స్కూలు మానెయ్యొద్దులే?' అని అతిదీనంగా అడిగాడు. 'నీ యిష్టం' అంది తల్లి. అతని దీనతను జూసి జాలిపడిగాదు. సరళకి ఒంట్లో అల్లా ఉన్నమూలాన్ని అతడడిగిన ప్రశ్నకి ఏదోపరధ్యానంగా ఆమె జవాబు చెప్పింది.

రాముడు మిరియాలు తీసుకొచ్చాడు. తల్లి రసంతీసి మందుతో బలవంతంగా సరళని తాగిస్తోంది. సరళ దొర్లిపోతూ మారాము చేస్తోంది. తల్లి బలవంతంగా కాళ్ల మీద పడుకోబెట్టుకుని 'మా అమ్మ గాదూ! ఇది తాగితే రేపు జ్వరం తగ్గిపోతుంది. తాగుమరి! రేపొద్దుతే' అని బతిమాలుతోంది. సరళ మాత్రం కాళ్లమీంచి ఎగిరిపోతూ 'వెధవ రాము గాడేవు. మిరియాలు తీసుకొచ్చావేవు. వాణ్ణి తాగించవేవు. ముందు వాణ్ణి తాగించవేవు' అని గోలచేస్తోంది.

తనకి జ్వరంవస్తే రాముడు తాగే వాడో లేదో గాని సరళకోసం కొంచెం రసం గుటుక్కున తాగేశాడు. సరళ కొంచెం ఏడుపు మానింది. తల్లి ఉగ్గుపట్టినట్టుగా నోట్లో వేలుపెట్టి రసంపోసింది. అది గొంతులోకి దిగడంతోటే ఉక్కిరి బిక్కిరయి, తుపుక్కుని ఎదురుగా కూర్చున్న రాముడి మొగంమీద పడేటట్టుగా సరళ ఉమ్మివేసింది. తల్లి సరళని రెండు వీపుమీద గట్టిగా తగలనిచ్చి లేచిలోపలికి వెళ్ళిపోయింది. సరళఏడుపు ఎక్కువయింది. రాము ఊరుకోబెట్టడానికి ప్రయత్నించాడు. సరళ అతన్నిపట్టుకు రక్కి కరిచి అరవడం మొదలు పెట్టింది. రాముడు మాత్రం కూర్చుని అల్లాగే సముదాయిస్తున్నాడు.

* * *

'కుంపటిల్లా పట్రారా!'

రాముడు కుంపటిచెవుల్ని రెండు చేతులతోనూ పట్టుకోడంతోటే రెండుచేతులూ చుట్టుకొనకాలాయి. గబుక్కుని కుంపటి కిందకి వదలివేశాడు.

'గుడ్డతో పట్టుకోబాబూ! చెయ్యి కాలుతుంది.'

గుడ్డతో పట్టుకుని రాముడు కుంపటిని తీసుకొచ్చాడు. దానిమీద పెంకపెట్టి తల్లి, సరళ కడుపు కాస్తోంది. రాముడు కుంపటి విసురుతున్నాడు.

సరళ రెండురోజులనుంచి కళ్లు విప్పడంలేదు. జ్వరం ఎక్కువగా ఉంది. అప్పుడప్పుడు కడుపులోపొట్ట పచ్చిగాప్రను గిలగిలకొట్టుకుంటుంది. వైద్యుడు సుబ్బారాయుడు కడుపుకి కాపడం పెట్టమన్నాడు. రాముడికి జ్వరం చాలా విసుగ్గా ఉంది. ఎన్నాళ్లుంటుందో వెధవ పద?

ఇప్పుడు సరళ ఏమీ మారాము చెయ్యడంలేదు. రాముడు దగ్గరగా కూర్చుని ఒళ్లు నిమిరినా అభ్యంతరపెట్టదు. చిరాకుపడదు. మునపటికి మల్లే రక్కదు, గిల్లదు, కేకలువెయ్యదు. 'ఛా! ఇదంతా ఏమీ బాగాలేద'నుకున్నాడు రాముడు.

'బాబూ! సుబ్బారాయుడిదగ్గరికి వెళ్ళి మందుపట్రా. అల్లాగే ఉందని చెప్పు. రాత్రినించీ మళ్ళీ కడుపునొప్పి రాలేదని చెప్పు.'

రాముడు సుబ్బారాయుడుదగ్గరికి వెళ్లాడు. సుబ్బారాయుడు మందిచ్చాడు. రాముడు అనుమానిస్తూ 'ఎప్పుడు తగ్గిపోతుందండీ. ఈజ్వరం' అని అడిగాడు.

'తగ్గిపోతుందిలే రెండుమూడు రోజుల్లో.'

రాముడిమనస్సు తేలికయిపోయింది; ఇంక రెండుమూడురోజుల్లో సరళని మళ్ళీస్కూలికి తీసికెళ్లవచ్చు.

పక్కయింట్లోకి ఎవరో కొత్తపిల్ల లొచ్చారు. తనకి తీరుబడిలేక వాళ్లతో ఇంకా సరిగ్గా స్నేహంచెయ్యలేదు. అందులో ఒకకుఱ్ఱవాడిదగ్గర కొత్తకొత్త మోటారులూ, బొమ్మలూ, మంచిరంగు అట్టలపుస్తకాలూ ఎన్నోవున్నాయి. సరళకి అవన్నీ చూపించవచ్చు. ఇంకా చాలా సంగతు లున్నాయి తనకిప్పు డన్నిక్షా సకం లేవన్నమాటగాని.

రాముడు గంతులు వేసుకుంటూ ఇంటికి తిరిగి వచ్చాడు.

* * *

మూడునాళ్లూ గడిచిపోయాయి. సరళ కింకా అల్లాగే ఉంది. సుబ్బారాయుడు చెప్పింది అబద్ధమయిపోయింది. ఒకవేళ ఊరికే తనతో అల్లాఅన్నాడేమో సుబ్బారాయుడు!

ఇంకో అయిదురోజు లల్లాగే గడిచిపోయాయి. పక్కయింటికి వచ్చిన కొత్తకుఱ్ఱాళ్లంతా వెళ్లిపోయారు, వాళ్లబొమ్మలూ మోటార్లూ పట్టుకుని. సరళ పూర్తిగా ఇప్పుడు కళ్లు విప్పటంలేదు. కళ్లు రెండూ బాగా వాచాయి. ఊపిరిపీల్చుకునేటప్పుడు గురగురమంటోంది. అప్పుడప్పుడు ఒకమూలుగు మూలిగి ఒక పక్కనించి ఇంకోపక్కకి ఒత్తిగిల్లుతుంది.

మునుపు ఎప్పుడయినా ఇల్లా ఉండేదా? పాపం! లోపల ఏమనుకుంటోందో? ఆటలాడుకోడానికి వీల్లేదు. బళ్లోకి తనతో రావడానికి వీల్లేదు. కేకలువెయ్యడానికి ఓపిక చాలదు. జ్వరం వచ్చినవాళ్లకి ఎల్లా తోస్తుందో?

రాముడు సరళపక్క మీద కూర్చుని ఆలోచిస్తున్నాడు.

'రామిగాడేవు. వాణ్ణికొట్టవేవు.'

సరళ తనలో తను గొణుగుకుంటోంది మెల్లిగా. రాముడు గబుక్కున లేచి నిలబడ్డాడు.

పదిరోజులిమధ్య సరళ ఎప్పుడూ ఇల్లా పైకి మాట్లాడలేదు!

'అన్నం నాకొద్దు... నాకొద్దు... నేను తినను... నాకు జబ్బియ్యి... ఇస్తావా యియ్యవా?'

సరళవంటిమీద చెయ్యి వేసి 'ఇస్తుంటలే అమ్మా! జ్వరం తగ్గిపోనీ' అన్నాడు రాముడు.

సరళ గబుక్కుని రెండోపక్కకి తిరిగి ఏవో అర్థంలేని మాటలు మాట్లాడింది.

రాముడికి భయంవేసింది. అమ్మని పిల్చాడు.

'అమ్మా! ఏమిటే ఇల్లా మాట్లాడుతోంది?'

'కలవరిస్తోందా? వెళ్లి సుబ్బారాయుణ్ణి కేకేసుకురా!' అంది తల్లి మంచంవద్దర కిందకూర్చుని. ఆమె ముఖంలో ఆతురత కనిపిస్తోంది.

రాముడికి పరిస్థితులన్నీ చాలా గంభీరంగా కనిపించాయి. తనకి తెలియని అనుభవాన్ని దేన్నో అనుభవిస్తున్నట్టనిపించింది అతనికి. ఇంట్లో తనకంటే పెద్దమొగాళ్లు ఎవరూ లేరు! పెద్దవాళ్లు చేసే పనులన్నీ తనే చెయ్యాలిప్పుడు' అంతా ఇప్పుడు తనమీద ఆధారపడి ఉంది. ఒక్కసారిగా పెద్దవాణ్ణయిపోయానను కున్నాడు రాముడు.

పరుగెత్తి వెళ్లి సుబ్బారాయుణ్ణి పిలుచుకుని వచ్చాడు.

సుబ్బారాయుడు చెయ్యి అతి జాగ్రత్తగా చూస్తున్నాడు.

రాముడు బొమలు ముడివేసి నడ్డిమీద రెండుచేతులూ వేసుకుని నిలబడి అతితీక్ష్ణంగా చూస్తున్నాడు.

సుబ్బారాయుడు పెదవి విరిచి, ఒకచిన్న కాగితంమీద ఏదోరాసి, 'అబ్బాయి! ఇది మాయింట్లో చూపిస్తే ఒక మందిస్తారు. ఒక్కపరుగులో వెళ్లి తీసుకురావాలి. ఇక్కడున్నట్టు రావాలి సుమా!' అన్నాడు.

'పరిగెత్తడం మీరు నాకు నేర్పక్కరలే' దన్నట్టుగా సుబ్బారాయుడికేసి చూసి చీటిపుచ్చుకుని పరిగెత్తి వెళ్లిపోయాడు రాముడు. తనెల్లా పరిగెత్త గలడో ఆయన కేమన్నా తెలుసునా? పెద్ద తనతో చెప్పాలేమిటి ఒక్క పరుగులో రావాలని? సరళ తనచెల్లెలా? ఆయన చెల్లెలా?

రాముడు పరిగెత్తుకుంటూ తిరిగి వచ్చేటప్పటికి, సరళని మంచం మీంచి కిందకి దింపారు. సుబ్బారాయుడు కాళ్లకేదో మర్దనాచేస్తున్నాడు! తల్లి చీరతో మొగం కప్పుకుని ఏడుస్తోంది.

తను వచ్చేలోపుగా సరళ కేదో అయిపోయింది. తనని చూడనియ్యకుండా సుబ్బారాయు డెక్కడకో పంపించాడు. అదేదో,ఎల్లావచ్చిందో తనుచూడలేదు. సరిగ్గా తననిఅప్పు[illegible] పంపించాలీ?

సుబ్బారాయుడు మందు సరళ నోట్లోవెయ్యడానికి ప్రయత్నించాడు. సరళ నోరుతెరవలేదు. బలవంతంగా

నోరు తెరిచి మందువేశాడు. అల్లా బలవంతంగా నోరు తెరుస్తాడేం? నెప్పి పెట్టదూ? అప్పుడప్పుడు అన్న దగ్గర కూడా పెంకితనంచేసి నోరు తెరిచేది గాదు సరళ. అటువంటిది మందు తినమంటే తెరుస్తుందా? రాముడికి సుబ్బారాయుడిమీద కోపంవచ్చింది

'మందు గుటక దిగింది. పనిచెయ్యాలిమరి. ఇంకోగంటకి చూడాలి ఎల్లాఉంటుందో' అన్నాడు సుబ్బారాయుడు.

తల్లి గొల్లుమని ఏడవడం మొదలుపెట్టింది. ఇరుగూపొరుగూ వాళ్లంతావచ్చారు. సుబ్బారాయుడు తన కేదోపనుందని వెళ్లిపోయాడు. వచ్చినఆడవాళ్లు, సరళకి తలోవైద్యంచెయ్యడం మొదలుపెట్టారు. సరళ ఊపిరి అదో మోస్తరుగా పీల్చుకుంటోంది.

రాముడు తదేకదీక్షతో చూస్తున్నాడు. ఏదో మహావిచిత్రమయిన విషయాన్ని మొట్టమొదట చూసిన వాడు తనొక్కడే ఇదంతా చూశాననుకుంటాడు. తనతోడివాళ్లకీ విషయం ఏమీ తెలియదనుకుంటాడు. అంచేత అందరికంటే ఒకగొప్ప దనం తనకివచ్చిందనుకుంటాడు. రాముడూ అల్లాగే అనుకుంటున్నాడా దృశ్యాన్ని చూస్తో.

కొంతసేపటికంతా సరళని వదలివేసి చుట్టూ కొంచెం దూరంలో కూర్చుని, చీరచెరగులతో కళ్లద్దుకుంటూ, ముక్కులు చీదుకుంటూ, 'ఏంశాశ్వతం? అయినా, కలికాల మొచ్చిందట్టా! కలికాలం. మూడేళ్లవాళ్లకి నూరేళ్లూ నిండిపోతున్నాయి' అంటూ ఏవేవో మాట్లాడుతున్నారు.

తల్లి సరళమీదపడి గట్టిగా ఏడుస్తోంది.

ఒకావిడ రాముణ్ణి ఒళ్లోకి తీసుకుని, 'ఏడవకమ్మా! ఏడవకు. చెల్లాయి మన్నిఒదలిపెట్టి వెళ్లిపోయిందమ్మా' అంది ఏడుపురాగంలో.

తాను ఏడవడం లేందే! చెల్లాయి ఎక్కడకి వెళ్లిపోయింది? అదే తెలియడంలేదు. ఒకసారి సరిగ్గా చూద్దామనుకున్నాడుగాని అటు ఆటుకేసి చూడ నివ్వలేదెవ్వరు. అసలెందుకని కేడవాలని లేదు, కాని అంతా ఏడుస్తో ఉంటే అతనికీ ఏడుపొచ్చింది.

ఎవరో ఒకాయన సరళని భుజం మీద వేసుకుని వెళ్లాడు.

తల్లిగోల ఎక్కువయింది. 'నాతల్లిని తీసుకుపోతున్నారోయ్! నాతల్లిని తీసుకుపోకండోయ్!' అని గొంతు కెత్తి ఏడుస్తోంది.

ఇరుగుపొరుగు అమ్మలంతా, 'ఏడవకండి! ఏడిస్తే ఏమిలాభం? చచ్చిపోయిన వాళ్లు తిరిగివస్తారా అమ్మా? కుఱ్ఱాడు బెంబేలు పడిపోతాడు' అంటూ ఓదారుస్తున్నారు.

తల్లి ఏడుస్తూంటే రాముడు కూడా పైకి ఏడవడం మొదలు పెట్టాడు.

'మంచివాళ్లని భగవంతుడు తీసుకుపోతాడమ్మా! భూమిమీద ఉంచడు. ఏంఅల్లరిచేసేదండీ పిల్ల, ఇల్లంతా నిండుగా ఉండేదిగదా!

మా చిన్నమ్మాయో! ఏంగంతులు! ఏంఆటలూ!' అంటూ తన చచ్చిపోయిన కూతుర్ని తలుచుకు తలుచుకు ఏడిచింది ఒకావిడ.

రాముడి మనస్సు ఈ దృశ్యాలంతా చూసేటప్పటికి దిగ్భ్రమ చెందింది. ఎవరు మాట్లాడినా అతని కేమీ అర్థం గాదు. అర్థం కాకపోయినా వాళ్లంతా మాట్లాడేదాంట్లో తనకి తెలియని నిజం ఏదో ఉందని అనుకున్నాడతను.

కొంతసేపటికి ఎవరిళ్లకి వాళ్లు వెళ్లిపోయారు.

రాత్రి రాము ఒంటరిగా మంచంమీద పడుకున్నాడు. తల్లి ఏడిచి ఏడిచి ఒకమూల కొంగు పరుచుకొని పడుకుంది.

రాముడికి నిద్ర రాలేదు. బోర్లగిలపడుకుని, ముఖం తలగడలో దాచి ఏదో ఆలోచిస్తున్నాడతను. మధ్యాహ్నం జరిగిన ఆ గొడవంతా చూసినకొద్దీ, అతనికి కళ్లెదుట, ఆ చీకట్లో చూడడానికి భయంవేసింది ఎందుచేతో.

అసలు ఏంజరిగింది?

సరళని ఎక్కడకో తీసుకుపోయారు. ఎక్కడికి? ఒకవేళ మళ్లీ రాదేమో!

అవును! చచ్చిపోయిన వాళ్లు తిరిగి రారుట సరళ చచ్చిపోయింది.

అతని గుండెలు దడదడ కొట్టుకున్నాయి. నిరాశ అతనిహృదయాన్నంతను కాళీచేసేసింది.

గబుక్కుని అతనికి పక్కయింటి వాళ్ల సీతసంగతి జ్ఞాపకం వచ్చింది. ఒకరోజు ఇల్లాగే చచ్చిపోయింది వాళ్లసీత కూడాను. మళ్లీ అప్పటి నించీ కనిపించటంలేదు!

వాళ్లంతా ఇందాకా అనుకుంటున్నమాటలు కన్నింటికీ ఒక్కసారిగా అర్థం తెలిసిపోయిందనుకున్నాడతను.

చచ్చిపోయినవాళ్లు తిరిగిరారు. సరళ చచ్చిపోయింది.

ఒకసారి వెళ్లిగింతిరిగి ఇల్లంతా కలయజూశాడు అవును! నిజమే! ఇల్లంతా కాళీ! సరళ ఎక్కడా లేదు! గుండెలు చేత్తో పట్టుకుని ఎవరో పిసికినట్టయింది. తలగడలో ముఖం పెట్టి ఏడవడం మొదలుపెట్టాడతను. అల్లా తనలో వెక్కి వెక్కి ఎంతసేపు ఏడిచాడో ఎవరూ ఎరగరు.

సుడిగాలి

కుందుర్తి నరసింహారావు

రావటే నువ్వు?

మనమకరందపాత్ర
చెక్కుచెదరకయుండ దాచితిని; విపిన
మోహతత్త్వని నామది మార్మ్రోగ,

రేగి మిన్నంటు సంధ్యాపరాగరేఖ
నా స్వగతతంత్రి భావోద్రేకముగ,

ఊగిసలు భూజాతికాంతిరాగిణుల పె
లుబ్బి ప్రేమప్రసూనావలోకనాతి
భయసహాసమ్ములు మరియొక భావలోక
బోధకములుగ,
కంపితాభ్రగతి దిరిగి
నేడు విహంగమవియోగి లోనకొలది
అలమించువాంఛాగీతి లస్మదీయ
జీవనరహస్య బాంధవ్యచిహ్న మెరిగి
ప్రతిధ్వనిరవాళి మునుపు స్పష్టపడిన వేళ,

మనమరందపాత్ర రవంత తొణుకునేమొ
అనుభవమ్మును హృదయమధ్యమున నిలిపి
చెక్కుచెదరకయుండ దాచితిని, నీవు
నందనవనేందిరవు కయికొందువనుచు:
రావటే యింక అమృతానురాగమూర్తి?

★ 'సరిపడని సంగతులు'

'సరిపడని సంగతులు' అనేది ఒక నాటకం. కాదు; రూపకం. కర్త శ్రీ. రాఘవగారు—అనగా విఖ్యాతనటులు శ్రీ రాఘవాచారిగారు. ఈ పుస్తకాన్ని యిదివరలోనే సవిమర్శంగా చూసే నవకాశం దొరికింది. చదువ నారంభించటంతోనే ఆశ్చర్యమారంభమయింది. గుడుంటూ పోయేసరికి "ఆ నాట్యాచార్యుడు వ్రాయలేదేమో" అనిపించింది. సంగతులేమీ సరిపడ్డాయికావు. గ్రంథకర్తగారుగాని సహృదయులెవరైనగాని "అప్పటికిప్పుడా" అని కోపించక నా సంశయాలు తీర్చగోరుతాను.

ఈరూపకం సాంఘికము. శ్రేయోదంబరు సంస్కారణమువిషయమై సనాతనానుగాయులు తమ సంకుచితప్రమును వదలలేక సంఘానికెంతటి అపకారం చేస్తున్నారో వెల్లడించటము దీనిలక్ష్యం. వివరణద్వారాం తత్సాధనం. లక్ష్యమూ తత్సాధనమూ కూడ అపురూపమైనవి కాకపోయినా ప్రశస్యములై ప్రస్తుత సంఘదృష్టి నాకర్షించేవి. కాని ఆ లక్ష్యమును చేరగల్గుటలోను సాధనము నుపయోగించుటలోను గ్రంథకర్తగారు భగ్నమనోరథులైరి. ఆ కొట్లో గ్రంథసామగ్ర్యంమీదనూ రంగక్రమాన్ని అనుసరించి వేరువేరుగాను విశదపరచుకొంటాను.

గ్రంథసామగ్ర్యము

గ్రంథకర్తగారు స్వయముగాగాని పెద్దలెవ్వరిచే నైనగాని ఉపోద్ఘాతమో లేక సింహావలోకనమో చేసినట్లయితే చాలా సంశయాలు విడిపోయి గ్రంథవ్యంగ్యమేమో బోధపడేది. అట్లా వ్రాయకపోవటానికి కారణం అదంతా సహృదయులకే వదలివేయుట మంచిదనో లేక............

కేవల గద్యంతోనే అలంకరింపబడ్డ యిందలి కథావస్తువుకు వ్యవహారభాష యెంతో అనురూపంగా ఉండేది. ఈ భాషావ్యత్యయం గౌరంకమనక తప్పదు. వీరు రచించేనాటికి వ్యవహారభాష వ్యాప్తంకాలే దనటానికి వీలు

'శోభనరావు'



లేదు. గద్యాత్మక రూపకాలు వ్యవహారభాషాత్మకరూపకాలు ఒక్కసారే బయలుదేరాయి. గ్రాంథికభాషయైనా సరిగా నిర్వహింపబడింది కాదు. కలగలుపు. పురాతన వాసనలు వదలలేక నూత్నపద్ధతులం దావరంగల సందిగ్ధస్థితి యిందు గోచరమౌతూంది. పాత్రానుసారంగా అవసరమైనప్పుడుకూడ భాషలో గంభీరత కొరతవడిఉంది. ఈ శైలి సర్వం భాషాసారళ్యంగా ఎంచటానికి వీలు లేదు. భాషాన్ని యెంతగా వెల్లడిస్తే సహృదయు లానందిస్తారో ఆ హద్దు వదలి చాల చోట్ల భాషాసంస్థాపనలోటు కనబడుతూంది. ఒకచోట మితిమిన్నసంస్థాపనమూ కద్దు. ఇక అవసరౌచిత్యములేని సామెతలు తరుచుగా ఉపయోగింపబడ్డవి. దీనినంతటినీ ఒకమాటలో చెప్పాలంటే—కావ్యములలో శ్రేష్ఠమైనరూపకాని కుండవలసిన శబ్దార్థములపస మృగ్యమైపోయింది. ఈ అంశాలన్నీ ఆయాసందర్భాలలో సోదాహరణంగా స్పష్టపడుతాయి.

పాత్రవివరణము—భీమసేనరావు లీలావతులు దంపతులు. వీరి మేనగోడలు తార వితంతువు. ఈమెను పెండ్లాడగోరుతాడు ఏకైకపుత్రుడు రాజారావు. గుమాస్తా శ్రీధరుడు తారకు సహకారి. శ్రోత్రియుడైన విద్యాలంకారాచార్యులు భీమసేనరావును వశంజేసికొని శ్రీధరుడికి చిక్కులు కలిగిస్తాడు. ఇవి ప్రధానపాత్రలు.

పాత్రపోషణము—ఈ విషయంలో కవిగారు చాలా వెనుకబడ్డారు. ఆద్యంతమూ చాలవరకు సుచితంగా పోషింపబడ్డ పాత్ర ఒక్క తారమాత్రమే. శ్రీధరుడు ఆదిలో తారకై చేసిన ఉద్యోగత్యాగం కొంచెం కృత్రిమంగా ఉంది. ఆదివరకుకూడ వత డట్టి త్యాగశాలి అని స్పష్టపడక అప్పటికప్పుడు కృతజ్ఞతావేశంతో త్యాగంచేసినట్టుంది. ప్రయత్నించిచూచి కవిగారు రీతిని సహజత్యాగత్వ నిరూపించలేకపోయారు. తదుపరి ఆ పాత్ర బాగానే పోషింపబడింది. లీలావతిపాత్ర చివరలో పాడౌతుంది. భీమసేనరావు కేవల మంధవిశ్వాసిగా చెప్పబడ్డాడు. శాస్త్రవేత్తగా నుండవలసిన విద్యాలంకారాచారి ప్రతిపాండిత్యంగల అల్పుడుగా తేలాడు. రాజారావంతే పిరికిపందగా వుండకూడదు.

భరతనాట్య లక్షణానుసారంగా దశవిధరూపకాల్లో యిది "ప్రకరణము" అనేరూపకభేదానికి దగ్గరగా ఉంది. లేదా సంకీర్ణరూపకంగా విభజిస్తే బాగుంటుంది. అతిప్రాచీన మగు భరతలక్షణానికి లొంగని నవీనయుగంలోని ఉత్తమనాటకాలన్నీ యీ విధంగానే విభజింపబడాలి. "నాటిక" యను రూపకమట్టిదే.

ఇందులోనిరసం విచారిస్తే ధర్మవీరరసం. ఇది ప్రకరణంలో నుండదగిన వీరశృంగారములలో నొకటి. నాయకనిర్ణయంలో కొన్ని చిక్కులు కానవస్తున్నాయి. రాజారావందమా? సిద్ధాన్నము సారగించేవాడేగాని నాయకుని కుండవలసిన ధైర్యసాహసములూ కార్యదీక్షా కలవాడు కాదు. నాయికాసాహచర్యం గాని, ఫలానుభవంగాని లేకపోయినా లక్షణాల్నిబట్టి శ్రీధరుడే నాయకు డనటం యుక్తము. భీమసేనరావు ప్రతినాయకుడు. రూపక మెట్టిది? నాయకు డెట్టివాడు? అనే సమస్యనుగూర్చి ముద్రారాక్షసాదిసంస్కృత నాటకాలలో గూడ సంశయా లున్నాయి. ఆ చర్చ నంతగా తీసికోవద్దు. నాటకసంధ్యాదులు, వ్యాకరణాంశము లసలే స్మరించవద్దు.

ఈనాటకప్రయోగము నాదినుండి అంతం వరకు చూచినవాడు తన నిద్రాభంగానికీ, ధనవ్యయానికీ పశ్చాత్తాపం పొంది పైగా కవిగారిపై శాపవాక్యాలు విసరుతాడు. కళాదృష్టిలో యీనాటక మేమాత్రం చరితార్థం కాజాలదు. రసం బహునీరసంగా ఉంది. పాఠకుడికిగూడ మిగుల విసుగుదం

కలిగిస్తున్నది. కవిగారే స్వయంగా దీన్ని ప్రదర్శించారట. ఇందు వారిసహజప్రజ్ఞ కూడ ఉపయోగించదు. ఇట్టిపుస్తకాన్ని యే అనామకుడో వ్రాస్తే దాని కేగతి పట్టేదో చెప్పజాలను. దీన్ని విషాదాంతంగా మారిస్తే బాగుండేది.

మొదటి అంకము—రంగము-౧

భీమసేనరావు భార్యతో తారనుగూర్చి మాట్లాడేటప్పుడు "సుఖదుఃఖములు కావడి కుండలు" అని అంటాడు. దీనికి సందర్భశుద్ధి కానరాదు. తారకు కష్టం తొలగేదెట్లాగో? తర్వాత తారకు కలిగేసుఖ మేమిటో? ఇట్టిసూక్తులు తరుచుగా ఉపయోగిస్తే భాష కంపుకు వస్తుం దనుకొన్నా రేమోకాని సందర్భంలేనప్పు డిది పాండిత్య ప్రకర్ష కా అని తోస్తుంది.

తారకు గర్భస్రావాన్ని భీమసేనరావు బోధించేటప్పుడు దీనికి మూల మెవ్వరో తెలియక భీమసేనరావేమోనని అనుమానం కలుగుతుంది. దాని నంతసంధిగ్ధ నగా ఎందుకుంచాలి. ఇది నవలగనుకనా ఒకచోట గుంభనగా ఉన్నదాన్ని స్థలాంతరమందు స్పష్టం చేయటానికి.

౭, ౮, ౯ పేజీలలో భీమసేన విద్యాలంకారులు ధర్మప్రసంగం చేస్తారు. ఆ సంభాషణ వింటే "కవి ఒకవిధంగా నిర్మింపదలచుకొన్నపాత్ర లింకొకవిధంగా నిర్మింపబడ్డాయి" అని తేలుతుంది. విద్యాలంకారులు "పండితుల కొకధర్మము, పామరుల కొక ధర్మము. పండితులకు పాపము లేదు. కాక ఒరులకు తెలియకుండ చేసినపాపము పాపము కాదు" అని అంటాడు. భీమసేనరావంతటి వకీలుచే గురుస్థానమం దుంచబడి యెల్లరచేత ధర్మవేత్తగా యెంచబడుతూన్నవానిచేత ఇంత జ్ఞానశూన్యంగా పలికించడ మేమి యుక్తంగా ఉంది? పైగా — భీమసేనరావు పేరుగన్న వకీలు; పురపాలక సంఘాధ్యక్షుడు; అట్టివాని నంధ విశ్వాసిగా వంతపాటవానిగా చేయటం — కాని — పాశ్చాత్య నాటకాలలో గొప్ప వ్యక్తుల కొక గొప్ప లోపం చూపి దాన్నే తరువాత కథ కంతకీ కారణంగా నిర్మించడమూ కద్దు. దీని తాత్పర్యం మానవగత సహజ లోపాన్ని వెల్లడించటం మంచిదే. ఇట్టివి హైందవ నాటకాల్లో లేకపోవటం కొరతకాదు. ఆ ప్రకారమే కవి యీపాత్రలను సృష్టించెనా? కాదు. ఈ పాత్రలయందు లోపమే గాని గుణ మెక్కడా చూపబడలేదు. కనుక యిది ఉద్దేశపూర్వకంగా కాక రచనాకౌశలాభావమువల్లనే జరిగింది.

ఉత్తమము లైన చాలనాటకాల్లో రసవత్తమంగా ఉండవలసిన మొదటిరంగంలో కవులు పొరబడుతూంటారు. అట్టి అవస్థయే మన నాటకంలో యెక్కువగా ఉంది. ఈ రంగంలో రేమీ రక్తి పుట్టదు, సరిగదా తలనొప్పికూడ వస్తుంది.

రంగము—౨

రాజా యెంతవరకు నిలబడగలడో తెలిసికోకుండా తార తన్నర్పించుకొంటుంది. దానికి "అనుభవము లేని చిన్నతనం" అని సమాధానం చెప్పుకొంటే మరి యీ రంగములో లోపము కానరాదు.

రంగము — 3

ఇందులో మొదట కొంతభాగం రక్తిగా ఉంటుంది. మిగిలినభాగంలో ఎన్నో ప్రమాణవాక్యాలు ఉదాహరింపబడ్డాయి. వానిలో చాలావరకు సందర్భశూన్యములే.

రెండవ అంకము — రంగము-౧

శ్రీధరుని వివాహాభావం ఏకారణంచేతనో సూచనైనా లేదు. ౪౦ కి పైబడ్డ వయస్సు కలవాడు. ఇప్పుడు తారాశ్రీధరుల మధ్య ప్రణయగాథ అంకురింపజేసారు కవిగారు. గర్భిణి యైన తార అనాథయై ఆత్మహత్యకు సిద్ధంకాగా శ్రీధరుడు చేరదీసి పోషిస్తాడు. అప్పుడు ప్రేమగాథ మనుష్యసాధారణంగా యిట్టి హృదయదౌర్బల్యం కలదని చూపించుటకా యిది. కథావస్తువుకిది ఏమాత్రమూ అందం కలిగించకపోయినా రసాభాసమాత్రం బాగా తోస్పడుతుంది.

రంగము - ౨

ఇక్కడ శ్రీధర రాజారావులసంభాషణ హృదయంగమంగా ఉంటుంది. కాని రాజా తారతో మాట్లాడలేదు. దాని సారాంశ మేమిటో యెక్కడా తెలియదు. ఈ రంగంలో లీలావతి బాగా పోషింపబడ్డది.

రంగము - 3

"అశ్వత్థామా హతః........." అనిన్నీ,

"వారిజాక్షులందు......

......నఘము పొందదధిప"

అనిన్ని కద్దు. ఇందులో మొదటిది భారతము. రెండోది భాగవతము. కాని—"ఇది మహాభారతమనబడ్డ, పంచమవేదము, వ్యాసుల వారిది" అని విద్యాలంకారునిచేత పలికించారు. ఇతని జ్ఞానశూన్యతను తెలియజేయుటకా? యిది (కవిప్రమాదము కాదుగదా!) ఇట్లే మొదటి అంకములో రంగములో— "ఫలానా వాక్యానికి ఫలానా నేను ఉపదేశించుచు న్నాను" అని సొంతభాష వ్రాసి క్రింద "ఇతి నారాయణస్మృతిః" అని పీఠాధిపతులైన ఒకస్వాములవారిచే వ్రాయబడింది. ఇట్టివానిని వ్యాఖ్యానార్థం తొక్కెక్కువారైనా ప్రజ్ఞాపాండిత్యాలు కలవాళ్లనే చేయాలిగాని ౬ × ౨=౧౧ అనే లెక్కలుగా తయారుచెయ్యరాదు. అట్లయితే నాటకంలో రసమేముంది?

ఈరంగంలో ధర్మప్రసంగం మరీచిత్రంగా ఉంటుంది. ఒకటిరెండుమాటలు చూపిస్తాను:

లీలా—దయ వలదా (తారపై)

భీమ—దయ సర్వేశ్వరునిసొత్తు.

లీలా—తారను బుజ్జగించి లోనుజేసికొన్నవారు పాప మొనర్చిరా? లేక ఒడ లెరుంగక లోబడినతార పాప మొనర్చెనా?

దీనికిచ్చే సమాధానాలు పుస్తకంలో చూడండి.

విద్యాలంకారుడు "ప్రవ్యాజ్జన సులభమగువరకు దుర్మార్గము తొక్కరాదు" అని అంటాడు.

రంగము—౪.

హెడ్ కానిస్టేబులు అరవాయన యెందుకో? తెలుగువాడైతే వచ్చినరసభంగ

మేమిటి? ఇది కేవలం సామర్థ్యప్రకర్షకన్న ట్టుగా ఉంది. కాని ఒకటి చెప్పవచ్చు. ఈగ్రంథంవల్ల యింతవరకు విసుగెత్తినవాళ్లకీ అరవతెలుగు కొంత్త తృప్తి నిస్తుంది.

రంగము — ౫.

తల్లి శవము ప్రక్కనుండగానే శ్రీధరుడు దేవతార్చన సాగిస్తాడు. ఇది యేమాత్రంతా న్నయినా ఆచారంగా ఉందా? ఈసమయం లోనే "నిన్నునే నెందుకు పెండ్లాడరాదు?" అని తార అంటే "నే నందుకు తగను." అని శ్రీధరుడంటాడు. ప్రణయగాథ లకుగూడ ఇదేనా సమయం?

ఈరంగంలో ముఖ్యంగా విచారించవల సింది లీలావతీపాత్రనుగూర్చి. ఈనాటకాని కంతటికీ విమర్శనస్థాన మిది. గ్రంథకర్త గారికి లీలావతి వీరవనితగానుండుట యిష్టము. కాని అట్టి లక్షణాన్ని ఆదినుండి నిగూఢంగా నైనా చూపెట్టలేదు. అవకాశం లేకపోలేదు. తుద కామె యేదుపుతెచ్చుకొన్నట్టు ఒక్క సారిగా విజృంభిస్తుంది. అది అటుంచండి. (౬౧ పేజీ మొదలు) శ్రీధరునింట తారనేగాక లీలావతినిగూడ శవవాహికగా చేయటం ఏదృష్టితోజూచినా సాత్త్వికంగా లేదు. ఒక సుప్రసిద్ధన్యాయవాదియొక్క ధర్మపత్ని, ఆభిజాత్యసంపన్న, సాధ్వి - అట్టి ఆమె దిక్కు లేని శ్రీధరునికి శవవహనంవిషయంలోనే దిక్కు కావలసివచ్చెనా? నీచమున్నూ అతిసాధా రణమున్నూ అయిన యీపని అపార్థంరా లేవిధంగానైనా ఆ ప ని చే య పనువాళ్లచేత చేయించగల్గునే. సుతరాం సరిపడని సంగతు లలో ఇది యొకటి. మరొకటి లీలావతి యీ విషయమై తనపతిని తోసిరా జంటుంది. విద్యాలంకారాచారిని తూలనాడుతుంది-పతి గాని మరియెవ్వడుగాని సంఘమున కుపద్రవ కారియై మాటలతో చిక్కబడనివాడు "స్త్రీ ధర్మములలో" యెట్టిసాహసాన్నయినా చేయ దగిందే. అట్టిసాహసం మహాసమస్యలం దవ లంబించిన ప్రశంసాపాత్రమనును. అట్లుకాక- అత్తవారింట నడుసుపెట్టిందిమొదలు అను కూలదాంపత్యంచే సుఖజీవన మనుభవిస్తూ కష్టములో నీళ్లు కపిలని సుకుమారి లీల, అపార సంపదలు గలలీల, వీనినన్నిటినీ కాలదన్నుటా? కుమారుల కనదగిన కుమారుడున్నాడు. అతడు తన్నంతవరకు కనుగొనిప్పుడో తెలి యదు. అవసరమైనే అతన్నిగూడ విడనాడ సిద్ధమా? నిన్నటివరకు ప్రయత్నించినా కన బడనివ్యక్తి నేడొక్కసారి రాజపీఠ మెగబడు టా? మారదృష్టిగలవారి వల నంటుంది; మం దలిస్తుంది. అమ్మా! పర్యాలోచించుకొమ్మ అంటుంది. దానికి తారం! నా కట్టినయము లేదు....అని పైగా "కాలము మారుచున్నది" అంటూ త్యాగశీలుడగు శ్రీధరుడు ధయకంపెగు డైనా లెక్కచెయ్యక తనజీవిత వేముననో ఆలోచింపక 'పట్టండి, శవాన్ని పట్టండి' అని తెగబడుటా? ఏమంతతీరనిసమస్య యని యీ అనుచితసాహసం? ఇదంతా రంగస్థలం మీద చూస్తే పామరులు లింకెంతగా విమర్శి స్తారో?

మూడవ అంకము — రంగము ౧

నౌకరు వచ్చి చెప్పగా లీలావతి కోర్టులో నుంచి లేచిపోయిం దెందుకో తెలియలేదు. ఇంకొకటి. బంగారుపదకముసకు సంబంధించి నంతవరకు అనగా వీరన్నశెట్టి యింటినుండి దొంగిలింపబడింది మొదలు రా జా రా వు కోర్టులో చంద్రహార మర్పించినవరకుగలకథ యెన్నిసార్లు చదివినా యేమీఅర్థం కావటం లేదు. రంగస్థలంపై మరీ గందరగోళంగా ఉంటుంది. పితికిపందయైన రాజారా వింతగా ఎట్లు తెగించాడు? స్వప్రకీవృత్తికి జీవితె మర్పిం చిన ఛేమసేనరావు తనసాక్ష్య ఆచారితోగూడ న్యాయస్థానంలో సవాలుచేసినప్పుడు తత్తర పాటులో అర్థమేమి? ౬౬ వ పేజీలోనూ మరొక్క చోటనూ గూడ "మూడుతూర్లు పిలువగా" అని కవిగారు 'డైరక్షను'యిస్తారు. నాటకులకు మాత్రం కోర్టుసంప్రదాయం తెలి యకేయటమే ఉద్దేశమైనే హాస్యంగా కని పిస్తుంది. అదిగాక కేరు భాషని సజీవంగా చేయదలంచి ప్రయోగించిన "జ్ఞానముకావలె నండి; జ్ఞానము" అనేవాక్యం అర్థస్ఫురణ కలుగకేయక అస్వాభావికమై పెక్కుసార్లు ప్రయోగింపబడుటచేత నాటుమోటా కలిగి స్తోంది.

రంగము — ౨.

గ్రంథంచేరుడు కథావస్తువుడు సామ రస్య మేమాత్రమూ అర్థమవకపోయినా పెద్ద అక్షరాలతో "సరిపడని సంగతులు" అని వ్రాస్తే చివరకు కుదర్చి నారంతటనారు తృప్తి పడ్డారు.

వీ రిదివరకు పత్రికలలో వేసిన "పెరుగుమంత" ప్రహసనాన్నీ యీనాటకాన్నీ చూస్తే శ్రీ ఆచార్యులుగారు "నాట్యాచార్యులు" గా ఉండదగినవారేగాని "కవి బ్రహ్మ"లు కాజాలరని తోస్తుంది. ఈనాట కములో గుణవంతములగు భాగాలు లేకపో లేదు. కాని నాకు కనుపడ్డలోపాల్ని మాత్రమే సరిగా నిర్ణయించి చెప్పవలసిందిగా వ్రాసి కొన్నాను.

వ్యవసాయ ఋణవిమోచన శాసనము

౧౯౩౮వ సంవత్సరం జనవరి మాసములో సమావేశమై మదరాసు శాసనసభలవారు ముందుకు తెచ్చిన రైతుఋణములకు సంబంధించిన బిల్లువిషయములో దేశమునందు కలిగినంత ఆలోచన యీవరలో ఎప్పుడును ఏవిషయము నందును కలుగలేదంటే దాని ప్రాముఖ్యము సులభముగా వ్యక్తపడుతుంది. కాంగ్రెసువారు ఎన్నికలలో పాల్గొనడానికి ఉద్దేశించినపుడే రైతుఋణవిమోచనము కలిగిస్తామని వాగ్దానము చేసినారు. శాసనసభలలో అపరిమితసంఖ్యాకులుగా తమకు ప్రవేశము కలిగిన తరువాత తాము దేశానికి చెప్పినమాట సార్థకపరచడానికి ఆలోచించినారు. అప్పులు వసూలుచేయడం ఒక్క సంవత్సరంపాటు నిలిపి ఆ సంవత్సరములో బాగా ఆలోచన చేసికొని తగినశాసనము చేయవలెనని సంకల్పించినారు. దానినే ఇంగ్లీషులో 'మారటోరియం' అంటారు. కాని, ఈ ఆలోచన చేసినయ్యకముందే దేశములోని సాహుకారులు ఋణగ్రస్తులను పీడించడము ఆరంభించినారు. అందుచేత మళ్ళీ సంవత్సరముదినములు ఆలస్యము చేసినట్లయితే యింకా ఏయేమార్గాలలో రైతులను సాహుకారులు చిక్కుపెట్టెదరో అను భావము మనసులో కలిగికావలెను వెంటనే వ్యవసాయ ఋణవిమోచన శాసనాన్ని పూర్ణముగా తయారుచేయడానికి సిద్ధపడినారు. శాసనము ఆలస్యంగా చేసినా, అందులోని ముఖ్యసూత్రాలు ౧౯౩౭ వ సంవత్సరము అక్టోబర్ నెల మొదటి తేదీనుంచే అమలులో నుండవలసినట్టు నిశ్చయించినారు. తరువాత ౧౯౩౭ వ సంవత్సరము డిసెంబరు నెల మొదటి తేదీని ఈ నవీనశాసనము మద్రాసు గజెట్‌లో ప్రకటించినారు; వెంటనే శాసనసభలలో ప్రవేశపెట్టినారు; సెలెక్టు కమిటీ విచారణకు పంపించినారు. సెలెక్టు కమిటీవారు డిసెంబరు ౩౦ వ తేదీన తమ రిపోర్టును తయారుచేసి పంపినారు. జనవరి ముప్పైఒకటవ తేదీకి ఇది శాసనసభలవారిచేత అంగీకృతమైపోయినది. గవర్నరుగారి ఒప్పు



దలమాత్రము రావలసియున్నది. త్వరలోనే అట్టి యొప్పుదల రాగలదను విశ్వాసము కలదు.

* * *

ఈబిల్లు ప్రకటితమైనదినము మొదలు శాసనసభలవారి ఆలోచన ముగిసేవరకు రెండు మాసములకాలము ఈ బిల్లునుసరించిన విమర్శ కొలది మహాజనసభల మూలకముగాను సభల మూలకముగాను పత్రికలలో పుటలకు పుటలు వ్యాఖ్యానముల మూలకముగాను విస్తారముగా జరిగినది. ఒకవైపున ధనాధికారులపరముగా వాందోళన, మరియొకవైపున బీదలపరముగా వాందోళన తీవ్రముగా విజృంభించినవి. ఆలోచించి చూడగా సంవత్సరములకొలది వ్యవధియుంచిన సందర్భములలోకూడ ఇంత విమర్శ ఏ విషయమునుసరించియు జరుగలేదని చెప్పక తప్పదు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వమువారు తొందరపడి ఈ శాసనమును చేసినారనడము పొసగదు. మహోత్తమమైన రోగము పీడించునపుడు చక్కగా నాలోచించి త్వరగా మందిచ్చినవాడు వైద్యుడేను గాని ఆలోచన చేయుచు రోగి చచ్చుటను కనిపెట్టినవాడు వైద్యుడు కాజాలడు.

* * *

మద్రాసు శాసనసభవారు నిర్మించిన ఈ చట్టపుటుద్దేశ్యము ఏమనునది గమనింపవలెను. ఇది ప్రత్యేకముగా బీదలను సంరక్షించుట కేర్పడిన శాసనము కాదని కొందరి విమర్శ. ఆ వాదము నిజమని అంగీకరింపకతీరదు. ఈ శాసనముప్రకారము అప్పులు తీరినతరువాత బీదరైతుకు ఎకరా భూమికూడ నిలువక పోవచ్చును. అతని వ్యక్తిగతముగా అతనికి జీవితమునకే మార్గము లేకపోవచ్చును. ఇంతే కాదు; వ్యవసాయపుపనులు చేసికొనుచు కూలీలుగామాత్రము ఉండేవారి అప్పులుకూడ ఈచట్టముక్రిందికి రావలసిందని చేసిన సవరణ శాసనసభవారు తిరస్కరించిరి. అనగా అట్టి బీదలకును ఈ శాసనము సంరక్షణ కలుగజేయదనడము స్పష్టము. వారు ఇదివరలోవలె సాహుకారులకు జవాబు చెప్పుకోవలసినదే కాని గత్యంతరం లేదు. వ్యవసాయమో లేక యితరవృత్తులో అవలంబించుచూ అప్పుపడిన బీదసాదలకు ఈ చట్టము అసలే ఉద్దేశింపబడినది కాదు. మరికొందరనుకొనురీతిని ఈ చట్టము సాహుకారిపద్ధతిని నశింపజేయుటకుగాని, జమీందారుల ఆస్తులను అపహరించుటకుగాని ఏర్పడినట్టిది గాదు. పైన జెప్పిన బీదలందరికిని ఈ చట్టము అన్వయము కాదనడమే ఇందుకు నిదర్శనము. జమీందారులకు రాదగిన సిస్తులు కొన్ని ఫసలీలవి రైతు ఇచ్చి తీరవలెనని నిర్ణయించడము, నియమితమైన కాలములో అట్లు ఇవ్వనియెడల మినహాయింపు కావలసిన బాకీలు మినహాయింపు కావనడము జమీందారుల స్వత్వములను అపహరించుట కేర్పడినవి కావు. నిజమునకు ఈ శాసనపుటుద్దేశ్యము ఏమనగా యను ప్రశ్నకు ప్రత్యుత్తరము ప్రధానమంత్రి గౌ॥ శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు పదే పదే చెప్పియున్నారు. ఈ దేశములో నూటికి డెబ్బదియైదుగురకు జీవనమునకై వ్యవసాయమే ఆధారము. ఇందులో జమీందారులును చేరినారు. సాహుకారులును చేరినారు. వ్యవసాయపు కూలివారును చేరినారు. ఇతర బీదలును చేరినారు. ఇందరి జీవితమును పోషించే వ్యవసాయపరిశ్రమ మన దేశములో ముందు అడుగుపెట్టి విజృంభించడానికి వీలులేనంత అప్పుల బరువుక్రింద క్రుంగిపోతున్నది. ఈ బరువును త్రోసివేసిననేకాని మరల ఈ పరిశ్రమ తలయెత్తుకొని అభివృద్ధి కావడానికి అవకాశాలు లేవు కాబట్టి వ్యక్తులసంపత్తు పేదరికములతో ఈ విషయమునకు సంబంధము లేదు. వ్యవసాయ పరిశ్రమ నడుపుచుండే మానవుడు ఎవ్వరైనా బీదయైనా, బక్కయైనా, బలవంతుడైనా అప్పులుపడి వుంటే అట్టి అప్పుబరువు తగ్గితేనేగాని పరిశ్రమను నిలువబెట్టుకోలేడు; కాబట్టి అట్టి అప్పుల బరువు తగ్గించి వ్యవసాయపరిశ్రమ విజృంభణ



గాడిచర్ల హరిసర్వోత్తమరావు

మునకు తోడై దేశకల్యాణమును సాధించవలె ననే ఉద్దేశ్యముతో ఈ శాసనము ఆలోచించితి మని అనేదు మరిమరి స్పష్టపరచినాము. ఈ విషయము గమనించి ఈ శాసనము విమర్శింతురేని దీని ప్రయోజనమును గ్రహింప గల్గుదురు.

*　　*　　*

వ్యవసాయపరిశ్రమను సంరక్షించడానికి ఇదివరలో అప్పులబాధతప్పించే ప్రయత్నాలు జరుగలేదా యని ప్రశ్నించేవారుంటారు. గత శతాబ్దములో ఫేమిన్ కమీషనువా రేర్పడి రిపోర్టుచేసిననాటినుండియు ఈ ప్రయత్నాలు సాగుతూనే ఉన్నవని చూపించేవారుంటారు. వ్యవసాయదారులకు అప్పులివ్వడానికి సర్కారువారు అమలులో పెట్టియుండే 'అగ్రికల్చరిస్టులోన్సు ఆక్టు' "ల్యాండు ఇంప్రూవ్‌మెంటు ఆక్టు." ౧౯౦౪ వ సంవత్సరపు పరపతిసంఘాల, అంటే 'కో ఆపరేటివు సొసైటీల ఆక్టు' "యుజూరర్సు ఆక్టు" (వడ్డీకోటు నిరోధపు శాసనము), ౧౯౩౪ వ సంవత్సరపు "డెట్టు కన్సిలియేషన్ ఆక్టు" ఇటువంటివి అనేకశాసనాలు ఇదివరలో చేసి రైతుకు కొంత మేలుచేతామనే ప్రయత్నము అధికారులు జరిపినారు. నాటి ఫేమిన్ కమీషను వారి రిపోర్టువలెనే తరువాతికాలములో 'అగ్రికల్చరల్ కమీషను', 'బ్యాంకింగు ఇన్‌క్వయరీ కమిటీ', 'సత్యనాథన్ కమిటీ' ఇటువంటి సంఘాలేర్పడి రైతుపడే దుర్భరాకష్టలనుగురించి విచారణలుచేసి అతని అప్పు ఎట్లా పెరుగుతూవుందో కనుపరుస్తూ నివారణోపాయాలు చేయకపోతే వ్యవసాయ మభివృద్ధి కాదని నిన్నటిదనుక రిపోర్టులు ప్రచారణ అవుతూవచ్చినవి. అనగా అర్థమేమి? వ్యవసాయదారునికి సంభవించియుండే అప్పుల కష్టము తీరడము ఇదివరలో అవలంబించిన ఏ ఉపాయాలచేతను సంభవించలేదు.

*　　*　　*

మద్రాసు శాసనసభయం దాక్షేపించిన వారియం దొక్కరుకూడ ఇదివరలో చేసిన ప్రయత్నాలు చాలును అన్నవారు లేరు. తుదిప్రయత్నముగా జరుగుచుండిన "డెట్టు కన్సిలియేషనును బలపరచవలసినది" అని కొంద రాక్షేపకులు సూచించినారు. "డెట్టు కన్సిలియేషన్" అంటే యేమి? అప్పులిచ్చిన వారిని, అప్పు తీసికొన్నవాణ్ణి పిలిపించే అధికారి ఏర్పడడము, ఇష్టపడి రాదలచుకుంటే వారు రావడము, మధ్యవర్తిగా విషయాలు విచారించి అధికారి ఇంతమట్టుకు ఈరీతిగా మీరు పరిష్కారముచేసికొనవలసినదని చెప్పడము, వా రిష్టపడితే పరిష్కారము వ్రాయడము, నిర్ణయమైన మొత్తమును రైతు ఇవ్వకోలేనివాడైతే సర్కారువారి "అగ్రికల్చరిస్టులోను ఆక్టు" క్రింద తక్కువవడ్డీకి అప్పు మంజూరుచేయడము ఇది "డెట్టు కన్సిలియేషను" శాసనముయొక్క సారాంశము. సర్వమును అప్పిచ్చిన, పుచ్చుకొనినవారి యిష్టప్రకారము జరుగడమంటే యుగాలు మారిపోయినా అనుకొన్న సంస్కారము కాదు. కాబట్టి దీనిలో నిర్బంధము కొంత ప్రవేశపెట్టవలసినదని కన్సిలియేషన్ శాసనాన్ని శాసనసభలో పెట్టినదినమునుండి వాదించినవారు మితవాదులలో చాలమందియున్నారు. రాజగోపాలాచారి చట్టమును ఆక్షేపించడము కొరకు డెట్టుకన్సిలియేషన్ శాసనమును బలపరచవలసిన దనినవారుకూడ ఇట్టి నిర్బంధమేర్పరచవలసిన దనువారే కాకతప్పదు.

*　　*　　*

"డెట్టుకన్సిలియేషన్" విధానము నిర్బంధము చేయవలసినప్పుడు దానికి కొన్ని మూలసూత్రా లేర్పరచవలసినదేనా? ఆ మూలసూత్రాలు ఏయే విషయాలలో ఏర్పడవలెనని ఆలోచింపవలసినదేనా? తీసికొన్న అసలు అప్పు మొత్తమెంత? వడ్డీరేటెంత? త్రిప్పించి మళ్లించి వ్రాయించుకొనిన పత్రాలన్నిటిని గౌరవించవలసినదేనా? ఈ దినము బజారులో వడ్డీ నూటికి సంవత్సరానికి అయిదో నాలుగో అయినా పత్రములో పంద్రెండని, ఇరువదినాలుగని ఉంటే అట్లే లెక్కవేయవలసినదేనా? వడ్డీకివడ్డీ ఆరునెలల కొకసారి త్రిప్పి కట్టియుండినా యిప్పించవలసినదేనా? తీర్మానమైన మొత్తమును రైతు వెంటనే యివ్వడానికి డబ్బు అతనివద్ద ఉంటుందా? సర్కారువారు హాజరుపెట్టగలరా? పెట్టలేక పోతే అతడు ఇన్‌సాల్వెంటుకోర్టులో పడిపోవలసినదేనా? వ్యవసాయదారుడు జమీందారుకు గుత్తకుగాను అప్పుపడియుంటే అది అప్పవుతుందా కాదా? ఒకటే అప్పుమీద దాని వాల్గింతలు పదింతలు వడ్డీకే చెల్లుబడిపోయియుండినా ఆ అప్పు చెల్లిందనే తృప్తి రైతుకు కలిగేమార్గము కనుపించకపోయినప్పటికీ ఆ మొత్తము రైతు సెత్తిన మోపియుండవలసినదేనా? పేరుకు భూమికలవాడో భూమిలో భాగముకలవాడో అయినా ఏ వకీలుపనో వ్యాపారమో చేసుకుంటూ పట్టణవాసాలలో నివసించే మానవునికీ సంరక్షణ యియ్యవలసినదేనా? నేను ఈ సంరక్షణ కలిగించినా రేపు మళ్లీ వ్యవసాయపుపనులకు రైతుకు ద్రవ్యోత్పత్తి కావలసియుండునే, ఆ ద్రవ్యోత్పత్తిని సక్రమమార్గాలలో కలిగించే సాధనాలేమి? అనే యిన్ని ప్రశ్నలకు సదుత్తరాలు చెప్పకొంటేనేగాని "డెట్టు కన్సిలియేషన్" విధానాన్ని నిర్బంధరూపముగా అమలులోనికి తేవడానికి రాదు.

*　　*　　*

శ్రీ సి. రాజగోపాలాచారిశాసనముద్వారా మద్రాసు శాసనసభలవారు తీర్చియుండే కార్యక్రమము ఇంతకంటే యేమాత్రము భిన్నము కాదు. నిజముగా డెట్టుకన్సిలియేషను విధానాన్ని నిర్బంధముచేయడమే "స్కేలింగు డౌనుఆఫ్ డెట్సు" అంటే అప్పుల తగ్గింపు క్రిందికి సహజముగానే పరిణమించినది. పైపేరాలో సూచితమైన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు కుదిర్చి ఈ క్రొత్తశాసనములో ఇమిడ్చినారు. సూక్ష్మవిషయాలలో భిన్నాభిప్రాయాలుండడానికి అవకాశ ముండవచ్చును, అవకాశమున్నది. కాని శాసనముల సూత్రాలు శాసనస్వరూపము విషయములలో బహుజనాభిప్రాయము స్పష్టముగా ఇందులో ప్రతిఫలించినది. కాంగ్రెసుప్రభుత్వమువారు మహోదారకార్యము నిర్వహించినారనడము స్పష్టమే. వారి ప్రతిష్ఠయు దీనిచే పెరిగిన దనుటయు సత్యమే.

*　　*　　*

ఈ శాసనము వ్యవసాయపరిశ్రమను పునరుజ్జీవింప చేర్పడినది, కాబట్టి దీని ఫలమును

పొందదగిన వ్యవసాయదారుడనే మానవు డెవడు అనే నిర్వచనము అవసరమైనది. దీని విషయములో చిత్తుచట్టమును ప్రకటించి నప్పుడు వ్రాసిన వివరణమును సెలెక్టు కమిటీ వారు కొంత మార్చిరి. వ్యవసాయమునకు భూమి మొదటి యావసరము. కాబట్టి భూమిలో హక్కు కలవాడు లేదా సత్తెదారుగా హక్కు పొందినవాడు వ్యవసాయపరిశ్రమకు ఆదిపురుషులు. అయినా భూమికి సంబంధములేని యితరవృత్తులలో ఉండిపోయేవారికి సంరక్షణకలిగితే అది వ్యవసాయానికి ప్రయోజనము కలుగజేయదు. మన దేశములో వ్యవసాయదారుల కుటుంబాలలో ఇతరవృత్తులవలంబించి పట్టణవాసాలు చేరిపోయినవారున్నారు. సమష్టికుటుంబములోని వారైనా వీరు వ్యవసాయవృత్తిమాత్రములో చేరరు. కాబట్టి ఈశాసన మన్వయము చేయడములో వీరిని వేరుగా చూడక తప్పలేదు. వీరిని వేరుపరచడానికి కొన్ని విషయాలాలోచించినారు. ఇన్‌కంటాక్సు పడియుండడము ౧౯౩౭ సం|| మార్చి ౩౧ వ తేదీకి ముందు రెండేండ్లలో ఒక ఏడాదైనా టాక్సు విధించియుంటేనే ఈ వర్గములోకి చేర్చడ మనుకొనినారు. స్థానికాధికారులకు—అనగా మునిసిపాలిటీలకు, జిల్లా బోర్డులకు, కంటోన్‌మెంటులకు ౧౯౩౦ వ సంవత్సరము అగస్టు ౨౬ వ తేదీకి ముందు యూనియనులుగా ఉన్న పట్టణసంఘాలకు సంవత్సరానికి రు. ౩౦౦ లకు మించిన ఆదాయముమీద ౧౯౩౮ వ సం|| అక్టోబరు ౧ వ తేదీకి ముందు రెండేండ్లవృత్తిపన్నుకు పాత్రమయియుండడము. అదేవిధముగా రు. ౬౦౦ లకు తక్కువగాని ఇంటిపన్ను ప్రాపర్టీ పన్నుకు పాత్రమయియుండడము, రు. ౫౦౦ లకు పైబడిన పేష్కష్షు రు. ౧౦౦ లకు పైబడిన క్విట్రెంటు, జోడీ, కట్టుబడి, పొరుప్పు ఇచ్చే భూమిఖామందు కావడము, మలయాళములో ఆ దేశపు చట్టముక్రింద జన్మిగానుండి సర్కారుకు రు. ౫౦౦ లకు పైబడినశిస్తు కట్టడము ఇవన్నీకూడా ఈ శాసనమునుండి వ్యక్తిని తప్పించవలసినదని తీర్మానించినారు. ఈ శాసన పరిమితులలోనికి వచ్చిన రోజున ఈ నిర్వచనముప్రకారము వ్యవసాయదారుగా లేనివానికీశాసన మన్వయింపదు. అనగా వీరికి ఋణవిమోచన ఈ శాసనముక్రింద జరుగదని నిర్ణయము. ఈ నిర్ణయానికి రావడములో ప్రచండమైనవిమర్శ జరిగినది. జమీందారులు శ్రోత్రియందారులు కొంత మెట్టుకు పైబడినప్పుడు సంరక్షణ పొందలేదుగదా! వేలఎకరాలకు ఖామందులయి వేలకొలదిరూపాయలు సర్కారుకు చెల్లించే బలవంతులను రైతునాశ్రితులకీసంరక్షణ ఎందుకివ్వవలెను? రైతువారీరైతైనా ఒక దర్జాకు పైవాడయితే సంరక్షణ ఇవ్వవలదని కొందరాక్షేపించినారు. యూనియన్‌బోర్డు ఇత్యాదులలో సంవత్సరానకు ౩౦౦ ఇతప్రతి సంపాదించినమాత్రముచేత, లేదా రు. ౬౦౦ ల విలువమీద పన్నిచ్చినా గొప్ప ఆదాయము కాదు, కాబట్టి అట్లాటివేవున్నా రైతన్నవాడు ప్రతివాడు సంరక్షణకు పాత్రుడు కాతగినవాడని మరియొకపక్షపు వాదవివాదాలు జరిగినవి. వ్యవసాయదారుని నిర్వచనము సెలెక్టుకమిటీవారు నిర్ణయించినపిదప అసంబ్లీ సభలో దీనికి ౬౮ సవరణలు పెట్టినారు. నిజమైన మార్పుకలిగించే సవరణ యొక్కటికూడ అంగీకృతము కాలేదు. శ్రీ రాజగోపాలాచార్లుగారు జవాబుచెప్పుతూ వ్యవసాయముమీదే దృష్టిని కేంద్రీకరింపనివారినందరిని తామీశాసనలాభమునుండి దూరము చేయదలచినందున ఇన్‌కంటాక్సు వగైరాలు చేర్చితిమనియు, వ్యవసాయముమాత్రముతోనే తృప్తిపడినవారికి వారివారి అంతస్తుకు తగినట్టుగా అప్పులుకూడా తప్పవు. కాబట్టి అందులో పెద్దజ్జా క్రిందిదజ్జాలని వేరుపరచడము మానుకొంటిమనియు వాదించిరి. ఈ శాసనోద్దేశ మంగీకరించినపిదప ఈ వాదము సమంజసమని అంగీకరించుట ధర్మము.

*   *   *

బాకీదా రిట్టివాడని నిర్ణయమైనతరువాత అప్పులిచ్చినవా రందరిని ఈ శాసనముక్రిందికి తేవలెనా, మినహాయింపులు చేయవలెనా అనేది ప్రశ్నగా నేర్పడినది. సర్కారు శిస్తు బాకీలు, కో-ఆపరేటివు సొసైటీల అప్పులు, ఇతర బ్యాంకులు కంపెనీల అప్పులు—ఇట్టి అప్పులగతి యేమికావలెనని విమర్శలయినవి. సర్కారే రైతు, రైతే సర్కారు కాబట్టి చక్కగా నడిచే సర్కారే లేకపోతే ఇట్టి శాసనాలు రావడానికి, అవి అమలుజరగడానికి అవకాశమే లేదు. అందుచేత రైతు సర్కారుకుపడే ఋణము ఈ శాసనములో చేర్చడానికి వీలులేదు. రైతుకు ఈ చట్టముక్రింద కలిగే ప్రయోజనము కలుగగా నిలిచే అప్పు తీర్చేదానికి ఇప్పటి పరిస్థితులలో సర్కారువారు కావలసినంతద్రవ్యము తమ ఖజానాలో నుండి యివ్వలేరు. అంతేకాదు; ముందు రాగల రైతు అవసరాలకు అప్పులు దొరికే మార్గాలుకూడా ఉండవలెను. అందుచేత క్రమానుగతముగా తమయిష్టాన్ని అంగీకరించి నడువవలసిన కో-ఆపరేటివు సొసైటీలను ప్రభుత్వమువారు ఈ చట్టములో చేర్చక నిలిపినారు. ఈ చట్టములో తలపెట్టిన కొన్ని మార్పులను—వడ్డీరేట్లు వగైరాలను—కో-ఆపరేటివు డిపార్టుమెంటువారు ఇదివరలోనే చెలామణికి దెచ్చినారు. కో-ఆపరేటివు సొసైటీలు సాహుకారులకంటే అన్యాయముగా ఇదివరలో ప్రవర్తించినారని ప్రజాభిప్రాయమున్నమాట వాస్తవమేకాని అది విధానము దోషముకాదు. సాహుకారిపద్ధతిని కో-ఆపరేటివు సొసైటీలలో కూడ నిలవబెట్టుటకు తోడైన అధికారాభిమానుల దోషము. ప్రజలకులోబడిన ప్రభుత్వము అధికారములోనికి రావడముతో కో-ఆపరేటివు ఉద్యమస్వభావము మారనారంభించినది. పూర్తిగా మార్చే శక్తి ప్రభుత్వముచేతిలో నున్నది. బ్యాంకులు వగైరాలు ౧౯౧౩ వ కంపెనీల ఆక్టుక్రింద నేర్పడిన కంపెనీలు, వీని విషయమున మదరాసుప్రభుత్వానికి కొంత తొందర కలిగినదనడానికి సందేహములేదు. రైతు అప్పుల పరిష్కారము జాతీయప్రభుత్వమువారి అధీనములోనిది. బ్యాంకులు, కంపెనీలు ఇండియా ప్రభుత్వమువారి అధీనములోనివి. అంతేకాకుండా కో-ఆపరేటివు సొసైటీలవలె ఇవి కూడ రైతుకు తాత్కాలికముగా అప్పులు పుట్టింపగల సర్కారుతనిఖీకి లోనైనసంస్థలు. అందుచేత శ్రీ రాజగోపాలాచారిగారు దీని విషయములో చాలా మథనపడి మూడు నాలుగుపర్యాయములు తమ అభిప్రాయాలు

మార్చుకొన్నారు. ఇట్లా వీరు మార్చుకొన్న విషయము ఈ బిల్లుసందర్భములో ఇంకొక్కటి లేదు. ఎట్లయినగానేమి పార్లమెంటు వారి శాసనమువమూలకంగాగాని, ఇండియా ప్రభుత్వపు ప్రత్యేక శాసనముమూలకముగాగాని, రాజుగారి ఛార్టరువల్లగాని, లెటర్సు పేటెంటువల్లగాని ఏర్పడే ఏసంస్థకుగాని రైతు ఋణపడితే ఈ శాసనముక్రిందికి ఆ యప్పు రాదని వ్రాయవలసివచ్చినది. కాని ౧౯౧౩ వ సంవత్సరపు ఇండియను కంపెనీల ఆక్టుక్రింద నేర్పడిన సంస్థలకుగాని, ౧౯౩౪ వ సంవత్సరపు రిజర్వుబ్యాంకు (చట్టము) క్రింద ఏర్పడిన షెడ్యూల్డు బ్యాంకులకుగాని రైతు పడిన అప్పుకు సంవత్సరమునకు నూటికి తొమ్మిదికంటే ఎక్కువవడ్డీ యుండనియెడల అట్టి అప్పు ఈ శాసనంలో చెప్పినప్రకారము తగ్గింపు పొందరాదని నిర్ణయించినారు. ఈ చట్టమే అన్యాయముకాదని చెప్పిన మొదటి నియమము చెల్లునో తొమ్మిదింటికి ఎక్కువ వడ్డీ అయినప్పుడు ఈ రెండవనియమ మెంత వరకు పనికివచ్చునో కోర్టులు నిర్ణయింపవలసియుండును. అందుచేతనే కాబోలు ఈ చట్టములోని వ్యవహారములను పరిష్కరించడానికి ప్రత్యేకము న్యాయవిచారణస్థానములను సర్కారువారు నియమింపదగునని మొదట తలపెట్టి శ్రీ రాజగోపాలాచార్లవారు తుదకు దానిని చల్లగా మానుకొనినారు. ఈ విషయమునందు తగినవైశద్య మీశాసనమునందు లేకపోవడము గొప్ప కొరతయని చెప్పవలసినదే. అయినను ఈ ఆక్టును అమలునందు పెట్టడములో కలిగే యిబ్బందులను తొలగించడానికి నిబంధనలుచేసే అధికారము సర్కారువారు నిలుపుకున్నారు. కావున ఇండియా ప్రభుత్వమువారి సానుభూతిని సంపాదించితే క్లిష్టసందర్భములను తీర్చుకొందురు కాబోలు. ఈ చట్టము అన్యాయముకాని ఉత్తమగ్రత్వముల కొన్నిటిని ఇందులో చేర్చినారు. రైతువద్ద కూలిచేసే పాలెగాడు వగైరాలకు చెందవలసిన అప్పుల కీశాసన మన్వయముకాదు.

* * *

బాకీ ఇదివరలో మొత్తరుగానే తీరవలసియుండును. జమీందారీరైతులు జమీందారులకు అప్పుపడిన గుత్తబాకీల కీశాసన మన్వయముచేయుటచేత జమీందారుల ప్రతిఘటన చాల యెక్కువగా తటస్థించినది. ఈ విషయమున విమర్శకుడిసుట అప్పుల తగ్గుదలకు చేసిన యేర్పాటులను విమర్శించుటకు దిగుటయగును. అప్పు లచ్చుకోవలసినవాని స్వరూపము అప్పులిచ్చినవాని స్వరూపము శాసనమునుండి మినహాయింపవలసినవాని స్వరూపము నిర్ణయముచేసినపిదప ఇక నిర్ణయము కావలసినది ఋణనివారణ యెంతవరకు ఎట్లు చేయనగుననడమే. దానిని ఈ శాసనమునందు రెండవయధ్యాయమున ఎనిమిదవ తొమ్మిదవ సెక్షనులలో నిర్ణయించినారు. పై వివరణమంతయు ౩-౪ సెక్షనులకు సంబంధించినది.

* * *

ఇదేవిధముగా భరణముగా మంజూరైన మొత్తములును ఇల్లు, గుడ్డలు, నగలు, పాత్రలు తప్ప మరియేమి ఆస్తియులేని స్త్రీకి అసలు రు. ౩౦౦౦ లకు మించని పత్రాలే జీవనాధారముగా ఉంటే అట్టి పత్రాలును ఈ శాసనముక్రిందికి రానక్లేర్పరచినారు. వడ్డీ ఇచ్చే ఏర్పాటుతో గాకుండ అనుభవముతో కూడిన తనఖాఅప్పులు, మునిసిపాలిటీలలో, కంటోన్మెంటులలో ప్రాతపంచాయతీయూనియన్ బోర్డు ఏరియాలో ఇల్లుమాత్రము తనఖాపెట్టి తీసికొనిన అప్పులు సర్కారుకు స్థానికసంస్థలకు పన్ను, సెస్సు, అప్పులువగైరాల రూపముగా చెల్లవలసిన సొమ్ము ఈ శాసనము క్రిందికి రావు. అంటే ఈ అన్ని సందర్భములలో ఏర్పడునట్టి అప్పులో చేరేవి అసలు అప్పిచ్చిన మొత్తము, దాని వడ్డీ, వసూలుకు అయ్యే కర్చు—జమీందారులకు రైతు లియ్యవలసిన అప్పులలో గుత్తలు, వడ్డీలు రైతు న్యాయముగా ప్రభుత్వానికిగాని స్థానికసంస్థలకుగాని అచ్చుకోవలసియుండి కూడ జమీందారే రైతుకుగాను ఇచ్చిన మొత్తాలు, కోర్టువరకుకూడ వెళ్లినపక్షానికి, కోర్టుకర్చులు ఇన్నియు చేరుచున్నవి.


* * *

ఈ వర్గాలన్నిటివిషయములోను శాసనమేవిధముగా నిర్ణయించినదో వివరించడమువసరము. జమీందారీరైతు అచ్చుకోవలసిన అప్పులసందర్భములో గుత్తలు వడ్డీలుమాత్రమే యీ శాసనముక్రిందికి తెచ్చినారు. రైతు న్యాయముగా ప్రభుత్వానికిగాని, స్థానికసంస్థలకుగాని ఇచ్చుకోవలసియుండి జమీందారే ఇచ్చియున్న బాబతులు కోర్టుకర్చులు రైతు మీదే మోపినారు. ౧౩౪౫ ఫసలీకి అంతకు ముందుఫసలీలకు రైతు గుత్తలెక్కకు అప్పపడిన మొత్తమంతయు రద్దుకావడానికి ఏర్పరచినారు. కాని రైతు ౧౩౪౭ వ ఫసలీ గుత్త ౧౯౩౮ వ సంవత్సరము సెప్టెంబరు ౩౦ వ తేదీ లోపుగ పూర్తిగా చెల్లించక పోయినా ౧౩౪౭, ౧౩౪౮వ ఫసలీల గుత్తలు ౧౯౩౯ వ సంవత్సరము (నెల ?) ౩౦ వ తేదీ లోపుగా పూర్తిగా చెల్లించకపోయినా ప్రాతబాకీలన్నీ ఈ ఫసలీలకుగాను చెల్లించకుండా నిలిచిన మొత్తము దామాషాను అచ్చుకోవలసినదని తీర్మానించినారు. ౧౩౪౦ వ ఫసలీనుంచికాని ౧౩౪౩ నుంచికాని నిలవయయిన మొత్తాల కీచట్టము అన్వయము కాకుండా మాచుకొనడానికి జమీందారు ప్రతినిధులు చాల ప్రయాసపడిరికాని ప్రయోజనము లేకపోయినది. మలబారుపు జన్మీలకును, అచ్చటి వ్యవసాయగుత్తలకును కూడ జమీందారులకువలెనే ఈ ఏర్పాటు లన్వయించును. రైతుకు జమీందారుకు గుత్తల విషయములో కలుగుచుండు సంఘర్షణ లోకవిదితము. సివిలు కోర్టులు ఈ వివాదములతో నిండిపోయినవి. లెక్కలలో మొత్తములు పేరిపోవడము తప్ప జమీందారులకు ఎక్కువ ప్రయోజనమున్నట్లు గూడ కానరాదు. అందుచేత జమీందారీ రైతులకును, జమీందారులకును సరియైన సఖ్యము కూర్చడానికిని ప్రస్తుతపు గుత్తలు, సక్రమముగా ఇవ్వడానికి రాబోయే గుత్తలు సకాలములో చెల్లించడానికి, రైతును ప్రోత్సాహపరచడానికిని ఈ చట్టములోని నియమాలు చేయుచున్నామని ప్రధానమంత్రి చెప్పినమాటల కర్థమున్నది. సర్కారువారు కోర్టు అఫ్ వార్డ్సువారి మూలకముగా అనేక జమీందారీలపరిపాలన చేయుచున్నారు. వాటియనుభవము వారికున్నది. ఈ విషయమై రివిన్యూబోర్డువారును విచారించి అభిప్రాయ



పురుషులబలము
స్త్రీలచే
ప్రశంసింపబడును

వయసు పైబడిన కొలది ప్రతివారును అలసట జెంది బలహీనుడై జీవిత సౌఖ్యమనుభవించుటకు శక్తి చాలకయుండును. అయినను, తిరిగి యౌవనబలము చేకూర్చి ఆరోగ్యముగాను దార్ఢ్యముగాను నుండుట యెంత సులభము! దానికి సనటోజన్ వాడుట తప్ప వేరేదియు చేయ నవసరములేదు. అది ఆరోగ్య ప్రదమగు చూర్ణము. శరీరమునకు బలమొసంగును. కొంచెము నీళ్లలో యీ పొడరు కలిపి త్రాగినచో మీరు యొక్కువ జవసత్వములు కలిగియుండి యౌవనముగా నుండెదరు.



SANATOGEN

నిజమైన బలప్రవర్ధకాహారము

బజారులలో ప్రతి మందులదుకాణమునందు దొరకును.
చేతితో తాకబడలేదు. ఏజాతి మత విరుద్ధములగు వస్తువులు లేవు.

మిమ్ములను
అడ్డపరుచుచున్నదేది?

మానవుల కార్యసాఫల్యతకు, మూలకారణ మేమియున్నదో మీ రెప్పుడైన ఆలోచించి యున్నారా? కొంతమంది మహా దైశ్వర్యపదవిలో తులదూగుటకు గాని కొంతమంది గర్భ దారిద్ర్యములో అవస్థపడుటకు గాని యీ చక్రమును నడుపుటకు అవాఙ్మానస గోచరమైన శక్తి యేదిగలదో మీకు తెలియునా? మీకు కలుగుచున్న జయాపజయములు మీ స్వయం కృషివలననే జరుగుచున్నవను నమ్మకము మీకు గలదా? లేనియెడల మిమ్ములను నాటకమాడించుచున్న రహస్యశక్తి యేదో తెలిసికొనుట యిది సమయముకాదా? చీకటిలో యేల తడుముకొనెదరు? "మాస్టర్ పవర్" అను పుస్తకములో భగవద్విలాసమంతయు వివరింపబడినది. ఈ పుస్తకము కావలసిన వారికి ఉచితముగా పంపబడును.

Habibullah Saheb,
18, Palli - Perry Rd. Corner, Bandra.
(BOMBAY).



ఖరీదు రు. 2-12
ఒక లివర్ రిస్టువాచి
(8 సం॥ లు గ్యారంటి)

స్విస్‌మేడ్, అధునికమైన ఆకారము-కాలము సరిగా చూపును. నాణ్యదనముతో పోల్చిచూచినచో దాని ఖరీదు చాల తక్కువ. అందువల్ల విశేషముగా అమ్ముడుబోవుచున్నవి. గుండ్రని ఆకారము నికల్ రు 2-12 సుపీరియర్ రు 3-8 రేడియం రు 4/-, 18 క్యారటు గోల్డు ప్లేటెడ్ రు 4-8 రెక్టాంగులర్ లేక టానియర్ ఆకారము (బొమ్మలో మాదిరి) పూర్తిగా 4 జూయల్సు నికల్ రు 6-8 క్రోమియం రు 7/-గోల్డుకు 7-8 పదేండ్లు గ్యారంటి. రోల్డుగోల్డు రు 12-8 పోస్టేజి రు 0-10-0. 3 వాచీల కైనను పోస్టేజి ఉచితము.

YOUNG INDIA WATCH Co., (B)
(B) 1, Machua Bazar St., Calcutta.

మిచ్చినట్లును ప్రధానమంత్రి వాక్యాలవలన కనుగా స్ఫురించుచున్నది. ఈ చట్టములో చేసిన ఏర్పాటులు రైతుకు బరువుతగ్గించి రైతు జమీందారుల పరస్పరసంబంధములు బాగుపడడానికి దారిచూపుననడము నిజమే కావచ్చును. కాని, ప్రధానమంత్రిగారు కోర్టు అధికార్లకు అనుభవములు కొన్నియైనా వివరించియున్నయెడల లోకమునకు విషయ మింకా చక్కగా బోధపడియుండునేమో.

* * *

ఇక జమీందారీ రాదిగాగల వర్గమునకు సంబంధములేక రైతువాని వ్యవసాయదారుడు చేసుకొనిన సాధారణపు టప్పులవిషయమును రెండవ అధ్యాయములో ౭ మొదలు ౧౭ వ సెక్షనులను వివరముగా నిర్ణయించినారు. ఇందులో ౮ వ, ౯ వ సెక్షనులే ముఖ్యాంశములు.

* * *

ఈ అప్పులను రెండువర్గముల క్రింద విభజించినారు. ౧౯౩౨ వ సంవత్సరము అక్టోబరు మొదటితేదీకిముందు చేసిన అప్పులు; ఆటుతరువాత చేసిన అప్పులు.

* * *

౧౯౩౨-వ సంవత్సరము అక్టోబరు మొదటి తేదీకి ముందు చేసిన అప్పులపైన ౧౯౩౭-వ సంవత్సరము అక్టోబరు ౧-వ తేదీ వరకు బాకీపడిన వడ్డీ అంతా రద్దయినట్లు తీర్మానించినారు. అసలు మొత్తము అంతా బాకీయుంటే అంతటినీ, కొంత బాకీయుంటే బాకీయున్నంతటిని చెల్లించవలసినదన్నారు. కాని అసలుక్రిందగాని, వడ్డీక్రిందగాని, రెంటిక్రిందగాని అప్పుపడ్డవారు అసలుకు రెట్టింపుగా మొత్త మిచ్చియున్నట్లయితే బాకీ అంతటిని తీరినట్లెంచుకోవలసినదన్నారు. ఈ రెట్టింపు మొత్తముగాక తక్కువ యిచ్చియుంటే ఆ తక్కువమొత్తము చెల్లించవలెను. బాకీవుండే అసలు ఇంతకంటె తక్కువ యైయుండెడల ఆ అసలుభాగముమాత్రమే చెల్లించదగినదనినారు. మొదటిపత్రములోని అసలునే అసలుగా ఎంచవలసినదేగాని ఎత్తి వ్రాయించుకొనిన పత్రాలలోని అసలును అసలుగా నెంచరాదనినారు. కాబట్టి యీశాసనము చేస్తున్నారని తెలిసినపిదప ౧౯౩౭ వ సంవత్సరమునకుముందు వ్రాసియిచ్చిన అప్పుపత్రాలు త్రిప్పి వ్రాయించుకొనియున్నను ఫలముండదు. మొట్టమొదట పెట్టిన చిత్తుచట్టములో ౧౯౩౭-వ సంవత్సరమునకుముందు ఏర్పడిన అప్పులకు తరువాతనేర్పడిన అప్పులకు ఏవిధమైన విభేదమును పెట్టియుండలేదు. దేశములో జరిగిన గొప్పఆందోళన చూచి ప్రధానమంత్రి యీ విభేదమును నిర్వచించుట కంగీకరించినాడు. కారణము ౧౯౩౭ వ సంవత్సరమునుండి లోకమునందు ఆర్థికదైన్య మేర్పడియుండెడమే యనినారు. ఈ కాలపు మితిలో వడ్డీరేట్లు చాల తక్కువైయైన వని యంగీకరించినా, చేసిన విభేదముమాత్రము గొప్ప అర్థముతోచేసిన విభేదముగా కన్పించ డము లేదు. ౧౯౩౭ వ సంవత్సరమునకు తరువాతి అప్పులకు నూటికి సంవత్సరానికి అయిదింటివరకు సాదావడ్డీ ఇవ్వవలెనని కంగీకరించినారు. ఈ శాసనము అమలులోకి వచ్చినదినమునుంచి ఏ అప్పువిషయమైనా రూపాయికి నెలకు ఒకదమ్మిడీకి మించినవడ్డీ యుండరాదనినారు. ఈ రెండుకారణాలచేత అసలు రెట్టింపయ్యే అవకాశ ముండదు అనుకొని కావలెను రెట్టింపు వ్యవహారపునిర్బంధములే పెట్టలేదు. ౧౯౩౭ వ సంవత్సరము తరువాతి అప్పుల విషయములో అప్పిచ్చినవాని పరముగా నింత యౌదార్యము చూపిన ప్రభుత్వము అంతకుముందటి అప్పులవిషయములో నూటికి సంవత్సరానికి ఏ మూడురూపాయలో వడ్డీ వేసియిచ్చియుండెరాదా అనేవారి వాదము సత్యముగాను ధర్మముగాను తోచకపోదు.

* * *

ఏ అప్పువిషయములోనైనా కోర్టుకర్చులు, తనఖా ఆస్తికాపువలకు చేసిన న్యాయమైన ఇతరఖర్చులు అధమర్ణు లిచ్చుకోవలసిన దని నిర్ణయించినారు.

* * *

కోర్టులలో వ్యవహారములందుండే అప్పులు, ఇన్‌సాల్వెన్సీలో ఉండే అప్పులు ఈ శాసనముక్రిందికి రాగలిగినవైతే పునర్విమర్శ పొందడానికి ఈ శాసనము అవకాశాలు ఏర్పరచియున్నది. ఈ కారణముచేతను, ఈ శాసనముప్రకారము అప్పులతగ్గుదల నిర్ణయించగల యధికారులు కోర్టులేకావడము, విచారించవలసినమొత్తాలు ఎక్కువకావడము కారణముగాను ఈశాసనము ప్రజను చాలయెక్కువగా కోర్టు కెక్కించుననుమాట వాస్తవము. సులభవిచారణకు మార్గములు కల్పింపదలచియునుకూడ ప్రధానమంత్రి ఆ నిర్ణయమును వదలుకోవడము దౌర్బల్యమునును. పాపము! విధి లేనిసందర్భములు సంఘటించినవి కాబోలు. ఇట్టి గట్టిశాసనాలు చేయవలసివచ్చినప్పుడు కొన్నికోట్ల ఎంతటి ధైర్యవంతుడును తగ్గి నడుచుకొనవలసియుండును.

* * *

ఈ శాసనము అమలులోనికి వచ్చే తేదీ వరకు ఏర్పడిన అప్పులకే ఇందలి ఋణనివారణోపాయము అన్వయించును గాని తరువాతి అప్పులకు అన్వయించదనడము రెండవ అధ్యాయారంభమందు వ్రాసిన మాటలనుబట్టి స్పష్టముగా తీర్మానమగుచున్నది. కాని వడ్డీవిషయమునందుమాత్రము ౧౩ వ సెక్షనులో ఈ అక్టు ఆరంభమైనతరువాతి కోర్టుఎదుటికి వ్యవసాయదారుని అప్పువిషయమైన వ్యాజ్యెమగము వచ్చినయెడల కోర్టులు రూపాయికి నెలకు దమ్మిడీకి పైబడినవడ్డీ యిప్పించరాదని యున్నది. సర్కారువారు వడ్డీరేట్ల మితులను అప్పటికప్పుడు మార్చవచ్చునని చిత్తుచట్టములో నిలుపుకొనియుండిన అధికారమును మానుకొని ఈ నిర్ణయము చేసినారు. ఇది మంచి నిర్ణయ మని యెల్లరును అంగీకరింపక తప్పదు. కాని బ్యాంకులు కంపెనీలకు నూటికి తొమ్మిదివరకు వడ్డీవిధించే అధికారము పెట్టియుండడముచేత అప్పులిచ్చేవారు కంపెనీలుగా చేరుకొని వడ్డీలు తొమ్మిదివరకు పెంచే అవకాశమున్నది. ఏమి జరుగనున్నదో ముందుముందుగాని తెలియదు. అదీగాక వ్యవసాయదారుని అప్పులతో సంబంధము లేని ఇంకా వేనవేలవ్యవహారాలను బట్టి వడ్డీలేర్పడడముచేతను ఆ వ్యవహారంలోకూడ వడ్డీలు మితపరచే శాసననిర్మాణ మిదివరకు జరిగినదిగాక ఇంకను జరుగవలసియున్నందున ఈవిషయమై ఎక్కువగా నాలోచించ

దము ప్రస్తుతము అనావశ్యకమని కన్పించుచున్నది.

* * *

ఇంతవరకు వ్రాసిన ముఖ్యవిషయాలను అమలులో పెట్టడానికి కావలసిన చిల్లరవిషయాలనుగురించి ఈ శాసనములో నిర్ణయాలు చాలాకలవు. ఉదాహరణార్థ మొకటిరెండు వివరింపవగును. వ్యాజ్యములలో నుండే అప్పుల నీశాసనముక్రిందికి తేవలసినదని అప్పుపడినవాడు కోరవచ్చును. ఎగ్జిక్యూషన్ జరిపే కోర్టువా రట్టిదరఖాస్తు చేరినవెంటనే ఎగ్జిక్యూషనును ఆపుదలచేయవలెను. ఆపుదలయైన ౬౦ దినములలో డిక్రీచేసిన కోర్టులో దరఖాస్తుచేసి ఈ శాసనానుసారము తన అప్పులను తీర్మానించవలసినదని అధమర్ణుడు కోరకపోతే యథావిధిగా ప్రాతడిక్రీ అమలు జరిగిపోవును. ౧౯౩౬ వ సంవత్సరము అక్టోబరుకు తరువాత డిక్రీయై స్థిరాస్తి అమ్మకము జరిగియుండినా ఈ శాసనముప్రకారము అధమర్ణుడు వ్యవసాయదారుడుగా పరిగణింపబడే అవకాశా లున్నప్పుడు అట్టియతడు ఈ బిల్లు శాసనమయిననాటినుండి తొంబది దినములలో అట్టి అమ్మకమును రద్దుచేయవలసినదని దరఖాస్తు చేసుకొనవచ్చును. కోర్టువారికి ఈ చట్టముప్రకారము దరఖాస్తుదారుడు సంరక్షణ పొందదగినవాడని తోచినయెడల అట్టి అమ్మకమును రద్దుచేయవచ్చును. ఇటువంటి వివరాలన్నిటిని ఇచ్చుటకు ఈ వ్యాసమునందు తావులేదు. ఇప్పుడు జరిగియుండే శాసనములోని అన్నిసూత్రాలకు ఈ వ్యాసము సంపూర్ణవ్యాఖ్యయని చదువరు లనుకొనవలదు. ఈ శాసనముస్వరూపమును తేలికమాటలలో స్థూలముగా చిత్రించుప్రయత్న మిందులో చేయడమైనది.

* * *

పైనివ్రాసిన విషయములనుబట్టి కాంగ్రెసు ప్రభుత్వమువారు రైతుకు అప్పుపుట్టే అవకాశాలను నాశనముచేయకుండా వ్యవసాయపరిశ్రమలో బాగా ప్రవేశించి పనిచేసే ప్రతివానికి ప్రతిబంధకముగా నేర్పడియుండే భరింపలేని అప్పుబరువును సాధ్యమైనంతవరకు తగ్గించివేసే ప్రయత్నము చేసినా రనడము అర్థముకాగలదు. ఈ శాసనము కారణముగా ధనసంపన్నుల కనేకులకు నొప్పికలుగుననుట నిజమే. దీనివలన మేలుపొందేవారిలో ఏ కొందరో రొట్టె మేలుకుగూడ అర్హతలేని దుష్ప్రవర్తన కలవారును నుందురు. లక్షలు కోట్లకొలది ప్రజలమేలాలోచించిచేసే శాసనమునందు కొందరకుకలుగు నష్టము లెక్కపెట్టవలసినదిగాదు. అపాత్రులు కొందరకు లాభమగునేయని చింతచేయనురాదు. పాత్రులు పదిమంది మేలుపొందునప్పుడు అందులో సంతుకొరికి ఒక్క యపాత్రుడు మేలుపొందునని పాత్రులకు మేలు సమకూర్పక యుండరాదు. మరియొక విశేషము. నిజముగా రైతు బరువు తగ్గిపోయి అతడు ఉత్సాహముతో ముందడుగువేసి కార్యక్రమము జరుపునప్పుడు ప్రత్యక్షముగా వ్యవసాయ పరిశ్రమకొరకే మూలధనమునకును ఎక్కువ గిరాకికలుగును. అతడు బాగుపడి సుఖమునకయి క్రొత్తవస్తువుల కొనుగోలుచేయ నారంభించుటతో ఇతరపరిశ్రమలకును గిరాకికలిగి అచ్చటకు పెట్టుబడి కెక్కువమార్గమేర్పడును. అందుచేత పెట్టుబడిదారులకు కలిగే తాత్కాలిక నష్టము దేశకల్యాణసాధనముచేత తుదకు వారికికూడ లాభముగా పరిణమింపగలదనుట అర్థశాస్త్రవేత్తల యభిప్రాయము. ఋణబాధ నివారణచేయడము వ్యవసాయదారుకు క్రొత్తతేజస్సు పొందడానికి చేసిన ప్రయత్నమనేది ప్రభుత్వమువారు మరువరాదు, రైతు మరువరాదు. ధనికులు మరువరాదు. నేటినుండి రైతుజీవితము వికాసవంతము చేయడానికి ప్రభుత్వమువారు మునుపటికంటె వేయిరెట్లెక్కువపరిశ్రమ చేయవలెను. తమ బరువు తగ్గించడము మానవప్రయత్నముచేత సాధ్యమైనట్లుగానే తమ మానవప్రయత్నముచేత తాము ప్రపంచములోని రైతులలో నగ్రస్థానము నాక్రమింపగలమని రైతులు ప్రాతకాలపు నిరాశదృష్టిని విసర్జించి అహరహము స్వప్రయత్నముచేత లోకాన్ని జయించి కొళలను సంపాదించవలెను. కలిగిన అవకాశాన్ని పురస్కరించుకొని ధనవంతులు కో-ఆపరేటివు బ్యాంకిలలో ద్రవ్యము పెట్టియు, బ్యాంకీలు, కంపెనీలు స్థాపించియు రైతుకు నవీనజీవితానికి ద్రవ్యోపపత్తి కల్పించి ప్రపంచధర్మనిర్వహణానికి తోడ్పడవలెను. అందరును తమతమ స్వధర్మాచరణచేత సమస్తజనులను సుఖింపజేయవలెను.



తెలుగుచోడులు కమ్మవారే

కొత్తభావయ్య చౌదరి

క్రీ. శ. ౧౧, ౧౨ శతాబ్దములలోను, అంతకు పూర్వమును ఆంధ్రదేశమును పాలించిన వెలనాడు లేక తెలుగుచోడులు నేటి కమ్మవారి పూర్వులే యనుటకు చాలినన్ని యాధారములు గలవు. చోడులు సూర్యవంశీకుల మనియు, చతుర్థ వంశీకుల మనియు, కరికాలుని వంశస్థులమనియు, దుర్జయకులస్థుల మనియు ననేక శాసనములలో జెప్పుకొని యున్నారు. సూర్యవంశీకు లను వీరు బౌద్ధ, జైనమతములు మనదేశములో ప్రబలినప్పుడందులో జేరి, తర్వాత వచ్చిన శైవ వైష్ణవ మతములలో జేరుకాలమునాటికి పుట్టుకచేతనే కులములు స్థిరపడుచున్నందునను, మతాంతర దోషమున మరల చతుర్థులుగా పరిగణింపబడినను, వీరు తమ శాసనములలో చెప్పుకున్న మూలపురుషులను కరికాలుడు, దుర్జయుడు అనువారలు వారివంశీకులే యని తెలియవగుచున్నది. చోడరాజులు పైరీతిగ జెప్పుకున్న శాసనాధారములను ముందుగా దెల్పి తర్వాత కమ్మవారే చోడు లనుటకు గల యాధారములను నుదాహరించెదను.

(౧) దండనాయక పండినాయకుడు శా. శ. ౧౦౬౧ సంవత్సరంలో శ్రీ భీమేశ్వరాలయమున వ్రాయించిన దానశాసనము. ఇందులో తాను చతుర్థకులశేఖరుడ ననియు, వెలనాటి కులోత్తుంగచోడ గొంకరాజునకు మామయనియు వ్రాసుకొనెను.

(౨) దండనాయక చోడపనాయకుడు శా. శ. ౧౦౭౫ సంIIలో శ్రీ భీమేశ్వరాలయమున వ్రాయించిన శాసనము. ఇందు తాను పండినాయకుని కుమారుడ ననియు, పండినాయకుడు కులోత్తుంగచోడగొంకరాజు మామ యనియు వ్రాయించెను.

(౩) దండనాయక చోడపనాయకుని తల్లి కొమ్మసాని శా. శ. ౧౦౭౫ సంIIలో నచట వ్రాయించిన శాసనములో గూడ తన కుమారుడు చోడపనాయకుడు కులోత్తుంగ చోడ గొంకరాజు మఱది యనియే వ్రాయించెను.

(౪) చోడభూపాలుడు బెజవాడలోని విఘ్నేశ్వరాలయమున వ్రాయించిన శా. శ. ౧౧౩౫ నాటి శాసనము. ఇం దతడు దుర్జయవంశస్థుడ నని వ్రాసుకొనెను.

(౫) చోడభూపాలుడు శా. శ. ౧౦౭౨ సంII శ్రీ భీమేశ్వరాలయమున వ్రాయించిన శాసనము. ఇందు చతుర్థవంశీకుడ నని వ్రాయించెను.

(౬) వెలనాటి కులోత్తుంగచోడ గొంక నృపాలుని కుమార్తె భీమేశ్వరస్వామికి దాన మొసర్చి వ్రాయించిన శాసనము. ఇందుగూడ చతుర్థవంశ మనియే వ్రాయబడెను.

(౭) వెలనాటి గొంకనృపాలుడు శ్రీ భీమేశ్వరాలయమున శా. శ. ౧౦౫౫ సంIIలో వ్రాయించిన దానశాసనము.

(పై శాసనములకు S. I. I. Vol. IV. పేజీలు ౨౫౬, ౩౮౬, ౩౮౯, ౩౬౩, ౩౫౪, ౩౫౫ చూడుడు.)

(౮) శ్రీమన్మహామండలేశ్వర నిరుగనీ చోళమహారాజు అలంపురశాసనము. ఇందులో నాతని బిరుదములలో "కరికాలకులరత్న ప్రదీప" యనునది వ్రాసుకొనెను.

(౯) మరియొక చోళమహారాజు క్రీ. శ. ౧౦౭౬ సంIIలో వ్రాయించిన అలంపుర శాసనము. ఇందులోగూడ నాతనికి "కరికాల కులవర్త" అను బిరుదు వ్రాసుకొనెను.

(౧౦) క్రీ. శ. ౧౦౮౮ సరియగు చా. వి. ౧౩ నందు కందూరు చోడరాజు కొలనుపాకలో వ్రాయించిన శాసనములో "కోడూర్పురవరేశ్వర, కాశ్యపగోత్ర, కరికాలాన్వయనామాది" బిరుదములు వ్రాసుకొనెను.

(౧౧) కందూరి ఉదయనచోడ మహారాజు సుంకాధికారులు శా. శ. ౧౦౮౪ సంవత్సరంలో వ్రాయించిన ఉదచర్లశాసనము. ఇందులోగూడ "కోడూర్పురవరేశ్వర, సూర్యవంశోద్భవకులతిలక, కాశ్యపగోత్ర, కరికాలాన్వయనామా"ది బిరుదము లారాజున కున్నట్లు వ్రాయించిరి.

(పైశాసనములకు తెలింగానాశాసన సంపుటములో శాసనసంఖ్యలు ౬, ౯, ౧౨, ౨౧ చూడుడు.)

వీనినిబట్టి వెలనాటిచోడులనియు, కోడూరుచోడులనియు ప్రసిద్ధికెందిన తెలుగు చోడులు సూర్యవంశమునుండి మతాంతర దోషమున చతుర్థముగా మారిపోయినదుర్జయ వంశీకులనియు, కరికాలుడుగూడ వారిమూల పురుషుడేననియు గ్రహింపగలరు. ఇక నేటి కమ్మవా రీవంశీకులే యనుటకు దృష్టాంతముల నీక్రింద వివరించెదను.

(౧) శ్రీకాకొలనులోని శ్రీవల్లభునికి అలూరి మల్లినాయునికొడుకు పోతినాయుడు దానమిచ్చి వ్రాయించిన శాసనము. (S.I I. Vol. IV, పు. ౩౧౭) ఇందులో నతడు దుర్జయవంశస్థుడననియు, చతుర్థవంశీకుడ ననియు వ్రాయించెను. ఈ అలూరివారు నేటికిని కమ్మవారిలో నున్నారు.

(౨) శ్రీమన్మహామండలేశ్వర ఎఱువ తొండయరాజు శా. శ. ౧౦౪౩ సంవత్సరములో శ్రీభీమేశ్వరాలయమున వ్రాయించిన దానశాసనము. (S. I. I. Vol. IV, పేజి ౪౨౦) ఇందులో సూర్యవంశోద్భవుడననియు, కాశ్యపగోత్రుడననియు, కరికాలాన్వయుడ ననియు నితడు వ్రాసుకొనెను. ఇందులోనున్న ఎఱువవారు నేటికిని కమ్మవారిలో ఏరువవారుగా వ్యవహరింపబడుచున్నారు.

(౩) విప్పర్ల అమరినాయకుడు శా. శ. ౧౧౫ వ సంవత్సరములో బెజవాడలోని మల్లీశ్వరస్వామికి దీపదానమొనరించి వ్రాయించిన శాసనము. (S. I. I. Vol. IV.

పు. ౨౮౩) దీనిలో దుర్జయకుల విభూష ణుడనని యతడు చెప్పుకొనెను. ఈవిప్పర్ల వారుగూడ నేటికిని కమ్మవారిలో నున్నారు.

(౪) వెలనాటిసీమపాలకుడగు సాగిమన్మ చాగిగణపతిరాజు అనుమంచిపల్లెలో వ్రాయించిన శాసనము. (శాసన సంఖ్య ౨౮౩, ౧౯౨౮ సం) దీనిలో విప్పర్లగోత్రీకుడ ననియు, కాపాలజకులాభరణుడననియు వ్రాయించెను.

(౫) సాగివారు దుర్జయవంశీకులే యను టకు చాలాశాసనములు గలవు. అందు చాగి పోతరాజు వ్రాయించిన శా. శ. ౧౧౨౧ సం॥ నాటిశాసనము. (S I. I. Vol. IV, పు. ౨౮౮) ఈసాగివారుకమ్మవారిలోనుండి విప్పర్ల గోత్రీకులుగనే యున్నారు. క్షత్రియులలో గల సాగివారికి విప్పర్లగోత్రము లేదు. ఎప్పుడో వారు మారిపోయియుందురు.

(౬) మల్యాలగుండయ దండనాథుడును, ఆయనభార్య కుప్పాంబయు వ్రాయించిన బూదపూరు శాసనములు. (తెలింగానా సంపుటం పు. ౫౩) ఇందులో దుర్జయవంశీకు లనియు, చతుర్థకులస్థులనియు వ్రాయించిరి. ఈమల్యాలవారి శాసనములు కొన్నిటిలో మల్లాలవారనియు, మల్లలవారనియు వ్రాయ బడినవి. ఇప్పుడు కమ్మవారిలోనున్న "మల్లెల" వారు యీమల్యాలవారి వంశీకులుగ గానబడుచున్నారు.

(౭) కులోత్తుంగచోడునకు భార్యయౌ కుమార్తెయౌ యగు నల్లూరికుక్కమ వ్రాయించిన శా. శ. ౧౦౨౨ సం॥ నాటి శాసనము. (S. I. I. Vol IV, పు. ౩౩౮) కమ్మవారిలో నల్లూరివా రిప్పటికిని గలరు.

(౮) వెన్నచోడరాజు భార్య శా. శ. ౧౧౫౯ సం॥ లో వ్రాయించిన భీమేశ్వ రాలయ దానశాసనము. (S. I. I. Vol. IV, పు. ౩౯౦) ఇందుగలవెన్నవారు కమ్మవారిలో నిప్పుడు "వెన్నం"వారుగా వ్యవహరింప బడుచున్నారు.

(౯) దుర్జయవంశస్థులని వ్రాసకొన్నట్టి యు కాకతీయగ్రుదమదేవి అంగరక్షకులై నట్టియు ఎక్కినాయడు, రుద్రినాయడు, పినరుద్రినాయడు, పోతినాయడు, వల్లయ నాయకుడనువారు వలవుల్లగోత్రీకులని ఎపి. రిపోర్టు. ౧౯౩౬, పు. ౧౩౫ బట్టి తెలియుచున్నది. ఈ వలవుల్లగోత్రీకులు నేటికిని వలవుల్ల లేక వల్లుల్ల గోత్రీకులుగా కమ్మవారిలో నున్నారు.

వీనినిబట్టి కమ్మవారు దుర్జయవంశీకులను పేరిటను, వెలనాటిచోడు లను పేరిటను, సూర్యవంశీకులనియు, చతుర్థులనియు, కరి కాలాన్వయులనియు వ్యవహరింపబడిరని స్ప ష్టపడుచున్నది. సూర్యవంశీకులే మతాంతరు లుగానైనతర్వాత చతుర్థులైపోవుటయేగాక, చంద్రవంశములోనివారగు ధనంజయగోత్రీకు లైనట్టియు, ధరణికోటపాలకులగు కోటకేత రాజాదులుగూడ మతాంతరదోషముననే చ తుర్థులుగా వ్రాసుకొనియున్నారు. ఇట్లే కాకతీయరాజులుగూడ వ్రాసుకొనియున్నా రు. కొందరు సూర్యవంశీకులనియు, కొందరు చతుర్థులనియు వ్రాసుకొనుటకు పైన సుడివి నదే కారణము. ఏ మతములోనున్నను, ఎట్లు వ్రాసుకొనుచుండినను వారందరును పరస్పర బాంధవ్యములను మాత్రము చేయుచునేవచ్చి నట్లనేకశాసనవృత్తాంతము లున్నను విస్తర భీతి విరమించితిని.


దుర్జయవంశీకులలోనివారే నేటి యాంధ్ర క్షత్రియశాఖవారనియు, వారుగూడ పూర్వ ము చతుర్థులుగ వ్యవహరింపబడిరనియు తెలియ గల యొకశాసనము గలదు. ఇది శ్రీ భీమేశ్వ రాలయమున పరిచ్ఛేదపంచయామ వ్రాయించినది (S I. I Vol IV, పు. ౩౭౦) పరిచ్ఛేదులు దుర్జయకులస్థులని యీ పుస్తక ము మరియొకశాసనము గలదు. ఆది పరిచ్ఛేద అల్లాడనాథదేవుడను మహామండలేశ్వరుడు వ్రాయించినది. శ్రీభీమేశ్వరాలయమున గలదు. (S. I. I. Vol IV, పు. ౩౨౭) దుర్జయ వంశీకులలో వెలమవారుగూడ నొకతెగయని యీక్రిందిశాసనమువల్ల దెలియును. ఇందులో విరియాలవారు దుర్జయకులస్థులని స్పష్టముగా నున్నది. (తెలింగానాశాసనసంపుటము, పు. ౯౬) ఈ విరియాలవారు వెలమవారిలో మా త్రమే యున్నారు. కమ్మవారును, వెలమ వారును విడివడిపోవుటకు వీరశైవ, వీరవైష్ణవ మతములే కారణమనియు, ఆంధ్రక్షత్రియు లుగూడ వీరినుండి విడిపోవుట కట్టిదే యొక కారణ ముండుననియు దీనినిబట్టి గ్రహింప గలరు.



గృహ పరిశ్రమ

కాగితపు పాత్రలు [Papier mache]

కో. స్వర్ణవల్లి



నిరుపయోగములని మనము చించి పారవేయు పాతవార్తాపత్రికలు మొదలయినవాటిని ఉపయోగకరము లగు చిన్న చిన్న పాత్రలుగా చేయుటకు నేర్చియుండుట మిక్కిలి లాభకరము. అట్టి వస్తువులను చేసి వాటిని బొమ్మలకొలువులలో పెట్టుటకును, లేక గుండుసూదులుగాని జడసూదులుగాని చేసియుంచుటకును ఉపయోగించవచ్చును.

ఇట్టివస్తువులను చేయుటకు ఆధారముగా కొన్ని పళ్లెరములుగాని, వెడల్పు నోరుగల లోటాలు, గిన్నెలుగాని కావలసియుండును. ఒకేవైపునకు ఏటవాలుగా నుండునట్టి పాత్రలే ఇట్టిపనికి ప్రయోజనపడును. మూతి వద్దను, అడుగునను వెడల్పుగా నుండి, నడుమ సన్నముగానుండు పాత్రలు ఉపయోగపడవు. ఉపయోగపడు పాత్రల

నమూనాలు చిత్రములు 1,2,3,4 ల సంఖ్యవి.

కొన్ని పాత వార్తాపత్రికలను దీసికొని వాటిని చిత్రము 5 నందలి విధముగా సన్నపాటి తునుకలుగా కత్తిరించుకొనవలెను. వాటిని ఒక రోజంతయు నీళ్లలో నానవేసి పెట్టవలెను.

తర్వాత చిత్రము నందలిరీతిగ ఒకపళ్లెమును (Plate) తీసికొని దానిపైన కాగితపు తునుకల అంచులు తట్టయొక్క అంచునకు వెలుపటికి రాకుండునటుల పరచివేయవలెను. ఇట్లు తట్టయంతయు మూయబడునట్లు కాగితపు తునుకలను ఒకసారి పరచుకొన్నతర్వాత దానిపై పలుచని మైదాపిండి జిగురును (Paste) ను పూయవలెను. అటుతర్వాత మరల కాగితపు తునుకలను రెండవ పరపుగా వేయవలెను. ఇట్లే ఒకదానిపై నొకటిగా మధ్య మధ్య పేస్టును పూయుచు పదిపండ్రెండు పరపులను వేసినయెడల కాగితపు తట్ట తగుమందము కలదగును.


పిమ్మట దాని నంతయు నీడను ఒకటి రెండురోజులు ఆరబెట్టవలెను. తర్వాత, కాగితపు తట్టయొక్క అంచును, క్రిందనుండు ఆధారపు తట్టయొక్క అంచున కనుగుణముగా చక్కగా కత్తిరించుకొనవలెను. ఇపుడు ఈ తట్టను వేరుగా తీయవచ్చును.

తర్వాత ఈతట్టపై రెండుప్రక్కలను తెల్లనినార్నిసు రంగును వేయవలెను.

ఈ రంగు ఆరినతర్వాత మరల నొకటి రెండుసారులు తెల్లరంగును వేసి అది యారినతర్వాత దానిపై మనకిష్టము వచ్చిన రంగును పూయవలెను. ఆరంగు ఆరినతర్వాత తగు రంగులతో ఆకుల యొక్కయు, పూవుల యొక్కయు చిత్రములను వేయవచ్చును.

ఇట్టివాని నేర్చి యుండుటవలన, స్వల్పవ్యయముమూలముగ ఎక్కువ లాభమును సంపాదించుకొనవచ్చును.

ఇట్టి గృహపరిశ్రమలకు గావలసిన సామర్థ్యమును మన బాలబాలికలకు కలుగజేయుటకనియే మహాత్ముడు తన "వార్ధావిద్యావిధానము"ను తలపెట్టినది. దీనితత్త్వము నరయలేనివారు బావురని మొరపెట్టుచున్నారు గాని దీనిలాభమును గ్రహించగలిగినవారెవ్వరును దీనిని ఖండించజాలరు.



దేశోద్ధారకుని జీవిత ప్రభావము

జొన్నలగడ్డ
సత్యనారాయణమూర్తి

పురుషులలో మహాపురుషు డెట్లు పొడసూపును? క్రమగతి నాంతరంగిక పరిణామము నందినవాడే సామాన్యుల తలదాటి మానవులందు తలమానికమై వెలయును. ఈ పరిణామమునకు ఆంతరంగికపరిశీలనము మొదటి మెట్టు. లోనికి చూడ్కి నిగిడింపనివ్యక్తి చిత్తము వచ్చినదారిని నడచును. అవ్వలి గమనికకు అక్కరైన ప్రేరణము అంతరంగమునుండియే రావలెనుకదా!

శరీరము నొకవిధముగ నింజనుతో పోల్పవచ్చును. ఇందలి మరలే దీనివరములు; ఆవిరి దీని కాయువు. డ్రైవరు దీని కాత్మ, ఆత్మ ప్రేరితమై ఇది నడచును. ఈ యాత్మ యుద్దేశము ననుసరించి వలసినచోటులం దదిగూను. చలనసంవరణ శక్తులు ఆత్మయొక్క యదుపున బనిచేయును. ఈసత్యము ప్రతి దేహధారి పట్లగూడ చెల్లుననుట చర్వితచర్వణము.

ముంగలగల తెరువుపై నొకచూడ్కిని, వెనుకనుండి తఱుముకొనివచ్చు రాజన్యునిపై నింకొకచూడ్కిని, దారినున్న రెల్లుగడ్డిపై మఱొకచూపును ఇంచుమించుగ నొకేనిముసమున సారించుచు ముందులకు సాగు సారంగమువలె (కాళిదాసు శాకుంతలము చూడుడు) నైహికయాత్రకై ప్రపంచమున నిలిచిన మానవుడు తనదృక్కుల నొకపరి యంతరంగము లోనికిని, వేఱొకమాఱు అవ్వలికిని, మరల నీవలినుండి లోనికిని మరలించి, అప్రమత్తుడై, నిరపాయముగ తనగమనిక సాగించవలెను. నాడే ఈతడు స్వీయగమ్య స్థానము జేరి, దానికి పచ్చతోరణము గట్టగలడు.

ఆంతరంగిక పరిశీలనము పురికొలుపు పరిస్థితులు మనుజుని మార్కొనవలెను. బలము గాలడి పారిజాతవృక్షము నూపుకరముకైవడి, మనసును కదలించు సంఘటనములు సవాలు చేయుచు వీని నెదుర్కొనవలెను. అపుడు కాని పూవులుపోలుతలపు లందుండి రాలవు. అపుడుగాని నిదురించుశక్తులు మహోద్వేగయుతములై మేల్కొనవు. అపుడుగాని ఈతనిదృక్కులు గుండెజొచ్చి అందలిరత్నాకరమున మీలవలె మునుగితలీదవు. సంక్షుభితమైన సింధుగర్భమున తలసూపిన కూర్మావతారమట్లు, దివ్యశక్తి విజృంభణమునకై అపుడే మనుష్యాత్మ తొందరపడును. అపుడే వరుసు కట్టెగుటికురుక్షేత్రమును సుఖుతించి, స్వీయగమనికను నిర్ణయించుకొనును.



శ్రీయుత నాగేశ్వరరావుగారు

తీవ్రానుభవమే ఆత్మహస్తమందలి నిశితహలము. దీనిదుక్కిడైన అనంతరమే, గుండెలో, విజ్ఞానసలిల మింకును. అవ్వలిదృశ్యములను విలోకించి, తార్కికసూత్రములను ప్రయోగించి, చక్కనైన సిద్ధాంతములను కనుగొనగలడు. ఇవి మెదడున విడిది నేర్పఱుచుకొనును. అక్కరైనపుడు ఉపన్యాసములందును, వ్యాసములందును, వీథులందు తెయ్యిమను పగటివేషగాండ్రవలె, వినోదవిజృంభణ మొనరించును. అనుభవ సముద్భవమాత్రము తేవ్యక్తిశక్తులగలసి జీవితగ్రథనమున ప్రవేశించును,........దెబ్బతగిలినపుడే తట్టుతేరును. అపుడే మనసుపై నొకపాఠము చివరముద్రితమగును. బాధపడినవాడే భవ్యగుణగరిష్ఠు డగును........గొప్పగానములు పంచదార గోళీలట్లు గొంతుకనుండి లోపలబడవు.

ఆంతరంగికచలనము గతజన్మమున నారంభమైన గావచ్చును. బహుళశరీరములు చితిమంటలందు చిటచిటలాడవచ్చును. ఆధ్యాత్మికమైన చలనమును కబళింపగలమంట లెవ్వియునులేవు. మాతృగర్భవినిర్గతమైన ముహూర్తమున తొల్లింటిచలనము శిశువునుండియుండు కాపురముండెనని విజ్ఞానులు గ్రహింతురు. ఆధ్యాత్మికమైన స్టెతస్కోప్‌తో పరీక్షించినపుడు వీరికి హృదయస్పందనము కర్ణగోచరము కాకమానదు. పసిబిడ్డయాక్రందనమున తొంటియావేదనముండుట వీరెఱుంగగలరు.

కన్నులు తెఱచినదాది లోనియనుభవమును (బూడిదయందలినిప్పును కదలించువారివలె) పెక్కునిమిత్తములు మానవమానసమును తాకును. మనసులోని నిప్పును జిజ్ఞాసయని వాకొందురు. ఈయనలము వ్యక్తిగతస్వభావమందలి జడతమై వెలుంగును. అగ్ని, సమిథల నాశించును. జిజ్ఞాస నవ్యభావములను కాంక్షించును. జీవితమార్గమందలి బహుళదృశ్యముల పొంతనుండి పల్వురు గోత్రిలమంచువలె తను చుంచ నొక్కించు రెప్పవాల్చక వానిని విలోకించుచుండెనేని తనజిజ్ఞాసను తనపుటకై ఈతడు కాతుగంపడుచుండెనని గ్రహింపుడు. పక్షమందలి ప్రత్యణువు సమక్షమువనిలిచి, దానినుండి మంచి ముత్తెముపోలు తలపును గైకొని గుండె-భరణిలో నిడి, తులుకుచు పిదప నడుగువేయును; తొల్లింటికృషినే నేడీతడు సాగించును.

కేవలము జ్ఞానసముపార్జనముతో నీతడు సంతృప్తినందడు. దక్షిణామూర్తివలె నీగతోడను, దోమతోడనుకూడ చెలిమిచేసి భావవిభూతినంది మిన్నకొనియుండడు. ఇతడు వీరులందు వీరుడు. కాని శత్రువులను సంహరించువాడు కాదు. సత్యాగ్రహ దీక్షా పతంత్రుడు; దౌర్జన్యమునకు [illegible]

మారమున తనయాశ్రమమునునిర్మించుకొనును. శత్రువులను ప్రాణమిత్రుల గావించుకొను మహాత్ముడీతడు. మార్గమును విఘ్నకర్తలను పూలమాలల జేసికొని, కులుకు పూలరంగ డీతడు! పైబడువిషభుజగులను గోళీలు గావించి నవ్వుచు నాటలాడు అపూర్వ డింభకు డీతడు! క్రౌర్యమున భయంకరములగ గర్జించి మీదికి లంఘింప గమకించు సింహములను వాహనములు గావించుకొని, సమ్మర్థస్థానముజేసకు కదలిపోవు విక్రమసింహు డీతడు! మాంసపు ముద్దవలె తనను నిముషములో నుటుక్కున మ్రింగ మీది కురుకు మత్తగజేంద్రమును మానికకోపు జేసి తాను గణాధిపతియై విజ్ఞానవసుంధరలో విహరించు వీరశిఖామణి ఈతడు! తనయిక్కట్టులను మెట్టులు గావించుకొని గట్టులకొన తలమీదికెక్కి, ముంగాలిప్రేళ్లపై నిలిచి, అనంత సౌందర్య సామ్రాజ్యమును గన్నెత్తి నట్టులు దృగ్జాలమునుండా [illegible] కొని, బ్రహ్మానందము మానస [illegible] లతరంగములతో నుప్పొంగుచుండ, [illegible] గల నటరాజును గలిసి ఆతనితో నమ్మయ నృత్యముసేయు అద్భుతనర్తకు డీతడు!

హృదయపరిశీలనముకతన, తనయం [illegible] మున్నదో, తానెవ్వడో గుర్తించిన మనుష్యుడు, రాతివిగ్రహమువలె పనిపాట్లయందున పడియుండునా? స్వీయశక్తి నీతడు గుర్తించిన ముహూర్తమందే, పాపపు [illegible] దాపు నుండి చీకటిమూకలు చెల్లాచెదరుపరుల నీతని గుండెనుండి భయసంశయములు కాలుకొలది పరుగెత్తును; స్వాతంత్ర్యము తనమానసమునందు ప్రతిష్ఠించుకొనును. ధైర్య [illegible] ములందు జయవిజయులై కాపు [illegible]. ఆత్మవిశ్వాసమును అఖండ జ్యోతియై అందు వెలుంగును. స్మేరముఖుడై ఈతడప్పుడు జగదీశుని కుబ్జగా నిలిచి, ఆతని గోపికయై వాని నేస్తమున బృందావనసౌందర్యము నవలోకించి, తన్నుదాను మఱచి అందు రాసక్రీడల దేలును. నన్నడిగితిరా, తమశక్తి నెఱిగిన తాపసు లందఱు, మహనీయ గుణగరిష్ఠు లందఱు, జగదీశుని పట్టమహిషులే యని పల్కెదను. పవిత్రమైన భారతసాహిత్య ముసు వేయి కన్నులతో విలోకింపుడు. అందలి ప్రత్యక్షరమందును విద్యుద్దీపమువలె నీసత్యము తేజరిల్లుచుండుట గాంతురు.

కఠినశిలాసంకులమైన కొండపై, పసిబిడ్డయై యున్నపుడు తల్లి చేతినుండి భీముడు జారి పడెనట. ఆ దెబ్బకు నా [illegible] కొండ [illegible] బద్దలైనదట. కౌరవుల [illegible] మహాబలుడైనా డు. కొండను నెదుర్కొని, [illegible] సంగరమున [illegible] నిలిచెను [illegible]. ఈతని యానందమునకు మేరలేదు [illegible] నుగముపై [illegible] సర్గముపై కన్నెత్తి [illegible], [illegible] నుగ్రుడై, [illegible] కృష్ణుని [illegible] ధర్మక్షేత్రమున వాడనేసిన [illegible] నిదే నెవ్వరి [illegible] కొనినాడు. ఆ కురుక్షేత్రమున (ఇదిదేశ [illegible] ధర్మక్షేత్రము!) [illegible] ఆత్మశక్తి [illegible] లోకాతీతముతో పొగడొందెను [illegible] పిడుగులందు [illegible] శంఖములు పూరించి విశ్వరూపసందర్శనమునంది, [illegible].

మహాపురుషుని అగణ్యతేజము నిలిచి, ఆ [illegible] యుండియు [illegible] బ్రహ్మైక్యస్థితితో వీక్షించుచునేయుండును. [illegible] కనులుమూసికొని పడుండు వానిని [illegible] మో, [illegible] లందు [illegible] నిలిచినిరీక్ష [illegible] ఆ త్రిదివమున [illegible] ఆతని గదలిం చుట కష్టము. నానవుడు ఆతనికగ్గకు వదలి [illegible] నిలిచి, [illegible] మాయచుండెడి [illegible] జరాసంధులను దుర్యోధనకర్ణులను పోలనిచ్చి శ్రీకృష్ణుడు కర్తెయుం [illegible] మా యుండెనా? నేడు కాంగ్రెసు నకవ్వల నిలిచియు, అందెట్లు గాంధీ దివ్యప్రదీపకళిక యై తేజరిల్లుచున్నాడో, కురుక్షేత్రకదనమున పాల్గొనని శ్రీకృష్ణుడును అందలి ప్రధానపూరుషుడై పరగెను. నేటి కురుక్షేత్రమున గాంధికి జోక్యము లేదంటి రేని నాటిధర్మక్షేత్రమున కృష్ణునకును జోక్యము లేదని విశ్వసింపుడు. జరాసంధ దుర్యోధనులను మట్టుపెట్టెదనుడు మార్గమును నపుడు కృష్ణసాహాయ్యము భావరూపమున సంజ్ఞామార్గమున భీమునకు లభించెను. కావు ననే ఆతడు నెగ్గినాడు. మనుజునిమార్గమును దుష్టకర్ముడు దుర్యోధనుడు డనుడు, జరాసంధు డనుడు, ఆతని కెంత, పోరువేళ జగదీశు డుండును. ఆతనిహృదయమున శంకచక్రధారియై ఈశ్వరశక్తి విరాజిల్లుచునేయుండును. కర్మ [illegible] లకేమి చేయును? కదనమున నరుడు అలసి సొలసి, నెంతనున్న జగదీశుని హృదయమునకు దు [illegible] గలుగకేయును. అవ్యాజ [illegible] సల్యముకతన, నీబలమున తానుపోల్గొన [illegible] నియమమున శవనమునైయుండియు, నీ [illegible] పోరి ప్రతిద్వంద్విని పడగొట్ట పలపడవచ్చును. కాని నరుడు "బాబా!" యనిమతిని పక్కకుపడలించును. మిథ్యాభక్తిని [illegible] కొనిన [illegible] కలను [illegible] శక్తి సంపన్నమై [illegible] పనులు చేయు [illegible], నీశ్వరశక్తి హృదయములోని [illegible] [illegible] సుకొని [illegible] స్వీయ [illegible] మొనరించును. "నాకేమి! [illegible] కేమి?" అనుతీఱునసున్నను, [illegible] లోని [illegible] మానవుడు ముందుగ నా [illegible] ముగని వాని సమ్మర్థస్థా [illegible] దాని కెంత వానిని పేర్చు టకై పెక్కు [illegible] సోయును. [illegible] పులు [illegible] పోలునని కావు. అగ్ని పర్వతములు సీమ [illegible] కాయు వంటపై ఈనిమి [illegible] ల సుత్తుకలవంటి [illegible] వచ్చును. అపాయములందును అగ్నిపరీక్ష యందును ఆతని బంగారు, వాని వంటుండి నడిపిరే ఆత్మశాంతి వానీను జేయును. అవి థారా ప్రతిములు నలుపక, అనలపరీక్ష లందు నెగ్గక ఎవ్వరు మహాపురుషులు కాజాలిరి? కొండకొన జేరవలెనని నెన్నియో మాఱులు మనుజుడు జారిపడవలెను. రెండవ మానవుడు లేని ఇచ్ఛాశక్తిని తన సొమ్ముజేసికొనిన నెపోలియను ఎన్నిమాఱు లుజారిపడినాడుకాడు. త్రోసినకొలది కదలక మెదలక "గరణా పూర్ఫుండు" బంతవానివలె పడినకొలది దృఢనిశ్చయము, వానిసుండె యంతు మఱింతగట్టిగ "లిష్ఠవేసికొనినది". ఇది హృల్లీనమై సుపరివ్యాప్తమై యున్నంత వేఱు

"అసాధ్యము మూర్ఖుల నిఘంటులో నుండు" నను వాక్కు నెపోలియన్ రసనముపై నృత్యము చేసినది. కొండ ఎదుర్కొనినపుడు గుండెలో పుట్టిన దృఢనిశ్చయ-ఇచ్ఛాశక్తులే ఈతనిచే శైలశిఖరముమీది నుండి వాలు మొగ్గ వేయించినవి! అంతియకాదు. ఈతని చూచు నున్న సామాన్యసైనికుల ధమని స్నాయువు లందు నవ్యతేజమును నింపి ప్రాయ్యిలోనిప్రాగలవలె వీరి గుండె నుండి వెడలు చుండిన నిట్టూర్పులను నిముసములో నెందో యూదిపైచి వీరిచే, గూడనివి మంచుసానువు లనియెడమునుండి గమికించెను. ఎన్నడో హేనిబల్ చేసిన సాహస కృత్యముకంటె నీక్రియ పెక్కుమడుంగులు ఘనతరమైనది కదా! తీవ్రప్రతిఘటనమునకును స్థితప్రజ్ఞను పుట్టినకొద్దిడ్డ ఈయుత్కృష్టప్రక్రియ! ఈకొద్దిడ్డను మానవునకు చేకూర్చుచేయుటయే జగదీశుని యాశయము. ఈ యాశయసిద్ధిని ఘటినిడికొనియే, అక్కరైన ప్రతికూలపరిస్థితులను సృష్టించి, తొలుత వీని నాతడు మనుజునిపురోభాగమున నిలుపును.

ఈశ్వరునకుగలదృష్టి మానవునకేది? అతనివలె నీతడు సుదూరభావికాలము నవలోకింపలేడు. కావున నీతడు సన్నిహితవిజయమునే, సత్వరఫలమునే, ప్రత్యక్షశుభమునే కాంక్షించును. ఇవి తాత్కాలికములని, బుద్బుదప్రాయములని ఈతడెఱుగడు. వీనితో తృప్తిపడిన ముహూర్తమున మారస్థ దివ్యమంగళాదర్శము బారుగ నదృశ్యమగును. సన్నిహిత విజయ మెంతవెలుపుడెన్నునో గ్రహించితిరా? దూరదృష్టిగలజగదీశు డిది ఎఱిగియే ఇతనిపురోభాగమునుండి దీనిని తొలగించి, అపజయములనే అందు నిలుపును. తోడ్తోడనే ఈతనిగుండెలోనిశక్తులను నిద్దురనుండి లేపును. ఈసత్యము తెలియక ఇక్కట్టులందు నిలిచిన మానవులు కొందఱు ఈశ్వరుని నిందించి పాపమున కొడిగట్టుకొనుచుందురు. తమకు ముక్తినీయ దేవుడు మక్కువపడుచుండు టెఱుగక, స్వర్గము చేతులనుండి జారెనని వాపోవువా రెట్టివారు? స్వర్గము గాజుకుప్పెవంటిదిః ముక్తి అమృతకలశముబోలునది. ఇది శాశ్వతమైనది. అది తాత్కాలికజీవితము గలిగి ముక్కలగునది.

నాగేశ్వరరావు శైశవమున నందనమున నివసింపలేదు. అం దెన్నోగతుకులు, ఎన్నో ముండ్లు, ఎన్నోడొంక లుండెను. గతిభవము నుండి ఈతడు హృదయవిభూతిని దెచ్చుకొనినాడు; కాని గంపలాది మణిమాణిక్యములను గాదు. ఈతడు కలమూన్నమందు పెరిగి, హంసతూలికలందు పెంపొందియుండినచో, నీతని నెఱిగియుండెడివి బంగారుకిన్నెలును, మేలిమంచములును మాత్రమే! ఎత్తుపట్టులందీతడు తప్పటడుగు లిడదొడగిన ముహూర్తమందే తీవ్ర సంఘర్షణ మీతని నెదుర్కొనినది. ఈతని భావిజీవితముపై దృష్టినిలిపి, ఉత్కృష్టప్రక్రియా నిర్వహణమున దన ప్రతినిధులలో నీతనినొక్కనిజేయ నిశ్చయించిన భగవంతుడు కనులెదుటి యాశయమున కనుకూలించు ప్రణాళిక నీతనికై నిర్దిష్ట మొనరించెను. ఈతనిగుండెను చలింపజేయు వంశములే ఇందుండెను. జబ్బగొట్టి సవాలొనరించు పరిస్థితు లిందుండెను. సర్వద్రష్టయైన సర్వేశుడు నాగేశ్వరరావు కురుక్షేత్రమును తొలుత బొంబాయిలో నిర్దిష్టమొనరించెను.

ఆ దినములలో బొంబాయి వాతావరణమున నూతనశక్తు లవతరించి యుండెను. నవ్యభావ విద్యుచ్ఛక్తి నగరవీథుల నాలోకితమొనరించెను. మహారాష్ట్ర హృదయమున నపూర్వస్పంద ముదయించినది. శివాజీనిగనిన మహారాష్ట్ర జనయిత్రి తిలకోరనడే గోఖలేలను గంటినని మురియుచుండెను. మహారాష్ట్ర గిరికందరములు వీరిగుణ సంకీర్తనముతో ముఖరిత మగుచుండెను. బొంబాయి నుండెయే తొలి కాంగ్రెసుగద్ద యుద్యోమ గదా! నౌరోజీ ప్రభృతుల సింహరవములు యువకుడైన నాగేశ్వరరావు కర్ణపుటము లందు ప్రవేశించి, గర్భాలయము బోలుగుండె యందు ప్రతిధ్వనులు లేపినవి. డిన్షావాచా, ఫిరోజిషా, మెహతా, ప్రభృతుల యాటపందిరియందే నాటి నాగేశ్వరరావు నిలచెను. పందిరిలోని రేణువులతో కలసిమెలసియుండిన పండుతలంపులు మెల్లగ నాగేశ్వరరావు మనసులోనికి దారితీసికొనెను. యువకునిచిత్తమాలోకితమైనది. చలితహృదయ మశ్రాంతము తనకవాటమును తెఱచి నూతనభావాగంతువులకు స్వాగతమనును గదా! జ్యోతిర్మండలమునుండి వెడలు కిరణ వితానమట్లు బొంబాయి దిగ్వలయమునుండి ప్రసరించిన భావ్యదాశయోత్కరము నాగేశ్వరరావు కన్నులకు మిఱుమిట్లు గొలిపినవి.

ఈతడు వాణిజ్యము నాశ్రయించినాడని తలపకెల్లము. ఈతని నెన్నియో యాశ్రయించినవి. వీనిలో వాణిజ్య మొకటి. దీని నీతడు ప్రధానాశయము గావించుకొనియుండినచో, వర్తకప్రముఖులందు పన్యాసనము నేసికొని యుండెడివాడుగాని వీరవతంసులందు విమానారూఢుడై యుండువాడుకాడు.

వాణిజ్యమును జీవితపరమావధి జేసికొనువారు తమ ఇహపరములను తమ రూకలసంచులందే కాంచి, వానియందే అవ్యాప్తులై యుందురు. ఉదయాద్రిపై తేజరిల్లు భానుబింబమువలె భావికాలగిరిశిఖరముపై కాంతిలు భాస్వదాశయము నాగేశ్వరరావు చూపులను స్వీయ మరీచికలలోని కాకర్షించుకొనెను. ఈ కిరణములును ఆ దృక్కులును పెనవేసికొనినవి. అద్భుత ఆధ్యాత్మికరజ్జువు సృష్టియైనది. "The whole round earth is bound by chains of gold to the feet of God" అనినాడు టెన్నిసన్ మహాకవి. ఇహపరములను లగించుట కిట్టిరజ్జువు లక్కరైనవి కావో లు. వానచినుకులను విలోకింపుడు. ఇవి దివినుండి భువిపై జారు నీటిత్రాళ్లుకావా? అందుండి యమరహృదయము లవతరించుటకును, ఇందుండి మనుష్యమానసము లారోహించుటకును, ఇవియును నవియును మేఘసౌధములందు పండువంటికాపురము చేయుటకును ఇట్టియాధారము లనివార్యములు కావో లు! జిజ్ఞాసువుచూపులును, రవికిరణములును గలిసినపుడు సృష్టియైనరజ్జువుకూడ నిట్టి యాధారమేయని వాకొందును. ఇందుండి మిహిరమండలము దిగ్వదిగి, చక్కని భావకందుకమై జిజ్ఞాసువుగుండెలో (బరశిలో చేయి చెందువలె) ప్రవేశించును. ఇందుండే ఇం

కవుడు జిజ్ఞాసువుమానసము చరచర సూర్య మండలమున కెగబ్రాకి, అందలియద్భుతము లను తనసొమ్ములు గావించుకొని ఆనందిం చును. దినమణి నుద్దేశించి జ్ఞానపిపాసువులు గాయత్రి నేలజపింతురో ఎఱుంగుదురా? ఇట్టి నేస్తముకొఱకు,—ఇట్టి దివ్యానుభవమునకు గాక మఱెందులకు ?

తన పరమాశయమున రవిద్యుతులనుగాం చి, గాయత్రి జపించి నాగేశ్వరరావు భక్తి గీతికల నాలపించినాడు, అంతియకాదు. కట్టెదుటిపొడుపుగొండదెస నాధ్యాత్మికమైన యాత్ర సాగింప దొరకొనినాడు. ఈతని శక్తులన్నియు నీ గమనికయందు కేంద్రీకరింప బడినవి.

తెరువున నడచుచుండ పరిచయము సంపా దించుకొనువారు పల్వు రుందురు. తెరువరి గమ్యస్థాన మెఱిగి, తాముకూడ కొంతనడక సాగించి, తమ కొలందికొలది వానికి తోడు పడువా రుందురు. అమృతాంజనము వీరి వర్గములోనిదని వచింతును. ఇది పథికుడైన నాగేశ్వరరావు నాశ్రయించినది. తనచూడ్కి నెదుటి కొండకొననుండి మరల్పక, దీని నాతడు కుఱుగల నుండనిచ్చినాడు. ఇతని ముందంజ నడ్డుకొనక, తా గావింపగలతోడు నిది సలిపెను. అంతియకాదు; ఈతని సంప ర్కముకతన తానుకూడ సముత్కృష్టాశయ ముపై తనదృష్టి నిబద్ధము గావించినది; పెక్కు సంస్థలందును, అశేష ప్రజానీకమందును నాగేశ్వరరావు మానసము వ్రాలినపుడు చెంత నుండి ధనరాసులను సమర్పించినది.

ఈ సంస్థల యంతర్భాగములను పరిశీలిం తుడు. అందు నాగేశ్వరరావు గుండెను చూ తురు. కరుణారసభరితమైన ఈ హృదయ మును భావికాలము ప్రేమాశ్రుధారలచే నభి షేకించును; సహృదయులు కృతజ్ఞతాపూర్వ కముగ దీనికి పుష్పాంజలిని సమర్పింతురు.

మహాపురుషు లందఱును మహితగుణగరి ష్ఠులు కావున నొకే కుటుంబములోనివారె! ఎల్లరు ఉన్నతపీఠస్థలముల నలంకరించినవారె! కాని కుటుంబస్థులు వ్యక్తిగత ప్రజ్ఞగలవారు. కావున నాగేశ్వరరావు చరిత్రము ప్రత్యేక గుణవిశిష్టమని పఠితలు గ్రహించియే యుందురు.

ఇక్కట్టులలో పుట్టిన బటాక్రిష్టపాల్ తన యిచ్ఛాశక్తికతన నతులైశ్వర్య సంపన్నుడు కాగలిగినాడు. కలకత్తా, బారాబజారుభాగమున Bonsfield Lane లోని ఉన్నతవాణిజ్యసంస్థలన్నియు (Firms of Druggists and Chemists) నీతనివే! కాని, దేశోద్ధారకులం దీతనికి చోటుం డెనని తెలుపలేము. ఈశ్వరచంద్రగుప్త నిప్ప చ్ఛరమునబుట్టి, స్వయంకృషివలన నికృష్ట పరిస్థితులను వెనుకకు నెట్టివేసి, జీవితరంగ మున సముత్కృష్టస్థానము నందినాడు. విద్యా సాగరుడని పేర్వడసినాడు. కరుణాసాగరుడై వరలినాడు. రెండువేలరూకలు జీతముబడ యు ప్రధానాధ్యాపకుడయ్యు (Principal, Sanskrit Co'llege, Calcutta) పరార్థ జీవియై బహుళసంస్థలను స్థాపించి* తాను పేద తికమును కవుంగిలించుకొనినాడు. విశేషపరి శోధనమొనరించి వితంతూద్వాహము శాస్త్ర సమ్మతమని తెలిపి, సనాతనధర్మము సను ష్ఠించుపండితుడై, సంఘసంస్కరణమునకై పాటుపడినాడు. వంగీయులందు వీరేశలింగ మై, వంగభారతి నారాధించి పెద్దలకును పిన్నలకును అక్కరైనగ్రంథములను రచించి నాడు. కాని ఈతడు రాజకీయరంగమున ప్రవేశించినాడు కాడు. పవిత్రస్వాతంత్ర్య సమరమున గాలిడి శంఖమును పూరించినాడు కాడు.

ఆర్థిక రాజకీయ సాంఘిక సారస్వతాంగ ణములందు, చెప్పనేల? ఉత్కృష్టమైన ప్రతి క్రియారంగమందు నాగేశ్వరరావు విశేష కృషి సలిపినాడు.

రాజకీయక్షేత్రమున శ్రమించి, స్వీయ సాహిత్యమునెడల ననురాగము జూపనివారు ను, భారతరాజకీయములందే తమ దృక్కు లను కేంద్రీకరించి, స్వీయరాష్ట్రసమస్యలను క్రీగంటనైన జూడనివారును, స్వరాష్ట్రముపై మిక్కిలి మక్కువగలిగి అన్యరాష్ట్రీయులపై కారములను మిరియములను చెరిగిపోసి, పర ద్వేషమును పసరువలె మనసున నూరనిచ్చిన వారును కలరు. స్వజాతికి ప్రణయ-పరిష్వంగ మున ప్రదేశమొసగి పరజాతులదెస వాడిమా ద్కులు నిగుడించి మీసములు మెలిద్రిప్పువా రున్నారు. కర్మధారయసమాసములచే ప్లాటు ఫారములను నింపివెట్టి, వక్తలందు వక్తలై, గృహజీవితములందు తిమ్మన్నలై చిందులు త్రొక్కువారును గలరు. ప్రకటనమునకై, ప్రచారమునకై, పదుగురలో పెద్దమొత్త ములు వచ్చించి, ఒంటిగులైయున్నతజీ ఓచ్ఛగాంధ్రపై, నిర్భాగ్యులపై, నిరు ద్యోగులపై గదలుపూని ఉఱికి, మోకీ గట్టువా రున్నారు. ఒకతావున శాంతి తారకము నుపదేశించి, వేఱొకచోటున హుమ్మని హుంకరించు మహాశయులును పలువు రున్నారు. తలపులకును, చేతలకును నడుమ లోతుగోతులను త్రవ్వి, నడుములు వంచి అందు నక్కియుండువారును గలరు. నీతినియమములకు నీరువదలి, స్వార్థసిద్ధికై వేయినెరవులు రోసి, పెక్కువేసములుదాల్చి, ఎన్నోజిత్తులను, ఎన్నెన్నియో ఎత్తులను వేసి, సమక్షమున నొకతీఱున పరోక్షమున వేఱొకతెఱగున ప్రవర్తించి, అవలీలగ నమ్ము అభాగులను పాడుజేసి, నిర్భాగ్యుల కంట దుమ్ముగొట్టి, నోళ్లుమూసి, తమపర పతి నిలుపుశక్తిమంతులకు రహస్యముగ ప్రణ మిల్లి, ఎంతోపలుకుబడి సంపాదించి తమ చోటును గట్టిగావించుకొని, ధైర్యస్థైర్యము లతో తెరమఱుంగున శ్లాఘ్యక్రియలు సలు పుచు, యవనిక కివ్వల గీతగోవిందము లాల

---

* వీనిలో ముఖ్యమైనది Metropolitan College (39 Sanker Ghose Lane, Calcutta) పదపడి ఇది స్థాపనాచార్యుని పేరున విద్యాసాగరకళాశాలయని పిలువబడు చున్నది. జాతీయభావములపై దీనిపునాదులు వేయబడినవి. ఉద్యోగచ్యుతుడై దుస్థితియం దుండిన సురేంద్రున కిందు విద్యాసాగరుడు నెలవునొసగినాడు. నాలుగేం డ్లీకళాశాలలో విద్యార్థినై యుండుభాగ్యము నా కలవడెను.

పించుచు, తమవిజయమున కలరుచు, నొరుల విజయమునకు మనసున క్రుళ్లుచు, ఈర్ష్యనిలువెలుపు జేసికొని, ప్రముచ్చులయ్యు మునిరూపులై మసలుచు, గుండెలేనివారయ్యు, తెలివిసేటలందు పెద్దలై, అపూర్వపద్ధతుల నవలంబించి, పేరుప్రతిష్ఠలు సంపాదించు కొనువా రీకాలమున నున్నారు.

వీరందఱికి నూఱుయోజనముల దూరమున నాగేశ్వరమనీషి నిలిచెనని అసంఖ్యాకములైన దృష్టాంతములు ఘోషించుచున్నవి.

విశ్వదాతదానపరత్వము హిందువులందే కాదు, ముసల్మానులందును, క్రైస్తవులందును, తక్కుంగలవారియందును ఖండఖండముల మ్రోగినది. అన్యరాష్ట్రములందలి ఆభాగుల నడుమగూడ నీతనియర్థము, అమృతకలశమును చేబూనిన విహంగపతివలెనె వ్రాలినది. కలకత్తాలో సీల్దాదిక్కున మాఱుమూలనున్న హుంగరిమల్ లేన్‌లో నిష్ఠుర దారిద్ర్యముతో బంధులాడు శ్యామసుందరచక్రవర్తిశిరముపై దేశోద్ధారకునిసుందర హల్లకొడుగై యుండెనని ఎందఱో ఎఱుగరేమో! రాజకీయమత సాంఘికసాహిత్యాది రంగములం దేవ్యత్యాసమునుగాంచక, దసరాయుత్సవములందు బడిబాలురకు పప్పుబెల్లములు పంచిపెట్టు అయ్యవారివలె సమ్ముఖమున నిలిచినప్రతివారికిని ఈతడు కాసులను పంచిపెట్టినాడు.

సంఘసంస్కరణాభిలాష యనిన సనాతనధర్మవిముఖత్వ మని ఈత డెన్నడును విశ్వసింపలేదు. ప్రధాన హిందూమత సిద్ధాంతములను పిడికిటబట్టి, వాని నీత డాత్మజీవితమున ప్రవేశపెట్టినాడు. సంస్కరణ కర్తలకును, సనాతన వాదులకును విప్రులకును హరిజనులకును సమముగా దోసిళ్లతో దూకలిచ్చినాడు. కాంగ్రెసువాది * యయ్యు, ఇతర రాజకీయ వాదులయెడల నశ్రాంతము సుహృద్భావమును ప్రకటించినాడు. ఉద్యోగసదోగ్యగముల దెస గన్నెత్తి చూడనివాడయ్యు ఉన్నతోద్యోగులకు సముచిత సన్మానము నొసగినాడు. చేతిపనులలో పాల్గొనుచు, లలితకళల నారాధించువారిలో నొక్కండై, కళాప్రపూర్ణుడైనాడు. (ఒకప్పుడీతడు రంగస్థలములందు ముఖ్యభూమికల ధరించువాడనిరిందుము.) స్వరాజ్యముకొఱకును, స్వరాష్ట్రముకొఱకును కృషి సలిపినాడు. "ఆంధ్రరాష్ట్రము అచిరకాలములోనే సార్థకమగుగాక!" అని యనవరత మాశీర్వదించుచునే యున్నాడు. ఆంధ్రభాషోద్యమమున నాయకశిఖామణియై హిందీప్రచారమునకై పాటుపడుచున్నాడు. ప్రాచీనసాహిత్యమును నవ్యసాహిత్యమును సమదృష్టితో వీక్షించుచున్నాడు. జాతీయత్వ అంతర్జాతీయత్వముల సమన్వయ మెఱిగి, ఆంధ్రత్వపునరుద్ధరణమునకై, సర్వతోముఖ ఆంధ్రాభ్యుదయమునకై తనయైశ్వర్యమును ధారవోయుచున్నాడు. తమచిక్కులను లెక్కచేయక, ఒరుల చిక్కులను దీర్పుటకై మక్కువపడువారు మానవులలో నెందఱుందురు? దిగ్వలయమునకైన హద్దులున్నవి గాని నాగేశ్వరరావుహృదయమునకు హద్దు లేదు అందావంతయైన కల్మషము లేదు. వినీలాకాశ మాతనిగుండెయందు కాపురముచేయుచున్నది. అందుండివెడలు భావధార ఆకాశగంగవంటిదని సహృదయు లెఱుంగుదురు.

సర్వాంశములను ఆధ్యాత్మికదృష్టితో పరిశీలించుట హృదయనైర్మల్యము గలవానికే సాధ్యము. తానొనరించు సర్వకార్యములు ఈశ్వరప్రేరితములని విశ్వసించి, విశ్వేశ్వరు నారాధించు భక్తుడు నాగేశ్వరరావు. "విశ్వపరిణామమునందు వ్యక్తుల ప్రాజాపత్యము నిమిత్తమాత్ర"మని నమ్మ వినయశీలుడు విశ్వదాత.

"Style is the man" కదా! నాగేశ్వరమనీషి రచనలనుండి ఏయొక్కపంక్తినైన దీసి పరిశీలింపుడు. అందీశ్వరప్రశంస ఉండితీఱును. భగవద్గీతకు సంబంధించిన ఉల్లేఖనముండును. మహాత్ములను గుఱించిన ప్రసంగముండును. ఈతనిరచన మీతనిహృదయముయొక్క ప్రతిబింబము.

భగవద్గీతతో దైనికపరిచయము గావించుకొని, ఆదర్శజీవితమును గడపునవసరమున అందుండి వెలుగునుపడయువా రాధునికులలో నెందఱోలేరు. ఈ యల్పసంఖ్యాకులలో రాజకీయవేత్తల నెందఱిని లెక్కింతుము? గీతారహస్యమును వ్రాసిన పండితోత్తముడు లోకమాన్యుడు మొదటివాడు. గాంధిమహాత్ముడు రెండవవాడు. వీరి యుదాత్తదృష్టాంతమును మేలుబంతిని గావించుకొనినవాడు నాగేశ్వరరావు. నిత్యపఠనముకతన భగవద్గీత ఈతని కంఠమున కాపురమున్నది. ఈ మూలనుండి ఆమూలకును, ఆమూలనుండి ఈమూలకును, గ్రంథమందలి ఒక్కయక్కరమునైన విడువక, కడువడిగ ప్రతిశ్లోకమును నేకరుపెట్టజాలుమనీషి నాగేశ్వరరావు. కారాగారమున నున్నపుడు భగవద్గీతకు చక్కనివ్యాఖ్య వ్రాసి పండితలోకము నీతడు తన గంభీరపాండితిలోని కాకర్షించినాడు.

"దేశోద్ధారకుడ"ని ఆంధ్రమహాజనులు పెక్కండ్రనుండి నాగేశ్వరరావును ప్రస్తుతించుచున్నారు. "విశ్వదాత"యని గాంధి ఈతని గీర్తించినాడు. "కళాప్రపూర్ణుడ"ని ఇటీవల నాంధ్రవిశ్వకళాపరిషత్తు ఈతని గొనియాడి, బిరుదుతో సత్కరించినది. సుప్రసిద్ధచిత్రకారుడు చిత్రించిన భావసందీప్తచిత్రపటమును బహిర్గత మొనరించుచు, జయపురాధీశులు విశ్వదాతగుణగణముల నుగ్గడించిరి. విజయవాడలో శిలాప్రతిమను ప్రతిష్ఠించుటకై అచటిమిత్రులు ప్రయత్నించుచున్నారు. Municipal Council విరాళమొసగినది. దీని నిర్ణయమును పాలకు లామోదించిరి. కొంతకాలమునకు మున్నీతనిపేరున మాంబళములో నూతనమార్గ మేర్పడినది. ఈతనిపేరున నొక నాట్యకళామందిరము, ఒక్కపుస్తకభాండాగారము, ఒకవిశ్రాంతిశాల, ఒక క్లబ్ నెలకొనవలెనని కొందఱు మక్కువపడుచున్నారు. వాల్తేరు బెజవాడలలోనే కాక, ముఖ్యముగ నీతనిక్రియాకలాపమునకు కేంద్రస్థానమైన చెన్నపురిలోను, తక్కుంగల ప్రధాన ప్రదేశములందునుగూడ నాగేశ్వరనామాంకితములై, ప్రజాకల్యాణమునకుతోడుపడుసంస్థ లెన్నో వెలయవలెను. ఇట్టివిశ్వతన్న

* కాంగ్రెసు ముదల నాదలగొని సెంట్రలు ఎసెంబ్లీలో ప్రవేశించి, అనారోగ్యము కతననే తనస్థానమునకు రాజీనామా నొసగినాడు.

లెన్నో యితర భారతనగరములందు గావింపబడినవి. దేశోద్ధారకుల శిలావిగ్రహము లీనగరములందు నెలయుచున్నవి. మదరాసున కాంగ్రెసువారియకు లింకను ఈ రీతిసమ్మానము నంది యుండలేదు. నేడు నాగేశ్వరరా వంద జాలకపోవునా?

అనేకసంస్థ లీతనియర్థముపై తమపూల బంధనములను నిర్మించుకొనినవి. ఆంధ్రమూర్తికలో ప్రత్యంగళమందును విశ్వదాతవదాన్యత మూర్తితమైయున్నది. ఆంధ్రపత్రికను, భారతి పత్రికను, ఉత్కృష్టములైన ఉగాదిసంచికలను, విజ్ఞానసర్వస్వమును, ఆంధ్రగ్రంథమాలా సాహిత్యమును తెఱచి చూడుడు. ప్రత్యక్షరమందును దేశోద్ధారకుని హృదయస్పందము వినబడుచుండును. నాగేశ్వరరా వాంధ్రదేశమైనాడు. ఆంధ్రదేశము నాగేశ్వరరావైనది. ఎట్టి యవినాభావసంబంధమో! ఆంధ్రమహాజను లెన్ని తెఱగుల నీమహాపురుషుని గౌరవింతురో? ఈతని నామధేయమున నేసంస్థను నిర్మించినను, అది ఆంధ్రమాతకై నెలకొనిన దేవాలయమే యగునని పాఠకులు గ్రహింతురుగాక!

అంతరంగికోన్నతికై అనవరతము తపించువాడు సాధకుడు. కఠోర నియమములను పాలించువాడే శరీరమును, మానసమును లొంగదీసికొనగలడు. ఇది చిత్తమువచ్చినట్లు చలాయించెనేని కొండొకవడి కొంతసుఖము నిచ్చును. ఈసుఖము సుడిగుండము ప్రక్కగల గట్టువంటిది. గట్టు మిగుల నున్ననైనది. కొంతసేపు సుఖము మనసు నలరించును. ఇందుండి మానవుడు పరక్షణమున జారి, సుడిగుండమున పడుట తథ్యము. ఈ సుడిగుండమే దుఃఖము. సుఖము తాత్కాలికమైనది; దుఃఖమునకు సోదరి. తన పాలబడినవాని నిది అక్కఱచేతి కప్పనమునని ఎఱిగి, సుఖము పొంతపోక ఆత్మ యానందమునే కాంక్షించును. ఇది యనంతమైనది. శాంతిమయమైనది. గట్టులనుగాని, గుండములనుగాని ఎఱుగదు. కలహంసయై, ఆత్మ ఇందు నీదులాడుచు, శాశ్వతమైన హాయి నందును. క్రమసాధనముకతన, ఆత్మశక్తి [illegible]మై, సుఖదుఃఖములను స్వర్గ నరకములను దూరముగ నెట్టివేసిరే తన యాశయమునందును సాధన సమయమున శరీర మానసము లెదుర్కొనును జాడీ; వీనిపరివార మింద్రియ స్తోమము. వీనిబలము సామాన్యమైనది కాదు. బహుళ ప్రలోభములు వీనికి తోడుపడును. ఎదుర్కొనిన కరీంద్రమును, మృగేంద్రుని మచ్చిక జేసికొని వాహనములొనరించుకొని గమ్యస్థానము దెస చనువాడు మహావీరు డంటిని. సాధకుడే మహావీరుడు. కరికంఠీరవ శార్దూలములకంటె నధికమైన క్రౌర్యమును బలమును గలవి ఇంద్రియములు. కాని సుండెయను సుడిలోనున్నవాడు జగదీశుడు. ("అయమాత్మా బ్రహ్మ") ఈతని విస్మరింప మేని ఇతడే ఇంద్రియములను లొంగదీయును. దేవు నొక్కొకపుడు జగద్ధాత్రి యనియు దివ్యశక్తియనియు పిలుతుము. లింగభేద మాతనిపట్ల చెల్లదుకదా! చిత్తరువులందు జగద్ధాత్రిని చూచియుందురు, ఈమె సింహముపై నాసీనయై యుండును. మనుష్యహృదయమందలి ఆత్మ యనుజగద్ధాత్రి ప్రతికూలశక్తియైన సింగమును వశమొనరించుకొనునని గ్రహింపకపోరు. మహాసంయముల యాంతరంగములలోనికి దృష్టిసారింప జాలితిరేని, ఇట్టి చిత్రదృశ్యమును విలోకించి అచ్చెరువొందెదరు. ప్రతికూలశక్తి ఉన్మత్తవేదండమువంటిదనికూడ వచించితిని. బుద్ధునిశత్రువు దేవదత్తు డాసంయమీంద్రునిమీదిపగ దీర్చుకొనుటకై పిచ్చియేనుగు నాతనిపైకి పురికొల్పెను కదా! కరస్పర్శచే తథాగతుడు దానిని మచ్చికగావించినాడు. మారసైన్యమునుగూడ నీతడు నిర్జించెనని చదువుచుందుము. బుద్ధుడు జితేంద్రియుడని దృష్టాంతీకరించుచక్కని కథలివి. క్రమసాధనకతన నాత్మశక్తిని వృద్ధిగావించుకొనువాడే ఇంద్రియములను, శరీరమానసములను చెప్పుచేతలం దుంచుకొనగలడు. ఎత్తుకొండనెక్కు యాత్రికుని గురించి తెలిపితిని. సాధకు డీతడే! ఎక్కుచుండ నొక్కొకపు డీతడు పడును, లేచును. అంగుళమంగుళమందును ఈతని బ్రతిఘటించు ప్రతికూలశక్తులున్నవి. ఈతడుపడినపుడు నవ్వువారు దుర్మతులు. పడినపు డాంతరంగికముగ నీతడు బాధపడిన ట్లూరు లెవ్వరును బాధపడరు. ఈతడు కన్నీరొడ్చిన ట్లొద్దువా రెవ్వరును లేరు. వెంటనే ఈతడు ధృతిని చిక్కబట్టును, సహనమును కవచముగావించుకొనును. నెల్లాచెదరైన శక్తులను గుండెలో కేంద్రీకరించి, ద్విగుణీకృతోత్సాహముతో లేచి, ఎదుటిగుట్టమీదినుండి మీదిగుట్టమీదికి మొగ్గవేయును. సాధకుని మార్గము కడుంగడు క్లిష్టమైయుండునని తెలుపనే తెలిపితిని. ఈర్ష్యయనుడు, క్రౌర్యమనుడు, దుర్విమర్శయనుడు. ఉష్ణవాయువులై ఈతడు తనగమనిక సాగించుచుండ, వీనిమనసును సోకును. కాని, వీని కితడు కదలడు, తలకడు, చలింపడు. తన ఏకాగ్రదృష్టిని తునకలు కానీయడు. కడ కితడు తన గమ్యస్థానమును చేరగలడు. జితేంద్రియుడై, కైలాస శిఖరమున నిలిచి జేగంటను మ్రోగింపగలడు!

ప్రతికూలశక్తి పెద్దదైనకొలది, సాధన మధికమగును. ఆశక్తిలో భేదము లుండును; కావున వేర్వేఱువ్యక్తుల సాధనమున వ్యత్యాసము లుండును. కావుననే సాధకు లందఱు నొకతే తరగతిలోనివారు కారు.

ఆడంబర మెఱుగనిసాధకుడు, ఒరుల కంటబడక సాధన మాచరించుసాధకుడు నాగేశ్వరరావు.

అతులైశ్వర్యము మానవులను సాధారణముగా నీశ్వరసామ్రాజ్యమునుండి బరబర దూరముగ లాగివేయును. వీరుడు ప్రతికూలశక్తిచే నూడిగము చేయించుకొనునంటిని. తన యైశ్వర్యముచే దేశోద్ధారకు డూడిగము చేయించుకొనినాడు.

సాత్త్వికాహారమును మిగులమితముగ గొనుచు, అపుడపుడు దీనినికూడ పరిత్యజించుచు, రక్తమాంసములను, వీనిలో విడియు నింద్రియములను, వీనికి దగ్గఱిచుట్టమైన చిత్తమును ఆత్మయొక్క హుకుమున నీతడు నిలుపుచుండును.

అంతరంగము నేలు మహిషియై, బలసంపన్నయై ఆత్మ, హృత్సింహాసనమున నాసీనయై యుండఁ, గుఱుగల విజయదుందుభులు మ్రోగు

చుండును. తన గుండెకడ తన చెవియొగ్గి తీరవతంసుడు, అంతరంగమందలి మహోత్సవ మిట్టిదని గ్రహించి, పరమానందభరితుడగును. తేతరయింప సోకినపుడు మట్టిగడ్డకూడ బంగారపుముద్దవలె దోచును. గుండెయనుపాలపు కొండనుండి ప్రసరించిన భావమయూఖ మెద్దానిని సోకినను, అది సౌందర్యసందీపితమై తోచును. పూతమనస్కుడై, ఉత్సాహపూరిత హృదయుడైన సాధకుడు నలుదెసలందు రక్తాభపోలుసదాశనే వీక్షించును. నిట్టూర్పులు నిగుడించువానికేకదా ప్రపంచము నిరయకుండమును ప్రత్యక్షము గావించును!

కనుకొలుకులందు సదాశ కాంతిలుచుండ, హృదయమందు ధృతిసహనములును, శాంతితో గూడిన ఆనందోత్సాహములును పంచగంగలై ఆత్మయను అంబదాపున వెలయుచుండ * అంతరంగ గర్భాలయము పవిత్రభావ బంధురమైయుండ, శరీరమున నెందో ఏలకో తలయెత్తిన వెగులును సాధకుడు లక్ష్యముచేయునా?

కొంత కాలమునకుముందు నాగేశ్వరరావు మేనిలో నిట్టివెగులు ప్రవేశించినది. మహాపురుషునిజూచి, దుర్విధి సహింపలేదు కాబోలు! వ్యాధి అసంఖ్యాకుల గుండెలందు ఆందోళనమును పుట్టించినది. దేశమంతయు తొట్రుపడుచున్నది. కాని, ఈసాధకుని హృదయమున నించుకంతైన తొట్రుపాటు పొడసూపలేదు. అనన్యసామాన్య-ఆత్మవిశ్వాస ధైర్య స్థైర్యములతో నీతడు తనదుష్టవ్యాధితో పోరుచున్నాడు. తనవిజయము నిక్కమని,- తనకు విజయము చేకురునని విశ్వసించు స్థితప్రజ్ఞుడీతడు. పదునేనవయేట "భారతి" అడుగిడినంతన, తనకు మిసలగూర్చు పత్రికాపుత్రికయొక్క గత జీవితమును సింహావలోకన మొనరించుచు "ఇటీవల నేను జబ్బుతోనుండగా..." అని "స్వ" సంస్కరణమున దేశోద్ధారకుడు వ్రాసెను. వ్యాధిని నిర్జించితినను అద్భుతమైన ఆత్మవిశ్వాసము ఈతని గుండెలో అమరజ్యోతివలె నెట్లు తేజరిల్లుచున్నదో గ్రహింపుడు. ఆత్మశక్తి పరంజ్యోతియై హృదయ పూజాగృహమున వెలుగుచుండ, నేవ్యాధియైన నెవ్వనిగాని ఏమిచేయగలదు?

ఆత్మశక్తికతన నాయువును పొడిగించుకొనిన సాధకులు మనదేశమున మనియుండిరని ఎఱుంగుదుము. చెప్పనేల? అత్యద్భుతమైన ఈ శక్తికతన దుర్విధిని చిత్తుచేసిన మహావీరులు మననేలలో నుండిరి. ఆర్యనారీ శిరోమణి సావిత్రి సమవర్తిచేతులనుండి పతిప్రాణములను పడయజాలెనని మనసాహిత్యము జలదగంభీర స్వరమున వచించుటలేదా? మృత్యువును దూరముగ తఱుమగొట్టు దివ్యశక్తి యొందు మనుష్యహృదయమున గలదని ఈకథ ఘోషించుచున్నదికదా!

నేడు దేశోద్ధారకుని ఆరోగ్యాభివృద్ధికై దేశవాసులెల్లరు తపసుచేయుచున్నారు. ఎల్లచోటులందు ప్రార్థనలను, సమారాధనలను సలుపుచున్నారు. ప్రార్థనమందలి ప్రభావమును, సద్భావమందలి మహత్త్వమును అనిర్వచనీయములు. కమలాసనునిగద్దెనుండి దింపి, తోడ్కొనివచ్చి, నొసలువ్రాత నుదితరీతిని సవరింపజేయజాలుశక్తి వీనికి గలదని విశ్వసింపుడు. కోటికోటిగుండెలనుండి వెడలు ఉత్తాల భావతరంగములు అసాధ్యములను సాధించునని నమ్ముడు. చూపఱులకన్నులనుండి అశ్రుసలిలము కాల్వలై ప్రవహింప దృగస్థిమాత్రావశిష్టుడై నిమీలితనేత్రుడై "స్వధర్మనిర్వహణమునందలి పరమార్థమును" మననము గావించుకొనుచు ధ్యానపథమున పరమాత్మను నిలిపి, శాంతమూర్తియై పవ్వళించియున్న దేశోద్ధారకుని, విశ్వదాతను, కళాప్రపూర్ణుని, పరార్థజీవిని, దేశహితము నభిలషించిరైన, మాలి, క్రుంగవారి సర్వతోముఖసముద్ధరణమును వాంఛించిరైన, అసంఖ్యాకులైన నిర్భాగ్యుల బ్రదుకుల వీక్షించిరైన, అభాగినియైన ఆంధ్రమాత భావికల్యాణమును కాంక్షించిరైన దీనరక్షకుడు దీర్ఘాయురారోగ్యోపేతుని గావించుగాక!

---

* కుంభి, తులసి, భోగావతి, కాసారి, సరస్వతి యనునదు లైదు కలియుటచే పంచగంగక్షేత్ర మేర్పడినది. ఈ క్షేత్ర తీరమందే కొల్హాపురము విలసిల్లుచున్నది. అంబాలయ మిందు వెలయుచున్నది. ఈ యాలయాంతర్భాగము చక్కని చెంపిపనితో నొప్పుచుండునని యాత్రికు లెఱుగుదురు. పైన నుల్లేఖింపబడిన అలంకారమునకు తరవాది ఈ క్షేత్రమే!



సంగము

గుఱ్ఱము వేంకట సుబ్రహ్మణ్యము

పంజరమునఁ గీరమువలెఁ బట్టణమునఁ
బ్రకృతిస్వాతంత్ర్యసమ్మోద పరవిహార
మెల్ల స్మర్తవ్య మౌగాథ యేయన బహు
వర్షములు పుచ్చుచున్న నాహర్ష మేమ
నన్వలె నొకనాఁడు వెడలినం, బరంగు
నుదయకిరణావరణమున నుర్వి క్రొత్త
కోడలట్లు తళ్కొత్తఁగఁ గూర్మిపేర్మి.

యోజనశతంబు నన లేదు వ్యోమరథ్య,
క్షేత్రపావిత్ర్యసంకీర్తి చెవులు సోకి
గాదు, భూరితరాద్భుతకలన గాదు;
కానిదారి యొకింత సాగంగ నెదురఁ
దోచినయపూర్వరమణీయతాచితాగ
నగజలాశయమయదృశ్యనై జగరిమ
నను వశీకరించుకొనె క్షణంబులోన.

దట్టమై పచ్చనై చెట్లు పుట్ట లద్రి
పార్శ్వముల నావరించె సంహత్సమేత
యాస్థలీదేవత స్తనంబు లంటి బహుళ
వళుల రాజిలు పయ్యెదవల్వ పగిది.

కొలకొలనికూజనంబులు కొమరు మీఱ
స్వచ్ఛవర్ణచ్ఛదములైన జలవిహంగ
ములు గుములుగూడి పైఁబయిం బొలయుచుం
మందమందసమీర సంస్పందనముల [డ,
వీచికామాలికలు భానువిహితకాంతి
భువనపావన ప్రవీణాహిమార్ధరత్న
విస్ఫుటోద్యత్ప్రభాజాలవేష మొంద,
నందగించెఁ గొలంకు లుపాంతమందు.

పఱపు నొఱపు గలిగిన శాద్వలములందు
నీడ లెండలు దోబూచు లాడుకొనఁగ
నాలగొట్టెలమందలు నంతనంత
మేసి మేయుచుఁ దఱితీపి ఘాసరాశి
స్వైరము చరింపుచుండె నిర్భయామెసంగ.

ఆవల వరిమళ్లలోఁ బైరు నయ్యవసర
మునఁ గృషిఫలోన్ముఖరుచిరతను వహించి
వెన్నుసూపెను మాలాలివిధము దోఁప.

దారి మెలిక దీఱి మఱికొంత జనునంత
పుష్కలాంబుపూరములు, ప్రభూతభూతి
మూలము, లమోఘపుణ్యానుకూలకూల
ములు, విషయజీవనాశము, లలఘునదులు
దర్శనీయము లయ్యెఁ దత్సంగమమున.

అచట నార్ద్రాంతరార్యులు ప్రచురభక్తి
నెప్పుడు ప్రతిష్ఠచేసిరో యేమొ, గాంగ
వల్లభుని యాలయము సేవ్య ముల్లసిల్లు
నిత్యపూజాదికైంకర్యనిరతి గలిగి
డీలువడియు మతంబు పైప్రాలి వయసు.

నిస్తులవినోదవిజ్ఞాననిలయ మైన
యాస్థలం బవలోకించు చాస్థతోడ
నెంతసేపైన నుండఁదలంతుఁగాని
కాలచాంచల్య మట్లరికట్టలేమి
వీడ్కొనకతప్పమి నెఱింగి వీక్ష్యమాణ
మఖిల మంతర్ముఖావలోకార్పణం బొ
నర్చి, యిలువచ్చి, వెలిబుచ్చినాడ నిట్లు.

ఎరువులు

భారతదేశంవారికి ప్రధానమయినవృత్తి వ్యవసాయం. వ్యవసాయంవల్ల ఎక్కువఫలం పొందడానికి పొలం సారవంతంగా ఉండవలెను. పొలం సారవంతంగా ఉండాలంటే ఎరువు ఎక్కువగా పోయవలెను. ఎరువుపోయకపోతే పొలం నానాటికి సారహీనమయి పోతుంది. దాంట్లో సగమేకాదు, నాలుగోవంతేకాదు అసలేమీకూడ పంట లేకుండ పోతుంది. ఇదే ఇప్పటిపెద్దసమస్య.



పశువులపెంటను గోతులలో పదిలపరుస్తున్నారు

మనదేశంలోవారికి సహజంగా దొరికే ఎరువుపదార్థాలను సేకరించి దాచుకోవడానికి తెలియదు. ఏదో పోయినవల్లాపోగా నిలవచేసిన పశువులు వగయిరాల పెంటతో, ఆకలములతో పొలానికి సత్తువనిక్కిస్తూఉంటారు. అది చాలనందువల్ల శ్రమకు తగినంతఫలాన్ని కర్షకులు పంటలోపొందడంలేదు. ఎరువులో సారాన్నే కాకుండా, పొలంలోసహజంగానీటికాలంలో చేరుకునేసారాన్ని కూడా పైరు ఏటాపీల్చేస్తుంది. మళ్లా ఎక్కువగా ఎరువుపోస్తేనేకాని పైరు చక్కగా పండదు. ఎక్కువగా ఎరువును సేకరించుకోవడానికి మనవారు ప్రయత్నం చేయరు. ఇదిస్థితి. ఇంతేకాకుండా దొడ్లలో చేరేపశువుల పేడను పిడకలక్రింద రూపొందించి గృహకృత్యాలలో కాల్చివేస్తూఉంటారు. ఏటా ఇట్లా కాలిపోయేది కోట్లకొలది టన్నులవుతుంది. పిడకలుకాలగా మిగిలిపోయిన మంచియెరువనిమనకర్షకులనుకొంటూ ఉంటారు. అది పొరపాటు. కాల్చడంవల్ల దానిలో నత్రజని, సేంద్రియపదార్థము- ముఖ్యమయినవి రెండూ-నశించిపోతవి.

వ్యవసాయదారుడు పశువుల ఎరువును ఈ విధంగా కాల్చి పాడుచేసుకొని చాలనష్టపడి పోతున్నాడు. మనదేశంలో అనాదిగా ప్రసిద్ధమయింది పశువులయెరువు. అది సులువుగా దొరుకుతుంది; శ్రేష్ఠమయిందికూడ; అవసరానికి ఒదిగేదన్నీ. అదయినా, మన వ్యవసాయానికి కావలసినంత దొరకడంలేదు. దాన్ని సేకరించి దాచుకొని ఉపయోగించుకోవడం తెలియనందువల్ల దానిలో చాలపాలు వ్యర్థమయి పోతూఉంది.

సాధారణంగా పశువులపెంటను పశువులపాకలవద్ద, ఇండ్లసమీపాన దిబ్బలుగా పోస్తూ ఉంటారు. ఎండకుఎండుతూ, వానకుతడుస్తూ ఉండడంవల్ల ఆదిబ్బలలో సారం చాలభాగం నశించిపోతుంది. కొంచెము ప్రయత్నంచేసి జాగ్రత్తగా దాచుకుంటే ఎరువు ఎంతో సారవంతంగా ఉంటుంది... వ్యవసాయ శాఖవారు దీనికి కొన్నిఉపాయాలు కనుక్కొని వాడుకలోకి తెచ్చిఉన్నారు. అందులో రెండు మంచివి.



పశువులశాలలో తుక్కు-చొప్ప పరచి దానిపైని కట్టివేయబడిన పశువులు



దున్ని వేయబడుచున్న జనుముపైరు. ఇది మట్టిలో చివికి పొలానికి మంచి బలాన్ని ఇస్తుంది

పశువుల రొచ్చులో ముఖ్యమయింది వాటిమూత్రం. పైరుకు మంచిపుష్టిని కలిగించేశక్తి దానిలో ఉంది. మనదేశంలో మూత్రాన్ని జాగ్రత్తపెట్టే కర్షకులు అరుదు. అందువల్ల ఎరువులో అమూల్యమయిన పదార్థం వ్యర్థంగా పోతూంది.

పశువుల మూత్రాన్ని పేడతోపాటు నిలవ చేసుకోవడానికి సులువయినదీ, వ్యయంలేనిదీ ఒకపద్ధతి: పశువులశాలలో నేల చుట్టుపట్ల కంటె రెండడుగులు లోతుగా ఒకేమట్టంగా ఉండచేసి, దానిలో తుక్కుచెత్త, చొప్ప మొదలయిన వాటిని పరిచిపెట్టవలెను. పశువులు దానిమీద పరుండి, మూత్రాదులను విసర్జిస్తవి. ఆపెంటలోనే ఇమిడి మూత్రసారం నిలువఅవుతుంది. ప్రతిదినమూ కొత్త చెత్త దానిమీద పరుస్తూ ఉండవలెను. ఈ విధంగా పల్లము నిండినతోడనే ఆపెంటను తీసి వేరే గోతుల్లోపోసి పదిలపరచవలెను. ఇట్లా చేయడంవల్ల కారమూ సారమూ కలిగిన మంచిఎరువు తయారవుతుంది. కాని దీనికొక ఇబ్బంది ఉంది. ప్రతిదినమూ పశువులకు పడక పరచడానికి కావలసినచెత్త, చొప్ప దొరకడం కష్టం. పడకపర్చకపోతే పశువులకు మురికిపట్టి పోతుంది; రోగాలూ తగులుకొంటవి. అడవులనుంచి ఏ ఆకులాలో తెచ్చి పరచవచ్చునంటే అది కొన్నిచోట్ల దొరకడం సాధ్యపడదు. అందువల్ల పశువులశాలలో ఒక మూల తవ్వినగోతిలో మూత్రాన్ని సేకరించిపెట్టడం ఉచితం. మూత్రం ఇంకిపోకుండా గోతి లోపలిపైసంతా గట్టిగాను, శాలలో నేల చదునుగాను ఉండవలెను. మూత్రం గోతిలోకి వచ్చేటట్లు ఒక కాలవమాత్రం తవ్విఉంచవలెను.

పశువులపెంటను సేకరించడం ఎంత ముఖ్యమో అంతకంటె ముఖ్యం దాన్ని భద్రపరచడం. ఎక్కడపడితే అక్కడ పోసిపెట్టకూడదు. అందువల్ల దానిలో సారమే కాకుండా, ఆ చుట్టుపట్ల ఉండే ప్రాణికోటి ఆరోగ్యంసహితమూ పాడయిపోతుంది. అందుచేత ఆపెంటను గోతుల్లో పోసి కప్పిపెట్టవలెను. అట్లా చేస్తే ఎరువులో సారమూ పోదు; చుట్టుపట్ల ప్రాణుల ఆరోగ్యమూ చెడదు.

మెరకప్రదేశంగా చూచి, మన ఇష్టంవచ్చినంతవెడలుపు పొడుగులతో మూడునాలుగడుగులలోతు గోతులుతవ్వి వాటిలోపైపున, నీరింకకుండ రేగటిమట్టిని మెత్తవలెను. ఏమాత్రమయినాసరే ఆగోతులమీద కప్పుఉండడం మంచిది. పశువులశాలలో నిండినపెంటను తెచ్చి గోతిలో పోసి నింపి మీదను, పాడిమట్టితోకాని పండుమట్టితోకాని నాలుగు అంగుళములమందమున కప్పిపెట్టవలెను. గోతిలోపదార్థమంతా త్వరలోచివికి మంచిఎరువు తయారవుతుంది.



జనుమువగైరా పైరు మట్టిలో చక్కగా కలిసిపోవడానికి రెండుమూడు మారులు దున్నవలెను

ఈ పద్ధతిని, ఇంకకొంచెము శ్రమా, శ్రద్ధా పుచ్చుకుంటే, ఎండిపోయిన ఆకులూ అలములూ కొత్త చెదారమూ మొదలయినవాటినికూడ చక్కనియెరువుకింద తయారుచేసుకోవచ్చును. పశువులయెరువు చాలనిచోట్ల దీనిఉపయోగం యెక్కువ. గోతిలో మొదట ముక్కాలము పరుస్తున్న ఆకలనులుపోసి, దానిపయిని పశువులపెంటను, తరువాత మళ్లా ఆకలను



పాలూరు (దక్షిణకాద)లో దొరతనంవారి సాగుబడి పొలంలో దున్నడానికి వాడబడే కొత్తరకం నాగళ్లు

లను, ఆవలపెంటను ఇట్లా క్రమంగా గొయ్యి నిండేవరకు పోసి, గోతిలోకి కొంచెం నీరు పెట్టి, పైనచెప్పినమాదిరిగా మంటితో కప్పిపెట్టవలెను. నెలకొకమారు గోతిలోనిపెంటను పంగలతో తిరగవేస్తూ ఉండవలెను. కొన్నాళ్లకు ఆకలాలంతా కుళ్లి చక్కని యెరువవుతుంది.

దక్షిణభారతంలో వరిసాగు యెక్కువ. దానికి ఎరువు అధికంగా కావాలి. పచ్చిఆకు ఎరువు అందుకు యెక్కువగా తగింది. కర్షకులు చుట్టుపట్ల అడవులలోనుంచి పచ్చి ఆకు కోసి తెచ్చి పొలానికివేసి సారం యెక్కించుకొంటున్నారు. కొన్ని కారణాలచేత ఇట్లా చేయడం మంచిదికాదు. ఆకుకోసం పడేశ్రమ అధికం; ఫలంఅల్పం. అడవికిపోయి, అదీయిదీ అనకుండా అన్ని చెట్ల ఆకును కోసివేయడంలో చెట్లన్నీ మొలకలలోనే రూపుమాసిపోతవి. అందులో కొన్నిచెట్లు పెద్దపెద్దమానులుగా పెరిగితే గ్రామస్థులకు ఎన్నో ఇతరవిధాల ఉపయోగపడేవి ఉంటవి.

ఇంక పచ్చిఆకుయెరువును సమకూర్చుకోవడం యెలాగంటే పొలంలోనే కొన్ని మొక్కలను పెంచి, పూతపరువునకు వచ్చిన వెంటనే దున్ని వాటిని మంటిలో కలిపివేయడం. ఇందుకు పనికివచ్చేవి జనుము, నీలివెంపలి, మొదలయినవి. జనుము విత్తిన రెండు నెలల్లో పెరిగి పరువుకు వస్తుంది. నీలి నాలు గయిదు నెలలకుగాని పెరిగి పరువుకు రాదు. వరి కోయడానికి ౧౫ రోజులుముందు ఈ విత్తులు చల్లి రెండుమూడు మారులు పొలానికి నీరు పెట్టవలెను. ఎకరానికి పా. ౨౫ మొదలు 30 వరకు విత్తవలెను. ఊటికాలం ఎక్కువయినచోట్ల నీలీ, తక్కువయినచోట్ల జనుమూ పైరుచేయవచ్చును. పరువున దున్ని మంటిలో కలిపిన మొక్కలు పొలంలో చివికిపోవడం వల్ల వాటి సారమంతా పొలానికి తిన్నగా పట్టి మంచిబలాన్ని ఇస్తుంది.

దంపిపంటకు పొలానికి ఎరువు ఎంత ముఖ్యమయిందో పంపు దుక్కికూడ అంత ముఖ్యమయిందే. మనదేశంలో కర్షకసామాన్యంగా ఉపయోగించే నాగళ్లతో కాలవల్లాగ చాళ్లు పడుతవేకాని చాళ్లనడిమిగడ్డ కదిలి నేల మెత్తవుపడదు. అలాటి నాగళ్లతో ఎన్నిమార్లు దున్నినా సరిగా దుక్కిపడదు. రైతుశ్రమఅంతా వ్యర్థమయిపోతుంది. ప్రకృతంలో మంచిమంచి నాగళ్లు మూడురూపాయల దగ్గరనుంచి అమ్మకానికి దొరుకుతున్నవి. పెద్ద,చిన్న దుక్కిటెడ్లకు సరిపోయే సైజులో కూడ దొరుకుతవి. వ్యవసాయ శాఖవారు, అలాటిపనిముట్లను కొనుక్కోవడానికి అప్పుకూడ ఇస్తున్నారు. రైతులు వాడుకలోఉండే కర్రనాగళ్లనమాని, ఈనాగళ్లను వాడుకొంటేనేకాని వ్యవసాయం అభివృద్ధిలోకి రాజాలదు. పండుదుక్కి, దంపిఎరువు కలిస్తే, సేద్యంలో పొలం బంగారు పండుతుంది; రైతును నేడు పీడిస్తూవుండే దారిద్ర్యం పటాపంచలవుతుంది.

'వాసర'

విమర్శనము

చీనా జపాను ప్రళయము

[క్రౌను ౧/౮ సైజు; ౧౧౫ పేజీలు; వెల ౬ అణాలు. గ్రంథకర్త: గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ప్రకాశకులు: నమ్మాళ్వార్స్, తపాలుపెట్టె ౨౫౧. మదరాసు.]

ఈ గ్రంథం నమ్మాళ్వార్స్‌వారి రాజకీయ శాఖకు సంబంధించిన రెండోది. చీనా జపానులమధ్య నేడు ప్రవర్తిల్లినసంఘర్షణ పోను పోను ప్రపంచమహాయుద్ధంగా మారేసూచనలు అగుపడుతున్నయి. వ్యవహారికంగా యీనాటి చీనాజపాను పోరాటానికి హేతువులు కారణాల్ని మనం గ్రహించుకున్నప్పటికి అంతర్యంగామట్టుకు జపానువారి దురాశతనానికి హేతుభూతమైనంత సామ్రాజ్యవిస్తీర్ణానికి సంబంధించిన దురాశతప్ప వేరేకాదు. ఈ ప్రళయ మింకా యెంతకాలం నడుస్తుందో చెప్పటానికి సాధ్యముకావటంలేదు. త్వరలో సమసిపోయే సూచనలుకూడ యేమాత్రం కానరాకున్నవి. చీనాజపాను సమరగాథను హరిసర్వోత్తమరావుగారివంటి విజ్ఞానులు యిప్పట్లో గదించటం సముచితం.

సర్వోత్తమరావుగారు ఆంధ్రులకు చిరపరిచితులు. రాజకీయ విషయాలలో ప్రవేశించి ప్రథమంగా కారాగృహ ప్రవేశంచేసిన ప్రథమాంధ్రవీరుడు. ప్రపంచ చరిత్రము సంపూర్ణ స్వరాజ్యము, హైందవ స్వరాజ్యము, నీతి ధర్మము మొదలైన గ్రంథాలను రచించినవిజ్ఞానధనులు.

“చీనాజపాను ప్రళయము” అనబడే యీ నూతన రచన చీనారాజ్య స్వరూపము, చీనా పూర్వచరిత్ర, విదేశ సంబంధము, పరదేశజుల హక్కులు, జపానుదేశ చరిత్ర, బలిదానము, జపాను సామ్రాజ్యతత్వ విజృంభణము, దోపిడినీతి, అమెరికా భయములు, చీనాప్రజా సత్తాకనాయకులు, షియాంగ్-కై-షేక్, ఇంగ్లాండు జపానులకు యుద్ధము సంభవమా, ముగింపు మొదలైన ౧౬ అధ్యాయాలలో చీనాను ఆధారముచేసికొని ఆసియాలోను పసిఫిక్కు మహాసముద్రంలోను తమ తమ పలుకుబడిని నిలుపుకొనటానికి జపాను, బ్రిటను, అమెరికా, ఫ్రాంసు, రష్యా మొదలైన రాష్ట్రాలు జరుపునాటక సంవిధానాన్ని వివరించారు. శైలి సులభం. అంతర్జాతీయ విషయాల్ని దేశభాషల్లో ప్రతివానికి అర్థమయ్యే ఫక్కిని వ్రాయటానికి మంచిపరిజ్ఞానము, విషయగ్రాహకశక్తి, మృదువైన శైలి అవసరం. హరిసర్వోత్తమరావుగారి వద్దగ యివన్నీ అమరివున్నవి. —వ. కు.

తిలోత్తమ - పాపయ్యశర్మ

[క్రౌను ౧/౮ సైజు ; ౬౦ పేజీలు; వెల ౬ అణాలు. కర్త్రి: పులవర్తి కమలావతీదేవిగారు. ప్రకాశకులు: నమ్మాళ్వార్స్, తపాలుపెట్టె ౨౫౧ మద్రాసు.]

ఇది నమ్మాళ్వార్స్‌వారి సాహిత్య శాఖకు సంబంధించిన రెండో ప్రచురణము. గ్రంథనామం చెవినిపడే పఠటంతోటే శారాశశాంక విజయంమాదిరి తిలోత్తమ, పాపయ్యశర్మలకు సంబంధించిన ప్రణయగాథేమోనని స్ఫురిస్తోంది. కాని అది కాదు. ఈ గ్రంథంలో రెండురచనలు చేర్చబడినవి. ఒకటి తిలోత్తమ. (౪౩ పేజీలు). రెండవది పాపయ్యశర్మ (౨౫ పేజీలు.) తిలోత్తమ - పాపయ్యశర్మ ప్రత్యేకరచనలు.

తిలోత్తమ

ఇది ఔరంగజేబుకాలంనాటి గాథ. గోలకొండ తానీషా కొలువులో ఉద్యోగి అయిన మాధవశర్మ కుమార్తె తిలోత్తమ. ఈమె అసమాన సౌందర్యవతి అని ఔరంగజేబుకు తెలిసి యెలాగైనా ఆమెను లోబరచుకోవాలె నని అనేకపాట్లు పడ్డాడు. ఆమెను చెరబెట్టి తెప్పించుకున్నాడు. కాని పొందలేక పోయినాడు. ఈపాట్లలో అనవసరంగా గోలకొండ మీదకు దండెత్తి యుద్ధానికి కారకుడైనాడు.

మధ్యయుగంనాటి చరిత్రను పరిశీలిస్తే యిట్టిగాథలు సవాలక్ష. స్త్రీజాతి, మానవుల్లో నీచమైన కాముకప్రవృత్తి, సామ్రాజ్యవిస్తీర్ణమనేదురాశ లేకపోతే మనభారతదేశ చరిత్ర నేడున్నంత అధోగతిలో వుండదు.

* * *

పాపయ్యశర్మ

ఇది ఈస్టిండియాకంపెనీ, హైదరాలీ నవాబులకాలంనాటికథ. హైదరాలీకొలువులో పూర్ణయ్యపంతులు ప్రధానామాత్యుడు. రెండోమంత్రి పాపయ్యశర్మ. ఇతని కెలాగైనా మైసూరురాజ్యానికి దేలికకావలెనని దుర్బుద్ధి పుట్టింది. దీనికొరకు పాపయ్యకు తోచినఉపాయం ఒక్కటే. ఈస్టిండియాకు ఒకకోటను సప్లయిచేయటం. యీమెను యింగ్లాండునుంచి కప్పముగా తెప్పించినాతనికి బెంగుళూరు గవర్నరుపదవి, తనకు ప్రతిఫలంగా మైసూరురాజ్యం ఒప్పగించి చెయ్యటం. హైదరాలీ యీపాపయ్యను మదరాసులోని యీస్టిండియాకంపెనీవారి వద్దర కేదో రాయబారానికి పంపుతే ఆయనచేసుకువచ్చిన ఘనకార్యం స్వార్థలాభంకొరకు గూఢచారులసహాయంవల్ల పాపయ్య కుట్రనంతా హైదరాలీ తెలిసికొని ఆతని ప్రయత్నాలన్నీ విఫలం చేయటమేకాకుండా ఫిరంగులయెదుటనిలువబెట్టి కాల్పించివేశాడు.

* * *

తిలోత్తమ- పాపయ్యశర్మల కథలు రెండును కామినీ కాంచనముల మీదిగల దురాశాఫలితాల్ని స్పష్టపరుస్తున్నయి. తిలోత్తమ కంటె పాపయ్యశర్మ రచన బాగున్నది. వస్తువు, రచన యింపుగ నున్నది.

అయితే పుస్తకంనిండా అచ్చు తప్పులు విశేషం. గ్రంథముద్రణం ఆకర్షణీయంగా వుండేట్టు చూడుకోవడం మాత్రమే గాక అచ్చుతప్పులు దొరలకుండా కూడ నమ్మాళ్వార్స్ శ్రద్ధచూపటంఅవసరసం. —వ. కు.

త్రిలోచన కవిరాజు

[క్రౌను ౧/౮ సైజు; ౧౪౦ పేజీలు; వెల ౧౨ అణాలు. కర్త: చక్రపాణి (అనువాదకుడు)]

స్వర్గీయ రవీంద్రనాథ మైత్రగారు బెంగాలీలో రచించిన ఆరుకథల అనువాదమే "త్రిలోచన కవిరాజు" లోనివస్తువు. మైత్ర ప్రతిభావంతుడు. నవలలు, నాటకాలు, చిన్న కథలు విశేషంగా వ్రాశాడు. సాహిత్యకారుడికి కావలసిన పరికరాలన్నీ అంటే- ప్రకృతి పరిచయం, సాధారణ జన సంస్కారాభిలాష, గ్రామ జీవితం, నిరాడంబరత మున్నగునవన్నీ అలవడివున్నవి. వీరికథల్లో అనాజ ఘట్టాలుండక వాస్తవిక ప్రపంచానికి ప్రతిబింబ మాత్రంగా వుంటయి. "త్రిలోచన కవిరాజు" "వల్లువ" అనేకథలు చదివితే మన విశ్వనాథ కవిరాజు, మునిమాణిక్యం స్ఫురణకు వస్తారు. రవీంద్రుని "వల్లువ"కు మాణిక్యంగారి "ఎంగా—నాన" ఒకేరకంగా వుంటవి.

మూలగ్రంథంలోని త్రిలోచన కవిరాజు, ఆల్ట్రార్ ట్రాజెడీ, సాధ్వి, వల్లువ, సంస్కారి, అభిరుచిలేని అనే ఆరుకథలు చేర్చబడి తెనాలి యువ కార్యాలయానుబంధంగా ప్రకటింపబడింది. అనువాదానికి కొంచెం పాలిష్ అవసరం.

ఒకరోజున మంజరి బేచారాం బాబు వద్దకు వచ్చి అన్నది—"ఈసారికూడా నేను పరీక్షకు కూర్చోలేను."

బేచారాంబాబు సంకుచితుడై అన్నాడు —"ఏవిధంగానన్నా కూర్చుంటానికి వీలుండదేమో చూడమ్మా!

మంజరి వ్రేళ్లకనుపులు లెఖ్ఖవేసి అన్నది —"ఎట్లానూ వల్లకాదు!"

'అన్నది, అన్నాడు' అనే పదాలతో ముందుగా పాఠకునికి పరిచయం చేస్తూ రావటం కొంచెం విసుగునలగా వుంటుంది. ఇట్టి చిన్ని లోపాల్ని ముందురచనల్లో సవరించుకొనగలిగితే చక్రపాణిగారి వ్రాతలు ప్రజాదరాన్ని పొందకపోవు. —వ. కు.

ఆధారములు

[గ్రంథకర్త:— జనస్వామి కోదండ రామశాస్త్రి. రేపల్లె. వెల ౦-౬-౦]

ఇది చిన్నకథలసంపుటి. గ్రంథకర్తయే దీనిని రెండుభాగాలు విభజించారు. రెండో భాగంలోవి కార్మికకథలన్నారు. చదివి చూస్తే, యీకథలను రెండుభాగాలుగా విభజించవలసిన అవసరమూ, రెండోభాగానికి కార్మికకథలని పేరుపెట్టవలసిన అవసరమూ యేమీ కనిపించడంలేదు. కథలన్నీ ఒక్క తీరుగానే వున్నాయి.

కథానిర్మాణంలో ప్రత్యేకతగాని, పాత్రపోషణలో నేర్పుకాని ఏకథలోనూ కనిపించడంలేదు. కొన్నికథలు చాలా అస్వాభావికంగాకూడా వున్నాయి.

అయితే, రచనాధోరణిమూస్తే, యీకథకుడు భాషను సంపాదించుకొని, తను వుపయోగించే ప్రతిమాటకూ అర్థం తెలుసుకొని, ఎక్కువగా యితరకథలను చదివి కథానిర్మాణాన్ని బాగానేర్చుకున్నట్లయితే, మంచికథలనే వ్రాయగలడనే అభిప్రాయం కలుగుతోంది. —క. స.

వివిధ మంగళహారతులు
(స్వరసహితము)

[వేదుమూరి గంగాధరంగారిచే వ్రాయబడినది. పబ్లిషర్ కొండపల్లి వీరవెంకయ్య, శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి. వెల ౦-౧౨-౦.]

ఉభయగోదావరిజిల్లాలయందు పెక్కు గ్రామములు తిరిగి, అనేకులను దర్శించి, గంగాధరంగారు చాల పాటలను సంపాదించి వీని నిచ్చినవారి పేరులను, పాటల వివరములను దెలుపుచు అన్నిటిని గ్రంథస్థము గావించిరి. ఆంధ్రుల మతవిశ్వాసములును, సాంఘిక జీవితాంశములును ఇట్టి పాటలందు చక్కగ ప్రతిఫలించుచుండును. హిందూమానసము సహజముగ తాత్త్వికసంపద గలదని స్పష్టము చేయు భావము లెన్నో ఈపాటలం దున్నవి.

సాధారణ దైనికజీవితమున మన దేశవాసులు వాడు మాటలందుగూడ నిట్టిభావసామగ్రి యుండునని ఈపాటలు విశదము చేయుచున్నవి. చూడుడు:

"ఆకాశంబున యేకరూపమై
చేకొని నిలచెద భామా
నీచెంత నుందునే భామా."
"అండపిండబ్రహ్మాండం బెల్లను
నిండియుందునే బాలా......"

సాంఘిక జీవితమున వెనుకటినుండి నేటి వఱకు జరిగిన మార్పు లెట్టివో పాతపాటలను నేటిపాటలను పరిశీలించినపుడు తెల్లమగును. ఈ క్రిందివాక్కులు పరిహాసపూరితములే యయ్యు కొన్ని కఠోరసత్యములను మన దురాచారములను దెలుపునవియై యున్నవి.

ప. ఇదేమి చిత్రమో యీ పెండ్లివారలు
యింతెంత మాయ జేసేరు. ఇ.

అ. ఇట్టివార లనియోగునగక పట్టె నిక్కమిమా. ఇ.
పెళ్లికొడుకు మామలకు వెళ్లిన
పిన్నవాన్ని జూపించేరు
పెళ్లియయిన వెనుక జూడ
పెద్దపిద్ద మీసాలయ్యా. ఇ.

ఇల్లు జూచునప్పుడు
యిరుగు మేడ జూపించారు
అంతయయిన వెనుకజూచిన
అద్దియిల్లయా. ఇ.
కంచికాసులు పెడతామని
కబుర్లెన్నో చెప్పినారు
వంటిపుస్తె మామిడాకు
అంటగట్టారు. ఇ.
అప్పులు రావలసినవని,
గొప్పరీతితో జెప్పినారు
అప్పులో మునిగియిప్పుడు
తిప్పలు పడతారు. ఇ.

కొన్ని పాటలందు హృదయము నాకర్షించు కవిత్వము కలదు "ముత్యాల వాన గురిసె ముదితా మీవదినతడిసె" మున్నగు మాటలను జూడుడు.

ఈ పాటలందు క్లిష్ట సంస్కృతపదములు కానరావు. తెలుగురూపుజూపు తేటమాటలే ఇందుగలవు. కావున తలగోకికొనక, మెదడును మొట్టికొనక పామరులు సయితము వీని యందలి భావమును గ్రహింపగలరు. యతు

గానములు మున్నగునవియును, నివియును పవిత్రమైన పల్లెసీమలను గీర్తించునవి. పల్లెలందుమసలి క్రమపడి వీనిని సంగ్రహించుటను పాఠకలోకమున కందించు గంగాధరంగారు వందనీయులు. —జో. స.

జవాహర్లాలు వ్యాసములు
(కొన్ని ఉపన్యాసములు సహా)

[గ్రంథకర్త: శ్రీ కోమాండూరి శఠకోపాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్. కాకినాడ, పుటలు, ౧౭౮. వెల ౬ అణాలు. గ్లేజుపేపరు ౮ అణాలు.]

కాంగ్రెసు పుట్టినప్పుడు రాజకీయములు విశేషముగ విద్యాధికుల గోష్ఠియందే ఇమిడియుండెను. బర్కు, ఫాక్సు, పిట్, షెరిడన్, గ్లేడ్‌స్టన్ మున్నగు ఆంగ్లరాజకీయవేత్తలు మన పెద్దలకు అంతరంగికముగ నాచార్యులైరి. సురేంద్రనాథ్ లాల్, మోహనఘోష్, చంద్రపాల్ మున్నగువారు గ్లేడ్‌స్టన్ ప్రభృతులవలె మహావక్తలైరి. నాటిరాజకీయములు సురుగంభీరమైన వక్తృత్వములకును, గిబ్బన్ మున్నగువారి రచనలతో నెకసక్కెములు సలుపజాలు వ్రాతలకును సంబంధించినవి. అవి యాంగ్లభాషనుండి, నగరవీథులనుండి కదలిపోలేదు.

గాంధియుగమున రాజకీయములందు సంపూర్ణమైనమార్పు పొడసూపినది. ఇవి పట్టణములనుండి కదలి పల్లెలందు ప్రవేశించినవి; ఆంగ్లమునుండి జారి మాతృభాషల జొచ్చినవి. ఆర్థిక రాజకీయసమస్యలు తమవియని గుర్తించి ప్రజలు వీని నెదుర్కొనుటకై నడుములు గట్టిరి. ఓటుచేబూని తమలో నొక్కండైన గుణాన్వితునకే దాని నర్పింపదొరకొనిరి. కాంగ్రెసుచరిత్ర వీరికి ప్రస్తుత మహాభారతమైనది; దేశనాయకులు ప్రత్యక్షమహావీరులైరి. కావున వీరిచరిత్రలను, వీరిరచనలను, వీరి ఉపన్యాసములను హృదయంగమమొనరించుకొనుటకై మన గ్రామవాసు లాతురం పడుచున్నారు. వీరి యుద్దేశసిద్ధికై గ్రంథకర్తగారు పూనుకొనిరి. మోతీలాలు జవాహర్లాలు నెహ్రూగార్ల జీవితచరిత్రను రచించి ఇప్పుడు జవహరుపండితుని వ్యాసములను, కొన్ని ఉపన్యాసములను ఆంధ్రమున రచించిరి.

జవహరుపండితుడు ఆంగ్లసీమయందే విద్య నభ్యసించి, ఆంగ్లవాతావరణమున వరుసగ నేడేండ్లు మసలియుండుటచే ఆంగ్లభాషకు నైసర్గికమైన జాతీయ మీతనికి పట్టుపడినది. ఇంగ్లీషు ఇంగ్లీషున వ్రాయజాలు అల్పసంఖ్యాకులైన భారత విద్వాంసులలో నితడొక్కండు. కావున నీతని రచనలను భాషాంతరీకరించుట సామాన్యమైన పనికాదు. ఆంగ్లజాతీయములకు కనిష్ఠమైన మాతృభాషలోని జాతీయములను వెదకి పట్టి శబ్దానువాదమునకు చేయికొనక, భావానువాదమున సిద్ధహస్తుడై అనువాదకుడు కలముపట్ట వలెను. విషయమున తగినంత పాండిత్యముండవలెను. [illegible] మూలకారునివలె తానును భావ [illegible] కావలెను.

గ్రంథకర్త చక్కని విషయపరిజ్ఞానము గలవారు. విద్యాధికులు. హాస్యరసమునెడల విశేషానురక్తి గలవారు. నేటి తెలుగుమాటలందు ఎల్లరకు తెలియునట్లు భావమును ప్రకాశము గావించుట వీరి ప్రధానాశయము గాని నెహ్రూగారి రచనమున కీడైన ఉత్కృష్ట సాహిత్యమును సృష్టించుటకాదు. ఉపన్యాసములనుండియు, వ్యాసములనుండియు, సర్వాంశములనుగాక, ప్రధానాంశములను మాత్రము వీరు గైకొని తెలుగున బ్రవేశపెట్టిరి. ఇవి యార్థిక, రాజకీయ, మత, సాంఘిక, సారస్వతసమస్యలకు సంబంధించినవి.

జవహరుపండితుని రాజకీయాభిప్రాయము లెల్లరకు విదితములే. కావున వీని నిందు విమర్శింప నక్కఱలేదు. సాహిత్యమును గురించి ఈతడు వ్యక్తీకరించిన భావములను తెలుగు సైదోడులుకూడ గ్రహించుటపాడి. "ప్రసిద్ధమగు విదేశీ నవలలతో పోల్చదగినవి ఇంతవరకు (నాదురదృష్టమున) దొరకలేదు. నాటకములలో స్వతంత్రమైనది నా కింతవరకగపడలేదు... మనదేశపు మాతృభాషలలో (సాహిత్యమునకు ప్రాణమగు) విమర్శలగూర్చి నాకు చెప్పదగిన దేమియు కనబడలేదు. (అది నా అజ్ఞానమువలనే అయినచో బాధలేదు.) ఇందుకు సిగ్గుపడుచున్నది." ఆంధ్రవచయితలీ వాక్యముల కేమి యుత్తరము నొసగెదరో !

ఇట్టి పుస్తకములను బహుళముగ వ్రాసి, ప్రజాసేవ జేసి, గ్రంథకర్తగారు పున్నెము గట్టుకొందురుగాక. —జో. స.

శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ్వర జగద్గురు - శ్రీ ౧౦౮ శంకర భగవత్పాద విజయనగర విజయయాత్ర

(హార్థిక - ధార్మిక సంకల్పనములు)

[గ్రంథకర్త: వ్యాకరణ నిధి కివాట వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, విజయనగరము.]

ప్రస్తుత కాంచీ కామకోటి పీఠాధీశుల పరమేష్ఠిగురువర్యులగు శ్రీ ౧౦౮ మహాదేవేంద్రసరస్వతీ సంయమీంద్రులు ౧౮౭౫ సం. లో శ్రీ జగన్నాథయాత్రకై విజయము చేయుచు, విజయనగర సంస్థానాధీశులు శ్రీ శ్రీ ఆనందగజపతి మహారాజులుంగారి ప్రార్థనను సమాదరించి విజయనగరమున విడిసి, చాతుర్మాస్యదీక్షలను, శారద నవరాత్రమహోత్సవములను గావించిరి. నాటివృత్తాంతమును గ్రంథకర్తగారి తండ్రిగారగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ దినచర్య పుస్తకమున వ్రాసిరి. ప్రస్తుతపీఠాధీశులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ సంయమీంద్రులు గంగాతీర్థ విజయయాత్రలు గావించుచు ౧౯౩౬ లో విజయనగరమున కరిగిరి; శారద నవరాత్ర మహోత్సవము జరిపిరి. వీరి యాత్రను గురించిన ఉదంతమును గ్రంథకర్తగారు వ్రాసిరి. తండ్రిగారు వ్రాసినదానికి దీనిని జేర్చి గ్రంథస్థము గావించిరి.

డైరీ సారస్వతాంగములలో నొక్కటియని భారతీయు లింకను గుర్తింపలేదు. డైరీవలన వ్యక్తిచరిత్రమేకాక దేశచరిత్రముకూడ తెల్లమగును. సమకాలికులను గురించిన

నిష్పాక్షికాభిప్రాయములును, వివిధోద్యమములను గురించిన సంక్షేప పత్యక్షరములను దినచర్య పుస్తకమందే కానవగును. ఆంగ్ల సాహిత్యమున పెపిస్ డైరీ ప్రాముఖ్యమునందినది. మెకాలే డైరీ అతనిమానసిక గ్రంథమును వ్యక్తీకరించినది. మాంటేగు డైరీలో కొందఱు భారతప్రముఖులను గురించిన అభిప్రాయములు కలవు.

ముద్రణము నందిన ఆంగ్లదినచర్యపుస్తకమిదియే! ఈ గ్రంథమున నింకను ఏమేమి వ్రాయబడెనో యెఱుగము. స్వాములవారి విజయనగరవిజయయాత్రను గురించిన అంశములే ప్రచురింపబడినవి. ౧౮౮౨ మొదలు ౧౮౯౬ వఱకు మతమును గురించి ప్రజలు చూపిన అభిమానము ఎట్టిదో దీనివలన పత్రికలు గ్రహింపవలెనుగదా, [illegible]కలు. ముఖ్యప్రసాదములు, బహుమానములు, సన్మానములు, పూజలు మున్నగువిషయములు ఈ దినచర్యగ్రంథమున గలవు. స్వాములవారి యుపదేశవాక్యములు కొన్ని ప్రచురింపబడినవి. ఈ వచనములు గమనార్హములు "భగవద్ధ్యానము నభ్యాసయుక్తముగ నొనర్చి, మనోనిశ్చలత నంది, దాన దుఃఖనివృత్తి యొనర్చుకొని, జ్ఞానులును ముక్తులును నగుటకు యత్నింపుడు. మతనియమములను, శిష్టాచారసంప్రదాయములను గర్హింపక యాచరింపుడు."

స్వాములకు సమర్పింపబడిన స్వాగతపత్రికను, వైదికమతము, మతము, స్త్రీధర్మములు మున్నగువానిని గురించిన వివరములును పరిశిష్టభాగమున నున్నవి. "ప్రాచీనులగుహిందువులు రాజనీతినిబూని లోకసంరక్షణమునకై పాటుపడక, యెల్లపుడు నాముష్మికఫలము నుద్దేశించి తప మొనర్చుకొనెడివా"రను నిందారోపణమును గ్రంథకర్తగారు చక్కగ ప్రతిఘటించిరి. అనిర్వచనీయ మనునుత్కృష్టసాధనసంపత్తి కతన వైదికమతము విరాజిల్లుచున్నది కాని శరీరార్థాది సాధనసంపత్తిచే కాదని గ్రంథకర్తగారు వ్యక్తీకరించిన అభిప్రాయమునే హీరేంద్రనాథదత్త మున్నగు నవ్యజిజ్ఞాసువులు పెక్కుదులనుండి ప్రకాశము గావించుచున్నారు.

ఇందలి యుపదేశములు గంభీరభావ బంధురములు. పదమూడవయేట కామకోటిపీఠమును నధిష్ఠించిన సంయమి సాధనోదంతము కడుంగడు పవిత్రవంతమైనది కదా! బ్రహ్మచర్యదీక్షవలనగాని మానవుడు ప్రజ్ఞానిధి కాజాలడు. సంయమనగుణమున నాటితేలినగాని ఉత్కృష్టమైన మనుష్యజన్మను సార్థకము గావించుకొనలేడు. కేవల ప్రబోధమువలన, గ్రంథపఠనమువలన సద్గుణము లలవడవు. సంయమీంద్రుల దృష్టాంతములే యొరులను పవిత్రానుష్ఠానమునకు పురికొల్పును. సన్నిహితులైన ఇరువురు ఋషిచంద్రుల ఉదంతము పఠితల మనసులందు ప్రవిత్రభావములను ప్రవేశపెట్టగలదు. భక్తులైన గ్రంథకర్తగారి ప్రయత్న మెంతయు కొనియాడదగినది.........గ్రంథమున చక్కని బొమ్మలున్నవి. ఇది ఆంగ్లమున వ్రాయబడినది.

—శ్రీ. స.

ఫాసిజం

[కర్త: విద్వాన్ విశ్వం. నవ్యసాహిత్యమాల, తరిమెల, పామిడి పోస్టు, అనంతపురం జిల్లా.]

"కుటుంబములు పవిత్రంగా ఉండవలెనంటే వ్యభిచారగృహాలుండవలెను."—ఈ 'ఫాసిస్టు' వాక్యం ఒక్కటి చాలు యిప్పుడు యూరపులోని ఫాసిజం అంటే యెట్లాంటిదో మనదేశపు ప్రజాసామాన్యానికి తెలియజేయడానికి.

ఫాసిజంలో వున్న రహస్యాన్నంతా సూచనగా తెలియజేస్తుంది కూడా ఆమాట. ఏదోవిధంగా ఎక్కువమంది పిల్లలను పుట్టించడం, వాళ్లను సైనికులుగా తయారుజేసి పశుబలం వృద్ధిచేయడం, దాని సహాయంతో యుద్ధం చేయడం—ఇది దాని ఆశయం.

యుద్ధమే ప్రాణంగా ఫాసిజంకు? "యుద్ధమొక్కటే మానవశక్తిని పరమోచ్చస్థానానికి గొంపోయి, ధైర్యవంతులపై మహత్త్వముద్రను అంకితం చేస్తుంది" అని ముస్సోలినీ ఆశ! "శాశ్వత యుద్ధంలోనే మానవులు ఘనులౌతారు. శాశ్వత శాంతిలో మానవులు నశింపగలరు," అని హిట్లరు నమ్మకం.

ఈ యుద్ధపిపాస వాళ్లలో పెంపొందటానికి ముఖ్యకారణాలు మూడు. ఒక్క వ్యక్తి దేశాన్నంతా లోబరుచుకుని అడ్డు లేకుండా నిరంకుశాధికారం చెలాయించాలన్న వారి తత్త్వానికి యుద్ధం అవసరం. ఏదో యుద్ధం తెలివిగా నడిపించాడనే పేరో, మహావీరుడు ధైర్యశాలి అనే పేరో ప్రజల్లో వ్యాపింపజేస్తేకే గాని ఆ దేశాల్లో ముఖ్యంగా—నియంతమీద గౌరవం యేర్పడదు. అందులో ఫాసిస్టునియంతలు కోరేది భయంమీద ఆధారపడిన గౌరవం కాబట్టి అలాంటిపేరు మరీ ఆవశ్యకం.

తాము ప్రారంభించిన రాజ్యాంగవిధానం వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం వ్యాపించడంవల్ల ప్రజల్లో అసంతృప్తి రేగి దానివల్ల విప్లవం రాకుండా వాళ్ల మనస్సులను ఏదో ఒక గంభీరమైన ఆశమీదికి త్రిప్పివేయటం ఫాసిస్టునియంతలపన్నుగడలలో ఒకటి. తాము దేశదేశం జయిస్తామనీ, తమకు సామ్రాజ్యం వస్తుందనీ, తమ జాతీయశక్తినిగూర్చి ప్రపంచంఅంతా పొగడుతుందనీ అనుకొని ఫాసిస్టు దేశాలలోని జనులు తమలో వ్యాపిస్తున్న కష్టాలు మరిచిపోవటానికి యుద్ధం అవసరం.

ఇక 'పెట్టుబడివిధానం'లోని దుర్గుణాలన్నీ కాపాడటానికి నిలిచిన ఫాసిజం యుద్ధంలోనే అందుకు మార్గం కనిపట్టింది. తమ వ్యాపారం యిష్టం వచ్చినట్టు సాగించుకోటానికి తమకింద బానిసలుగా వుండే దేశాలు కావలెననే కోర్కె తక్కిన 'సామ్రాజ్యవాదం' గల దేశాలతోపాటు ఫాసిస్టుదేశాలకూ సహజం. పైగా తమలో జనసంఖ్య పెరిగిందనీ చోటు చాలటంలేదనీ క్రొత్తనేల 'కాలనీ'లరూపంగా కావలెననీ సాకు.

ఇట్లాంటిఫాసిజం ఇప్పుడు ప్రపంచాన్నంతా భయపెడుతూవుంది. జపానుతో చేయి కలిపింది. అందువల్ల హిందూదేశానికిగూడా ఆపద రావచ్చునని సుభాష్‌చంద్రబోసువంటి వారే అంటున్నారు.

కాబట్టి మనదేశంలోవారంతా తక్కిన అంతర్జాతీయ సమస్యలతోపాటు యీఫాసిజం తత్వాన్నీ అదినడిచేమార్గాన్నీ సమగ్రంగా అర్థంచేసుకోవటం యీరోజుల్లో అవసరం. ఇంగ్లీషు తెలియనివారుకూడా దీన్ని గ్రహించటానికి విశ్వంగారి గ్రంథంవంటివి తోడ్పడతవి.

ఈ కీసమస్యకు సంబంధించిన గ్రంథాలూ పత్రికావ్యాసాలూ మొదలైనవి బాగాచదివి ఫాసిజం ఉత్పత్తి, స్వరూపం, స్వభావం, ఫలితం క్లుప్తంగా వర్ణించారు. కడపటికి స్పెయినులో స్వాతంత్ర్య తృష్ణతో పోరాడుతున్న ప్రజల ప్రయత్నాన్ని ఆధారంచేసుకుని "ఫాసిజం బద్దలై పోతుంది. సోషలిజం స్థాపింపబడుతుంది," అని చెప్పారు.

ఒక్క స్పెయినుతోనే వదులుతుందా ఫాసిజం? పైగా పరిస్థితులనుబట్టి చూస్తే గ్రీసు మొదలగు దేశాల్లో స్థాపింపబడి, యూరపంతా ప్రాకేట్టున్నది. ఈస్టులోకూడా తలచూపింది. జపానుబలంవల్ల నైనా కొన్ని భాగాల్లో నిలుస్తున్నది. దక్షిణ అమెరికాలోని కొన్ని చిన్న దేశాల్లో పెరిగింది. స్పెయినులో అయినా ఎవరు గెలుస్తారో చెప్పటానికి వీల్లేదు; ఎవరూ గెలవక సోషలిజముకూ ఫాసిజముకూ చెరోకముక్కా దొరికి ఇద్దరూ అలిసిపోవటంవల్ల సంధికుదిరినా కుదురొచ్చు.

ఈసంగతు లెట్లా తేలినా, వీటిని మనజన సామాన్యం చర్చించేటట్లు చేయటమే యిటువంటి తెలుగు పుస్తకాల ఫలము.

దీనికి పట్టాభి సీతారామయ్యగారు భూమిక వ్రాశారు. —కు. న.

"ఆఫ్రికా పంపకం"

[డెమ్మీ క్రౌన్ సైజు; ౧౭౨ పేజీలు; ఖరీదు ౧౨ అణాలు. రచయిత: కాశీపట్నపు కొండయ్యగారు, ఎం.ఎస్‌సి; ('విజ్ఞానం' పత్రికా సంపాదకులు), ప్రకాశకులు: మాదరస్ పబ్లిసిటీ బీరో, బెజవాడ.]

ప్రపంచ భూభాగం అయిదు ఖండాలలో ఆఫ్రికాదేశం ఒక ప్రత్యేకఖండం. ఇది ౧౧,౫౦౦,౦౦౦ చదరపుమైళ్ల వైశాల్యం కలిగింది. ఈదేశంలో యెక్కువభాగం ఎడారులే అయినప్పటికి చక్కని నీటివసతి ఏర్పడి వుంది. ఇక్కడ నివసించేవారు అధికసంఖ్య నీగ్రోలు, మరికొన్ని అడవి నుక్కరజాతులు. మొత్తంమీద నాగరకదేశం కాదు. అయినప్పటికి ప్రపంచంలోగల యితర సామ్రాజ్యవాదుల్ని ఆకర్షించే లక్షణా లనేకం ఆఫ్రికాకు అమరివున్నవి. ఈ దేశంలో వున్నన్ని అడవిమృగాలు ప్రపంచంలో మరెక్కడా లేవు. ఆఫ్రికాలో ఖనిజసంపద విస్తారం. ట్రాన్సువాలులో బంగారపు గనులు, రొడేసియాలో రాగిగనులు చాలమందికి తెలుసు.

అనాగరక జాతులకు ఆవాసమైనదీ, ఐకమత్యం అనేది లేకుండా ఒక్కొక్కనవాయి ఒక్కొక్క నవకను 'పరిపాలన పన్నీసు పంచకల్యాణి'గ రాజ్యం చేసుకుంటూన్న సందర్భంలోను, అనేక గొప్పనదులతో సారవంతమై చీకటిఖండ అనే పేరు పుట్టినట్లు కనపడుతూన్న ప్పుడు సామ్రాజ్యతృష్ణలో అహర్నిశలూ క్రిందుమీదు అవుతుండేవారికి ఒక ఎరగా కనపడటంలో ఆశ్చర్య మేముంది; కేవలం యుక్తిచేత ఆస్తి సంపాదించవలెనంటే ఆస్తిపరుని అవసరాన్ని కనిపెట్టి అప్పులిచ్చి మనగానాంచేస్తే తెప్పిరిల్లలేక చివరకు ఆస్తిని అతడే స్వయంగా దఖలుపరుస్తాడు. ఇట్టిపనే ఒకవ్యక్తి తన ప్రక్కయింటివాని మీద ప్రయోగిస్తే కేవలం యుక్తి అంటాం. గొప్ప రాజకీయవేత్తలు యితరదేశాలను కబళించాలనంటే వారియెత్తులను తంత్రజ్ఞత అంటాం.

బహుకాలం ఆఫ్రికాసంగతి బాగా తెలీదు. యూరపు ఖండానికి ఆఫ్రికా ఖండానికి నడుమ ఒక్క మధ్యధరా సముద్రమేఅయినా చాటునే పడివుంటూ వుండేది. పందొమ్మిదో శతాబ్దం మధ్యనుంచి ఆఫ్రికాఖండపు చరిత్ర వక్రంగా తిరగటం ప్రారంభమైంది. ఈనాటికి యీఖండం యూరపుదేశ రాజ్యాల ఉమ్మడి దై పోయింది. ఫ్రాన్సు, బ్రిటను, ఇటలీ, స్పెయిను, బెల్జియం మొదలైన వలస తలాఒక భాగం పంచేసుకున్నయి. వీరందరిలోకి ఫ్రాన్సు, బ్రిటనులదే హెచ్చుభాగం ఈ పంపకానికి ఓంఅంటూ అంకురార్పణ చేసింది ఫ్రాన్సు. పిమ్మట మిగతవారికి పిచ్చులు కొగులు యెత్తినై.

ఈపంపక విధానంలో ఫ్రాన్సు, బ్రిటను, యిటలీ, మొదలైనవారు జరిపిన యెత్తులు, తంత్రాలు, మోసాలు, యీతగింజనాటి తాటిపండుకోసం వేచియుండటం, న్యాయాన్ని నెపమాత్రప రాజ్యాంగ విషయాల్లో ప్రవేశించటం, కన్నుగీటులు, జాలోచీలు, నేనూ వ్రాసిన కస్తులవలె ప్రసంగాలు మొదలైన టక్కుటమార గజకర్ణ గోకర్ణ విధానం పరిశీలిస్తే యూరపు రాజ్యాలవారి అసలైన స్వరూపమేమిటో, రాజతంత్రజ్ఞత అంటే ఎట్టిదో అవగాహన అవుతుంది.

"ఆఫ్రికా పంపకం" రచించటంలో కొండయ్యగారు చాలా శ్రమపడినట్లు తెలుస్తుంది. ఈ శ్రమ విలువ యెట్టిదైనప్పటికి యూరపు రాజ్యాలవారి సామ్రాజ్యవాదాన్ని, ఆత్మస్తుతను బాగా జీర్ణంచేసుకుని గ్రహించినట్లు స్పష్టమవుతోంది. అంతర్జాతీయ విషయాల్ని స్పష్టమైన, సులభమైన పదాలతోను, శైలిలోను వ్రాయబడినగ్రంథం యిదొక్కటే. కొండయ్యగారు యిట్టి గ్రంథాల నింకా వ్రాయతగుదురు. కొండయ్యగా రవలంబించిన శైలికి, ఫక్కికి, విషయానికి యీ ప్రస్తుత గ్రంథనామం "ఆఫ్రికాపంపకం" అని వుండటంకంటె "యూరపురాజ్యాల సామ్రాజ్య తృష్ణ, అందుకు వారవలంబించే తాంత్రిక విధానాలు" అనివుంటే చాలా సార్థకంగా వుండేదేమో! అయితే పెద్దదవుతుంది.

—వ. కు.

నవనాథ చరిత్ర
(ద్విపదకావ్యము)

[గౌరనామాత్యవిరచితము— రాయల్ ౧/౮ సైజు. పుటలు ౩౯+౫౧౧. వెల మూడు రూపాయిలు.]

మద్రాసు విశ్వవిద్యాలయాంధ్ర గ్రంథమాల. నెం. ౭. సంపాదకులు: కోరాడ రామ

కృష్ణయ్య, ఎం. ఏ. ఆంధ్రోపన్యాసకులు, ప్రాచ్యపరిశోధనసంస్థ, మద్రాసు విశ్వవిద్యాలయము. ప్రకాశకులు: మద్రాసు విశ్వవిద్యాలయమువారు.

ద్విపద జాతీయచ్ఛందస్సు. ద్విపదకావ్యములు తెనుగునుడికారమునకు నికషోపలములు. తమ మతముతోపాటు భాషావాఙ్మయములకును ప్రత్యేకతను, విశిష్టతను చూపఁగోరి శైవకవులు తమ గ్రంథరచనమును సాధారణముగ ద్విపదలలోనే సాగించిరి. శైవభక్తుల చరిత్రమగుటచే 'నవనాథచరిత్రము'ను 'ద్విపదకావ్యము'గనే వెలువడినది.

పేరుపడిన కొలదిమంది ద్విపద రచయితలలో గౌరన యొకఁడు. ఇతని 'హరిశ్చంద్రచరిత్ర' మునుపకే పెక్కుండ్లక్రిందట ముద్రితమయి తెలుఁగువారి హృదయమును జూరగొన్నది. గౌరన కృత్యంతరములలో నొకటి సంస్కృత ద్విపద కావ్యము; ఇంకొకటి సంస్కృత లక్షణగ్రంథము. ఇన్నియేండ్లును మూలఁబడి ఆదరములేక శయనీయస్థితియందున్న గౌరన కృత్యంతరమగు నీ 'నవనాథచరిత్రము' మద్రాసు విశ్వవిద్యాలయమువారి యాదరమున, విశ్వవిద్యాలయ పరిశోధకులగు శ్రీ రామకృష్ణయ్య గారి సంపాదకత్వమున అందచందములను గూర్చుకొని తెలుఁగునాట తిరుగఁగలిగినది. సంపాదకులు రచించిన విపులమగు పీఠిక పెక్కు విషయములను విమర్శించుచు, మూలముతత్త్వమును వెల్లడించుచున్నది.

గౌరన గౌతమసగోత్రుఁడు; ఇతనితండ్రి అయ్యలార్యుఁడు, శ్రీ వీరేశలింగము పంతులుగారు తమ కవులచరిత్రమున ఎల్లనమంత్రి గౌరన తండ్రియని వివరించిరి; వారిమత మీ పీఠికలో సయుక్తికముగ ఖండింపఁబడినది. గౌరన శ్రీనాథుని చరమకాలపువాఁడును, ఆ తరువాతివాఁడును కావలెనని నిరూపింపఁబడినది.

గౌరన రచించిన 'నవనాథ చరిత్రము'నకు శ్రీ గిరికవి తెలుఁగుననే రచించిన పద్యకావ్యమే ఆధారమని ఈ గ్రంథమును బట్టియే తెలియుచున్నది. కాని శ్రీగిరికవి పద్యకావ్యమింతవఱకును లభింపలేదు.

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిలుగారు సంపాదించి, ప్రకటింపించిన 'ప్రబంధరత్నావళి'లో 'శ్రీగిరన్న—చెన్నమల్లు—రచించిన 'శ్రీరంగ మాహాత్మ్యము' లోనివని నాల్గుపద్యము లీయఁబడినవి. 'నవనాథ చరిత్ర' పద్యకావ్యముగ రచించిన శ్రీగిరికవియే 'శ్రీరంగమాహాత్మ్య' కర్తయని చెప్పుటకు వీలులేదనుచు—దానికి ప్రమాణముగ వీరశైవుఁడగు కవి శ్రీరంగమాహాత్మ్యమువంటి వైష్ణవగ్రంథమును రచించి యుండఁడని పీఠికలో చెప్పఁబడినది. మఱియు 'ప్రబంధరత్నావళి' లో 'శ్రీరంగమాహాత్మ్యము' లోనివని యీయఁబడిన పద్యములకు దానితో సంబంధము లేనట్లు వ్రాయఁబడినది. అందొకటి శివస్తుతిరూపమగు సీసము; వేఱొకటి హనుమద్వర్ణనము. ఈ రెండవపద్యము 'రామాయణకథకు సంబంధించినదిగా నున్న'దనియు వ్రాయఁబడినది.

'శ్రీరంగమాహాత్మ్యము'ను వ్రాసిన కవియే 'నవనాథచరిత్రము'ను వ్రాసెనని శ్రీ ప్రభాకరశాస్త్రిలుగారు చెప్పలేదు. కాని యతనిం గూర్చి మనకు తెలిసికొనుట కవకాశము లేదు; కాని శ్రీగిరికవి వీరశైవుఁడని కాని, శైవ, వైష్ణవగ్రంథములను రెండిటిని రచింపలేదని కాని, ప్రమాణాంతరములు లేక నిశ్చయించుట దుర్ఘటము. 'నవనాథచరిత్రము'ను వ్రాసినంత మాత్రమున మనము 'గౌరన'ను 'వీరశైవుని'గా పేర్కొనుచున్నామా ? లేదే !

'శ్రీరంగమాహాత్మ్యము'లోని వని 'ప్రబంధరత్నావళి'యం దుదాహరింపఁబడిన పద్యచతుష్టయమును ప్రాచీనులు సంధానించినదే; అది క్రొత్తమారుపు కాదు. ఆ యంశమును శ్రీ శాస్త్రిలుగారు పీఠికలో తెలిపియేయున్నారు. అవి-హేమంత, చంద్రోదయ, శివ, హనుమద్వర్ణనరూపములు. శివ, హనుమద్వర్ణనములు శ్రీరంగమాహాత్మ్యమునకు సంబంధించినవి కావని చెప్పుటకు ప్రమాణము లపేక్షితములు. అధ్యాత్మరామాయణము శివునిచే పార్వతికి వినిపింపంబడినట్లే శ్రీరంగమాహాత్మ్యము కూడనుండవచ్చునేమో! శ్రీరంగమాహాత్మ్యమున హనుమత్ప్రశంసకు ప్రసక్తమే యగుచున్నది.

నవనాథులలో నొకఁడగు సారంగధరుని కథ మాళవదేశసంబద్ధముగా ఈ చరిత్రమున వర్ణింపఁబడినది. పీఠికలో సారంగధరుఁడు వేంగీదేశాధీశుఁడగు రాజరాజనరేంద్రుని కుమారుఁడను నంశము విమర్శింపఁబడి నిరాకరింపఁబడినది; అప్పకవి వ్రాఁత లప్రమాణము లని నిరూపింపఁబడినది. ఈ యంశమును చరిత్రకారులును ఆమోదించుచున్నారు.

సారంగధరుని కథను పోలిన మఱి మూఁడు కథలు- కౌండిన్యనగరమునకును, రుద్రనగరమునకును, కన్నడవాఙ్మయమునకును సంబంధించినవి పీఠికలో వివరింపఁబడినవి. అశోకుని కుమారుఁడగు కునాలుని కథకూడ దీని రెంటెయును సరిపోవుచున్నది. ఏదేని కథ యొకటి ప్రసిద్ధముగ నున్నచో దానిని నానా రాష్ట్రవాసులు ఆయా దేశములకు సంబధించినట్లు చెప్పికొని మురియుట భారతీయులకు పరిపాటి అయినది. కావున సారంగధరకథకు ఆంధ్రదేశసంబంధమును అట్లే యేరుపడినది.

ప్రమాణాంతరములు లభింపకున్నను రచనను బట్టి చూచినచో గౌరనమొదటిరచన 'నవనాథచరిత్ర'మనియు, హరిశ్చంద్రచరిత్ర ప్రౌఢమగుటచే రెండవదనియు పీఠికయందు చక్కగా వివరింపఁబడినది. ఇది చాల యుక్తముగ నున్నది. 'నవనాథచరిత్రము'న కవి 'శైవసంప్రదాయానుసారముగ' 'మహారాష్ట్రము' మొదలగు సమాసములనే గాక బుద్ధిపూర్వకముగనే కొన్ని వ్యవహారసిద్ధరూపములను ప్రయోగించెను. తద్వివృతి పీఠికయందు నీయఁబడినది. 'నవనాథచరిత్రము'. 'ప్రౌఢరచన గలదగుటచే నాంధ్రవాఙ్మయమునందలి ద్విపద కవితాశాఖ కొక నూతనాలంకారము కాఁ గలదని చెప్పవచ్చును.' 'ప్రాచ్య లిఖిత పుస్తకభాండాగారమున తాళపత్రగ్రంథ మొక్కటియే' దీనిప్రతి 'కలదు. ఇది పెక్కు లేఖక ప్రమాదములతోఁ గూడియేయున్నది. మఱి కొన్ని కాగితపు వ్రాఁతప్రతులు నా తాళ

పత్రగ్రంథమునకుఁ బ్రతికలే యనఁదగియున్నవి.' సాధ్యమగునంతవఱకును సంపాదకులు పరిశోధించి సంస్కరించిరి.

'పూర్వాంధ్రకవులలోనివాఁ డను గౌరనామాత్యుని యీ గ్రంథ మింకను ఖిలము గాకుండ నిలువఁబెట్టవలయునను తలంపుతో నిప్పటికి లభించిన సామగ్రినిబట్టి ఈ గ్రంథము ముద్రింపఁబడినది.'

ప్రాచీనాంధ్రగ్రంథములు ఖిలములు కాకుండఁ బరిశోధనపూర్వకముగఁ బ్రకటింప తలపెట్టిన మద్రపుర విశ్వవిద్యాలయాంధ్రోపన్యాసకుల యొక్కయు, వారి కట్టి అవకాశములను కలుగఁజేసిన విశ్వవిద్యాలయము యొక్కయు ప్రయత్న మత్యంతము ప్రశంసాపాత్రము. —బా. వేం. శ.

సాహిత్యకళ

[విమర్శనము. రచయిత: సాహిత్య విశారద శ్రీ కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రిగారు. ౧/౮ క్రౌను. ౧౫౮ పుటలు. వెల ౮ అణాలు.]

సాహిత్యకళాతత్త్వమును వివరించి నేఁటి యాంధ్రసాహిత్య మెట్టి యభిప్రాయములఁ గలిగియున్నదో తెలుఁగువారికి తెలుపుట కీ గ్రంథము వ్రాయఁబడినది. ఇం దిప్పటి కొందఱు భావకవులయొక్కయు, కథకులయొక్కయు, తత్ప్రోత్సాహకులయొక్కయు ఆశయములు సోదాహరణముగ వివరింపఁబడి సయుక్తికముగ ఖండింపఁబడినవి. భావము 'అయోమయ'రీతినిగాక సులభగ్రాహ్యపద్ధతి నుండవలెనని, వర్ణనలలో అసభ్యత యుండరాదని, రచనలందు నీతి ప్రధానమనియు శ్రీ శాస్త్రిులుగారి అభిప్రాయము. వాఙ్మయ మిట్టిరీతిని ఉండవలయునన్న నియమబద్ధము కావలెనని వారి యాశయము. ఇవి యెంతయు ఆమోదనీయములు.

శ్రీ శాస్త్రిులుగారికి నవ్యసాహిత్యమున ఆదరము లేదు. నవకవుల కావ్యములు కొన్ని రచనాసౌష్ఠవము కలిగి రసవంతములయి యున్నవని వారును ఒప్పుకొందురు. అనుచితములును, అసమర్థగ్రథితములు నగు కూర్పులనే వీరు విమర్శింపఁబూనుకొనిరి. అశ్లీలభూయిష్ఠములను కథలనుండి వా రుదాహరించిన భాగములుసయితము చదువ నేవ కలుగుచున్నది. శ్రీ సుబ్బయ్యశాస్త్రిులుగా రట్టి రచనలను రచనలనుగాను, కథకులను కథకులనుగాను లెక్కచేయక ఉపేక్షించి యుండవలసినది. అట్టివానిపయి విమర్శనము లనావశ్యకములు!

ప్రాచ్య, నవ్యకవితాతత్త్వములను, సాహిత్యకళాతత్త్వమును ఎఱుఁగఁగోరువారును, భాషాభిమానులును ఈ గ్రంథము తప్పక చదువఁదగుదురు. —బా. వేం. శ.

ఆంధ్రవారము
(స్మృతి సంపుటము)

ఆంధ్రవారము డిశంబరు మాసమున వాల్తేరులో ఆంధ్రవిశ్వవిద్యాలయమువారి ఆంధ్రసారస్వత సమితియొక్కయు, చరిత్రార్థిక రాజకీయ సంఘముయొక్కయు సమ్మేళనాధ్వర్యముక్రింద జయప్రదముగా జరిగినది. ఏతత్సభాసందర్భమున కొన్ని ఉపన్యాసములు కావింపబడినవి. ఆయుపన్యాసములొక సంపుటరూపముగా ప్రచురింపబడినవి

ప్రారంభోపన్యాసము—ఆంధ్రవిశ్వ విద్యాలయోపాధ్యక్షులు కట్టమంచి రామలింగారెడ్డిగారిది. వీరి పాండిత్యము వక్తృత్వము, ఆంధ్రాభిమానము—ఈయుపన్యాసమున కొక ప్రత్యేకమహోన్నతస్థానమును సమకూర్చినవి. ఏకత్వము, వ్యక్తిత్వము కలిగి, విజ్ఞానము పెంపొందుటకును, ఆంధ్రమాతకు తగినసేవ చేయుటకును, ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రమావశ్యకమని నొక్కి వక్కాణించినారు. ఇది ఆంగ్లమునన్నది.

పిదప పింగళి లక్ష్మీకాంతంగారు 'ఆంధ్రసరస్వతి' పేరున ఆంధ్రకవులను కొందఱను గూర్చి యొసంగిన ఉపన్యాసము ముద్రితమైనది. తిక్కనకు అగ్రతాంబూల మిప్పించినారు. కాని, ఆంధ్రమున "ఆదికవి, మహాకవి" యని ప్రఖ్యాతిబడసిన నన్నయను మాత్రము మరచిపోయినారు. "మనయువకులు వ్రాయుచున్న భావగీతములు, కథానకములులోనగు నవ్యసాహితీ సముదాయమంతయు ఆంధ్రవాణికి ప్రస్తుతకాలమునకూడ గణనీయమైన ప్రతిష్ఠ నే యొసంగుచున్నవి కాని అపఖ్యాతిని ఆపాదించుట లే"దనిన వీరి నిష్పక్షపాత విమర్శనము ప్రశంసనీయమైనది!

అనంతరము అడివిబాపిరాజుగారి 'ఆంధ్రశిల్ప' మను ఉపన్యాసము ప్రకటితమైనది. ఈయుపన్యాసము ఈసంపుట మంతకును మకుటము! కవి, చిత్రకారులు అయిన బాపిరాజుగారి ఉపన్యాసధోరణిలో హైతము కవితాకవిత్వములు తేకత్తినవి! లలితకళాలక్షణమునుగూర్చి సూక్ష్మముగా తెలియఁజేసినారు. గ్రీకుశిల్పమునకును, భారతీయశిల్పమునకును గల వ్యత్యాసమును చక్కగా విశదీకరించినారు. శాతవాహనశిల్పము, పల్లవశిల్పము, ఆంధ్రచాళుక్యశిల్పము, ఎల్లోరాశిల్పము, ఆంధ్రనవసరాజ్యముల శిల్పము, కాకతీయ శిల్పము, రాయలనాటిశిల్పము, నాయకరాజశిల్పము, ఆధునికాంధ్రశిల్పము, వానికళాసౌందర్యమునుగూర్చి విపులముగా తర్కించినారు. ఆంధ్రశిల్పము, గాంధారశిల్పము నుండి గ్రహింపబడినదను అపోహను ఈయుపన్యాసము నిర్మూలించుచున్నదనుట నిశ్చయము. ఆంధ్రాభిమానముగల ప్రతి ఆంధ్రుడును, ఆంధ్రరక్తము శరీరమున ప్రవహించుచున్న ప్రతి ఆంధ్రుడును ఈయుపన్యాసము చదివినచో పూర్వాంధ్రశిల్ప సౌభాగ్యమును స్మరించుకొని కంటతడి పెట్టక తప్పదు!

తరువాత నుర్తివెంకటరావుగారు "Peeps into the Andhra History and Culture" గూర్చిన ఉపన్యాసము; గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు—"The Andhra province, A political Necessity" విరచించిన ఉపన్యాసము, మామిడిపూడి వెంకటరంగయ్యగారు—"Some political and constitutional Issues" గూర్చి యిచ్చిన ఉపన్యాసములు వరుసగా ముద్రితములైనవి.

నుర్తివెంకటరావుగారు—ఆంధ్రులచారిత్రము విజ్ఞానమునుగూర్చి తెలుపుచు—ఆంధ్రులు ఒక్క రాజకీయ రంగములనేకాక, చిత్రకళా శిల్పసాహిత్య రంగములందును, మతవాణిజ్య

రంగములందునుకూడ అసమానమైన ప్రతిభ గణించినజాతియని ప్రశంసించినారు.

హరిసర్వోత్తమరావుగారు-- ఆంధ్రరాష్ట్ర మొక రాజకీయావశ్యకమని వచించుచు, రాష్ట్ర విభజనము భాషను ఆధారముగాకొని చేయవలెనని కోరినవారు ప్రప్రథమమున ఆంధ్రులే యనియు, ప్రత్యేకాంధ్రరాష్ట్రము ఆంధ్రుల కందరకు క్షేమకరమే కాని నష్టదాయక మెంతమాత్రము కాదనియు, ఆంధ్రరాష్ట్ర విభాగమునకు రాయలసీమవారు సంపూర్ణాంగీకారమును చూపుదురే కాని అసమ్మతిని ఎంతమాత్రము తెలుపరనియు నొక్కి వక్కాణించినారు.

వెంకటరంగయ్యగారు ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణము వలన ఏకీభావమునకు విభేదము గలుగదనియు, అట్లు తలంచుట అపోహయనియు నుడివిరి. ప్రజాస్వామిక ప్రభుత్వము చక్కగా సాగవలెనంటే అందలి ప్రజల మాతృభాష ప్రభుత్వ భాషయై యుండవలెననియు, అట్లైయొనచో ప్రజలు ఆ ప్రభుత్వమును తమ ప్రభుత్వముగా భావించి; భక్తివిశ్వాసములు వహించి, స్వార్థరహితులై మెలంగుదురనియు, అట్లు ప్రభుత్వము, ప్రజలు ఏకీభావముతో నుండుట ఒక రాష్ట్రమునకే కాక దేశమునకంతటికును క్షేమదాయక మనియు వచించిరి. భాషాధారమున ఆంధ్రరాష్ట్రము విభజింపబడినపుడు దానికి రాజధాని హైదరాబాదు నియమింపబడుట శ్రేయస్కరమని సూచించినారు.

ఈ ముగ్గురు ఆంధ్రులైనవారు, ఆంధ్రాభిమానము కలవారు. వీరు ఆంధ్రవార మహోత్సవసందర్భమున ఆంధ్రప్రశస్తిని గూర్చి ప్రస్తావించుచున్నప్పుడు, ఆంధ్రమున మాని ఆంగ్లమున ఉపన్యసించుట సమంజసముగ తోచదు.

ఈ సంపుటమందు అచ్చటచ్చట కొన్ని చిత్రములు ముద్రితములైనవి. వానిలో కల్ల 'శీలకంఠుడు' చిత్రము శిరోమణి! 'పాలంపేటలో నృత్యమూర్తి' చిత్రము కాకతీయ సామ్రాజ్యాంధ్రశిల్పుల అద్భుత శిల్పశక్తిని నిరూపించుచున్నది. ఆ భంగిమాకల్పన, మూర్తివిన్యాస లాలిత్యము, ముఖభావవిలాసము అప్రతిమానము! అనన్యసామాన్యము!! 'బుద్ధుడు' చిత్రము అమరావతీ శిల్పచాతుర్యమును విశదీకరించుచున్నది. 'ప్రజ్ఞాపరిమితి', 'నాగరాణి', 'కృష్ణదేవరాయలు', 'నృత్యగాంధర్వము' చిత్రములు ప్రశంసాపాత్రములు! 'మాష్టేర్జీ'గారి చిత్రము చక్కగానున్నది. బాపిరాజుగారి— 'పిచ్చిగాల్లు' ఒక మోస్తరుగా నున్నది; 'నివేదన' హాస్యాస్పదమయినది.

శ్రమపాటింపక, ఉత్సాహముతో, అభిమానముతో, ఆవేశముతో, ఆంధ్రమాతకు అద్భుతసేవ చేసిన ఆంధ్రవిశ్వవిద్యాలయమువారి ఆంధ్రసారస్వతసమితికిని, చరిత్రాత్మక రాజకీయసంఘమునకును ఆంధ్రులందరు కృతజ్ఞులు.

—దా. రా.

సంస్కృతవాఙ్మయచరిత్ర సమాలోచనము

కర్త: ఈయుణ్ణి వేంకట వీర రాఘవాచార్యులు, ఎం.ఎ., పిఠాపురమహారాజ కళాశాల, కాకినాడ. డెమ్మీ ౧/౮ సైజు. ౧౨ పుటలు.]

మూఁడు ప్రకరణముల యీ చిన్నపుస్తకమున శ్రీ మల్లాది, సూర్యనారాయణశాస్త్రిలుగారిచే కూర్పఁబడి, ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడిన 'సంస్కృతవాఙ్మయచరిత్ర-ద్వితీయసంపుటము (లౌకికవాఙ్మయము) విమర్శింపఁబడినది.

శ్రీ ఆచార్యులుగారికి శ్రీ శాస్త్రిలుగారి 'వైదికవాఙ్మయచరిత్రతో... ఇంచుక సంబంధము గలదు. ఈ లౌకికవాఙ్మయసంపుటముతోడను, ... ఇంచుక బాదరాయణసంబంధము గలదు. అందువలన దీనిని విమర్శించుట'... వారికి 'ముదావహము.'

తొలిప్రకరణమున 'ప్రాక్కథన, భూమికలును, గ్రంథరచనమునకు శ్రీ శాస్త్రిలుగారి కుపకరించిన గ్రంథనామములపట్టికయు విమర్శింపఁబడినవి. రెండవ ప్రకరణమున గ్రంథము విమర్శింపఁబడినది; చివరి ప్రకరణమున వాఙ్మయచరిత్రను రచించువారి యోగ్యత, సంస్కృతవాఙ్మయమునకు హైందవేతరులొనర్చిన సేవ సూచింపఁబడి సంస్కృతపత్రికల పట్టిక ఈయఁబడినది.

వాఙ్మయచరిత్రరచనము సులభమగు పని కాదు; సంఘమాత్రసాధ్యము. కాన ప్రత్యేక వ్యక్తి రచించిన గ్రంథమున లోపములు కొన్ని దొరలుటయు తటస్థించును. వానిని చూపఁదలఁచిన విమర్శకులు గుణములనుకూడ పేర్కొనుట యుచితము.

శ్రీ ఆచార్యులుగారు ముద్రణస్ఖాలిత్యము లనుకొనదగినవానిని, ప్రకారాంతరమున సమర్థింప వీలగువానిని దోషములక్రింద లెక్కించిరి; పెక్కుచోట్ల గ్రంథమున లోపములఁ జూప వీలుకానియపుడు సంగతిని కల్పించుకొని తమ వ్యాసములను, తా మెఱిఁగిన వ్యాసములను చూచి పఠింపవలసినదిగా పాఠకులను హెచ్చరించిరి.

శ్రీ శాస్త్రిలుగారి గ్రంథమునకు శ్రీ వడ్డాది, అప్పారావుగారు ఆంగ్లమున వ్రాసిన భూమికలో 'Sarngadhara' అనుటకు బదులు 'Sarangadhara' అని వ్రాసినారని శ్రీ ఆచార్యులుగారి దోషారోపణము. ఆ పదమున ఎక్కువగ నున్న 'a' ముద్రణస్ఖాలిత్యము కాఁగూడదా? అట్లు రెండుసారులు వ్రాసినారఁట! వారు వ్రాసినారో పొరపాటున కూర్పఁబడినదో!

'శ్రీ పరవస్తు రామానుజస్వామిచరణులు' తమ 'భూమిక'లో 'శ్రీహర్షవర్ధనుని' 'శ్రీహర్షుని'గా పేర్కొనుట ఉచితముకాదని ఆచార్యులుగారి ఆక్షేపము. హర్షవర్ధనుఁడే తన్నుగూర్చి 'శ్రీహర్షో నిపుణః కవిః' అని చెప్పికొన్నట్లు వీరే చెప్పియున్నారు. ఇట్లు చెప్పియు అనుచితమనుకొనుట ఎట్లు పొసఁగును?

శ్రీ శాస్త్రిలుగారు 'ఈ చరిత్రమును రచించుట కుపకరించిన గ్రంథనామములపట్టిక'యందు ఆ గ్రంథ మేసంవత్సరమున ఎవరిచే ప్రకటింపఁబడినదో చెప్పలేదనియు, పట్టిక నసమగ్రముగ ఇచ్చిరనియు, అందు

వారు రఘువంశాది కావ్యరత్నములను, శాకుంతల-విక్రమోర్వశీయములను చేర్కొనపోవుటకు హేతువు తెలియకున్నదనియు శ్రీ ఆచార్యులుగారి దోషారోపణము!

గ్రంథకర్తలు తద్గ్రంథరచనా సమయమున ఏ గ్రంథముల నుపయోగించిరో ఇతరుల కెట్లు తెలియును? ప్రసిద్ధములును, తమ కుపస్థితీయం దున్నవియు నగు గ్రంథములను వారు తిరిగి గ్రంథమురచించు సమయమునఁ జూడకపోవచ్చును. కావుననే శ్రీ శాస్త్రులుగారు సుప్రసిద్ధములగు కాళిదాసకావ్య, నాటకము లను తత్సమయమునఁ జూడకపోవచ్చును. ఇట్టివిషయములకు హేతువు లనపేక్షితములు. కావున పట్టికయొక్క సమగ్రత్వమును, అసమగ్రత్వమును నిర్ణయింపవలసినది గ్రంథకర్తయే కాని విమర్శకుఁడు కాఁడు.

పట్టికలో ‘Catalogus’ అనుటకు, ‘Catalogues’ అనియు ‘Theatre’కు ‘Thoador అనియు నుండుట ‘అల్పజ్ఞులుకూడఁ జేయని తప్పు’లట! అవి ఆచార్యులుగారికి ‘నవ్వుపుట్టించుచున్న’ వఁట! ఆంధ్రముద్రాశాలలలో అక్షరజ్ఞానమయినను లేని కూర్పరు లుండునంతకాలము ఇట్టి తప్పులు చేయని గ్రంథకర్త లెవ్వరు నుండరని మనవి. ‘పాఠక్’ పండితుఁడు ‘పేథక్’ గా పట్టికలో నీయబడినదని, అది పట్టికను రచించినవారి క్షంతవ్యవిషయమనియు శ్రీ ఆచార్యులుగారు వ్రాసినారు. ఆంగ్లమున ‘Pathak’ అను పదమును ఎట్లనుకొనిన అనుకొన వీలుగనున్నది. సంజ్ఞలఁగూర్చి ఆక్షేపించుట కూడదు. నిర్ణయమును దుర్ఘటము. ఐరోపాలోని ‘Calai’ పట్టణము, జర్మన్ పండితుడగు ‘Goethe’ అను వతఁడును పలువురిచేఁ బలురీతులఁ బేర్కొనఁబడుచున్నారుగదా! సంస్కృతాలంకారచరిత్రను వ్రాసిన ‘కాణే’ పండితుని న్యాయశాస్త్రపారంగతులు, న్యాయవిద్యార్థులును ‘కేన్’గా వ్యవహరించుచున్నారే! ఇట్టివానిని తప్పులని తలచుట వీలగునా?

తరువాతి యధ్యాయమునం దాచార్యులుగారు శ్రీ శాస్త్రులుగారి గ్రంథములోని తప్పులను పెక్కింటిని చూపిరి. అందుఁ జాలవఱకు ముద్రితము లగు గ్రంథములను శ్రీ శాస్త్రులుగారు అముద్రితగ్రంథము లని పేర్కొనుట; అధునాతను లగు గ్రంథకర్తలను పేర్కొనకుండుటయును. అధునాతను లసంఖ్యాకు లున్నారు. వారు రెన్నెన్నో గ్రంథములను వ్రాసియుండవచ్చును. అందఱినిగూర్చి తెలిసికొనుటయు దుర్ఘటము. కొందఱినే పేర్కొనుట అనుచితము. కావున శాస్త్రులుగారు వారిని పేర్కొనకుండ విడిచియుండవచ్చును.

వేదాంతదేశికులు మణిప్రవాళన్యాయమున సంస్కృత ద్రావిడ సమ్మిళిత భాషలో రచించిన ‘పరమతభంగ’ మును దర్శనగ్రంథములలో స్మరింపఁదగు నని శ్రీ ఆచార్యులుగారనుచున్నారు. ఇది సంస్కృత వాఙ్మయ చరిత్ర కాన తత్స్మరణ మిచట అనావశ్యకము.

ఇందు సందర్భానుసారమున శ్రీ ఆచార్యులుగారు తామును, ఇతరులును ఆయా విషయములంగూర్చి ప్రకటించిన వ్యాసములను పఠన సౌకర్యార్థము పాఠకులకు పరిచయ మొనర్చియున్నారు. కొన్ని సలహాలను గూడ ఇచ్చియున్నారు.

ఈ యధ్యాయమున ‘కఠోర వ్యవసాయ’ మొనరించి, యాధునికగ వేషణా విధానమున వాతితేరిన పండితులచే సాహిత్యపరిశ్రమలు గాని, విశ్వకళా పరిషత్తులుగాని, సంస్కృత వాఙ్మయ చరిత్రమును ‘రచియింపింపఁదగు’ నని తమ అభిప్రాయము నాచార్యులుగారు వెల్లడించిరి. ‘పాశ్చాత్యపండితుల సంస్కృత వాఙ్మయసేవ, మహమ్మదీయ పండితుల సంస్కృతసేవ’ ప్రత్యేకముగ ఆంధ్రుల సంస్కృతసేవయు ఇందు వివరింపఁబడ లేదనియు, సంస్కృత పత్రికలసంగతి చెప్పఁబడ లేదనియు, ఆచార్యులుగారు వ్రాసిరి. వారు తా మెఱిఁగినంతవఱకును హిందూదేశములోని సంస్కృతపత్రికల పట్టికనుకూడ నొసఁగియున్నారు.

‘సంస్కృత వాఙ్మయచరిత్రము’ పయి వారి యభిప్రాయ మిట్టిదన్నను శ్రీ ఆచార్యులుగారి గ్రంథమ్రగహ పాటవము ఎంతయు మెచ్చుకోఁదగినది. ఎవ్వరికిని పరిశోధించినఁగాని తెలియరాని పెక్కు ముద్రితాముద్రిత గ్రంథ, పత్రికలపట్టికలు ముద్రిత సంస్కృత గ్రంథజిజ్ఞాసువుల కెల్లరకును బహూపకారకములయినవి.

శ్రీ సూర్యనారాయణ శాస్త్రులుగారి వాఙ్మయచరిత్రమున లోపములు లేకపోలేదు. అందుఁ జాలవఱకును సాధారణము లయినవే. శ్రీ ఆచార్యులు గారికి ఈ ‘లౌకికవాఙ్మయ సంపుటముతోడను ఇంచుక బాదరాయణ సంబంధము’ ఉండనే యున్నది. అప్పుడు వీరు పయిచరిత్రమును కొంత సరిచేసినచో ఇపు డిట్టి విమర్శనము వ్రాయ నక్కఱలేకయుండెడిది. ‘అ’

మురారి అనర్ఘరాఘవము

(సమాలోచనము.)

కర్త: ఈయున్ని, వేంకట వీర రాఘవాచార్యులు, ఎం. ఏ, పిఠాపుర మహారాజ కళాశాల, కాకినాడ. డెమ్మీ ౧/౮ సైజు. ౨౭ పుటలు.

గీర్వాణవాణియెడ ఆదరము కలవారిలో మురారిని, అతని యనర్ఘరాఘవనాటకమును ఎఱుఁగనివా రుండరు. ‘నాటకాన్తం హి సాహిత్యం’ అను నానుడియు మురారి యనర్ఘరాఘవమువంటి నాటకములంబట్టియే కలిగియుండవలెను. ఇది యొకదృష్టితో పరిశీలింప నాటకము. ఇంకొక దృష్టితోఁ జూడ అత్యంతప్రౌఢకావ్యము. ఇయ్యది ప్రదర్శనమునకుఁ గంటె పఠనమునకే ఎక్కువ అనుకూలము. ఆ కాలమున వెలువడిన నాటకము లన్నియు నించుమించుగ ఇదేమాదిరి నున్నవి. అట్లుండుట కక్కాలపుజనులయభిరుచియే కారణము.

ప్రసిద్ధాంధ్రగీర్వాణపరిశోధకులగు శ్రీ వేంకట వీరరాఘవాచార్యులుగారు మురారిని, అతని అనర్ఘరాఘవమును గూర్చి ఇందు విమర్శించిరి. అంతియేకాక అనర్ఘరాఘవపు టాంధ్రీకరణములను ముద్రితప్రతులను, వ్యాఖ్యలను వివరించిరి.

ఈ 'సమాలోచనము'న మురారి ఆంధ్రుఁడనియు, బ్రాహ్మణుఁడనియు, ఇతఁడు క్రి. శ ౮౫౦ కంటె నర్వాచీనుఁడనియును సయుక్తికముగ నిరూపింపఁబడినది. మురారికృతిపయి పాశ్చాత్యు లొనరించిన విమర్శనలు ఖండింపఁబడినవి.

కాని ౮౮ పుటల పరిమితిగల ఈ 'సమాలోచనము'న అనర్ఘరాఘవమును గూర్చిన విమర్శనము అయిదుపుటలుమాత్ర ముండుట విచారకరము. అందును రమారమి రెండు పుటలు కథావివరణ రూపముగ నున్నది. అనర్ఘ రాఘవమును గూర్చిన ఈ ప్రత్యేక విమర్శగ్రంథమున పాత్రౌచిత్య పరిశీలనము, రసపరిపుష్టి, వర్ణనౌచిత్యము, స్వభావోన్మీలనము, కథాచమత్కృతి మొదలగు విషయములు చర్చింపఁబడవలసి యున్నవి. ఆంధ్రీకరణములను విపులముగ విమర్శింపకున్నను లోపములేదు. శ్రీ ఆచార్యులుగారు మీఁదిరీతి పలువిషయములనుగూడ విమర్శించియుండిన ఈ విమర్శన కింకను వన్నెయు, వాసియు కలిగియుండెడిది. — 'శ్రీ'

యౌవనజ్వాల

[గ్రంథకర్త, కుందుర్తి నరసింహారావు: "సంజీవైన్సు," మద్రాసు. వెల పన్నెండణాలు.]

ఈ ఖండకావ్య సంపుటానికి 'యౌవన జ్వాల' అనేపేరూ, దీనికికర్త కుందుర్తి నరసింహారావుగారు కావడం ఏవో ఆశలు కలిగించాయి. ఇదివరకు 'భారతి'లోనూ ఇతర పత్రికలలోనూ అతనిరచనలు చదివినప్పటినుండీ కుందుర్తి నరసింహారావుగారి కవిత్వంమీద నాకు సకారణమైన అభిమానం కలిగింది. తర్వాత ఈయన స్వయంగా ఒకపత్రికను ('విశ్వకళ' అనే పేరుతో) బైటికితెచ్చి తన సామర్థ్యానికి మంచి నిదర్శనం కనపరిచాడు. ఈ జ్ఞాపకాలతో—ఈ మధ్య ఇతడెక్కడా వినిపించకపోయినా,—ప్రస్తుతగ్రంథం ఆత్రుతతో చూశాను. దీనిలోని గీతాలన్నీ చదివి, మళ్లీచదివి ఆలోచనలో పడ్డాను. నా కేదో వాగ్దానభంగం జరిగిం దనిపించిందది.

కృష్ణశాస్త్రి, విశ్వనాథాదులను చదివినా—డా ఈతడు పెమ్మరాజు లక్ష్మీపతి, జాషువా వంటి ఉపకవుల ప్రక్కకు పోదామనే ఆదుర్దా కనపరచడంలో నాకాశ్చర్యం వేసింది. ఇతని దేశాభిమానగీతాలు విశ్వనాథ సత్యనారాయణదాకా యెందుకులెండి కొడాలి సుబ్బారావునైనా అందుకో లేకపోయినవి. ('పంపతో 'హంపీక్షేత్రం'లోని ఏ ఘట్టాన్నైనా సరిపోల్చి పై వాక్యం నేను స్థిరపరచుకో గలను, స్థలం సరిపోయిఉంటే.) ఇక ఈ సంపుటంలోని ప్రేమగీతాలకు నాయనిబరవడి స్పష్టం. వాటిదస్తూరీ ఏమీ బాగులేదు.

కవిత్వంగురించి అప్రియవచనాలు వ్రాయడం నాకు ఇష్టంలేదు. ఏమూల ఒక్క కావ్యవిశ్వాసం వినిపించినా నేను దానికి సానుభూతితో స్పందిస్తాను. అదీగాక సున్నితమైన హృదయాలను అప్రియవాక్కులు ఎంతబాధిస్తాయో నాకు తెలుసును. కాని కొన్నికొన్ని విమర్శప్రామాణ్యాలు ఎదుట పెట్టుకొని ఋజువృత్తితో చేసేచర్యలకు క్రుళ్లిపడి లాభం ఉండదనీ అటువంటి విమర్శకుల దృక్పథాన్ని అర్థంచేసుకొని మన్నించాలనీ నాఉద్దేశం.

కుందుర్తి నరసింహారావుగారు పదజాలాన్ని మోహించి కవిత్వానికి విడాకులిస్తారేమో అని నా అనుమానం. కవికి తనభావం ఎట్టంగా సాక్షాత్కరిస్తే తర్వాత విమర్శనకుడికి శ్రమ వుండదు. 'పులుముడు' రెండు రకాలు. రచయిత మనస్సులోనిది; పాఠకుని అవగాహనలోనిది. వీటిలో మొదటిదే ప్రమాదకరం. భావకవులు ఈ ప్రమాదానికి లోనై తర్వాత పాఠకులను నిందించి లాభంలేదు. ఒక్క ఉన్నత శిఖరాలలోతప్ప మిగిలినచోట దట్టంగా ఈ పులుముడు కనబడుతుంది. ఇది సుగుణంకాదని మనకవులు ఎంతశీఘ్రంగు ర్తిస్తే అంత మంచిది. —శ్రీ. శ్రీ.

సవరణ

ఫిబ్రవరి సంచికలో 'ప్రాకృత గాథలు' అను శీర్షిక పద్యములందు 'పద్చుకొఅకె పుట్టె నీపాడుకన్నులు' అను పద్యము నాదివర్ణమును 'ప' అని సవరించుకొనవలెను.

గ్రంథ స్వీకారము

౧. సభారంజనము (పద్యరచనము)

క్రౌను ౧/౮ సైజు. పు. ౫౦. వెల అ. ౬

౨. శివధ్యాన సుధానిధి (పద్యరచనము)

క్రౌను ౧/౮ సైజు. పు. ౬౩. వెల అ. ౪

ఇవి శారదారత్నమాలలో ౪, ౫ గ్రంథరత్నములు. గ్రంథకర్త: మక్కపాటి వేంకటరత్నకవి, కవితావిలాసము, అనమనమూరు, (Via) ఒంగోలు, గుంటూరుజిల్లా.

పరాధీన భారతదేశము

క్రౌను ౧/౮ సైజు. పు. ౧౧౦. వెల అ. ౬

గ్రంథకర్త: దేశరాజ రామచంద్రరావు, బి. ఏ. వకీలు, రాజోలు, తూర్పుగోదావరి జిల్లా.

రాజయోగము (పాతంజలయోగసూత్రములు సహా)

(క్రౌను ౧/౮ సైజు. పు. ౩౦౦. ఖరీదు రు. ౧-౪-౦. గ్రంథకర్త : స్వామి వివేకానంద. ప్రకాశకస్థానము : శ్రీరామకృష్ణమఠము, మైలాపూరు, మదరాసు.

తులసీదాస చరిత్ర, భా. ౧. (పద్య రచనము)

క్రౌను ౧/౮ సైజు. పు. ౪౫+౧౪౫, వెల రు. ౧-౪-౦

గ్రంథకర్త:దంటు శ్రీనివాసశర్మ, బి. ఏ., బి. యల్. కవితిలక గ్రంథమాల, 3/౬౧ లాయిడురోడు, కెథిడ్రల్ పోస్టు, మదరాసు.

విష్ణుధనువు

క్రౌను ౧/౮ సైజు. పు. ౬౪. రు. ౦-[illegible]-౦

గ్రంథకర్త: ఉమావిజయ మహేశ్వరం. పద్యసాహిత్య పరిషత్తు, గుంటూరు.